08-09Pg1exHMNWJQE.qxdo/p:08-09Pg1exHMNWJQE.qxd 1/1/02 7:23 AM Page 1

వాహిని
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

8-9-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 218 పేజీలు: 16 వెల: 6.50

ప్రత్యామ్నాయ వ్యూహాలతో భారత్ రెడీ
ట్రంప్, జిన్‌పింగ్‌ల భేటీకి రంగం సిద్ధం
5



## 'సీడాప్'తో 50 వేల విదేశీ ఉద్యోగాలు

### తొలిబ్యాచ్‌లో 171 మందికి శిక్షణ

### 40 జర్మనీ సంస్థలకు మంది ఎంపిక

### విదేశీ భాషలపై శిక్షణ ఇస్తున్నామన్న మంత్రి లోకేష్

**విజయవాడ,సెప్టెంబరు 7,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ రాష్ట్ర ఉద్యోగ కల్పన, వ్యవస్థాపకాభివృద్ధి సంస్థ (సీడాప్) ద్వారా 50 వేల మందికి ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు విద్య,ఐటీ శృాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. సీడాప్,ఇండో యూరో సింక్రనైజేషన్ అండ్ జర్మన్ హెల్త్ కేర్ సంయుక్త భాగస్వామ్యంతో అమలు చేస్తున్న అంతర్జాతీయ ఉపాధి కల్పన పథకం కింద 14 మంది నర్సింగ్,ఆరోగ్య సంరక్షణ నిపుణులకు జర్మనీలో ఉద్యోగాలు కల్పిస్తూ కాల్ లెటర్స్ అందాయి. కాల్ లెటర్లు అందుకున్న అభ్యర్థులను శనివారం ఉండవల్లి లోని నివాసంలో మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'తొలి బ్యాచ్‌లో సీడాప్ ద్వారా 171 మందికి శిక్షణ ఇవ్వగా ఇప్పటికే వివిధ విభాగాల్లో 40 మంది ఎంపికయ్యారు. మరో 14 మంది త్వరలోనే జర్మనీ వెళ్తున్నారు. మిగతా వారికీ ఉద్యోగాలు లభిస్తాయి. అంతర్జాతీయ అవకాశాలను మన విద్యార్థులు అందిపుచ్చుకునే విధంగా సీడాప్-ఓంక్యాప్ ద్వారా విదేశీ భాషలపై శిక్షణ ఇస్తున్నాం. చదువుతో పాటు విదేశీ భాషల్లో శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. జర్మనీలో కొలువులు పొందిన ఒక్కొక్కరు మరో పదిమంది ఉద్యోగాలు సాధించేలా మార్గదర్శకం చేయాలి. ఈ నెలలో నైపుణ్య పోర్టల్‌ను ప్రారంభించబోతున్నాం. సమాజాభివృద్ధిలో >>2



# అంతర్జాతీయ బ్రాండ్ సృష్టించండి

### యువ పారిశ్రామిక వేత్తలకు ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు

### రాష్ట్రంలో వివిధ రంగాల్లో అపూర్వ అవకాశాలు

### అతిపెద్ద కారిడార్‌గా అమరావతి, హైదరాబాద్, బెంగళూరు, చెన్నై

### ఎపిలో గ్రీన్ ఎనర్జి కారిడార్: సిఎం

**విజయవాడ సెప్టెంబరు7 ,ప్రభాతవార్త ప్రతినిధి:** పరిశ్రమల ద్వారా సంపద సృష్టించి సమాజానికి సేవలందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువ పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు. భారత్ లోని ఉత్పత్తులు అంతర్జాతీయ ప్రమాణాలతో తయారు చేయడమే లక్ష్యంగా పెట్టుకుని పనిచేయాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లో వివిధ రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయని సీఎం స్పష్టం చేశారు. అగ్రి ప్రాసెసింగ్, పర్యాటకం, డిఫెన్సు, స్పేస్, ఎలక్ట్రానిక్స్, లాజిస్టిక్స్ ఇలా వేర్వేరు రంగాల్లో ఉన్న అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. విశాఖ చెన్నై మధ్య నాలుగు లేన్ల రైల్వే లైన్ ప్రాజెక్టుతో ఈ ప్రాంత పరిస్థితి పూర్తిగా మారుతుందని అన్నారు. సమీప భవిష్యత్తులో అమరావతి హైదరాబాద్ బెంగళూరు చెన్నై అతిపెద్ద కారిడార్ గా మారుతుందని ముఖ్యమంత్రి అన్నారు. ఏపీలో గ్రీన్ ఎనర్జీ ట్రాన్స్ మిషన్ కారిడార్ ఏర్పాటు కానుందని, అలాగే విశాఖలో గూగుల్ సంస్థ అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోందని సీఎం తెలిపారు. వివిధ రంగాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు వీలుగా మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్టు తెలిపారు.తన క్యాంపు కార్యాలయంలో గత రాత్రిపోయిన తరువాత ఎంట్రప్రెన్యూర్స్ ఆర్గనైజేషన్ కు చెందిన యువ పారిశ్రామిక వేత్తలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ప్రతీ జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లో క్రీడలకు సంబందించిన మౌలిక సదుపాయాలు, అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. అలాగే పరిశ్రమలకు >>2



మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో పే ఫోన్ దగ్గర విద్యార్థి

# గురుకులాల్లో పే ఫోన్లు

### కార్పొరేట్ సంస్థల తరహాలో టెలిఫోన్ బాక్సులు

### విద్యార్థులు తల్లిదండ్రులతో మాట్లాడే అవకాశం

### నేడు పెనుకొండలో ప్రారంభించనున్న మంత్రి సవిత



**విజయవాడ,సెప్టెంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** "హలో... అమ్మా... నాన్నా... బాగున్నారా..? నేను మీ చిన్నాను" అంటూ బీసీ బిడ్డలు తమ తల్లిదండ్రులకు ఫోన్లో రోజూ పలుకరించే అవకాశం అందుబాటులోకి తీసుకుని వస్తున్నామని బీసీ సంక్షేమశాఖా మంత్రి ఎస్.సవిత తెలిపారు. కళ్లెదుటే ఉండాల్సిన బిడ్డ ఎక్కడో దూరంగా గురుకులంలో ఉంటూ తింటున్నాడో.. లేదో..? బెంగతో మదనపడే తల్లిదండ్రులకు రోజూ తమ బిడ్డ పలుకరింపు వినే సదావకాశం కూటమి ప్రభుత్వం కల్పించింది. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సౌకర్యార్థం మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల్లో పే ఫోన్ పేరుతో టెలీఫోన్ బాక్స్‌లు ఏర్పాటు చేస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 110 గురుకుల పాఠశాలల్లో పే ఫోన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో గురుకుల పాఠశాలలో ఆరు చొప్పున పే ఫోన్లు ఏర్పాటు చేయబోతోంది. ఈ ఫోన్లను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత సోమవారం పెనుకొండ నియోజక వర్గం రొద్దం ఎంజేపీ స్కూల్లో ప్రారంభించబోతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 110 గురుకుల పాఠశాలల్లో 40 వేల మందికి పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. కుటుంబానికి, తల్లిదండ్రులకు దూరంగా ఉండడంతో విద్యార్థులు తీవ్ర మానసిక వేదనకు గురవుతుంటారు. నెలకో, రెండు నెలలకో తల్లీదండ్రి వస్తే వారితో కాసేపు మాట్లాడడం, వారు వెళ్లిపోయాక దిగాలు పడిపోవడం విద్యార్థులకు పరిపాటిగా మారిపోయింది. విద్యార్థుల మానసిక వేదనను గుర్తించిన ప్రభుత్వం గురుకుల పాఠశాలల్లో పే ఫోన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ ఫోన్ల ద్వారా తమ తల్లిదండ్రులు, బంధువులతో రోజూ మాట్లాడుకునే అవకాశం కలుగుతుంది. తరుచూ తల్లిదండ్రులతో మాట్లాడుతుండడం వల్ల విద్యార్థులకు ఇంటిపై ఉన్న >>2



## 13న మరో అల్పపీడనం

### 4 రోజుల్లో మళ్లీ వానలు

**విజయవాడ, సెప్టెంబరు7, ప్రభాతవార్త ప్రతినిధి:** బంగాళాఖాతంలో ఈ నెల 13న అల్పపీడనం ఏర్పడే అవకాశముందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపింది. ఇది పశ్చిమవాయ వ్య దిశగా ఏపీ, ఒడిశా, తెలంగాణ వైపు కదిలే అవకాశముందనిన్నారు, దీని ప్రభావంతో ఈ నెలాఖరు వరకు తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురవొచ్చని పేర్కొంది. మరోవైపు రాబోయే 4 రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు పడొచ్చని అమరావతి వాతావరణ విభాగం తెలిపింది. శుక్రవారం అనకాపల్లి, >>2



# మాతా, శిశు వైద్యసేవలకు ఊతం

### అందుబాటులోకి రానున్న 1,000 పడకలు

### గుంటూరు జిజిహెచ్‌లో 500, కాకినాడ జిజిహెచ్‌లో 500

### రూ.128 కోట్ల వ్యయంతో రెండు నూతన ఎంసిహెచ్ బ్లాకులు: మంత్రి సత్యకుమార్

**విజయవాడ,సెప్టెంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వాస్పత్రుల్లో మాతా, శిశు వైద్య సేవలను విస్తరింపజేసి గర్భిణులు, నవజాత శిశువుల మరణాలను తగ్గించే కూటమి ప్రభుత్వ ప్రయత్నాల్లో ఒక పెద్ద అడుగు ముందుకు పడనుంది. గుంటూరు, కాకినాడ సర్వజన ఆస్పత్రు(జిజిహెచ్ )ల్లో రెండు నూతన ఎంసిహెచ్ (మదర్ అండ్ ఛైల్డ్ కేర్) బ్లాకుల ద్వారా సేవలను పెంచడానికి ప్రభుత్వం సిద్ధమైంది.త్వరలో అందుబాటులోకి రానున్న ఈ రెండు బ్లాకుల్లో వైద్యసేవలందించడానికి అవసరమయ్యే వైద్య పరికరాలను, ఇతర అవసరమైన వస్తువులను రూ.51.33 కోట్లతో కొనుగోలు చేయడానికి వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదం తెలిపారు.

**రెండు నూతన ఎంసిహెచ్ బ్లాకులు.**

గుంటూరు జిజిహెచ్ లో పూర్వ విద్యార్థుల (బిలీదితివిత) ఆర్థిక సహకారంతో రూ.86 కోట్లతో నిర్మించబడుతున్న నూతన ఎంసిహెచ్ బ్లాకు త్వరలో పూర్తి కానున్నది. దీనిలో 500 పడకల ద్వారా మాతా, శిశు వైద్యసేవలన్ని విస్తృతం చేయనున్నారు. ఇదే రీతిన, కాకినాడలోని రంగరాయ వైద్య కళాశాల పూర్వ విద్యార్థుల (శిలీదితివిత) సహకారంతో రూ.46కోట్లతో నిర్మాణంలో వున్న మరో ఎంసిహెచ్ బ్లాకు కూడా త్వరలో పూర్తి కానున్నది. దీనిలో కూడా మరో 500 పడకలతో సేవలందించేదుకు వీలుంది .ఈ రెండు ఎంసిహెచ్ బ్లాకు ల ద్వారా సేవలందించేందుకు అవసరమైన వైద్య పరికరాలు, అనుబంధ సామగ్రిని రూ.51.33 కోట్లతో కొనుగోలు చేయడానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ అనుమతించారు. మొత్తం 332 రకాలకు చెందిన 5,687 పరికరాలు మరియు సామగ్రిని కొనుగోలు చేస్తారు. గుంటూరు జిజిహెచ్‌లో 37 రకాలకు చెందిన 1,187 పరికరాలను రు.23.51 కోట్లతో అందజేస్తారు. కాకినాడ జిజిహెచ్ లో 295 రకాలకు చెందిన 4,500 పరికరాలను రు.27.82 కోట్లతో ఏర్పాటు చేస్తారు.ఈ కొత్త బ్లాకుల కోసం పడకలు, బెడ్లు, ఐసియు బెడ్లు, పేషెంట్ మోనిటర్లు, వెంటిలేటర్లు, డీఫిబ్రిలేటర్లు, ఇసిజి మెషీన్లు, మొబైల్ ఎక్స్ రే యూనిట్లు, మొబైల్ ఆల్ట్రా సౌండ్ మెషీన్లు, నిబులైజర్లు, డెలివరీ సెట్లు, ఆక్సీ మీటర్లు, ఫోటో థెరపీ యూనిట్లు, సర్జికల్ ఛైర్లు వంటి పలు రకాల వైద్య పరికరాలను భారీ స్థాయిలో కొనుగోలు చేయనున్నారు. ఈ రెండు ఆస్పత్రుల్లో ఎంసిహెచ్ బ్లకుల నిర్మాణానికి ముందుకొచ్చిన >>2



## ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడి

### దూసుకొచ్చిన 800 డ్రోన్లు, క్షిపణులు

### చిన్నారి సహా ముగ్గురి మృతి

**కీవ్, సెప్టెంబరు 7:** ఉక్రెయిన్‌పై రష్యా మరోసారి పెద్ద ఎత్తున దాడులుచేసింది. ఒకేసారి 800కి పైగాడ్రోన్లు,క్షిపణులుప్రయోగించింది. వార్‌ప్రారంభించాక ఈస్థాయిలో గగనతల దాడులుచేయడం ఇదే తొలిసారి. అలాగే తొలిసారి ఒక ప్రభుత్వ కార్యాలయం లక్ష్యంగాచేసుకుని రష్యా దాడులు చేసింది. ఉక్రెయిన్‌ప్రతినిధి యూరీ ఇన్హాత్ ఈ దాడులను ధృవపరిచారు. ప్రత్యర్థి రష్యా 13 క్షిపణులు కూడా ప్రయోగించిందని, 747 డ్రోన్లు, నాలుగు క్షిపణులను నేల కూల్చామని తెలిపారు.54 డ్రోన్లు, తొమ్మిది క్షిపణులు కీవ్ సహా దేశంలోని 37 ప్రాంతాలను తాకినట్లు ఆయన చెప్పారు. ఈ దాడుల్లో ఒక చిన్నారిసహా ముగ్గురు మృతిచెందారు. పదుల సంఖ్యలో పౌరులు గాయపడ్డారు. రష్యా దాడుల్లో >>2



ఆదివారం హైదరాబాద్‌లో కనిపించిన చంద్రగ్రహణం దృశ్యాలు

# కనువిందు చేసిన సంపూర్ణ చంద్రగ్రహణం

### భారత్‌సహా అనేక దేశాల్లో కనిపించిన వైనం

### దేశవ్యాప్తంగా మధ్యాహ్నం నుంచి మూతపడిన ఆలయాలు

### గ్రహణ సమయంలో ఎర్రగా కనిపించిన చంద్రుడు

**హైదరాబాద్, సెప్టెంబర్ 7: ప్రభాతవార్త:** ఖగోళ అద్భుతంగా పిలువబడే సంపూర్ణ చంద్ర గ్రహణం ఆదివారం రాత్రి భారత్ సహా అనేక దేశాలలో క నువిందు చేసింది. ఆయా దేశాల కాలమానం ప్రకారం ఈ గ్రహణ వేళలు వుంటాయని అంతరిక్ష పరిశోధనా శాస్త్రవేత్తలు ఇప్పటికే ప్రకటించడం తె లిసిందే. భారత్‌లో రాత్రి 8.58 గంటలకు గ్రహణ ప్రారంభ సమయం కాగా పాక్షిక గ్రహణం మాత్రం 9.57 గంటలకు మొదలయ్యింది. చంద్రుడు పూర్తిగా గ్రహణ పరిధిలోకి వెళ్లిన సమయం రాత్రి 11 గంటలు. ఇక చంద్రుడు రాత్రి >>2

## 'సెట్'ల కౌన్సెలింగ్‌కు షెడ్యూలు విడుదల

### నేటి నుంచి ప్రక్రియ మొదలు

**విజయవాడ,సెప్టెంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ లాసెట్,పీజీ లాసెట్,ఎడ్‌సెట్,పీఈసెట్,కింద ప్రవేశాలకు సంబంధించిన కౌన్సిలింగ్‌లకు ఉన్నత విద్యా మండలి షెడ్యూలు విడుదల చేసింది. వీటికి రెండు విడతల కౌన్సిలింగ్‌లు నిర్వహించనున్నట్లు పేర్కొంది. న్యాయ విద్యకు సంబంధించిన ఏపీ లాసెట్,పీజీ లాసెట్ ప్రవేశాల కౌన్సిలింగ్ ఈ నెల 8 నుంచి ప్రారంభించనున్నట్లు ఉన్నత విద్యా మండలి కార్యదర్శి టీవీ కృష్ణమూర్తి శనివారం తెలిపారు. రిజిస్ట్రేషన్‌కు ఈ నెల 8-11 వరకు,ధృవపత్రాల పరిశీలనకు 9-12 వరకు,వెబ్ ఐచ్చికాల నమోదుకు 12-14 వరకు, ఐచ్చికాల మార్పునకు 15న అవకాశం కల్పించినట్లు చెప్పారు. 17న సీట్ల కేటాయింపు,19న కళాశాలల్లో చేరేందుకు అవకాశం ఇచ్చినట్లు పేర్కొన్నారు. బీఇడీలలో ప్రవేశాలకు సంబంధించిన ఎడ్‌సెట్ కౌన్సిలింగ్ ఈ నెల 9 నుంచి ప్రారంభం కానుంది. రిజిస్ట్రేషన్‌కు ఈ నెల9-12 వరకు,ధృవ పత్రాల పరిశీనకు 10-13వరకు, వెబ్ ఐచ్చికాల నమోదుకు 13-15వరకు, ఐచ్చి >>2



## మహిళల వరల్డ్ కప్‌కు విశాఖ ఆతిథ్యం

### ప్రారంభోత్సవానికి మంత్రి లోకేష్‌కు ఆహ్వానం

### వైజాగ్ స్టేడియంలో ఐదు మ్యాచ్‌లు: ఎసిఎ కార్యదర్శి సానా సతీష్ బాబు

**విశాఖపట్నం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) ఆధ్వర్యంలో తొలిసారిగా మహిళల వరల్డ్ కప్ క్రికెట్ టోర్నమెంట్‌ను విశాఖపట్నం ఆతిథ్యం ఇవ్వబోతోంది. ఆదివారం వైజాగ్ క్రికెట్ స్టేడియంలో జరిగిన ఉమెన్స్ వరల్డ్ కప్ ట్రోఫీ ప్రదర్శన కార్యక్రమంలో ఏసీఏ కార్యదర్శి సానా సతీష్ బాబు ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "మహిళల వరల్డ్ కప్‌లో ఐదు మ్యాచ్‌లను వైజాగ్‌లో నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నాం" అన్నారు. విశాఖలో తొలిసారి జరుగుతున్న ఈ మ్యాచ్ చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన "బ్రేకింగ్ బౌండరీస్ విత్ నారా లోకేష్ కార్యక్రమం రాష్ట్ర క్రీడా అభివృద్ధి పట్ల చూపుతున్న నిబద్ధతకు నిదర్శనమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 10 సంవత్సరాల క్రీడా రోడ్‌మ్యాప్లో క్రీడా కోటాను 3 శాతంకు విస్తరించడం, క్రీడాకారులకు విద్యా-ఉపాధి అవకాశాలు కల్పించడం ముఖ్యాంశాలుగా ఉన్నాయని ఆయన తెలియజేశారు. అక్టోబర్లో జరగనున్న వరల్డ్ కప్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను ఆహ్వానించామని తెలిపారు. మిథాలీ రాజ్ మెంటార్‌గా, రాబోయే సెంటర్స్ ఆఫ్‌ఎక్సలెన్స్‌తో కలసి గ్రామీణ, పాఠశాలస్థాయి ఆటగాళ్లకు అంతర్జాతీయ స్థాయి అవకాశాలు సిద్ధమవుతాయని అన్నారు. మహిళల వరల్డ్ కప్ కేవలం ఒక టోర్నమెంట్ మాత్రమే కాదు >>2



## ఈస్ట్ ఇండియా పెట్రోలియం కంపెనీపై పిడుగులు

### భారీగా చెలరేగిన మంటలు.. భయాందోళనలో స్థానికులు

### అదుపులో పరిస్థితి: ఎమ్మెల్యే గణబాబు

**గాజువాక, సెప్టెంబర్ 7,ప్రభాతవార్త:** నెవల్ డాక్ యార్డ్ సమీపంలో ఈస్ట్ ఇండియా పెట్రోలింగ్ కంపెనీలోని పెట్రోల్ ఫిల్టరింగ్ ట్యాంక్‌పై పిడుగు పడి భారీ స్థాయిలో మంటలు ఎగిసిపడ్డాయి. ఒక ప్రక్క భారీ వర్షం...మరో ప్రక్క అగ్ని ప్రమాదం దింతో ఒక్కసారిగా సమీప పారిశ్రామికప్రాంతం లోని ప్రజలు భయాందోళనకు గురయ్యారు. మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం మధ్యాహ్నం 3గం సమయంలో ఈ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న సంస్థ తన ఉద్యోగులను బయటకు పంపించి అగ్నిమాపక శాఖ కు సమాచారం అందించింది. దింతో విశాఖ స్టీల్ ప్లాంట్ కు సంబందించిన ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని అగ్నిమాపక శకటాల సహాయంతో ఎగసిపడే మంటలను అదుపులోకి తీసుకొంచెందుకు తీవ్ర ప్రయత్నం చేసాయి. పిడుగు పడే సమయంలో ఫిల్టరింగ్ ట్యాంక్ సమీపంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. దింతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. కాగా స్థానిక ఎమ్మెల్యే పి గణబాబు, అర్బర్ డివిజన్ ఏసీపీ కాళిదాసు, సిఐ గొలగాని అప్పారావు, పోలీసు సిబ్బంది సంఘటన ప్రదేశానికి చేరుకొని పరిస్థితితిని ఆరాతీసారు. ప్రజలు ఎవరు బయపడవలసిన >>2

08-09pg2exHMNWJQE.qxd:08-09pg2exHMNWJQE.qxd 1/1/02 7:19 AM Page 1





ఆదివారం ముంబయిలోని జుహు బీచ్‌లో బీచ్ క్లీనప్ డ్రైవ్‌లో పాల్గొన్న మహారాష్ట్ర ముఖ్యమంత్రి భార్య అమృత దేవేంద్ర ఫడ్నవీస్

## అంతర్జాతీయ బ్రాండ్ సృష్టించండి

>> అవసరమైన నైపుణ్యం ఉన్న యువతను తయారు చేసేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 33 శాతం పచ్చదనాన్ని 50 శాతానికి పెంచేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఆయా దేశాల పేర్లను సూచించేలా పార్కులతో సుందరీకరణ చేపడుతున్నట్టు వెల్లడించారు. యువ పారిశ్రామిక వేత్తలు కొత్త రంగాల్లోకి అడుగుపెట్టి సత్తా చాటాలని ముఖ్యమంత్రి అన్నారు. ప్రస్తుతం నడుపుతున్న సంస్థలను మరింత వృద్ధిలోకి తేవాలని.. ఆంధ్రా ప్రెన్యూర్స్ అనే పేరు నిలబెట్టాలని సీఎం పిలుపునిచ్చారు. ప్రభుత్వం రూపొందిస్తున్న పాలసీలను వినియోగించుకుని అంతర్జాతీయ స్థాయికి తమ సంస్థలను తీసుకెళ్లాలని సీఎం అన్నారు.

## రెండో తరగతి విద్యార్థినిపై టీచర్ ప్రతాపం

### బెత్తం దెబ్బలకు తోడు 100 గుంజీలు

### బాలికనడవలేని స్థితికి చేరడంతో ఫిర్యాదులు

### టీచర్ తొలగింపు.. హెడ్మాస్టర్ సస్పెన్షన్

**ప్రతాప్‌గఢ్, సెప్టెంబరు 7:** రెండో తరగతి చదువుతున్న విద్యార్థిని పట్ల ఓ ఉపాధ్యాయుడు దారుణంగా ప్రవర్తించాడు. క్లాస్ జరుగుతున్న సమయంలో టాయిలెట్ వెళ్లేందుకు అనుమతి అడిగినందుకు కర్రతో కొట్టారు. అంతటితో అగకుండా 100 గుంజీలు తీయించారు. దీంతో ఆ బాలిక నడవలేని పరిస్థితికి వచ్చింది. దీనిపై అధికారులకు బాలిక తల్లిదండ్రులు ఫిర్యాదు చేయగా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో ఆ ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేశారు. ఛత్తీస్‌ఘర్‌లోని సర్గుజా జిల్లా ప్రతాప్‌గఢ్ ప్రాంతంలోని డీఏవీ ముఖ్యమంత్రి పబ్లిక్ స్కూల్‌లో సెప్టెంబర్ 5న జరిగింది. రెండో తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని టాయిలెట్‌కు వెళ్లేందుకు టీచర్‌ను అనుమతి అడిగింది. ఫోన్ చూస్తున్న టీచర్ నమ్రతా సింగ్, ఆ విద్యార్థిని కర్రతో కాళ్లపై కొట్టి, 100 గుంజీలు తీయించారు. దీంతో బాలిక నడవలేక పోయింది. బాలిక పరిస్థితి చూసిన తల్లిదండ్రులు ఆరా తీయగా, స్కూల్‌లో జరిగిన విషయమంతా చెప్పింది. దీంతో ఆగ్రహించిన తల్లిదండ్రులు స్కూల్ సిబ్బందికి ఫిర్యాదు చేశారు. ఉపాధ్యాయుడిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఈ విషయం వెలుగులో వచ్చింది. టాయిలెట్‌కు వెళ్లేందుకు అనుమతి అడిన విద్యార్థిని నమ్రతా సింగ్ అనే ఉపాధ్యాయుడు కర్రతో కొట్టాడని, 100 గుంజీలు తీయించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గుంజీలు తీసేటప్పుడు కూడా కొట్టారని చెప్పారు. దీంతో బాలిక కండరాలు గాయాల పాలై నిలబడలేని పరిస్థితికి చేరుకుందని ఆరోపించారు. దీనిపై మొదట ప్రధానోపాధ్యాయుడికి ఫిర్యాదు చేశామని, అటువంటివి ఏం జరగలేదని చెప్పారని వాపోయారు. ఆ ఉపాధ్యాయుడిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని అందుకే పోలీసులును ఆశ్రయించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసు ఫిర్యాదు ఆధారంగా జిల్లా విద్యాశాఖ అధికారి దినేశ్ ఝూ భిలాయ్ డీఏవీ పబ్లిక్ స్కూల్స్ ప్రాంతీయ డైరెక్టర్‌కు లేఖ రాశారు. ఈ ఘటనపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆ లేఖ ఆధారంగా టీచర్ నమ్రతా సింగ్‌ను వెంటనే విధుల నుంచి తొలగించారు. అలాగే, ప్రధానోపాధ్యాయుడు రాజీవ్ సింగ్ నిర్లక్ష్యగా వ్యవహరించినందుకు ఆయనను కొన్ని రోజుల పాటు సస్పెండ్ చేశారు. ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోందని దినేశ్ తెలిపారు.

## సంపూర్ణ చంద్రగ్రహణం

>> 11.41 గంటల సమయంల అత్యంత ఎర్రగా మారి, నారింజ రంగుతో కలిపి బ్లడ్ మూన్‌గా కనువిందు చేశాడు. సంపూర్ణ చంద్ర గ్రహణం అత్యధికంగా 82 నిమిషాల పాటు వుండడం గమనార్హం. ఇటీవల కా లంలో భారత్‌లో ఇంత సుదీర్ఘ సంపూర్ణ చంద్ర గ్రహణం సంభవించలేదని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. కాగా సంపూర్ణ చంద్ర గ్రహణం ముగింపు మొ దలైన సమయం అర్ధరాత్రి 12.22 గంటలు. గ్రహణం అర్ధరాత్రి 1.26 గంటలకు ముగిసినప్పటికీ పూర్తిగా ముగిసిన సమయం మాత్రి తెల్లవారుజా మున 2.25 గంటల సమయంలో కావడం గమనార్హం. దీని తరువాతే చంద్రుడు ఎప్పటిలాగే నిండు పున్నమిలా కనిపించాడు. సంపూర్ణ చంద్ర గ్ర హణం వ్యవధి మూడు గంటల 28 నిమిషాలు. సంపూర్ణ చంద్ర గ్రహణం వేళ భూమికి దగ్గరగా చంద్రుడు వుండడంతో సాధారణ పున్నమి రోజుల తో పోలిస్తే 30 శాతం ఎక్కువ ప్రకాశవంతంగా కనిపించాడు. ఇక సంపూర్ణ చంద్ర గ్రహణం దేశంలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే హిమాచల్ ప్రదేశ్, రాజస్తాన్, లడాఖ్, గుజరాత్, కూర్గ్ తదితర ప్రాంతాలలో స్పష్టంగా కనిపించినట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఈ ప్రాంతాలలో వాతావరణ కాలుష్యం తక్కువగా వుండడం ఇందుకు కారణంగా అధికారులు తెలిపారు. ఢిల్లీ, ముంబాయి సహా మెట్రో నగరాలలో కాలుష్యం వల్ల చంద్ర గ్రహణం స్పష్టంగా కనిపించలే దని అధికారులు చెబుతున్నారు. తెలు గు రాష్ట్రాల్లో కొన్నిచోట్ల మినహా చాలా ప్రాంతాలలో చంద్ర గ్రహణాన్ని ఆయా ప్రాంతాల ప్రజలు వీక్షించారు. ఇక దేశంలోని అనేకచోట్ల ఔత్సాహి కులు బైనాక్యులర్స్‌తో పాటు టెలిస్కోప్ సహాయంతో చంద్ర గ్రహణాన్ని వీక్షించారు. హైదరాబాద్‌లోని బిర్లా సెంటర్ సహా మరికొన్నిచోట్ల చంద్ర గ్రహణం వీక్షించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రపంచ వ్యాప్తంగా 150కి పైగా దేశాలలో 85 శాతం మంది ప్రజలు చంద్ర గ్రహణాన్ని వీక్షించారు. ఈ ఏడాది రెండవది, ఆఖరు చంద్ర గ్రహణం ఇది కావడం గమనార్హం. ఇదిలావుండగా సంపూర్ణ చంద్ర గ్రహణం కారణంగా దేశ వ్యాప్తంగా అన్ని దేవాలయాలను ఆదివారం మధ్యాహ్నం నుంచే మూసివేశారు. తెలుగు రాష్టాలలో ప్రసిద్ద పుణ్యక్షేత్రం తిరుపతి, పద్మావతి, బెజవాడ కనకదుర్గ, శ్రీశైలం, యాదగిరిగుట్ట, బాసర, అన్నవరం, సింహాచలం, చిలుకూరు బా లాజి సహా అన్ని దేవాలయాలను మధ్యాహ్నం 12 నుంచి రెండు గంటల మధ్య దర్శనాలను ముగించి ప్రత్యేక పూజల తరువాత మూసివేశారు. స్వామివారు, అమ్మవార్ల దేవాలయాలకు కొన్నిచోట్ల తాళాలు వేశారు. శ్రీకాళహస్తి దేవాలయం మాత్రం రాహు, కేతువు కారణంగా తెరిచి వుంచారు. చ ంద్ర గ్రహణం కారణంగా దేశ వ్యాప్తంగా అనేకచోట్ల నదులు, సముద్రాల వద్ద పెద్ద సంఖ్యలో భక్తులు ప్రత్యేకంగా పూజలు చేశారు. కాగా సంపూర్ణ చంద్ర గ్రహణ ప్రభావం కుంభ, మిథున, సింహ రాశుల వారిపై వుంటుందని ఆగమన పండితులు చెబుతున్నారు.

## విదేశీ ఉద్యోగాలు

>> మహిళా సాధికారత కీలక పాత్ర పోషిస్తుంది. మహిళలను కించపర్చే సినిమాలను సైతం విడుదల కాకుండా అడ్డుకోవాలన్నదే తమ అభిమతం' అని తెలిపారు. ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను మంత్రి లోకేష్ సన్మానించారు. వారికి ట్యాబ్‌లు అందించారు. బీఎస్సీ నర్సింగ్ కోర్సు పూర్తి చేసి,స్థానిక ఆసుపత్రుల్లో నెలకు రూ.15వేల నుంచి రూ.20 వేలకు పనిచేసే తమకు జర్మనీలో రూ.2.8లక్షల వేతనంతో ఉద్యోగం లభించడం కలగా ఉందని పేర్కొంటూ అభ్యర్థులు భావోద్వేగానికి గురయ్యారు. ఉద్యోగాలు సాధించిన 14 మందిలో 9 మంది నిరుపేద ఎస్సీ కుటుంబాలకు చెందిన వారు కాగా, ముగ్గురు బీసీలు ఉన్నారు. జర్మనీలో ఇవే ఉద్యోగాల కోసం కన్సల్టెన్సీలను శిక్షణ కోసం సంప్రదిస్తే రూ.8 లక్షల వరకు అడిగారని, అంత డబ్బు చెల్లించే ఆర్థిక స్థోమత తమకు లేదని పేర్కొన్నారు. సీడాప్ ద్వారా ఒక్క రూపాయి తీసుకోకుండా జర్మన్ భాషలో శిక్షణ ఇచ్చి,ఉద్యోగం వచ్చేలా చేశారని తెలిపారు. తమకలను సాకారం చేసిన సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌లను జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేమన్నార. ఈకార్యక్రమంలో సీడాప్ చైర్మన్ దీపక్‌రెడ్డి,సీఈఓ నారాయణస్వామి, నైపుణ్యాభివృద్ధిసంస్థఎండీ గణేష్‌కుమార్ పాల్గొన్నారు.

## 13న మరో అల్పపీడనం

>> విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో వేడి, ఉక్కపోత పెరిగింది. కాకినాడ, నరసాపురం, మచిలీపట్నం, గన్నవరం, బాపట్ల, కావలి, నెల్లూరు తదితర ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీలు ఎక్కువగా నమోదయ్యాయి. రాబోయే బుధ, గురువారాల్లో ఉత్తర కోస్తా, రాయలసీమలోని కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు ఉంటాయని చెప్పింది.మధ్య ప్రదేశ్, రాజస్థాన్ పరిసరాల్లో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. ఇది పశ్చిమవాయవ్య దిశగా రాజస్థాన్, గుజరాత్ వైపు కదులుతూ ఆదివారం నాటికి వాయుగుండంగా బలపడే అవకాశముందని భారత వాతావరణ విభాగం పేర్కొంది. అనకాపల్లిలో సాయంత్రం ఈదురు గాలులతో వర్షం కురిసింది. కొండకోపాక జాతీయ రహదారి వద్ద ఈదురు గాలులకు చెట్టు విరిగి పడిపోయింది. దీంతో జాతీయ రహదారిపై వాహనాలు నిలిచిపోయాయి. అనకాపల్లి గ్రామీణ సీఐ అశోక్ కుమార్ సిబ్బందితో వచ్చి చెట్టు తొలగించి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. కోనసీమలోని పలు లంక గ్రామాల ప్రజలు వరదతో ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. 10 లంక గ్రామాల ప్రజలు గోదావరి నదీ పాయలను మరపడవల్లో దాటి రాకపోకలు సాగిస్తున్నారు.

## వారం - వర్జ్యం

**08-09-2025, సోమవారం**
**శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,**
**భాద్రపద మాసం, దక్షిణాయణం**
**వర్ష ఋతువు, కృష్ణపక్షం**
కృ.పాడ్యమి రా.9.12
పూర్వాభాద్ర రా.8.02
వర్జ్యం : రా.8.33-10.30
దు.ము.12.31-మ.1.20,
2) మ.2.59-3.48
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** వాక్చాతుర్యంతో ఎదుటి వారిని ఆకట్టుకుని పనులు పూర్తిచేస్తారు.

**వృషభం:** దూర ప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. విద్యార్థులకు అనుకూలమైన కాలం.

**మిథునం:**అనుకోని అవకాశాలు కలిసి వస్తాయి. విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**కర్కాటకం:**ముఖ్యమైన వ్యవహారాలు సాఫీగా పూర్తి చేస్తారు. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**సింహం:**ఊహించని రీతిలో అవకాశాలు దగ్గరకు వస్తాయి. సద్వినియోగం చేసు కోండి.

**కన్య :** అందరిలోనూ ప్రత్యేకమైన గుర్తింపు లభిస్తుంది. వాహనాలు, భూములు కోనుగోలు చేస్తారు.

**తుల :** సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**వృశ్చికం:**రాజకీయ, పారిశ్రామిక వర్గాల వారికి అన్ని విధాలా ప్రోత్సాహం లభిస్తుంది.

**ధనుస్సు:** స్థిరాస్తి వ్యవహారాలు లాభిస్తాయి. కోర్టు వివాదాలు పరిష్కరించుకుంటారు.

**మకరం:** గృహోపకరమైన పరికరాలు ఇవ్వవలసిన ఋణాలు మొదలయిన విషయాన్ని మీకు అనుకూలంగా మలుపు తిరుగుతాయి.

**కుంభం:** ఎవరినీ లెక్క చేయక మీ పనిని సక్రమంగా నిర్వహించి వృత్తి, ఉద్యోగాలలో లాభపడతారు.

**మీనం :** సంతాన క్షేమం పురోభివృద్ది మానసిక ప్రశాంతత కలిగిస్తుంది. వస్తులాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# గురుకులాల్లో పే ఫోన్లు

>> బెంగపోవడంతో పాటు విద్యపై దృష్టి సారించడానికి అవకాశం కలుగుతుందనేది ప్రభుత్వ భావన.

**రోజుకు రెండు గంటల మాత్రమే అవకాశం..**

రాష్ట్రంలో ఉన్న 110 గురుకుల పాఠశాలల్లో ఆరు పే ఫోన్లు చొప్పున ఏర్పాటు చేయనున్నారు. తల్లిదండ్రులు, బంధువులతో ఫోన్ లో మాట్లాడానికి రోజుకు రెండు గంటల సమయం కేటాయించనున్నారు. ఉదయం తరగతులు ప్రారంభానికి ముందు ఒక గంట, సాయంత్రం మరో గంట ఫోన్లో మాట్లాడానికి అవకాశం కల్పిస్తారు. ఆయా పాఠశాలల సౌలభ్యాన్ని సమయం నిర్ణయించుకునే అవకాశం ప్రిన్సిపాళ్లకు ప్రభుత్వం కల్పించింది.

**స్మార్ట్ కార్డుతో ఫోన్ చేసుకునే వీలు.**

విద్యార్థులకు ప్రభుత్వం ఏటీఎం కార్డుల తరహాలో స్మార్ట్ కార్డులు అందజేస్తోంది. ఈ కార్డులకు రూ.10లు రీ ఛార్జి చేయాల్సి ఉంటుంది. ఒక్కో నిమిషానికి ఒక్కో రూపాయి వ్యయమవుతుంది. విద్యార్థులే తమ కార్డులకు రీఛార్జి చేసుకోవాల్సి ఉంటుంది. విద్యార్థి ఎన్ని పర్యాయాలైన స్మార్ట్ కార్డుకు రీఛార్జి చేసుకోవొచ్చు. తల్లిదండ్రులు సూచించిన నాలుగు ఫోన్ నెంబర్లు మాత్రమే ఆ స్మార్ట్ కార్డులో పొందుపరుచుతారు. విద్యార్థులు ఆ ఫోన్ నెంబర్లకు మాత్రమే ఫోన్ చేసుకునే వెసులుబాటు ఉంటుంది. విద్యార్థుల సౌకర్యం కోసం ఏర్పాటు చేస్తున్న పే ఫోన్లు దుర్వినియోగం కాకుండా ఉండేలా సీసీ కెమెరాలతో పర్యవేక్షించనున్నారు.

**కార్పొరేట్ విద్యా సంస్థల తరహాలో.**

కార్పొరేట్ విద్యా సంస్థల్లో పే ఫోన్ల సౌకర్యం ఉంటుంది. ఇపుడే అవకాశం ఎంజేపీ స్కూళ్లో చదువుకునే బీసీ విద్యార్థులకు వచ్చింది. ప్రభుత్వ పరిధిలోఉన్న మిగిలిన గురుకుల సంక్షేమ పాఠశాల్లో ఈ తరహా టెలిఫోన్ బాక్సులు ఇంకా ఏర్పాటు చేయలేదు. గురుకుల పాఠశాలల్లో చదివేదే అత్యధిక మంది పేద విద్యార్థులే. తమ బిడ్డలను చూసుకోవడం సుదూర ప్రాంతాల్లో ఉండే పేద తల్లిదండ్రులకు ఆర్థిక భారంతో కూడుకున్నది. పే ఫోన్ల ఏర్పాటుతో తమ బిడ్డలతో రోజూ మాట్లాడుకునే అవకాశం తల్లిదండ్రులకు, బంధువులకు, సంరక్షలకు కులుగుతుంది.

**ప్రభుత్వంపై భారం లేదు.**

110 గురుకుల పాఠశాల్లో ఏర్పాటు చేసే పే ఫోన్ల వల్ల ప్రభుత్వంపై ఎటువంటి భారమూ పడడం లేదు. ఎం.ఆర్.కె.ఆర్.ఐటీ సొల్యూషన్‌సంస్థ ఈఫోన్ల ఏర్పాటుకు ముందు కొచ్చింది. విద్యార్థులు చేసుకునే రీ ఛార్జే ఆ సంస్థకు ఆదాయంగా వస్తుంది. కార్పొరేట్ విద్యా సంస్థల్లోనూ ఇదే తరహాలో టెలిఫోన్ బాక్సులు ఏర్పాటు చేస్తుంటారు.

**పే ఫోన్లతో విద్యార్థులకు మేలు..**

సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీసీ విద్యార్థుల విద్యకు అధిక ప్రాధాన్యమిస్తోంది. ముఖ్యంగా బీసీ హాస్టళ్లు, గురుకులాలపై ప్రత్యేక దృష్టి సారించింది. గత ప్రభుత్వం పెట్టిన డైట్, కాస్మోటిక్ ఛార్జీల బకాయిలను అధికారంలోకి రాగానే చెల్లించాం. హాస్టళ్ల మరమ్మతులకు, వసతుల కల్పనకు నిధులు మంజూరు చేశాం. పౌష్టికాహారం అందజేయడంలో మెనూను సక్రమంగా అమలు చేయిస్తున్నాం.

విద్యార్థులకు సన్న బియ్యంతో భోజనం అందిస్తున్నాం. ఇంటిలో ఎందరు పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం నిధులు అందజేశాం. రూ.2,250ల విలువ కలిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర కిట్లు అందజేశాం. గురుకుల పాఠశాలల్లో కంప్యూటర్ లేబ్ లు, ఆర్వో ప్లాంట్లు, ఇన్వర్టర్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం. ఎంజేపీ స్కూళ్లో చదువుకునే విద్యార్థులకు ఆరోగ్య భద్రతతో కూడిన విద్య అందించడమే లక్ష్యం. 110 ఎంజేపీ స్కూళ్లో పే ఫోన్లు ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఎంతో మేలు కలుగుతుంది. తమ వారితో రోజూ మాట్లాడుకునే అవకాశం కలుగుంది. దీనివల్ల విద్యార్థుల్లో మానసిక ధృడత్వం పెరిగి విద్యపై మరింత దృష్టి పెట్టే అవకావం కలుగుతుంది.

## ఎర్రసముద్రగర్భంలో ఇంటర్నెట్‌కేబుల్ కట్

### భారత్ సహా పశ్చిమ, తూర్పు ఆసియాదేశాల్లో నెట్ సేవలకు అంతరాయం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** ఎర్ర సముద్రంలో సముద్రగర్భ కేబుల్ తెగిపోవడం వల్ల భారతదేశం, పశ్చిమ తూర్పు సహా ఆసియాలోని కొన్ని ప్రాంతాల్లో ఆదివారం ఇంటర్నెట్ సదుపాయం అంతరాయం ఏర్పడింది. అయితే ఈ సంఘటనకు కారణమేమిటో వెంటనే స్పష్టంగా తెలియలేదు. ఎర్ర సముద్రంలో నీటి అడుగున ఆప్టిక్ కేబుల్స్ తెగిపోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీని కారణంగా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు ఇంటర్నెట్ సమస్యను ఎదుర్కొంటున్నాయి. ఇది మైక్రోసాఫ్ట్ అజూర్‌పై కూడా పెద్ద ప్రభావాన్ని చూపింది. ఎర్ర సముద్రంలో వేసిన కేబుల్ ప్రపంచవ్యాప్తంగా ఇంటర్నెట్ యాక్సెస్ లో కీలక పాత్ర పోషిస్తోంది. యూరప్‌ఆసియా మధ్య నడిచే ఇంటర్నెట్‌లో ఎక్కువ భాగం ఈ వైర్లకు



అనుసంధానించబడి ఉంటుంది. ఈ సమయంలో ప్రపంచ ఇంటర్నెట్ ట్రాఫిక్‌లో 17% అంతరాయం కలిగించడానికి ఇదే కారణం. దెబ్బతిన్న కేబుల్స్‌లో సీకామ్, టిజిఎన్-ఇఎ, ఎఎఇ-1, ఇఐజి వంటి ప్రధాన వ్యవస్థలు ఉన్నాయి. ఇవి ఖండాల మధ్య డేటా ప్రవాహంలో ఎక్కువ భాగాన్ని అంతరాయం కలిగించాయని నిపుణులు చెబుతున్నారు. ఇంటర్నెట్ కేబుల్ విచ్చిన్నం మైక్రోసాఫ్ట్ వారి అజూర్‌పై పెద్ద ప్రభావాన్ని చూపింది. మైక్రోసాఫ్ట్ అజూర్ వినియోగదారులు ట్రాఫిక్‌లో, ముఖ్యంగా ఆసియాయూరప్ మధ్య సమస్యలను ఎదుర్కోవచ్చని తెలిపింది. కంపెనీ ప్రకారం, ఈ వైర్లను రిపేర్ చేయడానికి సమయం పట్టవచ్చు. కాబట్టి ప్రస్తుతం ఇతర మార్గాల ద్వారా డేటాను పంపుతున్నారు. వినియోగదారులపై ఈ సమస్య ప్రభావాన్ని తగ్గించడానికి టెక్నికల్ సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. అయితే, కేబుల్స్ ఎలా తెగిపోయాయో అధికారులు ఇంకా కనుగొనలేకపోయారు. ఎర్ర సముద్రంలో జరిగిన మునుపటి సంఘటనలు తరచుగా వాణిజ్య నౌకలు వేసిన యాంకర్లు కారణంగా జరుగుతాయని చెబుతున్నారు. కానీ కొన్ని సందర్భాల్లో ఉద్దేశపూర్వక విధ్వంసం సరికి ఉండవచ్చని అంటున్నారు. ఈ ప్రాంతంలో కొనసాగుతున్న వివాదం కారణంగా, ముఖ్యమైన డిజిటల్ మౌలిక సదుపాయాలను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకుని, ప్రపంచ కనెక్టివిటీని ప్రభావితం చేస్తాయని నిపుణులు అనుమానిస్తున్నారు. దీంతో పాటు, యెమెన్ హౌతీ తిరుగుబాటుదారులు ఎర్ర సముద్రంలోని ఇంటర్నెట్ కేబుల్‌లను దెబ్బతీసే అవకాశం ఉందని ఆందోళనలు కూడా వ్యక్తమవుతున్నాయి. గాజా యుద్ధాన్ని ముగించడానికి ఇజ్రాయెల్‌పై ఒత్తిడి తీసుకురావడానికి ఈ చర్య తీసుకున్నారని వారు అంటున్నారు. అయితే, హౌతీ తిరుగుబాటుదారులు దీని గురించి ఏమీ స్పందించలేదు. ఇంటర్నెట్ యాక్సెస్‌ను పర్యవేక్షించే కంపెనీ నెట్‌బ్లాక్స్, ఎర్ర సముద్రం కింద ఏర్పాటు చేసిన అనేక కేబుల్‌లలో సమస్యల కారణంగా, అనేక దేశాలలో ఇంటర్నెట్ కనెక్షన్ నెమ్మదిగా మారిందని తెలిపింది. ఇందులో భారతదేశంపాకిస్తాన్ కూడా ఉన్నాయి. సౌదీ అరేబియాలోని జెడ్డా సమీపంలోని ఎస్ఎండబ్ల్యు4, ఐఎంఇడబ్ల్యుఇ కేబుల్ వ్యవస్థలో లోపం దీనికి కారణమని కంపెనీ తెలిపింది.



న్యూఢిల్లీలోని శాస్త్రీ పార్క్ మెట్రో స్టేషన్ సమీపంలో ఆదివారం ఆశ్రయం పొందిన ముంపుబాధిత ప్రజలు

## కౌసర్ క్రికెట్ గ్రౌండ్‌లో బాంబుదాడి.. ఒకరు మృతి

**కరాచి, సెప్టెంబరు 7:** పాకిస్థా ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్సులోని ఓ క్రీడా మైదానంపై జరిగిన ఉగ్రదాడి తీవ్ర సంచలనం సృష్టించింది. బజౌర్ జిల్లాలోని ఖార్ తెహ్సిల్‌లో ఉన్న కౌసర్ క్రికెట్ గ్రౌండులో జరుగుతున్న ఒక క్రికెట్ మ్యాచ్‌పై ఉగ్రవాదులు బాంబు దాడికి పాల్పడ్డారు. ఈ దారుణమైన ఘటనలో ఒకరు మరణించగా పలువురు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ఘటన జరిగిన వెంటనే మైదానంలో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. విషయం గుర్తించిన స్థానికులు వెంటనే క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించగా.. చికిత్స కొనసాగుతోంది. భద్రతా బలగాలు, స్థానిక అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. కౌసర్ క్రికెట్ గ్రౌండులో క్రీడాకారులు మ్యాచ్ ఆడుతున్నారు. దీన్ని చూసేందుకు అనేక మంది క్రికెట్ గ్రౌండ్‌కు చేరుకుని వీక్షిస్తున్నారు. ఈ సమయంలోనే ఒక్కసారిగా పేలుడు సంభవించింది. పెద్ద ఎత్తున శబ్దం రావడంతో అక్కడనున్న వాళ్లంతా ఉలిక్కిపడ్డారు. అయితే ఇది ఐఈడీ ద్వారా జరిగిన లక్షిత దాడి అని బజౌర్ జిల్లా పోలీస్ అధికారి వాకస్ రఫీక్ ధృవీకరించారు.

## ఈస్ట్ ఇండియా పెట్రోలియం కంపెనీపై పిడుగులు

>> అవసరంలేదని,వదంతులు నమ్మొద్దని,పరిస్థితి అదుపులోనే ఉందని ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని గణబాబు తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకున్న మల్కాపురం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి గల కరణాలు, పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

## మహిళల వరల్డ్ కప్‌కు విశాఖ ఆతిథ్యం

>> - ఇది ఆంధ్రప్రదేశ్ క్రీడా పునరుజ్జీవనానికి సంకేతం అన్నారు . విశాఖ ఈవెంట్ ద్వారా క్రీడా పర్యాటకం, ఉపాధి, మహిళా క్రీడాకారుల అభివృద్ధి కొత్త దారులు తెరుస్తుంది" అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీఏ జాయింట్ సెక్రటరీ విజయకుమార్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ గిరీష్ దొంగిరి తదితరులు పాల్గొన్నారు.

## మాతా, శిశు వైద్యసేవలకు ఊతం

>> గుంటూరు మెడికల్ కాలేజీ అలమ్నై ఆఫ్ నార్త్ అమెరికా (బిలీదితివితి), కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీ అలమ్నై ఆఫ్ నార్త్ అమెరికా (ళిలీదితివితి)లను మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ అభినందించారు. ఈ బ్లాకుల నిర్మాణాలకు కృషి చేసిన ప్రిన్సిపాళ్లు, సూపరింటెండెంట్లు, సిబ్బందిని మంత్రి ప్రశంసించారు.

## 'సెట్'ల కౌన్సెలింగ్‌కు షెడ్యూలు విడుదల

>> కాల మార్పునకు 16న అవకాశం కల్పించారు. 18న సీట్ల కేటాయింపు,19,20 తేదీల్లో కళాశాలల్లో చేరేందుకు అవకాశం ఇచ్చారు.వ్యాయామ విద్య కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన పీఈసెట్ కౌన్సిలింగ్ ఈ నెల 10 నుంచి జరుగనుంది. రిజిస్ట్రేషన్‌కు ఈ నెల 10-13వరకు,ధృవపత్రాల పరిశీలనకు 11-14 వరకు,వెబ్ ఐచ్చికాల నమోదుకు 14-16 వరకు,ఐచ్చికాల మార్పుకు 17న అవకాశం ఇచ్చారు. 19న సీట్ల కేటాయింపు 22,23 తేదీల్లో కళాశాలల్లో చేరేందుకు అవకాశం కల్పించారు.

## ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడి

>> క్యీవ్‌లోని మంత్రుల భవనం పాక్షికంగా ధ్వంసం అయింది. ఇందులో ఉక్రెయిన్ మంత్రుల నివాసాలు, కార్యాలయాలున్నాయి. శతృదేశం దాడిలో తొలిసారి ప్రభుత్వభవనం దెబ్బతిన్నట్లు ఉక్రెయిన్‌ప్రధాని యూలియా స్విరెడెన్కో తెలిపారు. భవనం మళ్లీ నిర్మించుకోవచ్చు. కానీ ప్రాణాలు తిరిగి తీసుకురాలేమని ఆవేదన వ్యక్తంచేసారు. ప్రపంచదేశాలు మాస్కోపై ఆంక్షలు విదించాలని పిలుపునిచ్చారు. అధ్యక్షుడు జెలెన్స్కీ ఈ దాడులను తీవ్రంగా కండించారు. రాజకీయ కక్షతోనే క్రెమ్లిన్ ఇలా దాడులుచేస్తోందని, దృఢసంకల్పంతోనే అడ్డుకోవచ్చని వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్‌కూడా రష్యాకు చెందిన ద్రుజ్బా చమురుపైప్‌లైన్‌పై ప్రతీకార దాడులుచేసింది.

## కొత్త మెడికల్ కాలేజీలు ప్రైవేటు పరం లేదు: మంత్రి దుర్గేష్



**విజయవాడ,సెప్టెంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణంపై చేస్తున్నవి అసత్య ఆరోపణలు అని రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్. అన్నారు.ఆయన తన కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటనలో పీపీపీ విధానం ద్వారా నిర్మాణాల్లో వేగం పెరుగుతుంది. నిర్మాణం పూర్తైన అనంతరం కాలేజీలపై నియంత్రణ, యాజమాన్య హక్కు రాష్ట్ర ప్రభుత్వానికే..తద్వారా వైద్య విద్య ఎక్కువ మందికి అందుబాటులోకి వస్తుంది.పీపీపీ విధానంలో నిర్మిస్తున్న కొత్త మెడికల్ కాలేజీలతో పాటు ప్రతి మెడికల్ కాలేజీలో కనీసం 150 ఎంబీబీఎస్ సీట్లు అదనంగా పెరిగే అవకాశం.వాస్తవాలను పక్కన పెట్టి రూ.8,500 కోట్ల విలువైన కాలేజీలను రూ.5,000 కోట్లకు బినామీలకు లీజుకు ఇస్తున్నారని వక్రీకరణ చేస్తున్నారు.వైద్య విద్య, ఆరోగ్య సేవలను మెరుగుపరచడానికి కూటమి ప్రభుత్వం నిర్ణయం.ఆర్థిక సమస్యలతో మూలనపడ్డ కాలేజ్ లను మళ్లీ పిపిపి విధానంలో పట్టాలు ఎక్కించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది.సుదీర్ఘ కసరత్తు చేసి కేబినెట్ లో సమగ్రంగా చర్చించి తీసుకున్న నిర్ణయాన్ని వైసీపీ తప్పుడు ప్రచారంతో ప్రజలను తప్పు దోవ పట్టించడం సరైన విధానం కాదుసెల్ఫ్ ఫైనాన్స్ విధానం అని మెడికల్ సీట్ల ఫీజును రూ.12 లక్షలు చేసి అమ్మకానికి పెట్టే విధానాన్ని తెచ్చిన గత ప్రభుత్వం నేడు పిపిపి విధానాన్ని తప్పు పట్టడం విచిత్రంగా ఉందితాము 17 మెడికల్ కాలేజీలు కడితే కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేట్ పరం చేస్తుందని జగన్ చేస్తున్నది విష ప్రచారమన్నారు అన్ని కాలేజ్ లకు కలిపి రూ.8,500 కోట్లు ఖర్చు పెట్టాల్సి ఉండగా వైసీపీ హయాంలో కేవలం 17 శాతం మాత్రమే ఖర్చు పెట్టారు.గత ప్రభుత్వ హయాంలో 5 కాలేజీలు నిర్మించినట్లు చెప్పుకొంటున్న కాలేజీల్లోనూ కనీసం సిబ్బందిని కూడా నియమించని వైనం. అందుబాటు లో లేని హాస్టళ్లు, అడ్మినిస్ట్రేషన్ విధానం. వాటిలో క్లాసులు కూడా ప్రారంభం కాలేదు. మరి మిగతా వాటి పరిస్థితి ఏంటి?:మంత్రి కందుల దుర్గేష్ ప్రశ్నించారుఅర్థాంతరంగా ఆగిపోయిన ప్రాజెక్టులను పూర్తి చేసి వినియోగంలోకి తెచ్చేందుకు కూటమి ప్రభుత్వం కసరత్తు:మంత్రి కందుల దుర్గేష్.. 2023- 24 విద్యా సంవత్సరంలో విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాలలో అరకొర వసతులతోనే కళాశాలలు ప్రారంభం.కూటమి ప్రభుత్వం వచ్చాక 2024-25లో పాడేరులో మెడికల్ కళాశాల ప్రారంభం అవుతుంది.మార్కాపురం, ఆదోని, మదనపల్లె, పులివెందుల, నర్సీపట్నం, అమలాపురం, పాలకొల్లు, బాపట్ల, పెనుకొండ కళాశాలల నిర్మాణాన్ని కూడా వేగంగా పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయమన్నారు..నేషనల్ మెడికల్ కమిషన్ నిబంధనలకు అనుగుణంగా కాలేజీలను అప్‌గ్రేడ్ చేసి, ఏడాదిలో కనీసం ఒక్కో కాలేజ్ లో 100 ఎంబీబీఎస్ సీట్లతో కళాశాలను ప్రారంభించాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది:మంత్రి కందుల దుర్గేష్.పీపీపీ విధానంలో మెడికల్ కాలేజ్ లు పూర్తి చేసి సీట్లు అందుబాటులోకి తెస్తుంటే ప్రైవేట్ పరం అంటూ గగ్గోలు చేస్తున్న గత పాలకులకు విద్యార్థుల భవిష్యత్ పట్టదా?:మంత్రి కందుల దుర్గేష్. ప్రశ్నించారు.వైద్య విద్య పేద విద్యార్థులకు దూరం అవుతుందన్న ఆరోపణ పూర్తిగా అవాస్తవమన్నారు.

# తిరుమల సమాచారం

## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.10లక్షల విరాళం



**తిరుమల,సెప్టెంబరు 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో భక్తులకు రుచిగా శుచిగా అన్నప్రసాదాలు వడ్డిస్తున్న వెంగమాంబ అన్నప్రసాదం ట్రస్ట్‌కు దాత 10లక్షలు రూపాయలు విరాళవిచ్చాడు. ఆదివారం ఉదయం తిరుపతికి చెందిన తిరుమలతిరుపతి హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎండి నాగరాజునాయుడు విరాళాన్ని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరికి అందజేశారు.

## శ్రీవారి సేవలో సుప్రీంకోర్టు జడ్జి నరసింహ



**తిరుమల,సెప్టెంబరు 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని ఆదివారం ఉదయం నైవేద్యవిరామసమయంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నరసింహ కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. కుటుంబంతో కలసి వచ్చిన ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీవారి దర్శనం బాగా జరిగిందని, తిరుమలలో ఏర్పాట్లు బావున్నాయని తెలిపారు.

## 16న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

### 15న విఐపి దర్శనాల సిఫార్సులకు బ్రేక్



**తిరుమల,సెప్టెంబరు 7 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామికి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు గాను ఈనెల 16వతేదీ మంగళవారం ఆలయంలో ఆలయ శుద్ది నిర్వహించనున్నారు. మంగళవారం ఉదయం 6గంటల నుంచి 11గంటల వరకు పరమ పవిత్రంగా, ఒక యజ్ఞంలా నిర్వహిస్తారు. ఆలయంలోపల ఆనందనిలయం నుంచి బంగారువాకిలి, వెండివాకిలి, మహద్వారం వరకు ఆలయంలోపల ఉప ఆలయాలు, ఆలయ ప్రాంగణం పూజాసామాగ్రి తదితర వస్తువులను సుగంధద్రవ్యాలు నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గంధంపొడి, కుంకుమ, కిచిలీగడ్డ తదితర వాటితో కలగలిపిన నీటితో శుద్ధిచేస్తారు. ఆ సమయంలో స్వామివారి మూలవిరాట్టును శ్వేత వస్త్రంతో పూర్తిగా కప్పి ఉంచుతారు. ఏడాదిలో నాలుగుదఫాలుగా కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం చేపడతారు. ప్రతి ఏడాది స్వామివారి బ్రహ్మోత్సవాలు, ఉగాది ఆస్థానం, వైకుంఠ ఏకాదశి,ఆణివార ఆస్థానం ముందు మంగళవారాలు ఆలయ శుద్ది జరుగుతుంది. మంగళవారం అష్టదళపాదపద్మారాధన సేవరద్దుచేశారు. 16వతేదీ విఐపి బ్రేక్ దర్శనాలు రద్దయ్యాయి.

## 22నుంచి తాతయ్యగుంట గంగమ్మకు నవరాత్రి మహోత్సవాలు



**తిరుపతి,సెప్టెంబరు 7ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమజిల్లాల్లోనే ఎంతో ప్రాశస్త్యం కలిగిన, తిరుపతి నగరగ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో ఈనెల 22వతేదీ నుండి నవరాత్రి మహోత్సవాలు జరగనున్నాయి. ఈ తొమ్మిదిరోజులు ఒక్కోరోజు ఒక్కో అలంకారంలో గంగమ్మ భక్తులకు దర్శనమిస్తారు. దేవీశరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని గంగమ్మ ఆలయంలో ఉభయదారులు భక్తులకు సేవలందిస్తారు. 22వతేదీ సోమవారం ఉదయం శుక్లపాద్యమిరోజు మహాగణపతిపూజ, కలశస్థాపనతో ఆరంభమవుతాయి. 23వతేదీ మంగళవారం బాలత్రిపురసుందరీదేవి ఆలంకారంలో, 24వ తేదీ గాయత్రిదేవి అలంకారం, 25న అన్నపూర్ణాదేవి ఆలంకారం, 26న మహాలక్ష్మీదేవిగా, 27న లలితాత్రిపురసుందరిదేవిగా, 28న వారాహిదేవిగా, 29న సరస్వతిదేవి అలంకారంలో, సెప్టెంబర్ 30న దుర్గాదేవిగా, అక్టోబర్ 1వతేదీ మహిషాసురమర్ధినీదేవి అలంకారంలో, 2వతేదీ రాజరాజేశ్వరిదేవి అలంకారంలో గంగమ్మ భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఆలయంలో ఆ తొమ్మిదిరోజులు ప్రతిరోజూ ఉదయం 7గంటలకు అభిషేకం, 8గంటలకు హోమం, 9గంటలకు సహస్రనామార్చన, సాయంత్రం 6.30గంటలకు ఊంజల్‌సేవ ఉంటుంది. భక్తులు దేవీనవరాత్రుల్లో అమ్మవారిని దర్శించుకుని కృపకు పాత్రులు కావాలని ఆలయ ఇఒ జయకుమార్ కోరారు.

## ప్రపంచ తెలుగు మహా సభలకు తమిళనాడు గవర్నర్ రవికి ఆహ్వానం

**విజయవాడ,సెప్టెంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర సారస్వత పరిషత్, ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో 3,4,5 జనవరి 2026 న నందమూరి తారక రామారావు వేదికపై గుంటూరు, అమరావతిలో నిర్వహించనున్న 3 వ ప్రపంచ తెలుగు మహాసభలకు తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్. రవి ని కలసి ఆహ్వానించినట్లు పరిషత్ అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు. తమిళనాడులోని హోసూరు, కోయంబత్తూర్, మదురై, చెన్నై , తంజావూర్, సేలం, తిరుత్తణి , కంచి, చిదంబరం పలు ప్రాం తాలనుండి తెలుగు మహా సభలకు తెలు గుప్రజలు హాజరు కానున్నారని గవర్నర్ ఆర్.ఎన్.రవికి డా.గజల్ శ్రీనివాస్ విన్నవించారు.

జనవరి 3 వ తేదిన ఉదయం 10గంటలకు జరిగే మహాసభల ప్రారంభోత్సవ సభకు విశిష్ఠ అతిథిగా వచ్చి తెలుగు ప్రజలను ఉద్దేశించి ప్రసంగించేందుకు తమిళనాడు గవ ర్నర్ సుముఖత చూపారని డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు.

## ఫిజియో థెరపిస్టులకు మంత్రి సత్యకుమార్ శుభాకాంక్షలు

**విజయవాడ,సెప్టెంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** ఫిజియో థెరపిస్టులకు కూటమి ప్రభుత్వం శుభాకాంక్షలు తెలియజేసింది. ప్రతి ఏటా సెప్టెంబర్ 8న ప్రపంచ ఫిజియో థెరపీ డేను జరుపుకుంటున్నారు. అన్ని జబ్బులూ మందులతో నయంకావు. కొన్ని జబ్బులకు ఔషధాలతో పాటు థెరపీ కూడా అవసరం. 1996 నుంచి ప్రపంచ వ్యాప్తంగా సెప్టెంబర్ 8న అవగాహనా కార్యక్రమాల్ని నిర్వ హిస్తున్నారు. ఈ ఏడాది (2025) వృద్ధాప్యంఆరోగ్యం నినాదంతో కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నారు. వృద్ధులకు ఫిజియో థెరపిస్టులందించే సేవలందించే సవలు ఎంతో ముఖ్యమైనవి. బలహీనపడిన కండరాలను బలోపేతం చేయడంలో వీరి సేవలు ఎంతో అవసరం. ఆర్థరైటిస్, వెన్నుపూస సమస్యలను, శరీరం అదుపు తప్పకుండా చేయడంలోనూ వీరందించే సేవల వల్ల మంచి ప్రయోజనాలు చేకూరుతున్నాయి. ప్రత్యేక అవసరాలు గల పిల్లల అభివృద్ధిలో కూడా వీరి సేవలు ప్రశంసనీయమన్నారు.

## ఇస్కో కిసాన్ సెజ్‌కు 2,776 ఎకరాలు

### పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా రాచర్లపాడులో కేటాయింపు, మరిన్ని పరిశ్రమలకూ భూములు

**విజయవాడ,సెప్టెంబరు 7,ప్రభాతవార్త ప్రతినిధి:** ఇస్కో కిసాన్ సెజ్ లిమిటెడ్ సంస్థకు భారీ పారిశ్రామికవాడ ఏర్పాటు చేసేందుకు వీలుగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం రాచర్లపాడులో 2,776.23 ఎకరాలు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సంస్థ ఇక్కడ రూ.870 కోట్ల పెట్టుబడులు పెట్టనుండగా,70 వేల మందికి ఉపాధి లభించనుంది. పలు సంస్థలకు భూమలు కేటాయించేలా రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి(ఎస్ఐపీబీ) ఆమోదం తెలపడంతో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.స్కైరూట్ ఏరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ,ఇంటిగ్రేటెడ్ రాకెట్ తయారీ,అసెంబ్లింగ్ ,టెస్టింగ్,స్టోరేజ్ ఫెసిలిటీ యూనిట్ ఏర్పాటు చేసేందుకు వీలుగా తిరుపతి జిల్లాలో రౌతుసురమాల,బీఎస్‌పురం,కొత్తపాలెం గ్రామల పరిధిలో 300 ఎకరాలు కేటాయించారు. ఇక్కడ స్కైరూట్ ఏరోస్పేస్ రూ.400 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. 300 మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి.శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర మండలంలో ఆర్టిలరీ కమ్యూనికేషన్ షెల్,టీఎన్‌టీ ఫిల్లింగ్,మల్టీమోడల్ హ్యాండ్ గ్రైనేడ్ తయారీ యూనిట్ కోసం హెచ్ఎఫ్‌సిఎల్ సంస్థకు వెయ్యి ఎకరాలు కేటాయించారు. ఇక్కడ ఆ సంస్థ రూ.1040 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది.

870 మందికి ఉపాధి లభించనుంది.జె.కుమార్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ సంస్థకు ప్రైవేటు ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం విశాఖ జిల్లా పెందుర్తి మండలం గుర్రంపాలెంలో 63.67 ఎకరాలు కేటాయించారు.

ఈ సంస్థ రూ.237.71 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. ఇందులో 5 వేల మందికి ఉపాధి దక్కనుంది.అనకాపలి జిల్లా నక్కపలిల మండలం లోని నల్లమట్టిపాలెంలో ప్రైవేటు ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు వీలుగా వరాహ ఆక్వా ఫామ్స్‌కు 93 ఎకరాలు కేటాయించారు.అసోసియేషన్ ఆఫ్ లేడీ అంత్రపెన్యూర్స్ ఆఫ్ ఇండియాకు వైఎస్ ఎంఎస్ఎంఈ ఇంటర్నేషనల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు చిత్తూరు జిల్లా కుప్పం మండలం పాలర్లపల్లెలో 13.70 ఎకరాలు కేటాయించారు.

## చంద్రగ్రహణం ముందే శ్రీవారి ఆలయం తలుపులు మూత

### మధ్యాహ్నమే భక్తులు నిలుపుదల

### తిరిగి తెల్లవారు జామున పునఃప్రారంభం





తిరుమల శ్రీవారి ఆలయం తలుపులు, తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం మూత

**తిరుమల,సెప్టెంబరు 7ప్రభాతవార్తప్రతినిధి:** సంపూర్ణచంద్రగ్రహణం సంభవించడానికి కొన్ని గంటల ముందు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ తలుపులను ఆలయ అధికారులు, అర్చకులు,సన్నిధిగొల్ల మూసివేశారు. మధ్యాహ్నం వరకు క్యూలైన్లలో ఉన్న భక్తులందరినీ త్వరగా ఆలయంలోనికి అనుమతించి వెంకన్న దర్శనం చేయించారు. శనివారం సాయంత్రం నుండి వెలుపల క్యూలైన్లలో ఎవరినీ అనుమతించలేదు. ఆదివారం మధ్యాహ్నం 3.30గంటలకు బంగారువాకిలి తలుపులు, వెండివాకిలి, మహద్వారం తలుపులను మూసివేసి అర్చకులు వరుసగా తాళాలు వేశారు. ఆదివారం సాయంత్రం 3.30గంటలకు మూతబడిన తలుపులు తిరిగి నేటి వేకువజామున 3గంటలకు తెరిచేలా చర్యలు తీసుకుంటారు. ఈ సందర్భంగా ఆలయంలో పూర్తిగా అన్ని దర్శనాలను ముందుగానే రద్దుచేశారు. ప్రతిరోజూలాగే సోమవారం వేకువజామున 3గంటలకు ఆలయశుద్ధి, పుణ్యాహవచనం నిర్వహించిన అనంతరం శ్రీవేంకటేశ్వరస్వామికి సుప్రభాతం, తోమాలసేవ, కొలువు, పంచాంగశ్రవణం, అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు. కాగావేకువజామున 2గంటలకు భక్తులను వైకుంఠమ్ క్యూలైన్లలోనికి అనుమతించనున్నారు. ఆ తరువాత ఉదయం 6గంటల నుండి భక్తులకు స్వామివారి దర్శనం పునఃప్రారంభంకానుంది. గ్రహణం కారణంగా ఆదివారం 12గంటలు పాటు తిరుమలేశుని ఆలయాన్ని మూసివేయడం పరిపాటి. ఆలయ తలుపులు మూసివేసిన కార్యక్రమాన్ని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి,ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, అర్చకులు పర్యవేక్షించారు.గ్రహణం ప్రబావంతో వైకుంఠమ్ క్యూ కాంప్లెక్స్‌లను మధ్యాహ్నం 12గంటలకే మూసివేశారు. అన్నప్రసాద భవనాన్ని మూసి వేయడంతో వెలుపల ఉన్నభక్తులకు 50వేల పులిహోరప్యాకెట్లను సిద్దంచేసి సాయం త్రం అందించారు. 3గంటల వరకు 27,525 మంది భక్తులకు శ్రీవారిదర్శనం కల్పించారు. ఆలయంలోపల ఉపఆలయాలు,లడ్డూ వితరణశాలను మూసివేశారు. **తిరుచానూరు అమ్మవారి ఆలయం మూత:** చంద్రగ్రహణం కారణంగా ఆదివారం సాయంత్రం తిరుచానూరు పద్మావతిఅమ్మవారి ఆలయాన్ని ఆలయ అధికారులు, అర్చకులు మూసివేశారు. మధ్యాహ్నం 2.15గంటలకే ఆలయ తలుపులు మూసివేసి సోమవారం ఉదయం 4గంటలకు తెరుస్తారు. ఉదయం 8గంటల నుండి భక్తులను దర్శనానికి అనుమతిస్తామని ఆలయ డిప్యూటీ ఇఒ పి.హారీంధ్రనాథ్ తెలిపారు. అలాగే టిటిడికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయం, అప్పలాయగుంట ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయం, శ్రీనివాసమంగాపురం కల్యాణవేంకటేశ్వరస్వామి ఆలయాల తలుపులను అధికారులు మూసివేశారు.

## బ్రహ్మోత్సవాల భద్రతకు ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్ట్‌లు, కమాండ్ కంట్రోల్ రూమ్‌లు

### అన్ని అత్యవసర విభాగాలతో సమన్వయంగా సేవలు: ఎస్పీ హర్షవర్ధన్‌రాజు



**తిరుమల,సెప్టెంబరు 7ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి ఈ ఏడాది సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు రెండు వారాల్లో మొదలు కానున్నాయని, అశేషంగా తరలివచ్చే భక్తుల భద్రతకు ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులు, కమాండ్ కంట్రోల్ రూమ్‌లు మరిన్ని ఏర్పాటు చేసుకోవాలని తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధ న్‌రాజు తెలిపారు. అన్ని అత్యవసర విభాగాలతో కలసి సమన్వయంగా ఆ తొమ్మిదిరోజులు అవసరమైనసేవలందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. బ్రహ్మోత్సవాల్లో భక్తుల భద్రత, రద్దీనియంత్రణ, అత్యవసర సమయంలో భక్తులను కాపాడటం, వైద్యసేవలం దించేందుకు మార్గాలు వంటి అంశాలపై ఆది వారం పోలీసు భవనంలో ఎస్పీ హర్షవర్ధన్‌రాజు పోలీసు అధికారులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 24వతేదీ నుండి మొదలుకానున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలకు సంసిద్ధంకావాలన్నారు. గత సంవత్సరం బ్రహ్మోత్సవాల్లో భక్తుల రద్దీ నియంత్రణ, క్యూలైన్ల క్రమబద్ధీకరణ, గరు డసేవరోజు అనుసరించిన వ్యూహంతో చిన్నపాటి పొరబాట్లు, అవాంఛనీయ ఘటనలు లేకుండా చూడగలిగారన్నారు. ఈ సారి అదే వ్యూహంతో మరింత పటిష్టంగా ప్రణాళికాబద్ధంగా పోలీసు అధికారులు సిబ్బంంది పనిచేయాలన్నారు. సమన్వయంతో విధులు నిర్వహించి భక్తులకు మెరుగైన సేవలందించాలని ఎస్పీ సూచించారు. తిరుమలో స్థానికులు నివాసముంటే బాలాజీ నగర్‌తోబాటు పాపవినాశనం ప్రాంతంలో తరచూ నాకాబందీ తరహాలో తనిఖీలు చేయాలన్నారు. ట్యాక్సీడ్రైవర్లు, జీపుడ్రైవర్లు భక్తులకు మర్యాదపూర్వక సేవలందించేలా పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వారితో త్వరలోనే అవగాహన సదస్సు నిర్వహించాలన్నారు. తిరుమలలో భక్తులకు సేవాభావంతో సేవలందించాలని, అవసరమైన సమాచారం అందించేలా తర్ఫీదుఅవ్వాలన్నారు. కొండపై ఇన్నర్‌రింగురోడ్డు, ఔటర్‌రింగురోడ్డులపై బ్రహ్మాత్సవాల సమయంలో డ్రోన్‌తో నిఘా ఉంచాలన్నారు. ట్రాఫిక్ రద్దీ సమయంలో వాహనదారులకు సూచనలు చేయాలన్నారు. అవసరమైన మేరకు అదనపు ట్రాఫిక్ ప్రాంతాలు గుర్తించి సమస్య లేకుండా చూడాలని తిరుమల డిఎస్పీ విజయశేఖర్‌కు ఎస్పీ సూచించారు. ఆలయం పరిసరాల్లో పటిష్ట భద్రత, నిఘా ఉంచాలన్నారు.

## హిందూమత విధ్వంసానికి వైసిపి కుట్ర

### నందిగామ ఘటనపై బిజెపి నేతల మండిపాటు

**విజయవాడ,సెప్టెంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా నందిగామలో వినాయకుడి మందిరం సమీపంలో వైసీపీ నాయకులు ఇటీవల మాంసాహార భోజనాలు ఏర్పాటు చేయడంపై భాజపా నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా దమనకాండను ఖండిద్దామని పిలుపునిచ్చారు. ఈ మేరకు భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్,కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాసవర్మ, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుపాటి పురంధేశ్వరి ఎక్స్‌లో స్పందించారు. వైకాపా ప్రభుత్వ హయాంలో రామతీర్థం,అంతర్వేదిలలో చోటు చేసుకున్న ఘటనలను ప్రస్తావించారు. పల్లెల్లోమత మార్పిళ్ళతో హైందవ మత ధ్వంస రచనను ప్రోత్సహించిన దుర్మార్గులు గణేశుడి మండపాల్లో మాంసాహారాన్ని పంపిణీ చేసిన సనాతన వ్యతిరేకులు అంటూ వైసిపీ నేతల పనితీరునే ఖండించారు.హిందువుల మనోభావాలు దెబ్బతీసిన నందిగామ ఘటనకు భాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసకోవాలని, ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని అనకాపల్లి ఎంపీ సిఎం రమేశ్ ఎక్స్‌లో పేర్కొన్నారు. గణపతి మండపం పరిసరాల్లో మాంసాహార భోజనం వడ్డించి హిందువుల మనోభావాలను వైకాపా దెబ్బతీసింది.ఇవన్నీ హిందూ సాంప్రతాయాలు, ఆచారాలు, విశ్వాలసాలపై వైకాపా చేస్తున్న నిరంతర దాడులకు నిదర్శనం అని ధ్వజమెత్తారునందిగామలో హిందువుల మనోభావాలను దెబ్బతీసి వైకాపా చర్య దారుణమని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ ఎక్ స్‌లో పేర్కొన్నారు. రామతీర్థంలో శ్రీరామ విగ్రహ ధ్వంసం అంతర్వేదిలో రథ దహనం,వినాయక చవితి ఉత్సవాలపై ఆంక్షలు వైకాపా హిందూ వ్యతిరేక ధోరణికి నిదర్శనాలన్నారు. నందిగామ ఘటనకు భాధ్యతలైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటివి పునరావృతం కారుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.ఎన్టీఆర్ జిల్లా నందిగామలో వినాయకుడి పందిరి సమీపంలో వైకాపా నాయకులు మాంసాహార భోజనాలు ఏర్పాటు చేయడం హిందువుల మనోభావాలన్ని దెబ్బ తీయడమేనని మంత్రి నారా లోకేష్ మండిపడ్డారు. ఈ చర్యను తీవ్రంగా ఖండించారు. జగన్ హిందూ వ్యతిరేకి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మత సామరస్యాన్ని,మన సంస్కృతి,సాంప్రదాయాల్ని అవమానించే ఇలాంటి చర్యల్ని సహించబోమని ఎక్స్‌లో పేర్కొన్నారు.

## ఎపిలో సంవిత్ పాఠశాల ప్రారంభించండి

### నిర్మలానందనాథ స్వామిని కోరిన మంత్రి లోకేష్

**విజయవాడ,సెప్టెంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** కర్ణాటక రాష్ట్రం మండ్య జిల్లాలో మంత్రి నారా లోకేశ్ పర్యటించారు. ఈ నేపథ్యంలో ఆదిచుంచనగిరి మహాసంస్థాన మఠాన్ని ఆయన సందర్శించారు. క్షేత్రంలోని శ్రీకాల భైరవస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహకులతో మాట్లాడి మఠం ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. ఈ క్షేత్రానికి 1,800 ఏళ్ల చరిత్ర ఉందని తెలిపారు. ఈ మేరకు మఠం 72వ పీఠాధిపతి జగద్గురు నిర్మలానందనాథ స్వామి ఆశీర్వాదం పొందినట్లు లోకేశ్ స్పష్టం చేశారు. మఠం ఆధ్వర్యంలో పాఠశాలలు, మెడికల్ కాలేజీ, ఆసుపత్రి, యూనివర్సిటీలను నిర్వహించడం గొప్ప విషయమని మంత్రి లోకేశ్ కితాబిచ్చారు. పాఠశాలల నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. పేద విద్యార్థులకు ఎలాంటి ఖర్చు లేకుండా 6వ తరగతి నుంచి ఇంటర్ వరకూ అన్ని వసతులతో కూడిన విద్యను అందిస్తున్నట్లు మఠం నిర్వాహకులు ఆయనకు చెప్పుకొచ్చారు. ఇంటర్ పూర్తయిన తరువాత ఏ రాష్ట్రంలో డిగ్రీ చదవాలనుకున్నా మఠం ఆర్థిక సహాయం అందిస్తుందని వారు వివరించారు. దీంతో ఆంధ్రప్రదేశ్‌లోనూ పేద విద్యార్థులకు ఉపయోగపడేలా సంవిత్ పాఠశాల ప్రారంభించాలని కోరినట్లు లోకేశ్ తెలిపారు. తన వినతికి పీఠాధిపతి జగద్గురు నిర్మలానందనాథ స్వామి అంగీకారం తెలిపినట్లు లోకేశ్ వెల్లడించారు.



నిర్మలానందనాథ స్వామి ఆశీర్వాదం అందుకుంటున్న నారా లోకేష్


**WARORA-KURNOOL TRANSMISSION LIMITED**

Warangal New S/s, Zaffergadh Mandal, Jangaon, Telangana- 506 252.
(Tel: +911204247182), CIN: U40300GJ2015PLC156122

**NOTICE INVITING TENDER**

Warora-Kurnool Transmission Limited invites bids against enquiry no. **MDF/OPGW/25-26/0925** for the following package: **"Appointment of an agent to monetize dark fiber in the Optical Ground Wire infrastructure under a unified initiative"**

The bid documents including pre-bid meeting details, Addendum/ Corrigendum (if any) will be made available to interested bidders via e-mail- tenders@zrc-in.com. The last date for submission of queries via the above-mentioned e-mail is 12.09.2025, 11.00 Hrs. The due date for submission is 30.09.2025, 11.00 Hrs.



Rc.No.1331/2025/A/Dt.06.09.2025 O/o the Revenue Divisional Officer, Anakapalli

**Form-1**

**NOTIFICATION OF DECLARATION OF INTENTION TO UNDER TAKE LANDPOOLING SCHEME IN ANAKAPALLI NORTH-2VILLAGE IN ANAKAPALLI MANDAL OF ANAKAPALLI DISTRICT**

References:G.O.Ms.No.146, MA & UD (M) Department, dated 30.07.2025.

1. In pursuance to the reference cited, the Competent Authority declares the intention to notify the area specified in Schedule-1 for land pooling scheme and calls for:
   (i) Objections and suggestions in form-2 from interested persons within 60 days from the date of publication ofthis notification; and
   (ii) Applications from willing land owners in Form-3, for the lands specified in schedule-2 expressing consent to participate in the land pooling scheme. The applications shall reach the competent Authority within (60) days from the date of publication of this notification in the village.
2. A copy of the plan of proposed area for the land pooling scheme is kept open for inspection of the land owners including the public at the office of the competent Authority for Land Pooling Scheme during office hours and also in the website of the Authority i.e. (www.vmrda.gov.in).
3. The Competent Authority will conduct stakeholder consultations in the villages as given below in order to explain the details of the scheme.

| Date (1) | Time (2) | Revenue Village (3) | GVMC Zone No 7 (4) | Habitations (5) | Venue (6) |
|---|---|---|---|---|---|
| From 07.10.2025to 06.11.2025 | Between 10.00 AM to 5.00 PM | Anakapalli North-2 | Anakapalli North-2 | Anakapalli North-2 | Satya-narayana Swamy Temple |

4. Any objections or suggestions which are received after the due date or which do not clearly explain the nature of the objector's interest in the proposed lands are liable to be summarily rejected.
5. The objections and suggestions received within the time limit will be enquired into at 11:00 A.M. in **between07.11.2025to 21.11.2025**at the **Tahsildar office, Anakapalli Mandal**and the concerned objectors will be at liberty to appear in person or through Advocate to adduce documentary evidence or statement recorded by the Competent Authority in support of their objections.

Enclosures: (1) Filing objections/suggestions in Form-2
(2) Consent applications from the land owners in Form-3

Place: Anakapalli
Date:06.09.2025

Sd/-Shaik Aaisha
Competent Authority for Land Pooling&
Revenue Divisional Officer, Anakapalli,
Anakapalli District.

*Schedule -1*

**AREA UNDER LPS**

**District:Anakapalli Mandal:Anakapalli**

| Sl. No | Revenue Village | RSR Extent: Sy. No. | RSR Extent: Extent (Ac.) | GVMC Zone No 7 | Hamlet (s) covered | Habitation | Habitation code as in census |
|---|---|---|---|---|---|---|---|
| 1 | Anakapalli North-2 | 1541P, 1553P,1554P, 1555P,1556P, 1557P,1558P, 1560P,1561P, 1562P,1563P, 1564P,1565P, 1566P,1571P, 1572P | 57.18 | Anakapalli North-2 | Anakapalli North-2 | Anakapalli North-2 | 802949 |
| | | Total | 57.18 | | | | |

Place: Anakapalli
Date:06.09.2025

Sd/-Shaik Aaisha
Competent Authority for Land Pooling&
Revenue Divisional Officer, Anakapalli,
Anakapalli District.

*Schedule-2*

**DETAILS OF AREA UNDER LPS**

**District:AnakapalliMandal:AnakapalliRevenue Village:Anakapalli North-2**

| S. No. | RSR: Sy. No | RSR: Sub-division | RSR: Total extent (Ac) | Land category: Classification | Name | Extent under LPS (Ac.) | Boundaries (Sy.No / S.D No.): North | South | East | West |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | The details will be published in October,2025. | | | | | | | | | |

Place: Anakapalli
Date:06.09.2025

Sd/-Shaik Aaisha
Competent Authority for Land Pooling&
Revenue Divisional Officer, Anakapalli,
Anakapalli District.

వార్త

జన్మనిచ్చిన తల్లిదండ్రులను పూజనీయులుగా
చూడలేనివారు దైవారాధన చేయడం
శుద్ధ దండగ.

-సెక్కర్


# ఆశలు అడియాసలాయెనే!

'అనుకున్నదొకటి, అయినదొకటి కాగా శ్వేత సౌధాధిపతి డొనాల్డ్ ట్రంప్ ఇప్పుడు తల పట్టుకుని కూర్చున్నారు. అగ్రదేశాల మధ్య ఆవేశకావేశాలు చల్లారుతున్నాయనుకున్న తరుణంలో ట్రంప్ వారితో సఖ్యతకోసం తాపత్రయపడకుండా మరోసారి సాటి అగ్రదేశాలతో గిల్లికజ్జాలకే ప్రయత్నిస్తుండటం విశేషం. పదేపదే మూడు యుద్ధాలను ఆపానని గొప్పగా చెప్పుకునే ట్రంప్ భారత్, రష్యాలపై అదనపు సుంకాలంటూ అదలించినా బెదిరించినా ఏదేశాధినేతా కాస్తయిన జంకలేదు. గతంలో ఏడు యుద్ధాలను ఆపినట్లు చెప్పిన నోటితోటే ఆయన మాట మార్చి అంకె తగ్గించి మూడుకు సరిపెట్టుకున్నారు. రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం రాజీ కుదిరితే మాత్రం నాలుగు అనేవారే. వైట్‌హౌస్‌లో జరిగిన టాప్ టెక్ కంపెనీల సిఇఓల విందు సమావేశంలో ఆయన మాటలు విడ్డూరంగా తోచాయి. పరిష్కరించలేరని ఎంతో మంది అన్నా తాను పరిష్కరించగలిగానని గొప్పగా చెప్పుకున్నారు. ఈ మధ్య ఆయన మాటలు వింటుంటే అగ్రరాజ్యాధిపతి మాట్లాడాల్సిన మాటలేనా? ఇవి అన్నధోరణి వినిపిస్తోంది. ఇదోరకం వాచాలత. రష్యాతో భారత్‌మైత్రిని 'కటీఫ్' చేస్తే ఉక్రెయిన్ యుద్ధం ఆగుతుందని నమ్మకం కాలబోలు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో సమావేశమయ్యాక పుతిన్‌ను బెదిరించి లాభం లేదనుకున్నారో ఏమో! ఆ విషయాన్ని తేలికగా చెప్పేసారు. ఏ మాత్రం లౌక్యం లేకుండా ట్రంప్ చెప్పడాన్ని చూస్తే ఆశ్చర్యమేస్తుంది. భారత్ ఎలానూ లొంగేట్టు లేదు. అయినా ఓ ప్రయత్నం చేశారు. అధిక సుంకాలు వడ్డిస్తానని హెచ్చరించారు. కానీ భారత్ దిగి రాలేదు. తాజాగా చైనాకు కూడా వల విసిరారు. బెదిరించారు. చైనా వాణిజ్యాన్ని దెబ్బకొట్టేందుకు చేయగలిగినదంతా చేశారు. అమెరికాకు చెందిన యాపిల్, గూగుల్, మెటా, మైక్రోసాఫ్ట్ సిఇఓలతో సమావేశమై ఇతర దేశాల్లో పెట్టుబడులు పెట్టడం ఆపాలని కోరారు. 'విదేశాల్లో పెట్టుబడులు పెట్టడం ఇక చాలు. స్వదేశానికి వచ్చేయండంటూ' ఆయా కంపెనీలు అమెరికాలో పెట్టే పెట్టుబడుల సమాచారాన్ని పెట్టుబడి పెట్టగల సామర్థ్యాన్ని తెలుసుకుని మరీ సంతృప్తి పడ్డారు. ఇతర దేశాల్లో పెట్టుబడులు కుదరదంటూ వారి ప్రయత్నాలను భగ్నం చేశారు. ఇంత జరిగినా భారత్, రష్యాలు చైనా చెంతకే చేరాయని ట్రంప్ ఇట్టే గ్రహించారు. తన వ్యూహానికి దేశాలు పడలేదని అర్థం చేసుకోడానికి ఎంతో కాలం పట్టలేదు. భారత్, రష్యాలను చైనాకి దగ్గర చేసేందుకు ఉపయోగపడిన తన వ్యూహాత్మక తప్పిదాన్ని గుర్తుకు తెచ్చుకుని బాధపడ్డారు. ఈ విషయాలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ తన సొంత సోషల్ మీడియా వేదిక 'ట్రూత్' ద్వారా వెల్లడించారు. ఇటీవల టియాంజిన్‌లో షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సులో చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్, భారత ప్రధాని నరేంద్రమోడీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌లు భేటీకావడం ట్రంప్‌కు అసలు నచ్చినట్లు లేదు. ట్రంప్ ప్రభుత్వం ఆగ్రహంతో ఉంది. అదే విషయాన్ని ట్రంప్ తన అక్కసును సొంత వేదిక ద్వారా బయట పెట్టారు. ఆయా దేశాలకు తామెంతో సేవ చేసినట్లు స్నేహ హస్తమందించినట్లు చెప్పుకుంటూ ఆందోళన వెలిబుచ్చారు. చైనా విజయం కోసం పెద్ద సంఖ్యలో అమెరికన్లు మరణించారని, వారి పరాక్రమాన్ని, త్యాగాలను గుర్తుంచుకోవాల్సిన అగత్యం చైనాకు ఉందని గుర్తుచేయడాన్ని బట్టి చైనా భారత్ రష్యాలతో కలిసి సాగడం ఇష్టంలేదన్న విషయాన్ని అర్థం చేసుకోవాలి. అమెరికాకు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నందుకు పుతిన్, జిన్‌పింగ్‌కు శుభాకాంక్షలు తెలియచేస్తున్నట్లు ట్రంప్ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. మోడీ, జిన్‌పింగ్, పుతిన్‌లు కలిసి ఉన్న ఫొటోను షేర్ చేస్తూ చేసిన వ్యంగ్యప్రస్తావనను బట్టి ట్రంప్ తన పాచిక పారలేదని ఆందోళన పడుతున్నట్లుంది. ఇదిలా ఉండగా ఆది నుంచి రష్యాచమురు కొనుగోలుపైభారత్‌ను పదేపదే హెచ్చరించిన అమెరికా పాలకులు తమ పట్టు వదిలి కిందకు రాలేదు. యుద్ధావేశాలు మరింతగా పెరిగాయి. తప్పితే ఏమాత్రం ఎవరూ దిగివచ్చే పరిస్థితి లేదు. వారి మధ్య ఎవరూ ఒడంబడికలు ప్రతిపాదించే స్థాయిలో లేరు. తీరా ట్రంప్ వ్యాఖ్యలు వింటేనే ఏ దేశమూ అంగీకరించేందుకు సిద్ధంగా లేదు. ట్రంప్ వందిమాగధులు కూడా సాటి అగ్రదేశాల పట్ల ముఖ్యంగా భారత్, రష్యాల పట్ల ఏ మాత్రం గౌరవప్రదంగా ప్రవర్తించే తీరులో లేరు. భారత్ పాలకులు వాషింగ్టన్‌ను ఎక్కువకాలం ధిక్కరించలేరని అమెరికా వాణిజ్యమంత్రి హవార్డ్ బట్నిక్ అంటున్నారు. కెనడా దేశం గతంలో అమెరికాతో గొడవపడి టారిఫ్‌లను ఎదుర్కొన్నా దిగిరాక తప్పలేదని అదే తరహాలో భారత్ తనవైఖరిని మార్చుకొనక తప్పదన్నారు. అంతేకాదు కేవలం ఒకటి, రెండు నెలల్లో భారత్ అమెరికాతో రాజీకి వస్తుందని, వారు క్షమాపణలు కోరతారన్న ఆశాభావంతో ఉన్నారు. 50శాతం సుంకాల నుంచితప్పించుకోడానికి భారత్‌కు ఒక అవకాశమిస్తున్నామంటూ అహంకారపూరితంగా అమెరికా పాలకులు గేలిచేస్తున్నారు. అగ్రదేశాలతో అమెరికా సంబంధాలను తన అహంభావానికి బలిపెడ్తూనే మరోపక్క మౌంట్ రష్మోర్‌లో అమెరికా జాతి నిర్మాణంలో దిగ్గజాలైన మాజీ అధ్యక్షులు జార్జ్‌వాషింగ్టన్, థామస్ జెఫర్సన్, థియోడర్ రూజ్‌వెల్ట్, అబ్రహాంలింకన్‌ల సరసన తన శిల్పంకూడా ఉండాలన్న ట్రంప్ ఆకాంక్షలకు చోటులభించే అవకాశం కనపడటం లేదు. ఆ పర్వతంపై మరో ముఖాన్ని చెక్కడం ఆచరణ సాధ్యంకాదని శిల్పులు తేల్చేశారు. ఆసియా దేశాలతో అమెరికన్‌ల ఆశలు, ఆకాంక్షలు తీర్చుకోవాలంటే ట్రంప్‌వైఖరిలో మార్పు అత్యవసరం.



జ్ఞానం వంశపారంపర్య హక్కు కాదు, ఎవరికి వారు కష్టపడి ఆర్జించుకోవల్సిందే.

స్వామి వివేకానంద



మీరు చేయబోయే పని ఆధారంగా పేరు ప్రఖ్యాతులు పొందలేరు. చేసిన పని ద్వారా మాత్రమే.


హెన్రీఫోర్డ్

# అక్షరజ్ఞానం అందరి హక్కు

**ఏ దేశమైనా స్థిరమైన ఆర్థికాభివృద్ధి సాధించాలంటే 80 అక్షరాస్యత కలిగి ఉండాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అక్షరాస్యత సాధనలో చిత్తశుద్ధిగా వ్యవ హరించాలి. నిరక్షరాస్యత నిర్మూలన కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేసి, ఫలితాలు రాబట్టాలి. నిర్బంధ విద్యా హక్కు చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలి. అందరికీ విద్యచేరువ కావాలంటే ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేయాలి. బాలికా విద్యను ప్రోత్సహించాలి. రాష్ట్రంలోని ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో నైతిక విలువల బోధనకు కేరళ తరహా వ్యవస్థ ఏర్పాటుకు కృషి చేయాలి. సాంకేతికతను అందుపుచ్చుకొనేలాగా ఉపాధ్యాయులకు శిక్షణ అందించాలి. అక్షరాస్యత మరింతగా పురోగమించాలంటే మౌలిక వసతులను విస్తృతం చేయాలి. బాలిక విద్య విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక విధానాన్ని రూపొందించాలి. అక్షరంతోనే అభివృద్ధి, అక్షరజ్ఞానం అందరి హక్కు. సంపూర్ణ అక్షరాస్యత లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలి.**

డా. షేక్. జాన్ పాషా

నేటి బాలలే రేపటి పౌరులు. దేశ భవిష్యత్తు నిర్దేశకులూ వారే. జనాభాలో 27 శాతానికి పైగా ఉన్న 14 ఏళ్లలోపు బాలలకు విద్యాబుద్ధులు చెప్పించేందుకు కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోంది. విద్య హక్కు చట్టంతోపాటు సమగ్ర శిక్షఅభియాన్, బేటీ బచావో, బేటి పడావో, మధ్యాహ్న భోజనం, పీఎం శ్రీ స్కూల్స్ , ఖేలో ఇండియా విద్యా కేంద్రాలు, ప్రయాస్ యోజన, ఇ.ఎం.ఆర్.ఎస్ స్కూల్స్, నవోదయ పాఠశాలలు, ఇన్స్పైర్ మనక్ పోటీలు వంటి కార్యక్రమాలను అమలు చేస్తోంది. చదువులకు దూరంగా ప్రాథమిక స్థాయిలో ప్రతి వంద మంది విద్యార్థుల్లో 29మంది మధ్యలోనే చదువు ఆపేస్తున్నారు. వీరిలో ఎక్కువమంది బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారే. ప్రపంచ సగటు అక్షరాస్యత 86.3 శాతం, భారత దేశంలో అది 74 శాతమేనని యునెస్కో నివేదిక వెల్లడించింది. ముఖ్యంగా మహిళల్లో అక్షరాస్యత మనదేశంలో తీసికట్టుగా ఉంది. ప్రతి ఏడాది సెప్టెంబర్ 8వ తేదీని అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీ. 1966వ సంవత్సరం నవంబర్ 17వ తేదీన యునెస్కో సభ్య దేశాల విద్యాశాఖ మంత్రుల మహాసభ అనంతరం 1967వ సంవత్సరం నుండి మానవ హక్కుల గురించి ప్రపంచానికి గుర్తు చేయడం, మరింత అక్షరాస్యత స్థిరమైన సమాజంవైపు అక్షరాస్యత ఎజెండాను ముందుకు తీసుకెళ్లడానికి, అక్షరాస్యతను వ్యక్తులకు, సంఘాలకు అందించడం. ఇది పిల్లల్ల విద్య పైననే కాకుండా వయోజన విద్య మీద కూడా కేంద్రీకరిస్తుందనే ముఖ్యోద్దేశంతో ప్రతి ఏడాది క్రమం తప్పకుండా ఈ అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. అందరికీ నాణ్యమైన, సమానమైన, సమ్మిళిత విద్యను అందించడానికి అక్షరాస్యత అభ్యాసాల ప్రాథమిక ప్రాముఖ్యతను పునరాలోచించడానికి యునెస్కో 1990 సంవత్సరాన్ని 'అక్షరాస్యత సంవత్సరం'గా ప్రకటించి, 2003-2012 దశాబ్దాన్ని 'అక్షరాస్యత దశాబ్దంగా' ప్రకటించింది. 'లిటరసీ ఫర్ ఆల్, వాయిస్ ఆఫ్ ఆల్, లర్నింగ్ ఫర్ ఆల్' అనే అంశాల్ని ఈ దశాబ్ది లక్ష్యంగా నిర్దేశించింది. అక్షరాస్యత అనేది ఐక్యరాజ్యసమితి సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ కోసం ఐక్యరాజ్యసమితి 2030 ఎజెండాలో కీలకమైన అంశంగా పరిగణించబడింది. 7 సం.ల వయసు పైబడిన వారు ఏదో ఒక భాషలో చదవడం, రాయడం వస్తే వారిని అక్షరాస్యులుగా పరిగణిస్తారు. మహాత్మా జ్యోతిబా ఫూలే గారు చెప్పినట్లు 'మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య ఒక్కటే' అని, నోబెల్ బహుమతి గ్రహీత, నిరంతరం అక్షరాస్యత గూర్చి మాట్లాడే మలాల యూసఫ్ జాయ్ చెప్పినట్లు'ఒక పుస్తకం, ఒక పెన్ను, ఒక పిల్ల(వాడు), ఒక ఉపాధ్యాయుడు ఈ ప్రపంచాన్ని మార్చగలరు' అంటే అక్షర జ్ఞానం కలిగిన ప్రతివ్యక్తికి సమాజాన్ని మార్చగలిగే శక్తిఉంటుందని అర్థమవుతుంది. అలాగే ప్రపంచ దేశాల అక్షరాస్యత రేటును గమనిస్తే 100 అక్షరాస్యత సాధించిన ఫిన్లాండ్, లగ్జంబర్గ్, నార్వే, ఉక్రేన్, ఉజ్బెకిస్తాన్, నార్త్ కొరియా దేశాలు అభివృద్ధి చెందిన దేశాలుగా, మెరుగైన జీవన ప్రమాణం కలిగిన దేశాలుగా మనగలుగుతున్నాయి. అదేవిధంగా మన భారతదేశ అక్షరాస్యత రేటును పరిశీలిస్తే 1951లో 18.3శాతం, 2001లో64.8 శాతం, 2011లో 74 శాతంగా నమోదయ్యాయి. అత్యధిక అక్షరాస్యత సాధించిన రాష్ట్రాల్లో మిజోరాం (98.2)మొదటి స్థానం వహించగా లక్షదీప్, త్రిపుర, కేరళ, గోవాలుతర్వాత స్థానాల్లో ఉన్నాయి. 2025 సం.ఇటీవల ప్రకటించిన విధంగా అందరికీ విద్యను అందించి 98.2శాతం అక్షరాస్యతను సాధించిన మొదటి భారతీయ రాష్ట్రం మిజోరాం.




నిర్దేశించుకున్న లక్ష్యం 95 శాతం అయినప్పటికీనీ లక్ష్యాన్ని ఛేదించి సంపూర్ణ అక్షరాస్యత దిశగా పయనిస్తుంది. ప్రతి దశాబ్దానికి 10 శాతం అక్షరాస్యత పెరుగుతూ 100 శాతం అక్షరాస్యతను 2030 నాటికి సాధించేలాగా కేంద్ర ప్రభుత్వ అంచనాలుంటున్నాయి. భారతదేశ వ్యాప్తంగా డిజిటల్ అక్షరాస్యత రేటు 38 కుటుంబాలకే పరిమితం కాగా, కేరళ రాష్ట్రం సంపూర్ణ డిజిటల్ అక్షరాస్యత సాధించడం పట్ల యావత్ భారతదేశం ఆ దిశగా అడుగులు వేయబోతుంది. ముఖ్యంగా కేరళ రాష్ట్రం 14 సంవత్సరాలు పైబడినవారిని డిజిటల్ అక్షరాస్యులుగా మార్చడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని దాదాపు 83 లక్షల కుటుంబాల్లోని 1.5 కోట్ల మంది ప్రజలను సర్వే చేసి, సర్వేలో 21.88 లక్షల మంది డిజిటల్ నిరక్షరాస్యులుగా గుర్తించారు. వారిలో 21.87 లక్షల మందికి డిజిటల్ శిక్షణ ఇచ్చి, శిక్షణ పొందిన వారిలో 99.98 శాతం మంది విజయవంతంగా పరీక్షలలో ఉత్తీర్ణులయ్యారు. 90 సంవత్సరాలు పైబడిన 15 వేల మందికి పైగా ఈ శిక్షణలో పాల్గొనడం హర్షించదగినగొప్పవిషయం. మనదేశంలో నిరక్షరాస్యులు 26శాతం మంది ఉన్నారు. ముఖ్యంగా పురుషుల కంటే మహిళల్లో నిరక్షరాస్యత, పట్టణ ప్రాంతాల్లో కంటే గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా ఉన్నది. ఈ నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడానికై కేంద్ర ప్రభుత్వం 1988 సంవత్సరంలో జాతీయ అక్షరాస్యత మిషన్‌ను, 2009 సంవత్సరంలో ప్రత్యేకంగా మహిళ నిరక్షరాస్యత తగ్గించుటకై సాక్షర భారత్ (పడ్ నా లిఖ్ నా అభియాన్) కార్యక్రమాన్ని, అంతేకాక 2022 సం.నుండి అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో నిరక్షరాస్యులను, అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో కేంద్రం 2027 లక్ష్యంగా'ఉల్లాస్' అనే కేంద్ర ప్రాయోజిత కార్యక్రమాన్ని కొనసాగిస్తూ ఉంది. 'సబ్ కా వికాస్' ఇతివృత్తంతో కేంద్ర ఆర్థిక మంత్రి 2025-26 కేంద్ర బడ్జెట్ను ప్రవేశపెట్టారు. మొత్తం బడ్జెట్ 50,65,345 కోట్లు కాగా దీనిలో విద్యారంగానికి 1,28,650 కోట్లు (2.54 ) కేటాయించి విద్యారంగ అభివృద్ధికై గేమ్ చెంజర్‌గా ఈ బడ్జెట్ నిలిచిందిగా చెప్పవచ్చు. ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వ పెద్దలు ఎన్నికల మేనిఫెస్టోలో విద్యకు 15శాతం బడ్జెట్ కేటాయిస్తామని చెప్పి, 2023-24 మొత్తం బడ్జెట్ 2,90,396 కోట్ల రూపాయలుగా ఉంటే, దీనిలో విద్యారంగానికి కేవలం 6.7 శాతం మాత్రమే(19,093 కోట్ల రూపాయలు) కేటాయింపు జరిగింది. 2024-25 సం.పు మొత్తం బడ్జెట్ 2,91,159 కోట్ల రూపాయలుగా ఉంటే, దీనిలో విద్యారంగానికి కేవలం 7.31 శాతం (రూ.21,292 కోట్లు) మాత్రమే కేటాయింపు జరిగింది. ప్రస్తుత (2025-26) సంవత్సరపు మొత్తం బడ్జెట్లో (3,04,965 కోట్లు) విద్యారంగానికి 7.57 శాతం (23,108కోట్లు) మాత్రమే కేటాయించడం జరిగింది. 15 సంవత్సరాల వయస్సు పై పడిన నిరక్షరాస్యులైన వయోజనుల కొరకు న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం ద్వారాఉల్లాస్ అనే ప్రాయోజిత కార్యక్రమాన్ని రాష్ట్ర విద్యాశాఖ పర్యవేక్షణలో స్వచ్ఛంద సేవకుల సహకారంతో చేపట్టింది. రాష్ట్రంలోని మొత్తం అక్షరాస్యులు 206.97 లక్షలు. వీరిలో పురుష అక్షరాస్యులు 117.02లక్షలు, మహిళా అక్షరాస్యులు 89.05 లక్షలు అనగా ఇంకను 143.97 లక్షల జనాభా (33.46 ) నిరక్షరాస్యులుగానే ఉన్నారు. వీరిలో 12.45 లక్షల మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దుటకై ఇటీవల టాస్, అడల్ట్ ఎడ్యుకేషన్, మెప్మా విభాగాల సహకారంతో, ఎస్సీ ఈఆర్టీ ద్వారా పుస్తకాల రూపకల్పన చేయబడి మంచిర్యాల జిల్లాలోని ఒక గ్రామాన్ని పైలట్‌ప్రాజెక్టుగా ఎంపిక చేసి కార్యరూపం దాల్చబోతోంది. భారతదేశ సామాజిక, ఆర్థిక పురోగతికి అక్షరాస్యత కీలకంగా మారింది. ఏ దేశమైనా స్థిరమైన ఆర్థికాభివృద్ధి సాధించాలంటే 80 అక్షరాస్యత కలిగి ఉండాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అక్షరాస్యత సాధనలో చిత్తశుద్ధిగా వ్యవహరించాలి. నిరక్షరాస్యత నిర్మూలన కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేసి, ఫలితాలు రాబట్టాలి. నిర్బంధ విద్యా హక్కు చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలి. అందరికీ విద్యచేరువ కావాలంటే ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేయాలి. బాలికా విద్యను ప్రోత్సహించాలి. రాష్ట్రంలోని ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో నైతిక విలువల బోధనకు కేరళ తరహా వ్యవస్థ ఏర్పాటుకు కృషి చేయాలి. సాంకేతికతను అందుపుచ్చుకొనేలాగా ఉపాధ్యాయులకు శిక్షణ అందించాలి. అక్షరాస్యత మరింతగా పురోగమించాలంటే మౌలిక వసతులను విస్తృతం చేయాలి. బాలిక విద్య విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక విధానాన్ని రూపొందించాలి. అక్షరంతోనే అభివృద్ధి, అక్షరజ్ఞానం అందరి హక్కు. సంపూర్ణ అక్షరాస్యత లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలి. ●

# శాంతి చర్చలు హుళక్కేనా?

కనుమ ఎల్లారెడ్డి

రష్యా, ఉక్రెన్ యుద్ధం రోజు రోజుకు ఉధృతమవుతూనే ఉంది. శాంతి చర్చలు ఏమి ఫలవంతం కావడం లేదు. రెండు దేశాలు పట్టు వీడటం లేదు. ఈ దిశలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేస్తున్న కృషి ఒక కొలిక్కి రావడం లేదు. యుద్ధం ఆగాలి అనే అతని ఆశయం గొప్పది. అయితే రష్యా మాత్రం కీవ్ పై ఆధిపత్య ధోరణే ప్రదర్శిస్తోంది. తాజాగా ఉక్రెన్‌పై 598 డ్రోన్లతో, 31 క్షిపణులతో భీకర దాడి చేసింది. ఈ దాడిలో ఉక్రెన్ బీతిల్లింది. ఈ దాడిని చూసి ఉక్రెన్ తీవ్ర నిరసన తెలియచేసింది. శాంతి చర్చలకు రష్యా ఆటంకాలు కల్పిస్తోందని జెలెన్స్కి ఆరోపించారు. రష్యా చేసిన ఈ దాడిలో అందమైన భవనాలు కూలిపోయాయి ముఖ్యంగా ఉక్రెన్‌లోని పెద్ద నగరంఅందవిహీనంగా మారింది. మేము ఈ దాడిని చూస్తూ ఊరుకోలేదు. రష్యా డ్రోన్‌లను కూల్చివేశాం అని ఉక్రెన్ పేర్కొంది. రష్యాను దెబ్బ తీయాలనే జెలెన్ స్కి భావిస్తూ ఉన్నాడు. శాంతి చర్చల గడువు కూడా రష్యా అతిక్రమించింది. శాంతి ప్రయత్నాలు అన్నీ విఫలం అయ్యాయి అని ఉక్రెన్ పేర్కొంది. ఉక్రెన్ కూడా డ్రోన్లతో దాడి చేస్తోంది, అయితే ఉక్రెన్ దాడిని రష్యా ధీటుగా ఎదుర్కొంది. కాని ఉక్రెన్ మాత్రం రష్యా లోని క్రాస్ నోడార్ లోని అఫిప్స్కి చమురు శుద్ధి కేంద్రం పై డ్రోన్ దాడి చేసి నష్టం కలిగించిదని భోగట్టా. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఉక్రెయిన్ సంక్షోభానికి పశ్చిమ దేశాలు, నాటో కూటమి పూర్తి బాధ్యతవహించాలని సంచలన ఆరోపణలు చేశారు. చైనాలోని తింజియన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సులో ప్రసంగిస్తూ ఉక్రెయిన్‌ను నాటోలో చేర్చే ప్రయత్నాలే ప్రస్తుత యుద్ధానికి కారణమని ఆయన స్పష్టం చేశారు. పుతిన్ తన ప్రసంగంలో ఉక్రెయిన్ సంక్షోభం రష్యాఆక్రమణ వల్లకాదని, 2014లో పశ్చిమ దేశాల మద్దతుతో కీవ్‌లో జరిగిన మైదాన్ తిరుగుబాటు ఫలితమని పేర్కొన్నారు. ఈ తిరుగుబాటు రష్యా అనుకూల అధ్యక్షుడు విక్టర్ యాంకోవిచ్‌ను అధికారం నుంచి తొలగించి నాటో అనుకూల రాజకీయ నాయకత్వాన్ని స్థాపించడానికి దారితీసిందని ఆయన ఆరోపించారు. ఉక్రెయిన్‌ను నాటోలు చేర్చే పశ్చిమ దేశాల ప్రయత్నాలు రష్యా భద్రతకు సిద్ధంగా ముప్పు కలిగిస్తున్నాయని ఒకదేశం భద్రత కోసం మరొక దేశాన్ని బలిచేయడం సమర్థనీయం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. పుతిన్ ఉక్రెయిన్ సంక్షోభం పరిష్కారానికి చైనా, భారత్‌లు చేస్తున్న ప్రయత్నాలు అభినందించారు. అలాస్కాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన సమావేశంలో ఏర్పడిన అవగాహనలు శాంతి మార్గాన్ని సుగమం చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశ వివరాలను చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్‌తో సహా ఇతర నాయకులతో పంచుకున్నట్లు తెలిపారు. ఇలా ఈ దేశాలు యుద్ధలపైనే దృష్టి కేంద్రికరించాయి కాని దేశ సంక్షేమం, అభివృద్ధి పూర్తిగా విస్మరించాయి. వాస్తవంగా రెండు దేశాలలోని సైనికులు పూర్తి గా నిరసించిపోయారు. ఈ యుద్ధం 2022, ఫిబ్రవరి 24 న మొదలయింది. ఇంత వరకు ఫలితం శూన్యం. ఎవరిది పై చేయి అనేది అర్థం కాకుండా ఉంది. తరచి చూస్తే ఉక్రెన్‌కు భారీ నష్టం కలిగిందని అనుకోవచ్చు. వివిధ దేశాధినేతలు శాంతికి నడుం బిగించినా అవి ఫలించలేదు. శాంతి సంస్థ అయిన ఐక్యరాజ్య సమితి సైతం చేతులేత్తేసింది. దాని బాధ్యతను అగ్రరాజ్యం తీసుకున్నా దాని మాటలు రష్యా, ఉక్రెన్ దేశాలు అమలు పరచడం లేదు. శాంతి చర్చలు ఇలా ఫలితం ఇవ్వకుండా పోవడం అగ్రదేశాధినేత ప్రయత్నాలకు గండి పడటం శోచనీయం. భారత్‌ను సందర్శించాలని మోదీ, జెలెన్స్కిని కోరడం, భారత్ యుద్ధం ఆపుతుందని సాంకేతాలు విలు వడుచున్నాయి. ఉక్రెన్ ఊహించినట్లుగా భారత ప్రధాని మోదీ అటు రష్యా పక్షం కాదు, ఇటు ఉక్రెన్ పక్షం కాదు. యుద్ధం ఆగాలి అనే తపన మోదీకి ఉంది. అందుకే పలు మార్లు ఇది యుద్ధాలా యుగంకాదు అని చెప్పడం గమనార్హం. జెలెన్ స్కి, మోడీ మాటవింటే యుద్ధం ఆగుతుందేమో చూడాలి. ఏది ఏమైనా జెకెన్ స్కి భారత్‌కు వస్తే చర్చలు ఫలించవచ్చని కోరుకుందాం. ఉక్రెన్ అటు అగ్రదేశం మాటలు, ఇటు భారత్ మాటలు వింటే కొంత ప్రగతి కనపడుతుంది. లేకపోతే ఎన్ని శాంతి చర్చలు జరిగినా నిష్ప్రయోజనమే అవుతాయి. ●

# వీధి వ్యాపారుల సమస్యలను పరిష్కరించేదెవరు?

డి జె మోహన రావు

భారతదేశ వీధులు కేవలం ప్రయాణ మార్గాలు మాత్రమే కాదు, అవి చిన్న వ్యాపారాలకు, ఆశలకు, కలలకు నిలయాలు. పట్టణీకరణ వేగంగా పెరుగుతున్న ఈ కాలంలో, వీధి వ్యాపారులు భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్నారు. వీరు కేవలం జీవనోపాధి కోసం మాత్రమే కాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థను నడిపించడంలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నారు. వీధులు, మార్కెట్లు, బస్‌స్టాప్‌లు, రైల్వే స్టేషన్ల వద్ద ఆహార పదార్థాలు, దుస్తులు, గృహోపకరణాలు, పండ్లు, కూరగాయలు, చేతివృత్తుల వస్తువులు వంటివి విక్రయిస్తూ వీరు సామాన్య ప్రజల దైనందిన అవసరాలను తీరుస్తున్నారు. వీరు దేశ ఆర్థిక వ్యవస్థలో ఒక కీలక భాగం. దేశఆర్థిక వ్యవస్థకు అనేక విధాలుగాసహాయం చేస్తున్నారు. భారతదేశంలో అతిపెద్ద అసంఘటిత రంగాలలో లక్షలాది మందికి స్వయం ఉపాధి కల్పిస్తోంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు వలస వచ్చిన వారికి, నిరుద్యోగులకు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలవారికి ఇది ఒక ప్రధాన ఉపాధి మార్గం. ఈ రంగం సుమారు1.5 కోట్లకు పైగా ప్రజలకు జీవనోపాధి కల్పిస్తున్నట్లు అంచనా. చిన్న మొత్తాల్లో తమ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నప్పటికీ, వారు ఆర్థిక వ్యవస్థకు భారీగా దోహదం చేస్తున్నారు. మొత్తం వార్షిక టర్నోవర్ వేల కోట్ల రూపాయలలో ఉంటుంది. వీరు అందించే తక్కువ ధరల వస్తువులు, సేవలు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటాయి. ఫలితంగా వినియోగం పెరుగుతుంది. ఇది ఆర్థిక వ్యవస్థ వృద్ధికి తోడ్పడుతుంది. వీరిలో ఎక్కువ మంది మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన వారు ఉన్నారు. వీరు తమ వ్యాపారాల ద్వారా స్వతంత్రంగా జీవించగలుగుతున్నారు. దీనివల్ల సామాజిక సమానత్వం, ఆర్థిక సాధికారత సాధ్యమవుతుంది. వీధి వ్యాపారులు భారత జీడీపీకి ఎంత దోహదపడుతున్నారు అనేదానికి ఖచ్చితమైన గణాంకాలు లేనప్పటికీ అనేక అధ్యయనాలు దీనికి సంబంధించిన అంచనాలను తెలియజేస్తున్నాయి. నేషనల్ అసోసియేషన్ ఆఫ్ స్ట్రీట్ వెండర్స్ ఆఫ్ ఇండియా అంచనా ప్రకారం, వీధి వ్యాపారులు దేశ జిడిపిలో 4 నుంచి 5 వరకుభాగస్వామ్యం వహిస్తున్నారు. ఈ గణాంకాలు ఈ రంగం ప్రాముఖ్యతను స్పష్టంగా చూపిస్తున్నాయి. అయితే వీరు తమ కార్యకలాపాలను నిర్వహించేటప్పుడు కొన్ని కఠినమైన సవాళ్లను ఎదుర్కొంటున్నారు. వీధి వ్యాపారులకు చట్టపరమైన గుర్తింపు, భద్రత లేకపోవడం ప్రధాన సమస్య. పోలీసులు, మునిసిపల్ అధికారులు తరచుగా వారిని తొలగిస్తుంటారు. వారు



ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా వారి సామాగ్రిని జప్తు చేయడం, జరిమానాలు విధించడం వంటి చర్యలు తీసుకుంటారు. ఇది వారి జీవనోపాధిపై తీవ్రప్రభావం చూపుతుంది. వీధి వ్యాపారులకు వ్యాపారం కోసం నిధులు అవసరం. అయితే వారికి అవసరమైన రుణాలు బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థల నుంచి లభించవు. దీంతో వారు అధిక వడ్డీకి అప్పులు తీసుకోవాల్సి వస్తుంది. ఇదివారిని ఆర్థికంగా మరింత బలహీనపరుస్తుంది. వీరికి నీటి సౌకర్యం, టాయిలెట్లు, విద్యుత్ వంటి కనీస మౌలిక సదుపాయాలు చాలా చోట్ల అందుబాటులో లేవు. ముఖ్యంగా మహిళా వ్యాపారులకు ఇది పెద్ద సమస్య. ఇది వారి ఆరోగ్యానికి, భద్రతకుముప్పు కలిగిస్తుంది. సమాజంలో వీధి వ్యాపారులను తక్కువగా చూడడం అనేది ఒక ప్రధాన సామాజిక సమస్య. ఈ కారణంగా వారు అనేక అవమానాలను ఎదుర్కోవలసి వస్తుంది. రాజకీయ, సామాజిక ఒత్తిళ్లు వారి వ్యాపారానికి ఆటంకం కలిగిస్తుంటాయి. సమస్యలను పరిష్కరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని చర్యలు తీసుకుంటున్నాయి. దీనిలో ప్రధానమైనది వీధి వ్యాపారుల (జీవనోపాధి పరిరక్షణ, వీధి వ్యాపారం నియంత్రణ) చట్టం2014. ఈ చట్టం వీధి వ్యాపారులకు చట్టబద్ధమైన గుర్తింపు, రక్షణ కల్పిస్తుంది. ఈ చట్టం కొన్ని ముఖ్యమైన ప్రణాళికలను అమలు చేస్తుంది. ఈ చట్టం ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వాలు వీధి వ్యాపారులకు సర్వే చేసి, గుర్తింపు కార్డులు జారీ చేయాలి. ఈ కార్డుల వల్ల వారికి ఒక నిర్దిష్ట ప్రదేశంలో వ్యాపారం చేసుకునే హక్కు లభిస్తుంది. పట్టణాల్లో టౌన్ వెండింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలి. ఈ కమిటీలు వీధి వ్యాపారుల సమస్యలను పరిష్కరించడానికి, వారికి వ్యాపారం చేసుకోవడానికి అనువైన స్థలాలను కేటాయించడానికి కృషి చేస్తాయి. వీధి వ్యాపారులకు ఆర్థిక సహాయం అందించడానికి కేంద్ర ప్రభుత్వం పీఎం స్వనిధి పథకాన్ని అమలు చేస్తుంది. దీని కింద వీధి వ్యాపారులు బ్యాకుల నుండి ఎటువంటి పూచీకత్తు లేకుండానే రుణాలు లభిస్తాయి. వీధి వ్యాపారులు కేవలం వ్యాపారులు మాత్రమే కాదు, వారు మన సంస్కృతి, జీవన శైలిలో అంతర్భాగం. భారత ఆర్థిక వ్యవస్థకు వారి దోహదం గణనీయమైనది. అయితే, వారికి భద్రత, ఆర్థిక సహకారం, గౌరవం అందించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలు, పథకాలు సరైన మార్గంలో సాగుతున్నాయి. అయితే వీటిని మరింత సమర్థవంతంగా అమలు చేయాలి. రాష్ట్రప్రభుత్వాలు, స్థానిక సంస్థలు ఈ చట్టాలను, పథకాలను వీధివ్యాపారులకు చేరువయ్యేలా కృషి చేయాలి. ఈ రంగాన్ని సంఘటితం చేసి, వారికి మరింత తోడ్పాటును అందించగలిగితే, దేశ ఆర్థిక వ్యవస్థ మరింత వేగంగా, సమగ్రంగా వృద్ధి చెందుతుంది. దీనితో అట్టడుగు వర్గాల ప్రజల జీవితాలు మెరుగుపడతాయి. ఇది నిజమైన అభివృద్ధికి దారి తీస్తుంది. ●

# ప్రజావాక్కు



## ఉన్నత వర్గాల వారికే ఉద్యోగాలా..

నిజానికి మ్యాథమెటిక్స్ ఎప్పుడూ ఇంగ్లీష్ మీడియంలోనే ఉన్నది. మాతృభాషలో అర్థం అవడానికి వీలుగా కొన్ని పదాలను కలుపుతూ ఉంటారు. ఇంగ్లీష్ టీచర్లు కూడా లెసన్స్ ఇంగ్లీష్ టు ఇంగ్లీష్‌లో చెప్పకుండా మాతృభాషలో ట్రెడిషనల్ టీచింగ్ ట్రాన్స్‌లేషన్ మెథడ్‌లోనే విద్యార్థినీ విద్యార్థులకు చేరువ కావడానికి ప్రయత్నిస్తూ ఉంటారు. ప్లస్, మైనస్, ఈజీ ఈక్వల్ టు, ఎస్క్వేర్, బి స్క్వేర్ మొదలగు పదాల్ని తెలుగులో ఎవరూ చెప్పలేరు. అవి ఇంగ్లీషులోనే చెబుతారు. ఫిజిక్స్ కూడా తెలుగు పదాలతో చెప్పలేరు సాధ్యమైనంతవరకు ఇంగ్లీష్‌పదాలతో ఇంగ్లీష్ మీడియంలోనే చెబుతారు. నవోదయ, రెసిడెన్షియల్ స్కూల్స్‌లో మ్యాథమెటిక్స్ సైన్స్ ఇంగ్లీష్ మీడియంలో చెబుతూ సోషల్ స్టడీస్ మాతృభాషలో చెబుతారు. హయ్యర్ ఎడ్యుకేషన్ ఖచ్చితంగా ఇంగ్లీష్ మీడియంలోనే ఉండాలి.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

## పెరుగుతున్న పబ్లిక్ న్యూసెన్స్‌లు

పండుగ రోజుల్లో దీపావళి టపాసుల వినియోగం నానాటికి పెరిగిపోతూ ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి కూడా ముప్పుగా తయారైంది. ఊరేగింపులకూ, శుభకార్యాలకు, అశుభ కార్యాలకుసైతం సాంప్రదాయక వాయిద్యాల స్థానంలో ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో భారీ శబ్దాలతో టపాసులు, బాంబులు పేలుస్తుంటే వాటి వలన వ్యాధిగ్రస్తులు, ముఖ్యంగా గుండె జబ్బులున్న వారికి ప్రమాదకరంగా మారుతున్నాయి. ఇప్పుడు కొందరి వలన మరొక కొత్త జాడ్యం మొదలైంది.

- టి. సాంబశివరావు, గుంటూరు

## స్వదేశీ ఉత్పత్తులను పెంచాలి

భారత్ నేడు అయిదు వేలకోట్ల డాలర్లవిలువ చేసే కంప్యూటర్లు, మొబైల్‌ఫోన్లు, టెలీకమ్యూనికేషన్ వ్యవస్థలను దిగుమతి చేసుకుంటోంది. ప్రతీఏడాది ఈ దిగుమతులలో 1శాతం వృద్ధిరేటు వుంటుందని పరిశ్రమ అంచనా వేస్తోంది. దీనికి బదులుగా మన దేశంలోనే ఎలక్ట్రానిక్స్ రంగంలోవిస్తారంగా పరిశోధనలను ప్రోత్సహించి కనీసం వచ్చే అయిదేళ్ల నాటికైనా ఈ ఎలక్ట్రానిక్స్ పరికరాలను స్వదేశంలోనే ఉత్పత్తి చేయగలిగే విధంగా ప్రభుత్వం తగిన ప్రణాళికలను అమలు చేయాలి.

--సి.హెచ్. ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

## అభివృద్ధికి దూరం చేయడం తగదు

రాష్ట్రంలో ఏప్రభుత్వం అధికారంలోఉన్నా ప్రజలందరిని సమానంగా చూడమని రాష్ట్రమంత్రులు, ఎమ్మెల్యేలు, గ్రామపంచాయతీ అధికారులను హెచ్చరించాలి. పక్షపాత ధోరణితో గ్రామాల్లో రాజకీయ కక్ష్యలు, కార్పణ్యాలు ఎక్కువవుతున్నాయి. మనుషులంటే సరేసరి. ఆ రాజకీయ కక్ష్యలు, కార్పణ్యాలు గతప్రభుత్వం నాటిన చెట్లు, మొక్కలపై కూడా చూపిస్తున్నారు. గ్రామంలో ఎవరు ఎవరికి ఓటు వేసినా, వేయకపోయినా అధికారంలో ఉన్న ప్రభుత్వాలు తన, మన అనే భేదంలేకుండా మనకు ఓటు వేయమని వారిని ఏ ప్రభుత్వ పథకాలు ఇచ్చి వారిని ఆ ప్రభుత్వం పై మంచి అభిప్రాయం తీసుకురావాలని ఆలోచించాలి.

- పద్మపుత్ర మల్లికార్జున్, గద్వాల్ జిల్లా

## వృక్షో రక్షతి రక్షితః

శబ్ద, వాయుకాలుష్యంతో మానవుడు కకావికలం అవుతున్నాడు. ఇక పశుపక్ష్యాదుల సంగతి సరేసరి. ప్రకృతి అసమతుల్యత వైపుపయనిస్తూ ఆపదలతో విలయతాండవం చేస్తున్నా నరుడు మేలుకోలేదన్నవిషయం ఆందోళనకరం. ఇది ముమ్మాటికి మానవ తప్పిదం. మనం ఎంత భయంకర వాతావరణంలో ఉన్నామనేది ఏదో ఒకచోట పుడమి తల్లి కన్నెర్ర కారణంగా తుఫాన్, సునామి రక్కసి విరుచుకుపడడమే ఇందుకు నిదర్శనం. అటవి సంపద, చెరువులు, భూగర్భజలాలు, ఇంకుడు గుంతలను పరిక్షించుకోవాలి. అభివృద్ధినెపంతో ఇష్టానుసారంగా పరిసరాలకు హాని తలపెట్టేపనులు ఇకనుంచి అయినా మానుకోవాలి. ప్రపంచ దేశాలకే పెను సవాళ్లుగా ఎదురవుతున్న గ్లోబల్ వార్మింగ్‌కై సమష్టి కృషితో ప్రయత్నించాలి.

- కె.రామారావు , నల్గొండ

## వాహనాల లైటింగ్ తగ్గించాలి

ఒకప్పుడు స్వదేశీ అంబాసిడర్, మారుతి వంటి కార్లు, బస్సులు, ద్విచక్ర వాహనాల వంటి మోటారు వాహనాలు పరిమిత వేగంతో పయనించటమేగాక వాటి హెడ్‌లైట్లపై సగం నల్ల రంగు వేయడటమో నల్ల స్టిక్కర్లు అంటించట మో జరిగేది. ఫలితంగా కాంతి అన్ని వైపులా ప్రసరించ కుండా ఎదుటి వాహనాలు స్పష్టంగా కనిపించేవి. కనుక ఇకనైనా వాహన తయారీ కంపెనీలు ఎదుటి వాహనాల కు ఇబ్బంది లేని విధంగా లైటింగ్ ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించాలి. దానిని వెంటనే అమలులో పెట్టాలి.

-డి. వెంకటరెడ్డి, ప.గోజిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

8-9Pg5.qxd:8-9Pg5.qxd 1/1/02 6:40 AM Page 1



# ప్రత్యామ్నాయ వ్యూహాలతో భారత్ రెడీ



## ట్రంప్ విధానాలకు వ్యతిరేకంగా పలు ప్రణాళికలు

### లక్షలాది ఉద్యోగులను కాపాడేందుకు వ్యూహం

### కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** ఆమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఔట్‌సోర్సింగ్‌పై కఠిన వైఖరి అవలంబిస్తున్నారన్న భయాలు పెరుగుతున్న నేపథ్యంలో భారత్ ప్రభుత్వం అప్రమత్తమైంది. సుమారు 300 బిలియన్ డాలర్ల విలువైన దేశీయ టెక్నాలజీ పరిశ్రమను, దానిపై ఆధార పడిన లక్షలాది ఉద్యోగాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం పక్కా వ్యూహంతో ముందుకు వెళుతున్నట్లు కేంద్ర రైల్వే, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు. ఐటీ ఉద్యోగుల భవిష్యత్తుకు ఎలాంటి ముప్పు వాటిల్లకుండా చూసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన భరోసా ఇచ్చారు. అమెరికాలోని ట్రంప్ మద్దతుదారులు 'మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ (మాగా)' నినాదంతో అవుట్‌సోర్సింగ్‌కు వ్యతిరేకంగా గళం విప్పుతున్నారు. దీనిపై కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ స్పందించారు. భారత్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు అంటే జీసీసీలు, భారీ సేవా కార్యకలాపాలు నిర్వహిస్తున్న బహుళజాతి సంస్థలతో మేం నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం. అదే సమయంలో అమెరికా, యూరప్, జపాన్, ఆగ్నేయాసియా దేశాల ప్రభుత్వాలతోనూ చర్చిస్తున్నాం. అత్యున్నత నాణ్యతతో కూడిన ఉపాధిని అందిస్తున్న ఈ కీలక పరిశ్రమ దెబ్బతినకుండా, మరింత వృద్ధి చెందేలా చూడటమే మా లక్ష్యమని ఆయన వివరించారు. ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో చేసిన వ్యాఖ్యలు ఈ ఆందోళనలకు మరింత ఆజ్యం పోశాయి. విదేశీ రిమోట్ వర్కర్లపై టారిఫ్‌లు (సుంకాలు) విధించాలని, అమెరికాకు రిమోట్‌గా సేవలు అందించే దేశాలు కూడా వస్తువుల మాదిరిగానే సుంకాలు చెల్లించాలని ఆయన సోషల్ మీడియాలో పేర్కొన్నారు. ఇది నేరుగా భారతదేశ విదేశీ మారకద్రవ్య ఆర్జనపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. భారత ఐటీ సేవల రంగంలో ప్రస్తుతం 56 లక్షల మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. దేశ ఎగుమతి ఆదాయంలో ఈ రంగం వాటా చాలా కీలకం. అయితే, కేవలం సేవల ఎగుమతులపైనే ఆధారపడకుండా ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను కూడా బలోపేతం చేస్తోందని మంత్రి వైష్ణవ్ తెలిపారు. దేశీయంగా ఎలక్ట్రానిక్స్ తయారీ రంగాన్ని శక్తిమంతం చేస్తున్నాం. స్మార్ట్‌ఫోన్ల తయారీలో మన వాటా గణనీయంగా పెరిగింది. ఎలక్ట్రానిక్స్‌కు సంబంధించిన అన్ని పరికరాలను ఒక్కొక్కటిగా దేశంలోనే తయారు చేసేలా సరఫరా గొలుసును స్థానికీకరిస్తున్నామని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉన్న ఐటీ ఉద్యోగాలను కాపాడుకుంటూనే, దేశంలోని నైపుణ్యం కలిగిన యువతకు తయారీ రంగంలో కొత్త అవకాశాలు సృష్టించడమే తమ ద్వంద్వ వ్యూహమని ఆయన స్పష్టం చేశారు. ప్రముఖ ఐటీ పరిశ్రమల సంస్థ నాస్కామ్ అంచనాల ప్రకారం, ఈ ఆర్థిక సంవత్సరంలో భారత టెక్నాలజీ రంగం 5.1 శాతం వృద్ధితో 282.6 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని ఆర్జించనుంది. 2026 ఆర్థిక సంవత్సరం నాటికి ఇది 300 బిలియన్ డాలర్ల మైలురాయిని దాటుతుందని అంచనా. ఈ రంగంలో కొత్తగా 1.26 లక్షల ఉద్యోగాలు కూడా రానున్నాయని నాస్కామ్ తన నివేదికలో పేర్కొంది.

# వెనెజులాపై యుద్ధానికి ట్రంప్ రెడీ..



## భారీగా యుద్ధనౌకలు, ఫైటర్ జెట్ల మోహరింపు

**వాషింగ్టన్, సెప్టెంబరు 7:** తాను ఏడు యుద్ధాలను ఆపానని పదేపదే చెప్పుకొంటున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ఓ కొత్త యుద్ధానికి తెరతీశారు. ఆ మేరకు కరేబియన్ సముద్రంలో భారీ యుద్ధనౌకలు, జలాంతరాముులు, అత్యాధునిక ఫైటర్ జెట్‌లను మోహరించారు. ప్రపంచంలోనే అత్యధిక చమురు నిల్వలున్న వెనెజులా చుట్టూ ఇవి సమయం కోసం ఎదురుచూస్తూ కాచుకు కూర్చున్నాయి. దాంతో కరేబియన్ జలాలపై యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. ఏ క్షణమైనా అమెరికా దళాలు వెనెజులాలో చొరబడవచ్చని ప్రచారం జరుగుతోంది. వెనెజులా ముఠాల నుంచి మాదకద్రవ్యాలు అమెరికాను ముంచెత్తుతున్నాయని ట్రంప్ చాలాకాలంగా చెబుతూ వస్తున్నారు. ఇప్పుడు ఆ ముఠాలను అంతం చేసేందుకు సైనికదళాలను రంగంలోకి దింపారు. మాదకద్రవ్యాల ముఠాలతో వెనెజులా అధ్యక్షుడు నికోలస్ మదురోకు సంబంధాలున్నాయని ట్రంప్ కార్యవర్గం తీవ్ర ఆరోపణలు చేస్తోంది. అతడిని పట్టించే సమాచారం ఇస్తే ఏకంగా 50 మిలియన్ డాలర్లు (దాదాపు రూ. 430కోట్లు) బహుమతిగా ఇస్తామని ప్రకటించింది. అంతేగాక మదురో సర్కారు ఇక రోజులు లెక్కపెట్టుకోవాలని ట్రంప్ స్వయంగా సోషల్ మీడియాలో హెచ్చరించారు.

# 60 శాతం ఆయుధాలు మావే

## ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ



**కీవ్, సెప్టెంబరు 7:** మూడేళ్లుగా రష్యాతో జరుగుతున్న యుద్ధంలో ఉపయోగిస్తున్న ఆయుధాల్లో 60శాతం తమ దేశంలో ఉత్పత్తి చేసినవేనని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ చెప్పారు. ఇతర దేశాల నుంచి ఆయుధాలను దిగుమతి చేసుకుంటున్నప్పటికీ స్వదేశీ ఉత్పత్తులపైనే ఎక్కువగా దృష్టి పెట్టామన్నారు. ఓ వైపు సంఘర్షణలు కొనసాగుతున్నప్పటికీ కీవ్ బలమైన, అత్యాధునిక ఆయుధాలను తయారుచేసే స్థాయికి ఎదగడం గర్వకారణమని చెప్పారు. అయితే తాము సాధించాల్సిన లక్ష్యాలు ఇంకా ఉన్నాయని జెలెన్‌స్కీ అన్నారు. ప్రస్తుతం గగనతల రక్షణ వ్యవస్థల బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే ఇటీవల గగనతల రక్షణ వ్యవస్థలతోపాటు రెండు కొత్త బాలిస్టిక్ క్షిపణులను అభివృద్ధి చేసినట్లు కీవ్ వర్గాలు తెలిపాయి. విదేశీ దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు 2025 బడ్జెట్‌లో ఉక్రెయిన్ సర్కారు భారీ కేటాయింపులు చేసినట్లు తెలిసింది. ఇదిలా ఉంటే చైనా పర్యటన తర్వాత రష్యా అధ్యక్షుడు పుతిన్ మాట్లాడుతూ యుద్ధం ముగింపుపై చర్చలు జరపడానికి మాస్కోకు రావాలని జెలెన్‌స్కీను ఆహ్వానించారు. దీనిపై జెలెన్‌స్కీ స్పందిస్తూ యుద్ధం ముగింపు కోసం ఓ నిర్ణయం తీసుకోవాలనే ఆలోచన పుతిన్‌కు ఉంటే ఆయనే కీవ్‌కు రావాలన్నారు.

# జపాన్ ప్రధానమంత్రి షిగెరు ఇషిబా రాజీనామా



**టోక్యో, సెప్టెంబరు 7:** జపాన్ ప్రధాని షిగెరు ఇషిబా తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. పార్టీలో అంతర్గత విభేదాలకు స్వస్తి పలకాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా జూలైలో జరిగిన పార్లమెంటరీ ఎన్నికల్లో పార్టీ పరాజయానికి బాధ్యత వహించాలంటూ సొంతపార్టీ నేతల నుంచి ఒత్తిడి పెరిగిన నేపథ్యంలో ఇషిబా నుంచి ఈ ప్రకటన వెలువడింది. అంతకుముందు దిగువ సభలోనూ మెజార్టీ కోల్పోయింది. దీంతో స్వపక్ష సభ్యుల నుంచి ప్రధానిపై ఒత్తిడి పెరిగింది. ఈ నేపథ్యంలో పార్టీ నాయకత్వ మార్పు కోసం ముందస్తు ఎన్నికలు నిర్వహించాలా?వద్దా? అనే అంశంపై చర్చించేందుకు లిబరల్ డెమొక్రటిక్ పార్టీ సెప్టెంబరు 8న నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమైంది. దీనికి ఆమోదం పొందితే ప్రధానిపై వర్చువల్ అవిశ్వాసతీర్మానం పెట్టే అవకాశం ఉంది. ఈనేపథ్యంలోనే మీడియా సమావేశం నిర్వహించిన ఇషిబా రాజీనామా ప్రకటించారు.


# ఆస్తి తగాదాలో మహిళను చెట్టుకు కట్టేసి దాడి



**కడలూరు, సెప్టెంబరు 7:** తమిళనాడులో సభ్యసమాజం తలదించుకునే దారుణ ఘటన చోటుచేసుకుంది. భూవివాదం కారణంగా ఓ మహిళను నలుగురు మహిళలు కలిసి చెట్టుకు కట్టేసి, విచక్షణా రహితంగా దాడి చేశారు. ఆమెను పాక్షికంగా వివస్త్రను చేసి తీవ్రంగా అవమానించారు. కడలూరు జిల్లా పన్రుటి సమీపంలో జరిగిన ఈ అమానుష ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బాధితురాలికి, నిందితులకు మధ్య కొంతకాలంగా భూవివాదం నడుస్తోంది. ఇదే కక్షతో నలుగురు మహిళలు ఆమెపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, నిందితులలో ఒక మహిళను అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న మరో ముగ్గురి కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలిస్తున్నట్టు ఓ సీనియర్ పోలీస్ అధికారి తెలిపారు. ప్రాథమిక విచారణలో భూవివాదమే ఈ దాడికి కారణంగా తెలుస్తోంది. కులం కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నామని ఆయన వివరించారు. సోషల్ మీడియాలో వైరల్ అయిన 2.13 నిమిషాల నిడివి గల వీడియోలో అత్యంత దారుణమైన దృశ్యాలు ఉన్నాయి. బాధితురాలిని ఆమె చీరతోనే చెట్టుకు కట్టేసి, నలుగురు మహిళలు చుట్టుముట్టారు. ఒకరు కర్రతో కొడుతుండగా, మరొకరు ఆమె జుట్టు పట్టుకుని లాగుతూ దూషించారు. నువ్వు ఓ కుక్కతో సమానం అంటూ దారుణంగా మాట్లాడారు. ఆమె బ్లౌజ్‌ను పాక్షికంగా తొలగించి అవమానించే ప్రయత్నం చేశారు. బాధితురాలు వారి నుంచి తప్పించుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించడం వీడియోలో కనిపించింది. ఆశ్చర్యకరంగా, అక్కడే ఉన్న మరో మహిళ ఈ దాడినంతా వీడియో తీస్తుండగా, మీరంతా జైలుకు వెళ్తారని హెచ్చరించినా నిందితులు ఏమాత్రం లెక్కచేయలేదు. దాడి తీవ్రరూపం దాల్చడంతో మధ్యలో మరో మహిళ కల్పించుకుని వారిని ఆపేందుకు ప్రయత్నించడం కూడా వీడియోలో రికార్డయింది. ఈ ఘటనపై స్థానికంగా తీవ్ర కలకలం రేగగా, పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

# పిఎంవో ఎంత బలహీనంగా ఉందో మన్మోహన్ ట్వీట్ నిదర్శనం

## బిజెపి ఐటిచీఫ్ అమిత్ మాలవీయ ధ్వజం




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** పన్నెండేళ్ల నాటి ఒక సోషల్ మీడియా పోస్ట్‌ను ఆధారంగా చేసుకుని బిజెపి కాంగ్రెస్ పార్టీపై ఆదివారం తీవ్రస్థాయిలో విమర్శలు చేసింది. నాటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ అధికారిక ఖాతా నుంచి వచ్చిన ఆ పోస్ట్, అప్పటి యూపీఏ ప్రభుత్వంలో ప్రధాని కార్యాలయం (పీఎంవో) ఎంత బలహీనంగా ఉండేదో చెప్పడానికి నిదర్శనమని బీజేపీ ఆరోపించింది. బిజెపి ఐటీ విభాగం అధిపతి అమిత్ మాలవీయ ఈ విషయంపై 'ఎక్స్' వేదికగా స్పందించారు. 2013 సెప్టెంబర్ 7న ప్రధాని కార్యాలయం చేసిన పోస్ట్‌ను ఆయన ట్యాగ్ చేశారు. అప్పటికి, ఇప్పటికి ఇదే తేడా అంటూ తన విమర్శలకు పదును పెట్టారు. అప్పట్లో దేశ పరిస్థితి ఎలా ఉండేదంటే, స్వయంగా ప్రధాన మంత్రి కార్యాలయం కూడా కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వ వైఫల్యాలను, గందరగోళాన్ని బయటపెట్టేలా పోస్టులు చేయాల్సి వచ్చిందని ఆయన అన్నారు. 2013లో మన్మోహన్ సింగ్ కార్యాలయం నుంచి వెలువడిన ఆ పోస్ట్‌లో, మిస్టర్ రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేయడానికి నేను సంతోషిస్తాను పీఎం అని ఉంది. ఈ పోస్ట్‌ను ఉటంకిస్తూ మాలవీయ, ఒక దేశ ప్రధాని కార్యాలయం అధికారిక ఖాతా నుంచి ఇలాంటి సందేశాలు పోస్ట్ చేయాల్సి వచ్చిందంటే, క్షేత్రస్థాయిలో పరిస్థితులు ఎంత దారుణంగా ఉండేవో అర్థం చేసుకోవచ్చని వ్యాఖ్యానించారు. యూపీఏ హయాంలో ప్రభుత్వ పాలనలో పార్టీ జోక్యం ఏ స్థాయిలో ఉండేదో, పీఎంవో వనరులను పార్టీ వ్యవహారాలకు ఎలా దుర్వినియోగం చేశారో దీని ద్వారా తెలుస్తోందని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో పీఎంవో నిర్ణయాధికారంలో ఎంతో స్పష్టత, పటిష్టత ఉన్నాయని, యూపీఏ హయాంలో అందుకు భిన్నమైన పరిస్థితులు ఉండేవని మాలవీయ పోల్చి చెప్పారు. కాగా, ప్రధాని నరేంద్ర మోదీ సైతం పాల్గొన్న బిజెపి ఎంపీల వర్క్‌షాప్ పార్లమెంట్ ప్రాంగణంలో జరుగుతున్న తరుణంలో అమిత్ మాలవీయ ఈ విమర్శలు చేయడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

# ఇంకెన్నాళ్లు బీహార్ ప్రజలను మోసం చేస్తారు రాహుల్!

## విపక్షనేత పై కేంద్ర మంత్రి గిరిరాజ్‌సింగ్ ధ్వజం

**పాట్నా, సెప్టెంబరు 7:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. జమ్మూకశ్మీర్‌లోని శ్రీనగర్‌లో జాతీయ చిహ్నమైన అశోక చక్రం ఉన్న ఫలకాన్ని కొందరు దుండగులు ధ్వంసం చేసిన ఘటనపై స్పందిస్తూ దేశంలో అస్థిరతకు, అగౌరవానికి రాహుల్ గాంధీ కారణమవుతున్నారని ఆరోపించారు. రాహుల్ గాంధీ చెప్పినట్టు దేశం నడిస్తే అది కుప్పకూలిపోతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. బీహార్ నుంచి కశ్మీర్ వరకు దేశాన్ని అగౌరవపరిచేలా రాహుల్ వ్యవహరిస్తున్నారని గిరిరాజ్ సింగ్ మండిపడ్డారు. పాత రాజకీయ వివాదాలను కూడా ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. తేజస్వీ యాదవ్, లాలూ యాదవ్‌లను అడుగుతున్నా, బీహార్‌ను ఇంకెన్నిసార్లు అవమానిస్తారు స్టాలిన్‌ను పిలిపించి తిట్టించారు. బీహార్ డీఎన్ఏను అవమానించిన రేవంత్‌రెడ్డిని ఆహ్వానించారు. ఇప్పుడు కశ్మీర్‌లో ఏం జరిపించారు అని రాహుల్‌ను ఉద్దేశించి నిలదీశారు. శ్రీనగర్‌లోని హాజరత్‌బల్ దర్గాలో జమ్మూకశ్మీర్ వక్ఫ్ బోర్డు చేపట్టిన పునరుద్ధరణ పనుల్లో భాగంగా ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ ఫలకాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంతో ఈ వివాదం చెలరేగింది. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తడంతో జమ్మూకశ్మీర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా గిరిరాజ్ సింగ్ మాట్లాడుతూ అశోక స్తంభం కేవలం బీహార్‌కు చెందిన అశోక చక్రవర్తి స్తంభం మాత్రమే కాదు. దానిని మన రాజ్యాంగం స్వీకరించింది, యావత్ దేశం దాన్ని గౌరవిస్తోందని నొక్కిచెప్పారు. రాహుల్ గాంధీ విదేశాలకు వెళ్లి దేశాన్ని అవమానిస్తుంటే, ప్రధాని మోదీ మాత్రం పేదలు, మధ్యతరగతి ప్రజల గురించి ఆలోచిస్తున్నారని అన్నారు. 27 కోట్ల మంది పేదలను దారిద్ర్యరేఖ నుంచి పైకి తీసుకువచ్చారని, జీఎస్టీని సులభతరం చేసి పండుగ వేళ పేద కుటుంబాలకు మేలు చేశారని గిరిరాజ్ సింగ్ పేర్కొన్నారు.

# డ్రగ్స్‌కేసులో కటకటాలపాలయిన బ్రిటన్ లా విద్యార్థిని



**దుబాయి, సెప్టెంబరు 7:** ఉన్నత చదువులు చదివి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాల్సిన ఓ యువతి జీవితం ఒక్క పొరపాటుతో తలకిందులైంది. చట్టాలపై పట్టు సాధించాల్సిన లా విద్యార్థినే చట్టాలను ఉల్లంఘించి కటకటాలపాలైంది. డ్రగ్స్ కేసులో పట్టుబడిన 23 ఏళ్ల బ్రిటిష్ విద్యార్థిని మియా ఒబ్రెయిన్‌కు దుబాయ్ కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ప్రస్తుతం ఆమె దుబాయ్ సెంట్రల్ జైలులో శిక్ష అనుభవిస్తోంది. లివర్‌పూల్‌కు చెందిన మియా ఒబ్రెయిన్ న్యాయశాస్త్రంలో విద్యనభ్యసిస్తోంది. గతేడాది అక్టోబర్‌లో ఆమె దుబాయ్‌లో అరెస్ట్ అయింది. అప్పటి నుంచి తన కుమార్తెను చూడలేదని ఆమె తల్లి డేనియల్ మెకెన్నా (46) కన్నీటిపర్యంతమవుతున్నారు. నా కుమార్తె తన జీవితంలో ఎప్పుడూ ఎలాంటి తప్పు చేయలేదు. దురదృష్టవశాత్తు కొందరు తప్పుడు స్నేహితులతో కలిసి ఓ తెలివి తక్కువ పని చేసింది. ఇప్పుడు దానికి భారీ మూల్యం చెల్లించుకుంటోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, ఆమె కుటుంబం నేరం వివరాలను వెల్లడించనప్పటికీ మియా వద్ద 50 గ్రాముల క్లాస్ ఏ డ్రగ్స్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ సుమారు 2,500 పౌండ్లు (భారత కరెన్సీలో దాదాపు రూ. 3 లక్షలు)ఉంటుందని అంచనా. మియాకు సహాయం చేసేందుకు ఆమె తల్లి 'గోఫండ్‌మీ' ద్వారా నిధులసేకరణ ప్రారంభించినా, ఆ సంస్థ నిబంధనలకు విరుద్ధంగా ఉండటంతో దాన్ని తొలగించారు. కొన్నిరకాల తీవ్రమైన నేరాలకు న్యాయ సహాయం కోసం నిధులు సేకరించడాన్ని తమ నిబంధనలు అంగీకరించవని గోఫండ్‌మీ ప్రతినిధి స్పష్టం చేశారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో అమలయ్యే కఠినమైన చట్టాల ప్రకారం జీవిత ఖైదు అంటే 15 నుంచి 25 ఏళ్ల వరకు జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది. డ్రగ్స్ అక్రమ రవాణా, హత్య,మానవ అక్రమరవాణా, ఉగ్రవాద కార్యకలాపాలు వంటి తీవ్రమైన నేరాలకు అక్కడ ఇలాంటి కఠిన శిక్షలు విధిస్తారు.

# భారత్‌పై నవారో వ్యాఖ్యలకు 'ఎక్స్' ఫ్యాక్ట్ చెక్..

**వాషింగ్టన్, సెప్టెంబరు 7:** భారత్‌పై తరచూ తీవ్ర విమర్శలు చేస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సీనియర్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారోకు ఎలాన్‌మస్క్ సోషల్‌మీడియా ఎక్స్ గట్టి షాకిచ్చింది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తూ భారత్ లాభాలు గడిస్తోందని నవారో చేసిన ఆరోపణలు ద్వంద్వ నీతికి నిదర్శనమని పేర్కొంటూ, ఆయన పోస్ట్‌కు ఒక ఫ్యాక్ట్ చెక్ నోట్‌ను జోడించింది. రష్యా నుంచి భారత్ చమురు దిగుమతి చేసుకోవడాన్ని తప్పుబడుతూ నవారో ఎక్స్‌లో ఒక పోస్ట్ చేశారు. భారత్ విధిస్తున్న అధిక సుంకాల వల్ల అమెరికా ఉద్యోగాలు కోల్పోతోంది. కేవలం లాభం కోసమే భారత్ రష్యా నుంచి చమురు కొంటోంది. ఆ డబ్బుతో రష్యా యుద్ధాన్ని ప్రోత్సహిస్తోంది. భారత్ నిజాలను జీర్ణించుకోలేకపోతోందని ఆయన ఆరోపించారు. అయితే, ఈ పోస్ట్‌కు ఎక్స్ సంస్థ కమ్యూనిటీ నోట్ రూపంలో ఒక ఫ్యాక్ట్ చెక్‌ను జతచేసింది. భారత్ తన ఇంధన భద్రత కోసమే రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోంది. ఇది అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడం కాదు. మరోవైపు, అమెరికా కూడా రష్యా నుంచి యురేనియంవంటి వస్తువులను దిగుమతి చేసుకుంటోంది. ఈ నేపథ్యంలో భారత్‌ను విమర్శించడం ద్వంద్వ నీతి అవుతుందని ఆ నోట్‌లో స్పష్టం చేసింది. ఈ అనూహ్య పరిణామంతో నవారో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ఒక పనికిమాలిన నోట్‌అని, ప్రజల పోస్టుల్లో ఇలాంటి ప్రచారానికి ఎలాన్ మస్క్ ఎలా అనుమతిస్తున్నారని మండిపడ్డారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తుండటంతో ప్రతీకారంగా ట్రంప్ సర్కార్ ఇటీవల భారత ఎగుమతులపై 50 శాతం సుంకాలు విధించిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి నవారో భారత్‌ను లక్ష్యంగా చేసుకుని ఇది మోదీ యుద్ధమని, భారత్ టారిఫ్‌ల మహారాజ్ అని వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూనే ఉన్నారు. ఈ సుంకాల వివాదం కారణంగా భారత్–అమెరికా సంబంధాల్లో కొంత ఉద్రిక్తత నెలకొంది. అయితే, ప్రధాని మోదీతో తనకు మంచి స్నేహంఉందని, ఇరుదేశాల మధ్య ప్రత్యేక బంధంఉందని ట్రంప్ ఇటీవల పేర్కొన్నారు. దీనికి ప్రధాని మోదీ కూడా స్పందించడంతో సంబంధాలు తిరిగి గాడినపడతాయని అందరూ భావిస్తున్న తరుణంలో నవారో వ్యాఖ్యలు మరోసారి చర్చనీయాంశమయ్యాయి.

# పదేళ్లుగా ఓట్ల చోరులను కాపాడుతున్న ఇసి: మల్లిఖార్జున్ ఖర్గే



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** పదేళ్లుగా భారత ఎన్నికల సంఘం (ఈసిఐ) ఓట్ల చోరులను పరిరక్షిస్తోందని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. పదేళ్లుగా ఈసీ ఓట్ల చోరులను కాపాడుతూ వస్తోందని, కీలక సమాచారాన్ని దాచి పెట్టిందని ఆరోపించారు. 2023లో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఓటరు జాబితా నుంచి ఓట్లను తొలగించడానికి చేసిన యత్నానికి సంబంధించిన కీలక డేటాను ఇప్పటికీ ఎన్నికల సంఘం బయటపెట్టలేదన్నారు. మే 2023 కర్ణాటక ఎన్నికలకు ముందు అలంద్ నియోజకవర్గంలో ఓటర్లను తొలగించాలని చేసిన ప్రయత్నాలను తమ పార్టీ బయటపెట్టిందని ఖర్గే చెప్పారు. అప్పట్లో దీనివల్ల వేలమంది ఓటర్లు తమ ఓటు హక్కులు కోల్పోయారన్నారు. ఓటర్లను మోసం చేయడానికి జరిగిన భారీ ప్రయత్నానికి స్పష్టమైన సాక్ష్యాలు ఉన్నప్పటికీ కీలక విషయాలను దాచిపెట్టి, ఓట్ల చోరీ వెనక ఉన్న వారిని ఈసీ సమర్థంగా రక్షించిందన్నారు. ఓట్ల చోరీకి పాల్పడుతున్న వారిని కాపాడటమే లక్ష్యంగా ఈసీ పదేళ్లుగా పని చేస్తోందని ఖర్గే చెప్పారు. అందుకు చట్టాలను మార్చడానికి కూడా వెనకాడట్లేదని విమర్శించారు. నాడు కర్ణాటకలో చేసిన విధంగా ప్రస్తుతం బీహార్‌లోనూ ఓట్ల చోరీకి పాల్పడేందుకు కేంద్రం, ఈసీ కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు.

# దక్షిణకొరియా వేదికగా ట్రంప్, జిన్‌పింగ్‌ల భేటీకి రంగం సిద్ధం



**సియోల, సెప్టెంబరు 7:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మధ్య మరో కీలక భేటీకి రంగం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అక్టోబర్‌లో దక్షిణ కొరియా లో జరగనున్న ఆసియాపసిఫిక్ ఆర్థిక సహకార (ఏపీఈసీ) సదస్సులో పాల్గొనేందుకు ట్రంప్, ఆయన ఉన్నతాధికారులు రహస్యంగా సన్నాహాలు చేస్తున్నారని అమెరికా అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ పర్యటనలో భాగంగా జిన్‌పింగ్‌తో ట్రంప్ సమావేశమయ్యే అవకాశాలున్నాయి. దక్షిణ కొరియాలోని గ్యాంగ్‌ఝౌ నగరంలో అక్టోబర్ చివరి వారం నుంచి నవంబర్ మొదటి వారం మధ్య ఈ ఏపీఈసీ సదస్సు జరగనుంది. ఈ సదస్సు వేదికగా ఇరువురు నేతల మధ్య ద్వైపాక్షిక సమావేశంపై తీవ్రస్థాయిలో చర్చలు జరుగుతున్నాయని, అయితే ప్రణాళికలు ఇంకా ఖరారు కాలేదని ట్రంప్ పరిపాలన వర్గాలు తెలిపాయి. గత నెలలో జిన్‌పింగ్ ఫోన్‌లో ట్రంప్‌ను చైనా పర్యటనకు ఆహ్వానించగా, ట్రంప్ కూడా సానుకూలంగా స్పందించారు. అయితే పర్యటన తేదీలు ఖరారు కాలేదు. ఈ పర్యటనలో ట్రంప్ కేవలం జిన్‌పింగ్‌తోనే కాకుండా, ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్‌తో కూడా సమావేశమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. గతవారం ట్రంప్‌తో సమావేశమైన దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యుంగ్, ఏపీఈసీ సదస్సుకు హాజరు కావాలని ఆహ్వానించారు. కిమ్‌తో సమావేశానికి ఇది మంచి అవకాశమని కూడా ఆయన సూచించినట్లు సమాచారం. దీనిపై స్పందించిన ట్రంప్, కిమ్‌తో భేటీకి తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. ఆయన నన్ను కలవాలనుకుంటున్నారు. మేం కలుస్తాం, సంబంధాలు మెరుగుపరుస్తాం అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇటీవల చైనా, రష్యా, భారత అధినేతలు బీజింగ్‌లో సమావేశమవడంపై ట్రంప్ తీవ్ర విమర్శలు గుప్పించిన నేపథ్యంలో ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. చైనా సైనిక పరేడ్ సందర్భంగా జిన్‌పింగ్, పుతిన్, మోదీ భేటీ కావడంపై ట్రంప్ సోషల్ మీడియాలో వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

# సంక్షిప్తంగా..

## అమెరికా లోకల్ రైలులో మహిళ దారుణ హత్య



**వాషింగ్టన్, సెప్టెంబరు 7:** రష్యాతో యుద్ధం నేపథ్యంలో ఉక్రెయిన్‌లో భయాందోళనల మధ్య బతకలేక అమెరికాకు వలస వచ్చిందో మహిళ ప్రాణాలు కాపాడుకోవడానికి వలస వచ్చిన సదరు మహిళ అమెరికాలో దారుణ హత్యకు గురైంది. లోకల్ రైలులో ప్రయాణిస్తుండగా ఓ దుండగుడు కత్తితో దాడి చేయడంతో ప్రాణాలు కోల్పోయింది. ఈ హత్యకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. గత నెలాఖరులో జరిగిన ఈ దారుణం తాజాగా వెలుగులోకి వచ్చింది. రష్యా దాడుల నేపథ్యంలో నిత్యం భయంభయంగా గడపలేక ఉక్రెయిన్ మహిళ ఇరినా జరుత్స్కాను అమెరికాకు వలస వచ్చింది. నార్త్ కరోలినాలో ప్రశాంతమైన జీవితం గడుపుతోంది. ఈ క్రమంలోనే గత నెల 22న షార్లెట్ లో లోకల్ రైలులో ప్రయాణిస్తుండగా ఓ దుండగుడు ఆమెపై దాడి చేశాడు. రైలులో ఇరినా వెనక సీటులో కూర్చున్న దుండగుడు. జేబులో నుంచి కత్తి తీసి ఒక్కసారిగా ఇరినాపై దాడికి పాల్పడ్డాడు. దీంతో తీవ్ర గాయాలు, రక్తస్రావంతో ఇరినా అక్కడికక్కడే చనిపోయింది.

## ఛాతీలో కత్తితో పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన స్కూలు విద్యార్థి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** దేశ రాజధాని ఢిల్లీలో దిగ్భ్రాంతికరమైన ఘటన చోటుచేసుకుంది. 15 ఏళ్ల పాఠశాల విద్యార్థి తన ఛాతీలో కత్తి దిగి ఉండగానే నడుచుకుంటూ పోలీస్ స్టేషన్‌కు చేరుకోవడం తీవ్ర కలకలం రేపింది. పాత పగ నేపథ్యంలో అతడి స్కూల్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులే ఈ దాడికి పాల్పడినట్టు పోలీసులు వెల్లడించారు. సెంట్రల్ ఢిల్లీలోని ఓ పాఠశాలలో చదువుతున్న 15 ఏళ్ల బాలుడు పహార్‌గంజ్ పోలీస్ స్టేషన్‌కు వచ్చాడు. అతడి ఛాతీలో కత్తి దిగి ఉండటం చూసి పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యారు. పాఠశాల గేటు వద్ద తన ముగ్గురు స్నేహితులు తనపై దాడి చేసి కత్తితో పొడిచారని బాధితుడు పోలీసులకు తెలిపాడు. దీంతో పోలీసులు అతడిని వెంటనే తొలుత కళావతి శరణ్ ఆసుపత్రికి, ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం రామ్ మనోహర్ లోహియా ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు శస్త్రచికిత్స చేసి కత్తిని తొలగించారు. ఈ ఘటనపై విచారణ చేపట్టిన పోలీసులు దాడి జరిగిన మరుసటి రోజు సాయంత్రం ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

## గోశాలగా మారిన పోలీస్ స్టేషన్



**రాంచి, సెప్టెంబరు 7:** జార్ఖండ్‌లోని ఓ పోలీస్ స్టేషన్ రెండు రోజుల పాటు గోశాలగా మారిపోయింది. అక్రమ రవాణా ఆరోపణలతో పట్టుకున్న సుమారు 200 పశువులను ఉంచేందుకు మరో ప్రత్యామ్నాయం లేకపోవడంతో పోలీసులు వాటిని స్టేషన్ ఆవరణలోనే కట్టేశారు. ఈ అనూహ్య ఘటన గర్వా జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. పశువులను అక్రమంగా తరలిస్తున్నారంటూ భజరంగ్ దళ్ జిల్లా అధ్యక్షుడు సోను సింగ్ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు సుమారు 170 నుంచి 200 పశువులను స్వాధీనం చేసుకున్నారు. అయితే, వాటిని ఉంచడానికి తక్షణమే గోశాల అందుబాటులో లేకపోవడంతో వాటిని పోలీస్ స్టేషన్ ప్రాంగణానికే తరలించారు. శుక్రవారం రాత్రి వరకు ఆ పశువులు అక్కడే ఉన్నాయి. ఈ ఘటనపై భజరంగ్ దళ్ నేత సోను సింగ్ మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ నుంచి ఈ పశువులను వధశాలల కోసం అక్రమంగా తరలిస్తున్నారు. స్మగ్లర్లు మాపై, పోలీసులపై దాడి చేసేందుకు కూడా ప్రయత్నించారు. ఈ వ్యవహారం వెనుక పెద్ద వ్యక్తులు ఉన్నారని ఆరోపించారు.

## మధ్యప్రదేశ్ పిసిసి చీఫ్ ఇంట్లో చోరీ



**భోపాల్, సెప్టెంబరు 7:** మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు (పీసీసీ చీఫ్) జీతూ పట్వారీ ఇంట్లో జరిగిన చోరీ ఘటన రాష్ట్రంలో తీవ్ర కలకలం సృష్టించింది. ఇండోర్ రాజేంద్ర నగర్‌లోని బిజల్‌పూర్ కాలనీలో ఉన్న ఆయన నివాసంలోకి ఆరుగురి కంటే ఎక్కువ మంది దొంగలు చొరబడి బీభత్సం సృష్టించారు. తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరగడంతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. చోరులు చాలా వ్యూహాత్మకంగా మొదటగా ఆ ఇంటికి విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. ఆ తర్వాత బయట ఉన్న సీసీ కెమెరాలను ధ్వంసం చేశారు. అనంతరం ఇంట్లోఉన్న కార్యాలయంలోకి వెళ్లిఅక్కడి డ్రాలు, లాకర్లను పగలగొట్టారు. అయితే ఈ చోరీ వెనుక ఉన్న ఉద్దేశంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దొంగలు ఇంట్లో ఉన్న మొబైల్ ఫోన్లు, ఇతర విలువైన వస్తువులను వదిలి పెట్టి కొన్ని సాధారణ వసువులను మాత్రమే తీసుకువెళ్లారు. దీంతో కుటుంబ సభ్యులు సహా పోలీసులు అంతా షాక్ అవుతున్నారు.

8-9pg6exHMNWJQE.qxd:8-9pg6exHMNWJQE.qxd 1/1/02 6:42 AM Page 1



# విజయవాడలో గాంధీ శిల్ప్ బజార్: లేపాక్షి హస్తకళల ప్రదర్శన



**విజయవాడ, సెప్టెంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయ హస్తకళల వైభవాన్ని ప్రతిబింబించేలా గాంధీ శిల్ప్ బజార్, లేపాక్షి హస్తకళల డిజైన్ పోటీ ప్రదర్శన విజయవాడలో సెప్టెంబర్ 8 నుండి 14 వరకు అమ్మ కల్యాణ మండపంలో జరగనుంది. ఈ వారాంతపు మహోత్సవాన్ని ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, హస్తకళల అభివృద్ధి కమిషనర్ భారత ప్రభుత్వ వస్త్ర మంత్రిత్వ శాఖ, లేపాక్షి సంయిక్త సహకారంతో నిర్వహిస్తున్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న దాదాపు నలభై మంది నిపుణ శిల్పులు, వృత్తిదారులు తమ హస్తకళలతో ఈ ప్రదర్శనలో పాల్గొననున్నారు. కలప చెక్క వస్తువులు, క్రోషే లేసు, తంజావూరు చిత్రాలు, తోలుబొమ్మలు, రగ్గులు, కృత్రిమ నగలు వంటి సంప్రదాయ కళావస్తువులు ఈ బజార్‌లో ఆకట్టుకోనున్నాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కి చెందిన కళాకారులు తమ ప్రత్యేక హస్తకళలతో సందర్శకులను అలరించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా కళాకారులకు అమ్మకాలు పెరగడంతో పాటు యువతరానికి భారతీయ కళా వారసత్వం పరిచయం కానుంది. ఈ వేడుకలో భాగంగా లేపాక్షి హస్తకళల డిజైన్ పోటీ ప్రదర్శన కూడా జరుగుతుంది. ఇందులో కొండపల్లి బొమ్మలు, ఏటికొప్పాక బొమ్మలు, కలప చెక్క వస్తువులు, తోలుబొమ్మలు, కలంకారి ముద్రణ వంటి ఐదు విభాగాలలోని సృజనాత్మక కృతులు ప్రదర్శించబడతాయి. నిపుణుల కమిటీ ద్వారా ఉత్తమ కృతులను ఎంపిక చేసి బంగారు, వెండి, కాంస్య పతకాలు ప్రదానం చేస్తారు. అంతేకాకుండా, మొత్తం రూ. 2.5 లక్షల నగదు బహుమతులు కూడా విజేతలకు అందజేయబడతాయి.

సందర్శకులు తమకు నచ్చిన కృతులకు ప్రత్యేకంగా ఓటు వేసే అవకాశం ఉండటంతో పోటీ మరింత ఉత్సాహంగా సాగనుంది. ప్రదర్శన ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు, ఆదివారాలు, ప్రభుత్వ సెలవులు సహా అందరికీ అందుబాటులో ఉంటుంది. సెప్టెంబర్ 8వ తేదీ సాయంత్రం 5గంటలకు ప్రముఖుల సమక్షంలో దీపప్రజ్వలనతో ప్రారంభోత్సవం జరగనుండగా, సెప్టెంబర్ 12వ తేదీ సాయంత్రం 5గంటలకు బహుమతి ప్రదానోత్సవం నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ ఉపాధ్యక్షులు మరియు మేనేజింగ్ డైరెక్టర్ విశ్వ మనోహరన్ మాట్లాడుతూ గాంధీ శిల్ప్ బజార్, లేపాక్షి హస్తకళల డిజైన్ పోటీలు మన సాంస్కృతిక గౌరవాన్ని ప్రతిబింబించే వేదికలు. ఇవి కళాకారుల ప్రతిభను ప్రజలకు చాటడమే కాకుండా మార్కెట్ అవకాశాలను కల్పిస్తాయి. విజయవాడ ప్రజలు తప్పక ఈ ప్రదర్శనకు హాజరై కళాకారులను ప్రోత్సహించి, ఆంధ్రప్రదేశ్ హస్తకళల సంపదను కొనసాగించాలి" అని తెలిపారు.



## పూర్ణాహుతితో ముగిసిన పవిత్రోత్సవాలు

**శ్రీకాళహస్తి,సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఐదు రోజుల పాటు నిర్వహించిన పవిత్రోత్సవాలు ఆ దివారం పూర్ణాహుతితో ముగిసాయి. సాధారణంగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏడాది పాటు నిర్వహించే పూజలు, సేవలు, అభిషేకాల్లో తెలిసి తెలియక ఏవైనా పొరబాట్లు జరిగిఉంటే నివృత్తి కోసం పవిత్రోత్సవాలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది పవిత్రోత్సవాలు ఇఓ డి.బాపిరెడ్డి పర్యవేక్షణలో నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేదపండితులు, పొరోహితులతోచర్చించిన మీదట ఐదురోజుల పాటు పవిత్రోత్సవాలను నిర్వహించారు. శ్రీ-కాళ-హస్తి, భరద్వాజ మహర్షి పూజలతో ప్రారంభమైన పవిత్రోత్సవాలు ఆదివారం మధ్యాహ్నం యాగశాలలో పూర్ణాహుతితో ముగిసాయి. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి అమ్మవార్ల మూల విరాట్టులతో పాటు పరివార దేవతలకు కూడా పవిత్రాలు సమర్పించారు. కాగా పూజల అనంతరం యాగశాలలో పూర్ణాహుతి కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. పవిత్రాలను ఇఓ డి.బాపిరెడ్డి, డెప్యూటి ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి దంపతులకు పవిత్రాలు సమర్పించారు. ఏర్పాట్లను ఆలయ సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్ టెంపుల్ ఇన్స్‌పెక్టర్ సుదర్శనం నాయుడులు పర్యవేక్షించారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయానికి పోటెత్తిన భక్త జనం



**శ్రీకాళహస్తి,సెప్టెంబరు 8 ప్రభాతవార్త:** సాదారణంగా గ్రహణ సమయాల్లో దేవాలయాలను మూసివేయటం గ్రహణం వీడిన తరువాత శుద్ధి చేసి అభిషేకాలు, అలంకారాలు నిర్వహించటం ఆనవాయితి. అయితే నవగ్రహాలు, 27 నక్షత్రాలను తన అలంకారకవచంలో పొందుపరచుకున్న స్వయంభువు వాయులింగేశ్వరుని సన్నిధిలో 'గ్రహణ సమయంలో' శాంతి అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. అయితే ఈ అభిషేకాలకు అంచనాలకు మించిన రద్దీ ఏర్పడుతుంది. ఎన్ని సార్లు శాంతి అభిషేకాలు నిర్వహిస్తున్నా ఆలయాధికారుల్లో మార్పు లేదు. ముందు జాగ్రత్త లేదు. విఐపిల దర్శనాలకు ఇస్తున్న ప్రధాన్యత సామాన్య భక్తుల దర్శనాలకు ఇవ్వటం లేదు.

**విభిన్న సంప్రదాయం:** 'గ్రహణాల సందర్భంగా దేవాలయాలను మూసివేయటం గ్రహణం వీడిన తరువాత శుద్ధి చేయటం, పూజలు నిర్వహించటం ఆనవాయితి. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయంలో భిన్న రీతిలో ఆచార వ్యవహారాలుంటాయి. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులు, విఐపిలతో కిట కిట లాడింది. దాంతో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. అధికారులు ముందుగానే భక్తుల రద్దీని పరిగణలోకి తీసుకొని ఏర్పాట్లు చేపట్టారు. ఆదివారం ఆలయానికి భక్తుల తాకిడి పరిమితంగా ఉంటుంది. మధ్యాహ్నం రాహుకాల సమయంలో మాత్రం రద్దీ ఉంటుంది. అలాంటిది ఆదివారం గ్రహణం సందర్భంగా భక్తులు పోటేత్తారు. వేలాది మంది హాజరు కాగా పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. చంద్రగ్రహణం రాత్రి వేళల్లో రావటంతో మధ్యాహ్నం నుంచి జిల్లాలోని ఆలయాలన్ని మూసివేయటంతో శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి భక్తులు, విఐపిలు పోటేత్తారు. ఓ వైపు గ్రహణం మరో వైపు పవిత్రోత్సవాల ముగింపుతో ఆలయం కిట కిట లాడి ంది. ఉదయం నుంచి ఆలయంలో పవిత్రోత్సవాల ముగింపు సందర్బంగా ఆర్జిత సేవలు రద్దు చేసారు. వచ్చిన భక్తులు దర్శనానికి పోటెత్తారు. ఆలయం భక్తి భావంతో పునీతమైంది.

**గ్రహణ కాల శాంతాభిషేకం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే గ్రహణ కాలాభిషేకంను శాంతి అభిషేకంగా నిర్వహించిన్నట్లు అందుకు సంబంధించిన వివరాలను ఆలయ పొరోహితులు అర్ధగిరి స్వామి వివరించారు. సాధారణంగా గ్రహణం సందర్భంగా ఆలయాలను మూసివేసి గ్రహణం వీడిన తరువాత ఆలయాన్ని తీసి శుద్ధి కార్యక్రమాలు నిర్వహించి తరువాత దర్శనాలకు అనుమతించటం జరుగుతుందన్నారు. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం రాత్రి 9గంటల 39 నిముషాల నుంచి సోమవారం వేకువ జాము 1.20గంటల వరకు గ్రహణంలో స్వామి అమ్మవార్లను శాంతిపజేయుటకు అభిషేకాలను నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఐదు కాలాల్లో అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపద్యంలో ఆలయం రాత్రి 9.30 గంటలకు మూసి వేసి రాత్రి గ్రహణ కాలంలో అర్చకులు మాత్రమే అభిషేకాలను నిర్వహించారు. అయితే గ్రహణ కాలాభిషేకం సందర్బంగా దర్శనానికి ఇఓ పై వత్తిడి వచ్చినా అనుమతించలేదు.

## సూపర్ సిక్స్ బహిరంగ సభ ఏర్పాట్లపై సమీక్షించిన మంత్రుల బృందం



అనంతపురం రహదారులు భవనాల శాఖ అతిథి గృహంలో సీఎం సభ విజయవంతం గురించి ఆదివారం రాత్రి సమీక్ష నిర్వహించిన మంత్రులు, ఎమ్మెల్యేలు

**అనంతపురం, సెప్టెంబరు 7 ప్రభాతవార్త బ్యూరో:** ఈ నెల 10న సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభ నిర్వహణకు సంబంధించి ప్రస్తుతం జరుగుతున్న ఏర్పాట్లపై రాష్ట్ర మంత్రులు, కూటమి ప్రభుత్వ నాయకులు, జిల్లా కలెక్టర్, ఎస్పీ మరియు ముఖ్య నాయకులు స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆదివారం సాయంత్రం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక వాణిజ్య పనులు , శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యాల కేశవ్, రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్, స్టాంప్ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ ,రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే దేవినేని ఉమా, సి.ఎం. పర్యటనల సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్, రాయదుర్గం ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటివెంకటేశ్వర ప్రసాద్, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, కళ్యాణ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు,జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్,జిల్లా ఎస్పీ జగదీష్ , జాయింట్ కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ, రాష్ట్రకార్మికసంక్షేమ బోర్డు ఛైర్మన్ వెంకట శివుడు యాదవ్,అహుడా ఛైర్మన్ వరుణ్, బిజెపి నాయకులు తదితరులు సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొనే సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభను విజయవంతం చేసే దిశగా అన్ని చర్యలు చేపట్టాలని మంత్రులు ముఖ్య నాయకులకు సూచించారు. సభ నిర్వహణకు సంబంధించిన పనులపై ప్రత్యేక దృష్టిని సారించి కార్యక్రమాన్ని విజయ్నవతం చేయాలని మంత్రులు తెలిపారు. అనంతరం విజయోత్సవ సభకు జన సమీకరణ, వసతుల ఏర్పాట్లు, సబావేదిక పనులు ,పోలీసు భద్రతా చర్యలు, పార్కింగ్ స్థలాల కేటాయింపు, సీటింగ్ సౌకర్యాలు, నిరంతర విద్యుత్ సరఫరా కొనసాగింపు, హెలిప్యాడ్ పనులు, భోజన వసతి ఏర్పాట్లు, త్రాగునీటి సరఫరా , ట్రాఫిక్ నియంత్రణ, మీడియా సమన్వయ సహకారాలు, బారికెడ్స్ ఏర్పాటు తదితర అంశాలపై చర్చించారు. సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రణాళిక బద్ధంగా అవసరమైన మేరకు చర్యలు తీసుకోవాలని మంత్రులు సూచించారు. అనంతరం సభ నిర్వహణ ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్ల పనులకు సంబంధించి పలు విషయాలపై సూచనలు చేశారు.

# మెడికల్ కాలేజీలు ప్రైవేటు నిర్ణయం వెనక్కి తీసుకోండి

### వైద్య విద్యతో రాజకీయం చేస్తున్న కూటమి

### బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ ఆగ్రహం



**పుంగనూరు సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయాలని కూటమి తీసుకున్న నిర్ణయంపై బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ భగ్గుమన్నారు. ఈ మేరకు ఆయన శనివారం ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో గత ఐదేళ్లలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం 17 కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని, కానీ నిధులు ఇవ్వకుండా జాప్యం చేసిందన్నారు. రాష్ట్రంలో తామే వైద్య విద్యను ప్రోత్సహిస్తున్నామని వైసిపి సొంత డబ్బా కొట్టుకుందే తప్ప నిధులను మంజూరు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ కు చిత్తశుద్ధి ఉండి ఉంటే అధికారంలో ఉన్నప్పుడే నిధులను మంజూరు చేసి మెడికల్ కాలేజీల నిర్మాణాలను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. జగన్ అధికారంలోకి రాకముందు 11 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఉండగా ఆయన అధికారంలోకి వచ్చాక 17 మెడికల్ కాలేజీల నిర్మాణానికి పూనుకున్నారని, వాటి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే అవి పూర్తి కాలేదన్నారు. చివరకు జగన్ హయాంలో ఆరోగ్య శ్రీ బిల్లులు కూడా పెండింగ్ లో పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వైద్య విద్యను ప్రైవేటు పరం చేయడంతో పాటు ప్రజారోగ్యాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పగించేందుకు ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. జగన్ హయాంలో నిర్మించతలపెట్టిన 17 మెడికల్ కాలేజీల్లో 10 మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేసేందుకు నిర్ణయం తీసుకున్నారన్నారు. వైద్య విద్యను ప్రైవేటు పరం చేస్తే ఫీజులు గణనీయంగా పెరుగుతుయాన్నారు. ప్రైవేటు సంస్థలు లాభాపేక్షతో పనిచేస్తాయన్నారు. దీని వల్ల నిరుపేద విద్యార్థులకు అవకాశాలు తగ్గుతాయని హెచ్చరించారు. ఇప్పటికే రాష్ట్రం నుంచి చాలా మంది నిరుపేద విద్యార్థులు నీట్ లో సీట్లు రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఒకప్పుడు 2,360 సీట్లు ఉంటే ఈ కొత్త కాలేజీల వల్ల ఆ సంఖ్య 4910 కి పెరుగుతుందని దానివల్ల మరో 2500 విద్యార్థులకు మేలు జరుగుతుందున్నారు. అయితే మెడికల్ కాలేజీలను ప్రైవేటుకు ఇవ్వడం వల్ల చాలా మంది విద్యార్థులకు నష్టం జరుగుతుందన్నారు. రెండు ప్రభుత్వాలు కూడా వైద్యవిద్య, ప్రజారోగ్యంతో రాజకీయాలు చేశాయని ఆయన విమర్శించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటు పరం నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోకపోతే ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడుతామని ఆయన హెచ్చరించారు.

## వైభవంగా ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షణ: జయజయ నాదాల నడుమ భక్తులను అనుగ్రహించిన స్వామి అమ్మవార్లు



గిరి ప్రదక్షణలో అనుగ్రహిస్తున్న స్వామి అమ్మవార్లు, హైకోర్టు న్యాయమూర్తికి, బెల్లంకొండ శ్రీనివాస్‌కి దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న ఇఓ,గ్రహణం సందర్బంగా కవాట బంధనం చేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** అమ్మల గన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ వెలసిన పవిత్ర ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షనను ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఘాట్‌రోడ్డు వద్ద వున్న శ్రీ కామథేను మాత ఆలయం వద్ద పూజాదికాలు నిర్వహించిన అనంతరం భక్తుల జయజయ ధ్వానాల నడుమ ప్రారంభమైన గిరి ప్రదక్షణ విద్యాధరపురం, కామకోటినగర్, సితార, పాలఫ్యాక్టరి, కెబిఎన్ కాలేజ్, బ్రాహ్మణ వీధుల గుండాతిరిగి ఆలయానికి చేరుకుంది. ఆలయ పిఆర్ఓ గంగాధర్ భక్తి సంకీర్తనాలాపాలు, భక్తుల నృత్య విన్యాసాలు, కోలాటాలు, భజనలు, జయజయ నాదాల నడుమ శ్రీ స్వామి అమ్మవార్ల రథం నగర వీధులగుండా గిరి ప్రదక్షణ గావించి దుర్గమ్మ ఆలయానికి చేరుకున్నాక అక్కడ ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఇఓ వికె శీనా నాయక్, వైదిక పండితులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**వేదోక్తంగా సూర్య ఆరాధన:** దుర్గమ్మవారి ఆలయంలో ఆదివారం సందర్బంగా సూర్యఉపాసన సేవను వేదోక్తంగా నిర్వహించారు.

**గ్రహణం సందర్భంగా ఆలయం మూసివేత:** దుర్గమ్మవారి ఆయం ఆదివారం చంద్రగ్రహణం సందర్బంగా మధ్యాహ్నం 3.30 గంటలకు మూసివేశారు. సోమవారం ఉదయం ఆలయ శుద్ధి, సంప్రోక్షణ పూర్తయిన తరువాత ఉదయం 8.30గంటలకు భక్తులను దర్శనానికి అనుమతిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు.

**దుర్గమ్మవారి సేవలో ఏపి హైకోర్టు జడ్జి:** దుర్గమ్మవారిని ఏపి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జ్యోతిర్మయి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికిదుర్గమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రం, మెమొంటోను ఇవో అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**దుర్గమ్మవారి సేవలో సినీనటుడు శ్రీనివాస్:** దుర్గమ్మవారిని ఆదివారం సినీనటుడు శ్రీనివాస్ దర్శించుకున్నారు.

**నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి రాజమహేంద్రవరంకు చెందిన కె సతీష్‌కుమార్, కుటుంబీకులు రు.1లక్ష విరాళాన్ని ఆదివారం అందించారు. దాతలకు దుర్గమ్మవారి ప్రసాదం,శేషవస్త్రం, మెమొంటో అందించి, వేదార్శీవచనాలు అందించారు. దసరా ఉత్సవాలకోసం సిద్దమవుతున్న కమాండ్ కంట్రోల్‌రూంను ఇఓ వికె శీనా నాయక్ పరిశీలించారు. అక్కడ ఇరిగేషన్ అదికారులతో చర్చించి ఆలయాదికారులకు సూచనలు చేశారు.



## గంగమ్మ ఆలయానికి భూమి కొనుగోలు

**తిరుపతి రవాణా, సెప్టెంబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి:** తాతయ్య గుంట గంగమ్మ తల్లి ఆలయంకు భూమిని దాతల సాయంతో కొనుగోలు చేశారు. ఆలయంలోని వినాయకుని గుడిని ఆనుకుని ఉన్న ముప్పయ్ ఒకటిన్నర అంకనాల ప్రైవేట్ భూమిని యాభై లక్షలకు కొనుగోలు చేశారు. ఇందుకు సంబంధించిన అగ్రిమెంట్ ను గంగమ్మ తల్లి వద్ద ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఈఓ జయకుమార్ లు ఉంచి పూజలు నిర్వహించారు. మొత్తం యాభై లక్షలకు గాను 25 లక్షల రూపాయలను అడ్వాన్స్ గా ఇచ్చారు. అడ్వాన్స్ మొత్తాన్ని రాయలసీమ విద్యాసంస్థల అధినేత లావణ్య ఆనంద్ రెడ్డి, కవిత, మనోహర్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డిలు తలా ఐదు లక్షల వంతున అందించారు. మిగిలిన 25లక్షలను ఇచ్చేందుకు దాతలు ముందుకు వచ్చారని త్వరలోనే నగదు మొత్తం చెల్లిస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఆలయ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఈ భూమిని కొన్నట్లు ఆయన చెప్పారు. ఈ స్థలం కొనుగోలులో కీలకంగా వ్యవహరించిన ఈఓ జయకుమార్ ను అభినందిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే మరోముప్పయ్ అంకనాల నివాస స్థలాన్ని ఆలయానికి ఇచ్చి సహకరించాలని స్థల యజమాన్యాన్ని ఆయన కోరారు. గంగమ్మ తల్లి ఆశిశ్శులతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఆయన చెప్పారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చాక టిటిడి నిధులు మూడు కోట్ల తొంభై లక్షల రూపాయలు ఆలయ అభివృద్ధికి వెచ్చించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పోరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, శ్యాప్ ఛైర్మన్ రవి నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు మబ్బుదేవ నారాయణ రెడ్డి, పులుగోరు మురళీ, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, చింతా భరణీ యాదవ్, దొడ్డారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దొడ్డారెడ్డి రామకృష్ణా రెడ్డి, రాజా రెడ్డి, గంజి సుధాకర్ రెడ్డి, వెంకటేష్, పగడాల మురళీ, ఆముదాల వెంకటేష్, ఆళ్వార్ మురళీ, కోదండ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఉదయ్ ముదిరాజ్, జానకి రామ్ రెడ్డి, బుజ్జిబాబు, రుద్ర కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## రావణబ్రహ్మా వాహనంపై విహరించిన విఘ్ననాధుడు



**కాణిపాకం, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ది వినాయక స్వామివారి దేవస్దానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం ఉభయదేవేరులతో పార్వతీతనయుడు గణనాధుడు రావణబ్రహ్మా వాహనంపై కాణిపాకం పురవీధుల్లో విహరిస్తూ భక్తులకు అభయహస్తమిచ్చాడు. ఆలయంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాల ప్రత్యేక ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు స్వామివారికి రావణబ్రహ్మా వాహనసేవను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి పుణ్యసముద్రం, లక్ష్మాంబపురం, సంతపల్లె, ద్వారకాపురం, కుర ప్పల్లె, సిద్దంపల్లె గ్రామస్థులు ఉభయదారులుగా వ్యవహ రించారు. వీరు ఉదయం వరుస ఉభయం తీసుకురాగా అర్చకస్వాములు స్వామివారి మూలవిరాట్‌కు వేదపండితుల మంత్రోచ్ఛారణ నడుమ ప్రత్యేక అభిషేకాలను, పూజలను నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. ఆదివారం రాత్రి సంపూర్ణ చంద్రగ్రహణ సంభవిస్తున్న నేపథ్యంలో రాత్రి జరిగాల్సి న రావణ బ్రహ్మా వాహనసేవను ఉదయం నిర్వహించారు. ఈమేరకు సిద్ధి, బుద్ధి సమేతుడైన గణనాథుని ఉత్సవమూర్తులను అన్వేటి మండపంలో వుంచి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ధూపదీపనైవేద్యాలను సమర్పించారు. అనంతరం రంగురంగుల విద్యుద్దీపాలు, వివిధ రకాల పరిమళ పుష్పాలతో శోభాయమానంగా అలంకరించిన రావణబ్రహ్మా వాహనంపై ఉభయదేవేరులతో స్వామివారు అధిరోహించి మంగళవాయిద్యాల నడుమ కాణిపాకం గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు అభయహస్తం అందించారు. ఈసందర్భంగా భక్తులు నారికేళ సమర్పణలతో మొక్కులను తీర్చుకున్నారు. ఈకార్యక్రమంలో ఈఓ పెంచల కిషోర్, డిప్యూటీ ఈఓ సాగర్‌బాబు, ఏఈఓలు రవీంద్రబాబు, ప్రసాద్, ధనపాల్, హరిమాధవరెడ్డి, ధనుంజయ, సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాలాజినాయుడు, చిట్టిబాబు, స్థానిక సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డి, ఎంపీటీసీ లీలా సుధీర్‌లతో పాటు ఆలయ, ఉత్సవ ఉభయదారులు, వివిధప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

**ఆకట్టుకున్న అలంకరణలు:** రావణ బ్రహ్మా వాహన సేవ సందర్భంగా ఉత్సవ ఉభయదారులచే చేపట్టిన ప్రత్యేక అలంకరణ ఎంతో ఆకట్టుకుండి. ఆలయ ఉభయదారులచే ప్రధాన ఆలయంతో పాటు గర్భాలయం, అంత్రాలయం, అర్ధమండపం, అన్వేటి మండపంలతో పాటు బంగారు ధ్వజస్థంభాన్ని వివిధ రకాల దేశీయ, విదేశి జాతి పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. ఈఅలంకరణలు ఎంతో ఆకట్టుకున్నాయి.

# పరిటాల స్వగ్రామానికి మంత్రులు, ఎమ్మెల్యేలు

**అనంతపురం, సెప్టెంబరు 7 ప్రభాతవార్త బ్యూరో :** రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, టిడిపి రాష్ట్ర నాయకులు రాకతో పరిటాల స్వగ్రామం రామగిరి మండలం వెంకటాపురంలో సందడి వాతావరణం కనిపించింది. సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభ కోసం జిల్లాకు వచ్చిన మంత్రులు.. ఆదివారం వెంకటాపురంలో పర్యటించారు. రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్, విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్, రవాణా శాఖా మంత్రి మండ్లి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివ రావు, ఉగ్ర నరసింహ రెడ్డి, ఆనంద్ రావు, రాష్ట్ర మారీ టైం బోర్డు ఛైర్మెన్ దామాచర్ల సత్యతో పలువురు రాష్ట్ర నాయకులు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టిడిపి ఇన్చార్జి శ్రీరామ్ ఆహ్వానం మేరకు వెంకటాపురం వచ్చారు. ముందుగా వారు పరిటాల ఘాట్ వద్ద నివాళులర్పించారు. ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాలను పరిశీలించారు. అనంతరం పరిటాల సునీత, శ్రీరామ్‌తో కలసి మహాలయ పౌర్ణమి సందర్భంగా ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ఆ తర్వాత అనంతపురం జిల్లా కేంద్రంలో ఈ నెల 10న జరగనున్న "సూపర్ సిక్స్-సూపర్ హిట్" భారీ బహిరంగ సభ విజయవంతం చేయడం గురించి సమీక్షించడంతో పాటు జిల్లా రాష్ట్ర రాజకీయాల గురించి చర్చించుకున్నారు. పరిటాల రవితో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆ రోజుల్లో ఆయన చేసిన రాజకీయం రాష్ట్రంలో ఎంతో మందికి ధైర్యాన్ని ఇచ్చిందని సీనియర్ నాయకులు అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకులు రావడంతో వెంకటాపురంలో సందడి వాతావరణం నెలకొంది. రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల నుంచి నాయకులు తరలివచ్చి మంత్రులు ఎమ్మెల్యేలను కలిశారు.



రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతతో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు

8 -9pg 9 cheli.qxd:8 -9pg 9 cheli.qxd 1/1/02 6:59 AM Page 1



# కూ..చుక్ చుక్.. అన్నీ మనమే!



రైల్వేస్టేషన్‌లో విధులంటే సవాలే కాదు సాహసోపేతం కూడా గుంపులుగుంపులుగా ప్రయాణికులు తరలివచ్చేప్పుడు ప్రమాదాలు జరగకుండా చూడాలి. చోరీల్ని నియంత్రించాలి. చాంతాడంత క్యూలో ఉన్న ప్రయాణికులకి రైలు వచ్చేలోగా టకటకా టికెట్లు జారీ చేయాలి. స్టేషన్‌లోకి వచ్చే, వెళ్లే రైళ్లకు పక్కగా సిగ్నళ్లు ఇవ్వాలి. దీంతో క్షణం ఏమరుపాటుగా ఉన్నా జరిగే నష్టం అంతాఇంతాకాదు. ప్రయాణికులతో కిక్కిరిసిపోయే రైల్వే స్టేషన్ల నిర్వహణ ఆషామాషీ అసలే కాదు. ఇంత క్లిష్టమైన విధులను మహిళా రైల్వే ఉద్యోగులు



భుజాన వేసుకుని సమర్థంగా నిర్వహిస్తున్నారు. ఇక్కడ విశేషమైన అంశం... ఆ రైల్వే స్టేషన్లలో బుకింగ్ క్లార్క్ నుంచి భద్రత చూసే పోలీసుల వరకు... మాస్టర్ నుంచి విచారణ సిబ్బంది వరకు అంతా మహిళలే. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో తెలంగాణ లోని బేగంపేట, విద్యానగర్, గుండ్లపోచంపల్లి, ఆంధ్రప్రదేశ్‌లో రామవరప్పాడు, చంద్రగిరి రైల్వేస్టేషన్లలోని మహిళా అధికారులే ఆయా స్టేషన్లను చూసుకుంటూ, రైళ్ల రాకపోకలను విజయవంతంగా నడిపిస్తున్నారు.

అందరూ ఉద్యోగినులయ్యారు మహిళా ప్రయాణికులు ఎలాంటి భయం, సంకోచం లేకుండా తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఆయా స్టేషన్లలో కమర్షియల్ క్లార్కు, ఎంక్వైరీ కమ్ రిజర్వేషన్ క్లార్కు, సగ్‌ఇన్ స్పెక్టర్, స్టేషన్ మాస్టర్ వంటి పోస్టుల్లో ఉద్యోగినులు ఉన్నారు. విజయవాడలోని వ్యాగన్ డిపోలోని ఓవర్‌హాలింగ్ విభాగంలో 35 మంది ఉద్యోగులే. గూడ్సు రైళ్ల వ్యాగన్ల నిర్వహణలో ఈ విభాగానిది కీలకపాత్ర. మహిళల విభాగం ఏర్పాటు తర్వాత ఇక్కడ పనితీరు మెరుగైందని దక్షణమధ్య రైల్వే అధికారులు చెబుతున్నారు.

# 'ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్'

# వాహనమేదైనా.. చోదక శక్తితో..

కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడానికి వయసుతో పనేముంది? అంటున్నారు కొందరు మహిళలు. ఈ కోరికనే లేటు వయసులో తమ ప్రతిభను చాటుతూ అందరిచేతా ఔరా డాక్ అనిపించుకుంటున్నారు. కేరళకు చెందిన మణి అమ్మ అలియాస్ రాధామణి ఇదే కోవకు చెందుతారు. ప్రస్తుతం 74 ఏళ్ల వయసున్న ఈ బామ్మ ఏ వాహనాన్నైనా ఇట్టే నడిపేయగలదు. ఇప్పటికే 11 రకాల డ్రైవింగ్ లైసెన్స్‌లు సంపాదించి.. ఎక్కువ లైసెన్స్‌లు పొందిన మహిళగా పేరు సంపాదించుకున్నారు. ఇక ఇప్పుడు మరోసారి వార్తల్లో నిలిచారీ గ్రానీ, ఇటీవల దుబాయ్ 'రోల్స్ ఘోస్ట్' కారు నడిపి అందరి దృష్టినీ ఆకర్షించారు రాధ. ఈ వీడియో సోషల్ మీడియాలో పంచుకోగా ప్రస్తుతం అది వైరలవుతోంది. ఈ వయసులోనూ ఆమె ప్రతిభ, నిండైన ఆత్మవిశ్వాసాన్ని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు.

**భర్త ప్రోత్సాహంతో....** రాధామణిది కేరళలోని తొప్పుంపడి అనే ప్రాంతం. ఆమె భర్త లలన్ 1970లో కొచ్చిలో 'డ్రైవింగ్ స్కూల్'ని కనుగొన్నారు. అక్కడే రాధామణి డ్రైవింగ్ కెరీర్ మొదలైంది. ఆమె మొదట కారు నడిపారు. అప్పటికి ఆమె వయసు 30 సంవత్సరాలు. అంటే నలభయ్యేళ్ల క్రితం అన్నమాట. నిజానికి ఆ సమయంలో ఆడవారు సైకిల్ తొక్కితేనే వింతగా చూసేవారు. అయితే రాధామణికి కూడా మొదట ఇలాంటి చేదు అనుభవాలే ఎదురయ్యా! అయినా భర్త ప్రోత్సాహంతో విజయవంతంగా కారు నడిపారు. అదే ఆసక్తితో, ట్రక్కు వంటి భారీ వాహనాలను నడపడం కూడా నేర్చుకున్నారు. అలా 1988లో 33 కిలోమీటర్ల దూరం పాటు బస్సు నడిపి భారీ వాహనాలు నడిపే లైసెన్సును పొందారామె. కేరళ రాష్ట్రంలోనే హెవీ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ పొందిన మొదటి మహిళగా గుర్తింపు పొందారు.

**భారీ వాహనాలూ...** రాధామణి దంపతుల జీవితం డ్రైవింగ్ స్కూల్‌తో సాఫీగా గడిచిపోతున్న సమయంలో ఆమెకు అనుకోని సంఘటన జరిగింది. 2004లో ఓ ప్రమాదంలో రాధామణి భర్త లలన్ మరణించారు. దాంతో పిల్లలను పోషించడం కోసం తనే డ్రైవింగ్ స్కూల్ బాధ్యతలు తీసుకున్నారు. వందల మందిని డ్రైవింగ్‌లో నిష్ణాతుల్ని చేశారు. ఈ కావాలనే తానూ క్రేన్లు, ట్రక్కులు, ప్రొక్లెయినర్లు, రోడ్ రోలర్లు.. వంటి భారీ వాహనాలను నడపటం నేర్చుకున్నారు. ఇలా ఇప్పటివరకు 11 రకాల వాహనాలకు సంబంధించిన డ్రైవింగ్ లైసెన్సులను సొంతం చేసుకున్నారు మణి అమ్మ. వయసు సహకరించి ఉంటే విమాన పైలట్, లోకో పైలట్ వంటి లైసెన్స్‌లు కూడా సంపాదించేదానిని ఓ సందర్భంలో



చెప్పుకొచ్చారీ బామ్మ.

**దుబాయ్ లో.. రోల్స్ రాయిస్‌లో.!** కేవలం ఇక్కడ భారీ వాహనాలు నడిపేందుకు కావాల్సిన లైసెన్స్‌లు పొందడమే కాదు.. విదేశాలకు వెళ్లినప్పుడు అక్కడి వాహనాలు నడిపేందుకు కావాల్సిన ఇంటర్నేషనల్ డ్రైవింగ్ పర్మిట్ (ఐడీపీ)'నూ సొంతం చేసుకుంది. ఈ అవసరాలపైనే ప్రస్తుతం దుబాయ్ ట్రిప్లో ఉన్న ఆమె.. అక్కడి రోడ్ 'రోల్స్ రాయిస్ ఘోస్ట్' కారులో చక్కర్లు కొట్టారు. తెలుపు రంగు కసావు చీర ధరించి.. తన ఐడీపీని చూపిస్తూ, ఆపై దర్జాగా కారు నడుపుతూ.. ఇలా తన దుబాయ్ డ్రైవింగ్ జర్నీ ఓ చిన్న వీడియో రూపంలో ఇన్‌స్టాలో పోస్ట్ చేయబడింది. ప్రస్తుతం ఈ వీడియో వైరల్‌గా మారింది. చాలామంది సూచనలూ.. ఈ వయసులోనూ ఆమె డ్రైవింగ్ ప్రతిభ, ఆత్మ విశ్వాసాన్ని ప్రశంసిస్తున్నారు. వయసుతో సంబంధం లేకుండా జీవితాన్ని మనకు నచ్చినట్లుగా ఆస్వాదించడమెలాగో ఈ బామ్మను చూసి నేర్చు కోవచ్చు.. అంటూ వ్యాఖ్యలు చేస్తున్నారు.

**మహీంద్రా ప్రశం!** "తన డ్రైవింగ్ నైపుణ్యాలతో ఎంతోమంది దృష్టిని ఆకర్షించిన రాధ.. ఓసారి ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్ మహీంద్రా ప్రశంసలు అందుకున్నారు. ఆమె తన డ్రైవింగ్ వీడియోని తరచుగా ఇన్‌స్టాలో పోస్ట్ చేయడంతో ఓ వీడియో మహీంద్రాను ఆకట్టుకుంది. ఆమె తన 'మండే మోటివేషన్' అంటూ రాధను ప్రశంసల్లో ముంచెత్తిన ఆమె దృష్టి సాదించాలన్న కోరిక. తనే నా మండే మోటివేషన్' అంటూ ఎక్స్‌లో రాసుకొచ్చారీ బిజినెస్ మ్యాన్. అప్పట్లో ఈ వార్త ట్రెండింగ్‌లో నిలిచింది.

**స్కూటీ నడపడమే ఇష్టం .. !** రాధామణి ప్రస్తుతం అటు డ్రైవింగ్ స్కూల్ బాధ్యతలు చూసుకుంటూనే.. ఇటు సందర్భం వచ్చినప్పుడల్లా స్టీరింగూ పట్టుకుంటున్నారు. ఆమెకు ఇద్దరు కుమారులు. మరో ఆసక్తికరమైన విషయమేంటంటే ఆమె కారు 10 ఏళ్ల తర్వాత బైక్ నడపడం నేర్చుకున్నారట. అయితే ఇన్ని భారీ వాహనాలు నడిపిన తనకు స్కూటీ తోలడమంటేనే ఎక్కువగా ఇష్టమంటూ ఓ సందర్భంలో సరదాగా చెప్పుకొచ్చారామె. ఇలా తన డ్రైవింగ్ నైపుణ్యాలతో ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్న ఈ గ్రానీ.. ఈ రంగంలో మహిళలకు అనేక ఉపాధి అవకాశాలున్నాయని.. వాటిని అందిపుచ్చుకోవడానికి మహిళలు ధైర్యంగా ముందుకు రావాలంటూ వాళ్లలో స్ఫూర్తి నింపుతున్నారు. 11 డ్రైవింగ్ లైసెన్స్‌లతో 'ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్'లో చోటు సంపాదించిన రాధామణి.. 'ఇన్‌స్పైరేషనల్ పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్ 2022' అవార్డును అందుకున్నారు.

# శక్తికి రూపాలు ఈ మొలకలు



**మహిళలు ఇంటిల్లిపాది ఆకలిని తీరుస్తారు కానీ, తమ శరీరానికి అవసరమయ్యే పోషకాలు తగినంతగా అందుతున్నాయా లేదా అన్నది గమనించండి. దీనివల్ల ఎన్నో అనారోగ్య సమస్యలు తప్పవు. వీటిని సులువుగా అధిగమించాలంటే తృణధాన్యాలతో చేసిన మొలకలు చక్కగా ఉపయోగపడతాయి. అదెలాగో తెలుసుకుందామా!**

రాగి, సజ్జ, జొన్నలు, కొర్రలు... వంటి చిరుధాన్యాల మొలకల్లో ఫోలెట్, ఇనుము, విటమిన్ సి, జింక్, మెగ్నీషియం, ప్రొటీన్... ఎక్కువగా ఉంటాయి. ఇవి మొలకెత్తే ప్రక్రియ... ఫైటిక్ యాసిడ్ స్థాయులను తగ్గిస్తుంది. దీనివల్ల శరీరం ఈ పోషకాలను సులువుగా గ్రహిస్తుంది. ఫలితంగా మహిళల్లో రోగనిరోధకశక్తి, శక్తి స్థాయులు పెరుగుతాయి. జీవక్రియా రేటు మెరుగు పడుతుంది.

మొలకెత్తిన చిరుధాన్యాల్లో యాంటీ ఆక్సిడెంట్లు (ఫినోలిక్ సమ్మేళనాలు, ఫ్లేవనాయిడ్లు) అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సిడేటివ్ ఒత్తిడిని తగ్గిస్తాయి. కొన్ని రకాల క్యాన్సర్ల నివారణలోనూ, ఈస్ట్రోజన్ స్థాయులను మార్పు చేయడంలోనూ సాయపడతాయి. మిల్లెట్ స్ప్రౌట్స్ లో ఫోలెట్ పుష్కలంగా ఉంటుంది. గర్భస్థ శిశువు మెదడు, నాడీ వ్యవస్థ అభివృద్ధికి తోడ్పడుతుంది. అలానే మహిళల్లోని రక్తహీనతను నివారిస్తుంది. బరువు తగ్గాలనుకునేవారు వీటిని ఎంత తీసుకుంటే అంత మేలు. వీటిలో లభించే పీచు జీర్ణవ్యవస్థ పనితీరును పెంచుతుంది.

మొలకల్లో జింక్, ఇనుము, కాల్షియం ఎక్కువగా లభిస్తాయి. ఇవన్నీ శరీరంలోని అన్ని అవయవాలకూ ఆక్సిజన్ సక్రమంగా సరఫరా అయ్యేలా చూస్తాయి. ముఖ్యంగా జింక్ సంతాన సాఫల్య సమస్యలను దూరం చేయడంలో కీలకపాత్ర పోషిస్తుంది.


# బ్యాక్టీరియా పొట్టలో చేరితే..

చిన్న వయస్సులో అనారోగ్యం ! చిన్న వయస్సులోనే బిపి, రక్తంలో కొవ్వులు, అధిక బరువు.. ఇలా రకరకాల అనారోగ్యాల బారినపడుతుంటారు. దీనికి గల కారణం.. జన్యు పరంగా సంక్రమించే వాళ్ల పొట్టలోని బ్యాక్టీరియానే అంటోంది యూరోపియన్ సొసైటీ ఆఫ్ కార్డియాలజీ. ఇందుకోసం వీళ్ల రకరకాల వ్యాధులతో బాధపడుతోన్న వాళ్ల పొట్టలోని బ్యాక్టీరియాని పరిశీలించి చూశారట. వాళ్లలో అది ఒక్కొక్కరిలో ఒక్కో రకమైన సమ్మేళనంతో ఉందట.



ముఖ్యంగా పద కొండు రకాల బ్యాక్టీరియా శాతంలోని హెచ్చు తగ్గుల కారణంగా శ్వాసకోశ వ్యాధులు, ఆస్తమా, ఎగ్జిమా, బీపీ, కొవ్వు, అధిక బరువు... ఇలా 28 రకాల వ్యాధులు వస్తున్నట్లు గుర్తించారు. ఉదాహరణకు రుమినోకాకస్ బ్యాక్టీరియా అధికశాతంలో ఉంట బీపీ పెరుగుతున్నట్లు తేలింది. దీని ఆధారంగా ఆ మైక్రోబయోమ్ సమ్మేళనంలో మార్పులు చేయగలగడం ద్వారా వ్యాధుల్ని నిరోధించగలిగేందుకు ప్రయత్నిస్తున్నారు సంబంధిత శాస్త్రనిపుణులు.

## హార్డ్ మెలన్



కివానో గురించి ఎప్పుడైనా విన్నారా! దక్షిణాఫ్రికాకి చెందిన ఈ పండ్లను నమీబియా, బోత్స్వానా, జాంబియా, జింబాబ్వే, మోజాంబిక్, అంగోలా దేశాల్లోనూ పండిస్తున్నారు. ఇది దోస, కర్బూజా, పుచ్చ జాతులకు చెందినది. ముళ్లు కనుక ఉంటాయి 'హార్డ్ మెలన్', ఆఫ్రికన్ హార్డ్ కుకుంబర్ లాంటి పేర్లతోనూ పిలుస్తారు. నారింజ రంగులో ఉండే కివానో లోపల పసుపు రంగుల కలయికలా కనిపిస్తుంది. విత్తనాలు అచ్చం దోస గింజల్లానే ఉంటాయి. ఈ పండును అలాగే తినొచ్చు లేదంటే సలాడ్ చేసుకోవచ్చు. వీటిని కొన్ని అలంకరణల్లోనూ వాడతారు. విటమిన్లు, ఫోలెట్, కాల్షియం, కాపర్, ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం, పొటాషియం, సోడియం, భాస్వరం, జింక్లతో కివానో మంచి పోషకాహారం. ఇక రుచి గురించి చెప్పాలంటే అరటి, దోస, నిమ్మ, ప్యాషన్ ఫ్రూట్లను కలగలిపి తయారుచేశారా అన్నట్టుండి, ఆహా అనిపిస్తుంది. అందులో సివిటమిన్ మెండుగా ఉంటుందని దాన్ని కూడా తింటారు కొందరు.

# దీప కాంతుల విహంగాలు









దీపాలకు ఇంటికి సహజకాంతి ఎంత ముఖ్యమో, మనం ఎంచుకునే ఇండోర్ ల్యాంప్లు అంతే ముఖ్యం. అందుకే, కాంతులిచ్చే దీపాల పైన మరింత శ్రద్ధ పెడుతున్నారు. అందులో భాగంగానే... 'బర్డ్ కేజ్ ల్యాంప్' ట్రెండ్ అవుతున్నప్పుడు. అటు వింటేజ్ లుక్తోపాటు, ఇటు ఆధునిక హంగులు ఉండటమూ దీనికి ఓ కారణం. రంగు రంగుల పక్షులు, సున్నితమైన వైర్‌వర్క్, డార్క్ పూర్తి ఫినిషింగ్‌తో ఉంటే ఈ పంజరపు దీపాలు... నోస్టాల్జియా ఫీలింగ్ తెస్తాయనడంలో సందేహం లేదు. అందుకే, పెండెంట్ లైట్లు, టేబుల్ ల్యాంపులు, షాండ్లియర్లు... ఇలా అనేక రూపాల్లో ఇంటింటికి భాగమవుతున్నాయి. బెడ్రూమ్, డైనింగ్ ఏరియా, లింగ్రూమ్... ఇలా ఎక్కడ ఉంచినా సరే, అక్కడి వాతావరణాన్ని ఇట్టే మార్చేస్తాయి. మీకూ నచ్చాయా? ఇంకేం, ఇంటీరియర్ డిజైన్‌లో క్రేజ్ ఉన్న ఈ కేజ్ ల్యాంపులను మీ ఇంట్లోకీ తెచ్చేయండి మరి...









# త్రిమూర్తుల అంశ దత్తాత్రేయ

త్రిమూర్తుల అంశ దత్తాత్రేయ దత్తాత్రేయుడు బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల అంశలతో అవతారమెత్తిన దివ్యమూర్తి, ఆ స్వామి మేడి చెట్టు (ఔదుంబర్) నీడలో కొలువై ఉంటాడు. మూడు శిరస్సులు, ఆరు చేతులు కలిగిన దత్తాత్రేయుని భిక్షువు రూపం అహంకార నాశనానికి ప్రతీక సదా ఆయనను వెన్నంటి ఉండే గోవు ధరణికి, శునకాలు వేదాలకు ప్రతీకగా భావిస్తారు. వేదాలు, ఉపనిషత్తులు, బ్రహ్మ పురాణం, రామాయణం, భారత, భాగవతాల్లో దత్తాత్రేయుని ప్రస్తావన ఉంది. ముఖ్యంగా శ్రీగురు చరిత్రలో దత్తాత్రేయుని అవతారాల గురించి వివరంగా లిఖితమైంది. ఆధ్యాత్మిక ప్రేరణ కల్గించే ఈ గ్రంథంలో దత్తాత్రేయుని గురుతత్వం, దైవత్వం, ఆధ్యాత్మిక బోధనలు ఉన్నాయి. దత్త జయంతిని పురస్కరించుకొని భక్తులు శ్రీ గురుచరిత్ర పారాయణ చేస్తారు. ఇలా చేయటం వల్ల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని భక్తుల విశ్వాసం. దత్తాత్రేయుడు తన ఆత్మనే గురువుగా భావించాడు తనకు ఎంతో కొంత జ్ఞానాన్ని ప్రసాదించిన 24 చరాచరాలను గురువులుగా భావించాడు. అవి 1. భూమి 2. జలం 3. అగ్ని 4. వాయువు 5. ఆకాశం 6. చంద్రుడు 7. సూర్యుడు 8. పావురం 9. కొండచిలువ 10. తేనెటీగ 11, తేనెటీగల పెంపకందారుడు 12 గద్ద. 13. సముద్రం 14. చిమ్మట కీటకం 15 ఏనుగు 16. జింక 17. చేప 18. వేశ్య 19. శిశువు 20. కన్య 21. సర్పం 22 విలుకాడు 23 సాలీడు 24. గొంగళిపురుగు దత్తాత్రేయుని ఆలయాలు దేశంలోని అనేక ప్రాంతాల్లో దత్తాత్రేయుని ఆలయాలు ఉన్నాయి. పిఠాపురం, శ్రీశైలం, వారణాసి, మాహుర్, నరసింహవాడి గిరనార్, కారంజా ఔదుంబర్, గాణగాపూర్, కురువపురం మొదలైన ప్రముఖ దత్త క్షేత్రాలు, దత్తాత్రేయుని ఆలయాల్లో వినిపించే ఖిదిగంబరా దిగంబర శ్రీపాద వల్లభ దిగంబర మంత్రం భక్తుల హృదయాల్లో ప్రశాంతత ఆవరిస్తుంది.



ఆధ్యాత్మికం

# పట్టు చీరల పదిలంగా ..

**ఎంతో ఖరీదైన పట్టు చీరలను మహిళలు కట్టుకోవటం కంటే అల్మారాల్లోనే ఎక్కువ రోజులు దాచుకుంటూ ఉంటారు.** ఏదో ఫంక్షన్‌కు కాసేపు కట్టుకుని మళ్లీ అల్మారాకే పరిమితం చేస్తారు. మరి అలాంటి పట్టుచీరలను పదేపదే ఉతకటం సాధ్యం కాదు. కాబట్టి... కొన్ని జాగ్రత్తలు పాటిస్తే మనసుకు నచ్చిన చీరలను ఏళ్ల తరబడి పదిలంగా కాపాడుకోవచ్చు. అదెలాగంటే...పట్టు చీరలను ఏళ్ల తరబడి పదిలంగా కాపాడుకోవాలంటే...

ఒకసారి వాడిన చీరను రెండు మూడు గంటలసేపు నీడలో గాలి తగిలేలా ఆరేయాలి. ఆ తరువాత పైట చెంగు లోపలివైపు వచ్చేలా మడతపెట్టాలి. పైటంచు భాగం లోపలివైపు ఉంటే మంచిది. పొడిగా ఉండే తెల్లటి కాటన్ లేదా మస్లిన్ వస్త్రంలో చుట్టి బీరువాలో పెట్టాలి.

పట్టుచీరలను మూడు నెలలకోసారి బయటకు తీసి కాసేపు నీడపట్టున ఆరేయాలి. ఆ తరువాత గతంలో వేసిన మడతను మార్చాలి. ఒకే మడతలో ఎక్కువ రోజులుంటే పోగులు తెగిపోవచ్చు. వీటిని డ్రైక్లీనింగ్‌కు ఇవ్వాలి. చీర మీద కాఫీ, టీ మరకలు పడితే అక్కడ రెండు చుక్కలు షాంపూ వేసి చన్నీటితో శుభ్రం చేయాలి.



పట్టుచీరలను హ్యాంగర్‌లకూ తగిలించొచ్చు. కానీ హ్యాంగర్‌కు ఒక్క చీరే ఉండాలి. వేరే హ్యాంగర్లకు మధ్య దూరం ఉండేలా చూసుకోవాలి. స్టీలు/ ఇనుప హ్యాంగర్ల వల్ల చీరలపై మెటల్ మరకలు పడే ప్రమాద ముంది కాబట్టి చెక్క హ్యాంగర్లనే వాడాలి. నాప్తలిన్ ఉండలను వేసి మూటకట్టి చీరల మధ్య పెడితే పురుగుల బెడద ఉండదు. మంచి పరిమళమూ వస్తుంది. అలాగే ఎండు వేపాకులను మూటకట్టి చీరల అడుగున పెట్టాలి. దీనివల్ల చిన్నచిన్న పురుగులు దరిచేరకుండా పట్టుచీరలకు చిల్లులు పడకుండా ఉంటాయి.

# గుమ్మాడమ్మా గుమ్మడి !

గుమ్మడి గింజలను మిఠాయిల్లో వేస్తాం కానీ., విడిగా పెద్దగా తినం. నిజానికి ఇవి కూడా బాదం, జీడిపప్పుల్లానే బలాన్నిస్తాయి. వీటిలో భాస్వరం, పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం, ఐరన్, జింక్, సోడియం, మాంగనీస్, కాపర్, ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్లు ఉన్నాయి. గుమ్మడి గింజలు తినడం వల్ల రోగనిరోధకశక్తి పెరుగుతుంది. రక్తపోటు క్రమబద్ధంగా ఉంటుంది. టైప్ 2 మధుమేహం నుంచి ఉపశమనం లభిస్తుంది. గుండె జబ్బులు వచ్చే అవకాశం తగ్గుతుంది. ఊబకాయం రాదు. ఆరోగ్యంగా ఉంటాయి.



వీటిలోని పీచు జీర్ణప్రక్రియను మెరుగుపరిస్తే ట్రిప్టోఫాన్, అమినో యాసిడ్స్ చక్కగా నిద్రపట్టేలా చేస్తుంది. గుమ్మడి గింజలు రొమ్ము క్యాన్సర్ను నివారించడంలో తోడ్పడతాయి. ఎముకలు, దంతాలు దృఢంగా ఉంటాయి. వీటిలో ప్రొటీన్ల శాతం ఎక్కువగా ఉండటాన తగినంత మోతాదులోనే తినాలి. ఒక్కోసారి ఇవి గొంతులో అడ్డుపడి ఊపిరాడకుండా చేసే అవకాశం ఉంది. కనుక నెమ్మదిగా తినాలి. ఈ గింజలను పచ్చిగానూ తినొచ్చు, వేయించి తినొచ్చు. స్వీట్లు, కూరలు, సలాడ్స్, స్మూరీస్లో వేస్తే అదనపు రుచి, బలం.

08-09pg10.qxd:08-09pg10.qxd 1/1/02 6:50 AM Page 1



## వుషు వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో..
# అపర్ణ, కరీనా, శివానీలకు రజతాలు
### దహియాకు కాంస్యం




**న్యూఢిల్లీ:** వుషు ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో భారత్ అథ్లెట్లు అపర్ణ, కరీనా, శివానీలు రజత పతకాలు సాధించారు. పురుషుల 56 కేజీల సందా విభాగంలో సాగర్ దహియా కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నాడు. బ్రెజిల్‌లోని బ్రసిలియాలో జరిగిన 2025 ప్రపంచ వుషు ఛాంపియన్‌షిప్‌లో సాండా వర్గం నుండి భారత్ అద్భుతమైన ప్రదర్శనను కనబరిచి, నాలుగు పతకాలను గెలుచుకుంది. తొలిసారిగా, భారత్‌లో ముగ్గురు మహిళా సందా అథ్లెట్లు అపర్ణ (52 కిలోలు), కరీనా కౌశిక్ (60 కిలోలు), మరియు శివాని (75 కిలోలు) ఫైనల్స్‌కు చేరుకున్నారు. కానీ ఎవరూ బంగారు పతకాన్ని సాధించలేకపోయారు. అపర్ణ బంగారు పతక పోరులో వియత్నాంకు చెందిన న్గో థి ఫువాంగ్ న్గా చేతిలో ఓడిపోగా, కరీనా ఆసియా క్రీడల ఛాంపియన్ చైనాకు చెందిన జియావోయ్ వు చేతిలో వరుస గేమ్‌లలో ఓడిపోయింది. చివరి బంగారు పతక మ్యాచ్‌లో, ఇరాన్‌కు చెందిన షర్బానో మన్సౌరియన్ షెమిరోమిపై శివానీకి ఎటువంటి అవకాశం రాలేదు. మన్సౌరియన్ మొత్తం బౌట్‌లో ఆధిపత్యం చెలాయించగా, శివానీ ఒక్క కిక్ కూడా వదలలేదు. అలాగే పురుషుల విభాగంలోపతక పోటీలకు చేరుకున్న ఏకైక అథ్లెట్ భారత్‌కు చెందిన సాగర్ దహియా (56 కిలోలు) విక్రాంత్ బలియాన్ (75 కిలోలు) తన క్వార్టర్ ఫైనల్ బౌట్‌లో చైనా అథ్లెట్ చేతిలో ఓడిపోయాడు. క్రిగిజ్, దక్షి ణ కొరియా అథ్లెట్లపై వరుసగా రెండు విజయాలు సాధించిన తర్వాత సాగర్ తన పతకాన్ని నిర్ధారించుకున్నాడు. కానీ తన పరుగును పొడిగించలేక ఫిలిప్పీన్స్‌కు చెందిన కార్లోస్ బేలోస్ జూనియర్ చేతిలో 0-2 తేడాతో ఓడిపోయి కాంస్య పతకంతో సరిపెట్టుకున్నాడు.

## ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్..
# భారత్‌కు తొలిసారి స్వర్ణం

**న్యూఢిల్లీ:** ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో భారత్ తొలిసారిగా పురుషుల కాంపౌండ్ టీమ్ స్వర్ణ పతకాన్ని గెలుచుకుంది. అయితే మిక్స్‌డ్ కాంపౌండ్ జట్టు ఫైనల్‌లో ఓటమిని ఎదుర్కొని, రజత పతకంతో సరిపెట్టుకుంది. దక్షి ణ కొరియాలోని గ్వాంగ్జులో ఆదివారం జరిగిన ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో భారత పురుషుల కాంపౌండ్ జట్టు తొలి బంగారు పతకాన్ని సాధించింది. రిషబ్ యాదవ్, అమన్ సైని మరియు ప్రథమేష్ ఫుగే త్రయం చివరి సెట్‌లో ఫ్రెంచ్ జట్టును ఓడించి 235-233 తేడాతో బంగారు పతక పోరును గెలుచుకుంది. మూడు సెట్ల ముగింపులో రెండు జట్లు 176-176తో సమంగా ఉన్నాయి. కానీ భారత్ నుండి వచ్చిన 59 పరుగుల అద్భుతమైన సెట్ ఫ్రెంచ్ జట్టుపై ఒత్తిడిని పెంచింది. చివరికి వారు 57 పరుగులు చేసి, టోర్నమెంట్‌లో భారత్‌కు మొదటి స్వర్ణాన్ని అందించారు. కాగా మిక్స్‌డ్ కాంపౌండ్ టీమ్ ఫైనల్ తర్వాత ఈ రోజు భారతదేశం బంగారు పతకం సాధించిన రెండవ మ్యాచ్ ఇది. ఈ మ్యాచ్‌లో రిషబ్ యాదవ్ మరియు జ్యోతి సురేఖ వెన్నం జోడీ నెదర్లాండ్స్ చేతిలో ఓడిపోయింది.



ఈ జంట తొలి సెట్‌లో ఆధిక్యంతో మ్యాచ్‌ను ప్రారంభించారు, కానీ తర్వాత 37 పాయింట్ల సబ్‌పార్ సెట్ నెదర్లాండ్స్‌కు మ్యాచ్‌లో ఆధిక్యాన్ని ఇచ్చి రజతంతో సరిపెట్టుకుంది.

# యుఎస్ ఓపెన్ క్వీన్‌గా సబలెంకా
### అమండాను ఓడించి టైటిల్ కైవసం



**న్యూఢిల్లీ:** యుఎస్ ఓపెన్ క్వీన్‌గా అరినా సబలెంకా కిరీటాన్ని దక్కించుకుంది. అమండా అనిసిమోవాను 6-3, 7-6(3) తేడాతో ఓడించి వరుసగా రెండో యుఎస్ ఓపెన్ టైటిల్‌ను గెలుచుకుంది. ప్రపంచ టాప్ ప్లేయర్‌గా తన హోదాను పదిలం చేసుకుంది. ఈ విజయంతో, 2014లో సెరెనా విలియమ్స్ తర్వాత ఫ్లషింగ్ మెడోస్‌లో తన సింగిల్స్ కిరీటాన్ని నిలబెట్టుకున్న మొదటి మహిళగా సబలెంకా నిలిచింది. టాప్ సీడ్, డిఫెండింగ్ ఛాంపియన్ అయిన ఈమె ఎనిమిదో సీడ్ అమెరికన్ క్రీడాకారిణిపై శక్తివంతమైన ప్రదర్శన ఇచ్చింది. 2025 సీజన్‌లో ఆమె మొదటి గ్రాండ్ స్లామ్ టైటిల్‌ను, ఆమె కెరీర్‌లో నాల్గవ ప్రధాన ట్రోఫీని గెలుచుకుంది. ఇది ఆమె కెరీర్‌లో 100వ గ్రాండ్ స్లామ్ మెయిన్ డ్రా విజయాన్ని, సీజన్‌లో 56వ విజయాన్ని కూడా నమోదు చేసింది. కాగా ఈ ఏడాది ప్రారంభంలో ఆస్ట్రేలియన్ ఓపెన్, రోలాండ్ గారోస్ రెండింటిలోనూ సబలెంకా ఫైనల్స్‌కు చేరుకుంది. కానీ రెండు సందర్భాలలోనూ విఫలమైంది. ఆమె తన రెండవ వరుస గ్రాండ్ స్లామ్ ఫైనల్‌కు చేరుకున్న అనిసిమోవాను అద్భుత ప్రదర్శనతో అధిగమించి టైటిల్ సాధించింది. తొలి సెట్‌లో ఇద్దరు ఆటగాళ్ల మధ్య ఐదు సర్వీస్ బ్రేక్‌లు జరిగాయి, చివరికి సబలెంకా పైచేయి సాధించింది. ఆమె అనిసిమోవాను మూడోసారి బ్రేక్ చేసి 5-3తో ఆధిక్యంలోకి వెళ్ళింది. తర్వాత అనిసిమోవా ఫోర్‌హ్యాండ్ వైడ్‌ను కోల్పోవడంతో సెట్‌ను ముగించింది. రెండవ సెట్‌లో, సబలెంకా 5-4తో సర్వ్ చేస్తూ మ్యాచ్‌ను ముగించే స్థితిలో ఉన్నట్లు కనిపించింది. కానీ 30 ఆల్ వద్ద ఓవర్‌హెడ్ మిస్ అవ్వడంతో అనిసిమోవా తిరిగి బ్రేక్ అప్ అయ్యి సెట్‌ను టైబ్రేక్‌కు నెట్టింది. అయితే, సబలెంకా ప్రారంభం నుండే టైబ్రేక్‌ను నియంత్రించి, తన మూడవ ఛాంపియన్‌షిప్ పాయింట్‌పై విజయాన్ని నమోదు చేసుకుంది.




# ఆసియా కప్ మూడోసారి టి20 ఫార్మాట్
### ఫస్ట్‌టైమ్ భారత్ విక్టరీ.. రెండో టోర్నీ శ్రీలంక కైవసం

**న్యూఢిల్లీ:** ఆసియా కప్ 2025కు కౌంటౌన్ స్టార్ట్ అయింది. యూఏఈ వేదికగా మరో 24 గంటల్లో ఈ నెల 9 నుంచి ప్రారంభం కానుంది. ఈ టోర్నమెంట్‌లో ఎనిమిది జట్లు కప్పు కోసం పోటీపడనున్నాయి. వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ జరగనుండడంతో ఈ సారి ఆసియా కప్‌ను టీ20 ఫార్మాట్‌లో నిర్వహించనున్నారు. ఇక్కడ ఆసక్తికర విషయం ఏంటంటే టీ20 ఫార్మాట్‌లో ఆసియా కప్‌ను నిర్వహించడం ఇది మూడోసారి మాత్రమే. ఇప్పటి వరకూ టీ20 ఫార్మాట్‌లో 2016, 2022లో ఆసియా కప్‌ను నిర్వహించారు. ఆసియా కప్ 2016కు బంగ్లాదేశ్ ఆతిథ్యం ఇవ్వగా, ఆసియా కప్ 2022కు యూఏఈ ఆతిథ్యం ఇచ్చింది. ఈ సారి కూడా యూఏఈనే ఆతిథ్యం ఇస్తోంది. ఈ క్రమంలో ఇప్పటి వరకు రెండు సార్లు టీ20 ఫార్మాట్‌లో జరిగిన ఆసియాకప్ టోర్నీని టీమిండియా, శ్రీలంక కైవసం చేసుకున్నాయి. మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని నాయకత్వంలో భారత్ ఆసియాకప్ 2016లో బరిలోకి దిగింది. తొలి మ్యాచ్‌లో ఆతిథ్య బంగ్లాదేశ్‌ను ఓడించింది. ఆ తరువాత పాకిస్థాన్‌పై విజయం సాధించింది. అనంతరం శ్రీలంక, యూఏఈ లపై విజయాలు సాధించి ఫైనల్‌కు చేరుకుంది. భారత్, బంగ్లాదేశ్ జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది. వర్షం అంతరాయం కలిగించడంతో మ్యాచ్‌ను 15 ఓవర్లకు కుదించారు. తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 5 వికెట్ల నష్టానికి 120 పరుగులు చేసింది. ఆ తరువాత శిఖర్ ధావన్ (60), విరాట్ కోహ్లీ (41 నాటౌట్), ఎంఎస్ ధోని (20 నాటౌట్) లు రాణించడంతో లక్ష్యాన్ని 13.5 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి అందుకుంది. చివరిసారి టీ20 ఫార్మాట్‌లో నిర్వహించిన ఆసియా కప్ 2022ను శ్రీలంక జట్టు గెలుచుకుంది. ఈ మెగా టోర్నీలో శ్రీలంక అసాధారణంగా ఆడింది. సూపర్ ఫోర్‌లో భారత్‌ను ఓడించిన లంక జట్టు ఫైనల్‌లో పాక్‌తో తలపడింది. తొలుత బ్యాటింగ్ చేసిన లంక జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 170 పరుగులు చేసింది. 171 పరుగుల లక్ష్య ఛేదనలో పాకిస్తాన్ నిర్ణీత 20 ఓవర్లలో 147 పరుగులకే పరిమితమైంది. దీంతో లంక జట్టు 23 పరుగుల తేడాతో గెలుపొందింది. మరి తాజాగా ముచ్చటగా మూడోసారి టీ20 ఫార్మాట్‌లో జరుగుతున్న ఆసియా కప్‌ను ఏ జట్టు కైవసం చేసుకుంటుందనేది ఆసక్తికరమైంది.

# గ్రాండ్ స్విస్‌లో వైశాలి మూడో విక్టరీ

**న్యూఢిల్లీ:** గ్రాండ్ స్విస్ 2025లో భారత్ గ్రాండ్ మాస్టర్ ఆర్ వైశాలి దూసుకెళుతూ ఏకైక ఆధిక్యంలో ఉంది. ఇక డి గుకేశ్, ఆర్ ప్రజ్ఞానంద, ఎరిగైసి అర్జున్ ఓపెన్ కేటగిరీలో మూడో రౌండ్ గెలిచిన తర్వాత రెండో స్థానంలో నిలిచారు. ఉజ్బెకిస్తాన్‌లోని సమర్కండ్‌లో జరిగిన ఈ టోర్నీలో వరుసగా మూడో విజయంతో డిఫెండింగ్ ఛాంపియన్, గ్రాండ్ మాస్టర్ రమేష్‌బాబు వైశాలి 2025 గ్రాండ్ స్విస్ టోర్నమెంట్‌లో తన ఘన విజయాన్ని కొనసాగిం చింది. వైశాలి 37మూవ్‌ల గేమ్‌లో ఆస్ట్రియాకు చెందిన ఓల్గా బాడెల్కాను ఓడించింది. ఇక ఓపెన్ కేటగిరీలో గుకేష్, ప్రజ్ఞానంద, అర్జున్ టోర్నమెంట్‌లో 2.5 పాయింట్లతో సంయుక్తంగా 2వ స్థానానికి చేరుకున్నారు. వారు ప్రస్తుత నాయకుడు పర్హామ్ మాగ్సూద్లూ కంటే కేవలం అర పాయింట్ వెనుకబడి ఉన్నారు. ప్రజ్ఞానంద, గుకేష్ ఇద్దరూ ఇజ్రాయెల్‌కు చెందిన బోరిస్ గెల్ఫాండ్, స్పెయిన్‌కు చెందిన డేనియల్ యుఫాపై వరుసగా బ్లాక్ పావులతో విజయం సాధించారు. అలాగే అర్జున్ స్లోవేనియన్ గ్రాండ్‌మాస్టర్ ఆంటోన్ డెమ్‌చెంకో యొక్క పెట్రోవ్ డిఫెన్స్‌ను అధిగమించి తెల్లటి పావులతో 65 మూవ్‌ల మ్యాచ్‌ను గెలుచుకున్నాడు. డిఫెండింగ్ ఛాంపియన్ విదిత్, నిహాల్ సరిన్ మూడవ రౌండ్‌లో డ్రాగా ఆడి, మూడు ఆటలలో 2 పాయింట్లతో టాప్ 30 వెలుపల స్థానాల్లో మరింత దిగజారారు. మహిళల విభాగంలో, హారిక ద్రోణవల్లి వరుసగా మూడో డ్రా ఆడగా, వంతిక అగర్వాల్ మూడో రౌండ్‌లో టోర్నమెంట్‌లో తొలి ఓటమిని ఎదుర్కొంది.




## వాణిజ్యం

# రూ.1.08 లక్షలకు చేరిన తులం బంగారం
### వెండికూడా అదే దారి



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6:** బంగారం ధరలు రోజురోజుకూ దూసుకుపోతున్నాయి. ఇప్పటికే లక్ష రూపాయల పైకి చేరుకున్న పుత్తడి రోజుకొక గరిష్ఠ స్థాయిని తాకుతున్నది. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ ఉండటంతోపాటు దేశీయంగా పండుగ సీజన్ కూడా తోడవడంతో పుత్తడి పరుగు పందెంలో విజేతగా నిలుస్తున్నది. ప్రస్తుతం రూ.1.08 లక్షల స్థాయిలో కదలాడుతున్న గోల్డ్ ధర త్వరలో రూ.1.10 లక్షలు అధిగమించే అవకాశాలున్నాయని బులియన్ వర్తకులు చెబుతున్నారు. దేశ రాజధాని న్యూఢిల్లీలో 24 క్యారెట్ తులం ధర రూ.850 అధికమై రూ.1,08,620కి చేరుకోగా, 22 క్యారెట్ ధర రూ.800 పెరిగి రూ.99,600 పలికింది. ఇటు హైదరాబాద్‌లో 24 క్యారెట్ పదిగ్రాముల బంగారం ధర రూ.870 అధికమై రూ.1,08,490 పలికింది. అంతకుముందు ఇది రూ.1,07,620గా ఉన్నది. అలాగే 22 క్యారెట్ తులం ధర రూ.800 ఎగబాకి రూ.98,650 నుంచి రూ.99,450 పలికింది. మొత్తం మీద గడిచిన నెల రోజుల్లో గోల్డ్ ధర రూ.7,500 ఎగబాకినట్టు అయింది. వచ్చే రెండువారాల్లో అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలుండటంతో పెట్టుబడిదారులు తమ ఇన్వెస్ట్‌మెంట్లను సురక్షితమైన అతి విలువైన లోహాల వైపు మళ్లించడంతో వీటి ధరలు రాకెట్ వేగంతో దూసుకుపోతున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. బంగారంతోపాటు వెండి పరుగులుతీస్తోంది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు ఊపందుకోవడంతో కిలో వెండి మరో ఉన్నత శిఖరాలకు చేరుకున్నది. ఇదే క్రమంలో వారాంతంలో కిలో ధర మరో రూ.2 వేలు ఎగబాకి రూ.1,38,000కి చేరుకున్నది. రిటైల్ మార్కెట్‌తోపాటు ఎంసీఎక్స్ ఫ్యూచర్ మార్కెట్లోనూ పుత్తడి రాకెట్ వేగంతో దూసుకుపోతున్నది. ఈ నెల మొదటి నుంచి ఇప్పటివరకు ఎంసీఎక్స్ ఫ్యూచర్ మార్కెట్లో తులం ధర రూ.3 వేలు ఎగబాకి రూ.1,06,856కి చేరుకున్నది. ప్రస్తుతం స్వల్పంగా తగ్గినప్పటికీ ధరలు తీవ్ర హెచ్చుతగ్గుదలకు లోనుకావచ్చునని వర్తకులు హెచ్చరిస్తున్నారు.



# విదేశీ కరెన్సీ ఖజానా కళకళ

**ముంబయి, సెప్టెంబరు 7:** గతమాసాంతంలో డాలరుతో రూపాయి మారకం విలువలు 88.36కు చేరుకోవడంతో ఫోరెక్స్ నిల్వలు అనుకోకుండా 3.51 బిలియన్ డాలర్లుపెరిగి మొత్తం 694.2 బిలియన్ డాలర్లకు చేరినట్లు ఆర్బీఐ ప్రకటించింది. అంతకుముందువారంలో అంటే ఆగస్టు 22వ తేదీ వారంలో అయితే 4.38 బిలియన్ డాలర్లు తగ్గి 690.72 బిలియన్ డాలర్లకు మాత్రమే ఉన్నాయి. గడచిన వారంలో పెరుగుదలకు కారణం విదేశీ కరెన్సీ ఆస్తుల పెరుగుదలేనని చెప్పాలి. అంతేకాకుండా బంగారం నిల్వలు, స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ వంటివి కీలకమని ఆర్బీఐ అంచనావేసింది. దలాల్‌స్ట్రీట్ ఇటీవలిపరిణామాలతో ఇప్పటికీ స్థిరపడలేదనే అంచనా. దీనికితోడు డాలరుతో రూపాయి మారకం విలువలుకూడా 11 పైసలు క్షీణించి 88.32గానే నిలిచింది. దీనితో ఆర్బీఐ జోక్యంచేసుకుని రూపాయి క్షీణతను కొంతమేర కట్టడిచేసింది. ఇక ఆగస్టు 29 నాటికి విదేశీ కరెన్సీ ఆస్తులు 1.68 బిలియన్ డాలర్లుపెరిగి 583.94 బిలియన్ డాలర్లకు చేరాయి. డాలరేతర కరెన్సీలు యూరో, పౌండ్, యెన్ వంటి వాటి మారకం విలువలు కూడా ఈ రిజర్వుల్లో చేరతాయి. ఇక బంగారం నిల్వలవరకూ వస్తే 1.76 బిలియన్ డాలర్లు పెరిగి మొత్తం 86.76 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఇక ఎస్‌డిఆర్‌లు అయితే గతవారంలో 40 మిలియన్ డారల్లుపెరిగి మొత్తంగా 18.77 బిలియన్ డాలర్లకు చేరాయి. దీనితో భారత్‌లోని విదేశీ కరెన్సీ నిల్వల స్థితి చెప్పుకోదగినంతగా మారింది.

# ఈ స్మాల్‌క్యాప్‌ఫండ్‌లో భారీ రిటర్నులే!



**ముంబయి, సెప్టెంబరు 7:** ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లో హైరిటర్న్స్ వస్తాయన్న వాదనను చాలా ఫండ్స్ నిరూపించాయి. లాంగ్ టర్మ్‌లో కొన్ని మంచి రాబడులు అందిస్తుంటే కొన్ని మాత్రం చాలా తక్కువ సమయంలోనే ఊహించనిదాని కంటే ఎక్కువ రాబడులు ఇస్తుంటాయి. అలాంటి 202 ఫండ్స్‌ను పరిశీలించి హైరిటర్న్స్ ఇచ్చిన 6 మ్యూచువల్ ఫండ్స్ ఈకేట గిరీలో ఉన్నాయి. గడిచిన 5 సంవత్సరాల కాలంలో ఈ స్కీమ్స్ లంప్‌సమ్ పెట్టుబడులపై సగటున వార్షిక రాబడి 30 శాతం మేర అందించాయి. మొత్తం ఆరు పథకాల్లో 5 స్కీమ్స్ స్మాల్ క్యాప్ ఫండ్స్‌కి సంబంధించినవే. ఇక అసెట్ మేనేజ్మెంట్ కంపెనీల విషయానికి వస్తే ఆరు వేరు వేరు ఏఎంసీల నుంచి మార్కెట్లోకి లాంచ్ అయ్యాయి. ఈ ఆరింట్లో అత్యధిక రాబడులు ఇచ్చిన స్కీమ్‌గా క్వాంట్ స్మాల్ క్యాప్ ఫండ్ నిలిచింది. ఈ స్కీమ్ గత 5 సంవత్సరాల కాలంలో వార్షిక రాబడి రేటు 34.98 శాతంగా ఉంది. దీని ప్రకారం లక్ష రూపాయలు లంప్ సమ్ పెట్టుబడి పెట్టి ఉంటే ఇప్పుడు ఆ విలువ రూ.4.48 లక్షలు అవుతుంది. ఆ తర్వాతి స్థానంలో మోతీలాల్ ఓస్వాల్ మిడ్ క్యాప్ ఫండ్ నిలిచింది. ఈ స్కీమ్ గత 5 సంవత్సరాల కాలంలో లంప్‌సమ్ పెట్టుబడి రాబడి 33.6 శాతం చొప్పున అందించింది. ఇందులో ఐదేళ్ల క్రితం లక్ష పెట్టి ఉంటే ఇప్పుడు ఆ విలువ రూ.4.25 లక్షలు అవుతుంది. ఇక మూడో స్థానంలో నిప్పాన్ ఇండియా స్మాల్ క్యాప్ ఫండ్ ఉంది. ఈ స్కీమ్ లంప్ సమ్ రాబడి 5 ఏళ్లలో సీఏజీ ఆర్ రేటు 32.5 శాతంగా ఉంది. లక్ష రూపాయల పెట్టుబడిని 5 ఏళ్లలో రూ.4.08 లక్షలు చేసింది. ఇక బంధన్ స్మాల్ క్యాప్ ఫండ్ గత 5 ఏళ్లలో లంప్ సమ్ రాబడులు 30.68 శాతంగా అందించింది. ఇందులో లక్ష రూపాయలు పెట్టి ఇప్పటి వరకు కొనసాగితే ఆ విలువ రూ.3.81 లక్షలు అయ్యేది. హెచ్‌డీఎఫ్‌సీ మ్యూచువల్ ఫండ్ తీసుకొచ్చిన ప్రముఖ ఈక్విటీ స్కీమ్ హెచ్‌డీఎఫ్‌సీ స్మాల్ క్యాప్ ఫండ్ సైతం అదరగొట్టింది. గడిచిన 5 సంవత్సరాల రాబడి చూస్తే లంప్ సమ్ పెట్టుబడులై సగటున వార్షిక రాబడి రేటు 30.41 శాతంగా అందించింది. లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టి ఉంటే ఇప్పుడు ఆ విలువ రూ.3.77 లక్షల వరకు అవుతుంది. పెట్టుబడి లక్షకు రూ.2.77 లక్షలు వడ్డీ రూపంలోనే లభించినట్లయింది. ఆ తర్వాత హెచ్‌ఎస్‌బీసీ స్మాల్ క్యాప్ ఫండ్ సగటు వార్షిక రాబడి 30.06 శాతంగా ఉంది. లక్ష రూపాయల లంప్ సమ్ పెట్టుబడి రూ.3.72 లక్షలు అవుతుంది.

# ఈ వారంలో మార్కెట్‌కు పదికంపెనీల ఐపిఒలు

**ముంబయి, సెప్టెంబరు 7:** స్టాక్ మార్కెట్లో పబ్లిక్ ఇష్యూల సందడి కొనసాగుతోంది. లిస్టింగ్ గెయిన్స్ కోసం చూస్తున్న మార్కెట్ ఇన్వెస్టర్లకు దసరా ముందే వచ్చినట్లుగా ఉంది. ఈ వారంలో ఏకంగా 10 కంపెనీల ఐపీఓలు సబ్‌స్క్రిప్షన్ కోసం వస్తున్నాయి. ఇందులో మూడు మెయిన్ బోర్డ్ కంపెనీలు ఉండగా, ఏడు ఎస్‌ఎంఈ సెగ్మెంట్ నుంచి వస్తున్నాయి. మెయిన్ బోర్డు విభాగంలో చూసుకుంటే శ్రింగర్ హౌస్ ఆఫ్ మగళసూత్ర ఐపీఓ, దేవ్ యాక్సిలరేటర్ ఐపీఓ, అర్బన్ కంపెనీ ఐపీఓలు ఉన్నాయి. ఈ కంపెనీలపై ఇన్వెస్టర్లు ఎక్కువగా దృష్టి సారిస్తున్నట్లు మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కొత్త ఐపీఓలతో పాటు మరో 8 కంపెనీల ఐపీఓలు సబ్‌స్క్రిప్షన్ ముగించుకుని ఈ వారమే మార్కెట్లలోలిస్టవుతున్నాయి.




మెయిన్ బోర్డ్ ఐపీఓల్లో శ్రీంగర్ హౌస్ ఆఫ్ మంగళసూత్ర కంపెనీ మెయిన్ బోర్డు నుంచి వస్తోన్న ఐపీఓ. ఈ పబ్లిక్ ఇష్యూ సబ్‌స్క్రిప్షన్ సెప్టెంబర్ 10వ తేదీన మొదలవుతోంది. సెప్టెంబర్ 12వ తేదీ వరకు అందుబాటులో ఉంటుంది. ఈ ఐపీఓ ధరల శ్రేణి రూ.155 నుంచి రూ.165 మధ్య నిర్ణయించారు. దేవ్ యాక్సిలరేటర్ కంపెనీ ఐపీ సబ్‌స్క్రిప్షన్ సెప్టెంబర్ 10 నుంచి 12వ తేదీ వరకు కొనసాగుతుంది. ఈ ఐపీఓలో షేర్ల ధర ఒక్కొక్కటి రూ.56 రూ.61గా నిర్ణయించారు. అర్బన్ కంపెనీ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ సైతం సెప్టెంబర్ 10వ తేదీన మొదలై 12వ తేదీ వరకు అందుబాటులో ఉంటుంది. ఒక్కో షేరుకు రూ.98 నుంచి రూ.103 మధ్య ధర నిర్ణయించారు. స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ సెగ్మెంట్ నుంచి 7 కంపెనీలు పబ్లిక్ ఇష్యూకు వస్తున్నాయి. ఈ జాబితాలో కృపాలు మెటల్స్, నిలాచల్ కార్బో మెటాలిక్స్ కంపెనీల సబ్‌స్క్రిప్షన్ సెప్టెంబర్ 8వ తేదీన మొదలవుతోంది. అలాగే కార్బన్ స్టీల్ ఇంజినీరింగ్, తౌరియాన్ ఎంపీఎస్ సబ్‌స్క్రిప్షన్ సెప్టెంబర్ 9వ తేదీతో మొదలవుతోంది. జయ్ అంబే సూపర్ మార్కెట్స్, ఎయిర్ ఫ్లో రైల్ టెక్నాలజీ, ఎల్ టీ ఎలవేటర్ కంపెనీల సబ్‌స్క్రిప్షన్ 10వ తేదీ నుంచి మొదలవుతుంది. మెయిన్ బోర్డు పబ్లిక్ ఇష్యూలో అమంత హెల్త్ కేర్ ఐపీఓ సెప్టెంబర్ 9వ తేదీన బీఎస్ఈ, ఎన్ఎస్ఈలో లిస్టింగ్ కానుంది.



## ఫండ్స్, మార్కెట్ సంస్థలపై
# సెబీ ఫోకస్
### 12న బోర్డు డైరెక్టర్ల సమావేశంలో సమీక్ష

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** మూచువల్‌ఫండ్స్, మార్కెట్ మౌలికవనరుల సంస్థలకు సంబంధించి సెబీ కీలక మార్పులకు శ్రీకారం చుడుతోంది. ఈనెల 12వ తేదీ జరిగే బోర్డు సమావేశంలోనే ఈకీలక ప్రతిపాదనలపై చర్చలుజరిపి ఆమోదిస్తారని అంచనా. సుదీర్ఘకాలంగా మార్కెట్‌మౌలికసదుపాయాల సంస్థల పనితీరును మరింతపటిష్టంచేయాలన్న ఆలోచన ఉంది. కీలకమైన విభాగాలకు నేతృత్వం వహించేందుకు పాలకబోర్డులోపనిచేసేందుకు ఇద్దరు స్వతంత్ర ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు తప్పనిసరి నియామకం ఉంటుంది. ఇక జాతీయ సంక్లిష్ట సమాచార మౌలికవనరులపరిరక్షణ కేంద్రాలు (ఎన్‌సిఐఐపిసి) మార్గదర్శకాలకు అనుగుణంగా మార్కెట్ మౌలికవనరుల కేంద్రాల్లో ఎండిలు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు కీలక సాంకేతిక అధికారుల పాత్రలు బాధ్యతలకు కొన్ని కఠిన నిబంధనలు అమలులోకి తీసుకురావాలని సెబీ యోచిస్తోంది. ఇందుకు సంబంధించి నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌షిప్‌లకు కొన్ని పరిమిత మినహాయింపులు అనుమతించబడతాయని అంచనా. ఎంఐఐలనుంచి ఎఎంసిలవరకూ సవరణలతోపాటు కొన్ని సడలింపులతో కూడిన నిబంధనలు అమలుకు తీసుకురావాలని చెపుతున్నారు. కొన్ని స్పష్టమైన క్లయింట్‌లకు ఒకే పాన్‌కు లింక్‌చేసిన బహుళ క్లయింట్‌కోడ్‌లను కూడా అనుమతించాలన్న ప్రతిపాదనలు కూడా బోర్డులో చర్చించనున్నారు.

# స్టాక్ విభజించిన స్మాల్‌క్యాప్ సెక్టార్ రోలెక్స్ రింగ్స్

**ముంబయి, సెప్టెంబరు 7:** స్మాల్ క్యాప్ కేటగిరిలోని ఆటో యాన్సిలరీస్ సెక్టార్ స్టాక్ రోలెక్స్ రింగ్స్ లిమిటెడ్ కొన్న వారికి బంపర్ ఆఫర్ వచ్చింది. తమ షేర్ హోల్డర్లకు రోలెక్స్ రింగ్స్ కంపెనీ బోర్డు ఇటీవలే సమావేశమై స్టాక్ స్ప్లిట్ చేపట్టేందుకు ఆమోదం తెలిపింది. దీంతో 1 షేరు కొనుగోలు చేసి ఉంటే వారికి 10 షేర్లు ఖాతాలోకి వస్తాయి. ఈ స్టాక్ స్ప్లిట్ తర్వాత స్టాక్ ధర ప్రస్తుతం రూ. 1390 నుంచి రూ. 139 స్థాయికి పడిపోనుంది. కంపెనీ బోర్డు ఆఫ్ డైరెక్టర్ల భేటీలో 1:10 రేషియోలో స్టాక్ స్ప్లిట్ చేపట్టేందుకు ఆమోదం లభించింది. అంటే ప్రస్తుతం రూ. 10 ఫేస్ వ్యాల్యూ ఉన్న ఒక షేరుని రూ. 1 ఫేస్ వ్యాల్యూ ఉండేలా 10 షేర్లుగా విభజిస్తారు. ఈ స్టాక్ స్ప్లిట్‌లో అర్హత సాధించేందుకు షేర్ హోల్డర్లను నిర్ణయించే రికార్డు డేట్ త్వరలోనే వెల్లడిస్తామని కంపెనీ తెలిపింది. ఆలోపు షేర్లు కొన్న వారికి అర్హత లభిస్తుంది. 1 షేరు ఉంటే 10, 10 షేర్లు ఉంటే 100 షేర్లు ఖాతాలో జమ చేస్తారు. అయితే, అదే స్థాయిలో స్టాక్ ధర తగ్గుతుంది. ప్రస్తుతం రు.1390 వద్ద ఉండగా స్టాక్ స్ప్లిట్ అనతరం రూ.139 స్థాయికి తగ్గుతుంది. అయితే, పెట్టుబడి విలువ మాత్రం తగ్గదు. శుక్రవారంతో ముగిసిన స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ సెషన్లో రోలెక్స్ రింగ్స్ షేరు సుమారు 0.007 శాతం నష్టపోయి రూ. 1390 వద్ద స్థిరపడింది. ఈ షేరు 52 వారాల గరిష్ఠ ధర రూ. 2794, కనిష్ఠ ధర రూ. 1210.40 వద్ద ఉన్నాయి. గత వారంలో ఈ షేరు 4 శాతం నష్టపోయింది. గత నెల రోజుల్లో ఈ షేరు సుమారు 1 శాతం లాభాన్ని ఇచ్చింది గత ఆరు నెలల్లో 3 శాతం పడిపోయింది. గత ఏడాది కాలంలో 44 శాతం నష్టాన్ని మిగిల్చింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.

## చంద్రగ్రహణం కారణంగా ఆలయాలను మూసివేసిన అధికారులు







విశాఖపట్నం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

చంద్రగ్రహణం కారణంగా ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటల నుండి ఆలయాలు అధికారులు మూసివేశారు. సోమవారం ఉదయం ఆలయాల్లో సంప్రోక్షణ చేసిన అనంతరం మూలవిరాట్లకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేయనున్నారు. అనంతరం భక్తులకు ఆలయాల్లో దర్శనాలు యథావిధిగా నిర్వహిస్తారు.








విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
26


## కూటమి సర్కారులో రజకులకు సామాజిక, ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలు

- రజకుల ఆకాంక్ష సభలో రాష్ట్ర మంత్రులు పార్థసారధి, సత్యకుమార్, కొల్లు రవీంద్ర
- మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు అధ్యక్షతన విశాఖలో రజకుల ఆకాంక్ష సభ2
- హక్కుల సాధనకు సమష్టి కృషి అవసరమన్న రజక సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ సావిత్రి
- భాగస్వామ్యమైన భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఎమ్మెల్సీ చిరంజీవిరావు, ఎమ్మెల్యేలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



అన్ని వర్గాల ప్రజలకు స్వచ్ఛమైన సేవలందించే రజకులకు కూటమి సర్కారులోనే సామాజిక, ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలు కలుగుతాయని, జీవన ప్రమాణాలు పెరుగుతాయని, ఆత్మాభిమానానికి ఎట్టి పరిస్థితుల్లోనూ భంగం వాటిల్లదని రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి, సత్యకుమార్ యాదవ్, కొల్లు రవీంద్రలు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు అధ్యక్షతన విశాఖపట్టణంలోని వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాలో ఆదివారం జరిగిన రజకుల ఆకాంక్ష సభ ప్రభుత్వ పథకాల అవగాహన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. రజకుల సంక్షేమానికి, అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారం గురించి వివరించారు. రజకులకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా నిలుస్తుందని, తమవంతు సాయం అందిస్తామని ఉద్ఘాటించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా సంత్ గాడ్గే, మావిడాల మాచయ్య, వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటాలకు పూలమాలలు వేసి అతిథులంతా గౌరవ వందనం సమర్పించారు. ఆకాంక్ష సభలో మంత్రులతో పాటు భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, శాసనమండలి విప్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, ఏపీ రజక సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్పర్సన్ సి. సావిత్రి, స్థానిక ఎమ్మెల్యేలు పంచకర్ల రమేష్ బాబు, విష్ణుకుమార్ రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్. ఈశ్వరరావు, ఏపీ గ్రోవర్స్ ఆయిల్స్ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ గండిబాబ్జీ, డీసీసీబీ ఛైర్మన్ కోన తాతారావులు భాగస్వామ్యమయ్యారు.

### రజకుల జీవన పరిస్థితులు మెరుగుపడాలి: మంత్రి పార్థసారది

.రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రజకులకు ఐక్యత అవసరమని, ప్రభుత్వం వారి కోసం తీసుకొచ్చే జీవోలను అడిగి మరీ అమలు చేయించుకోవాలని సూచించారు. రజక సోదరుల సేవలు సమాజానికి అత్యంత అవసరమని, కానీ వారి జీవన పరిస్థితులు ఇంకా వెనుకబాటుగా ఉండటం బాధాకరమని అన్నారు. కుల వృత్తులను రిజర్వ్ చేయడంతో పాటు, హోటల్స్-టూరిస్ట్ రిసార్టుల్లో దోబీ పనిని హక్కుగా కల్పించేలా ప్రత్యేక చట్టం రావాల్సి ఉందని పేర్కొన్నారు. రుణాల మంజూరులో ప్రత్యేక కోటా కల్పించాల్సిన అవసరం ఉందని, అధికారులు రజకులకు సహకరించాలని కోరారు. ఉన్నత విద్య ద్వారానే రజకులు సామాజికంగా, ఆర్థికంగా ఎదగగలరని, పిల్లలకు మంచి చదువు అందించాలన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం బీసీలకు ఇప్పటివరకు రూ.47,500 కోట్ల రుణాలు అందించిందని, ఇతర వృత్తివర్గాలకు కూడా అనేక ఆర్థిక ప్రయోజనాలు కల్పించిందని మంత్రి వివరించారు. రాజకీయ అధికారాన్ని కూడా మీరు సాధించాలి" అని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

### త్వరలోనే బీసీ రక్షణ చట్టం: మంత్రి కొల్లు రవీంద్ర

రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ దవ్వారపు రామారావు నిరంతరం బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని కొనియాడారు. మోస్ట్ బ్యాకవర్డ్ కాస్ట్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడంలో రామారావు కీలక పాత్ర పోషించారని చెప్పారు. బలహీన వర్గాలు ఐక్యతగా ఉంటూ రాజకీయంగా ఎదగాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు రూపొందించిన చట్టాల ద్వారా హక్కులను సాధించుకోవాలని సూచించారు. గతంలో బలహీన వర్గాల నేతలపై కేసులు పెట్టారని, వారిపై దాడులు జరిగాయని ఆయన విమర్శించారు. బీసీల సాధికారత

మిగతా 10లో..

## ఈస్ట్ ఇండియా

# పెట్రోలియం కంపెనీపై పిడుగులు

- భారీగా చెల రేగిన మంటలు
- భయాందోళనలో స్థానికులు పరిస్థితులు అదుపులో ఉన్నాయి
- వదంతులు నమ్మొద్దు ఎమ్మెల్యే గణబాబు



గాజువాక, సెప్టెంబర్ 7,ప్రభాతవార్త

నెవల్ డాక్ యార్డ్ సమీపంలో ఈస్ట్ ఇండియా పెట్రోలింగ్ కంపెనీలోని పెట్రోల్ ఫిల్టరింగ్ ట్యాంక్ పై పిడుగు పడి భారీ స్థాయిలో మంటలు ఎగిసిపడ్డాయి. ఒక ప్రక్క భారీ వర్షం...మరో ప్రక్క అగ్ని ప్రమాదం దింతో ఒక్కసారిగా సమీప పారిశ్రామికప్రాంతం లోని ప్రజలు భయాందోళనకు గురయ్యారు. మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం మధ్యాహ్నం 3గం సమయంలో ఈ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న సంస్థ తన ఉద్యోగులను బయటకు పంపించి అగ్నిమాపక శాఖ కు సమాచారం అందించింది. దింతో విశాఖ స్టీల్ ప్లాంట్ కు సంబందించిన ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని అగ్నిమాపక శకటాల సహాయంతో ఎగసిపడే మంటలను అదుపులోకి తీసుకొంచెందుకు తీవ్ర ప్రయత్నం చేసాయి. పిడుగు పడే సమయంలో ఫిల్టరింగ్ ట్యాంక్ సమీపంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. దింతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. కాగా స్థానిక ఎమ్మెల్యే పి గణబాబు,అర్బర్ డివిజన్ ఏసీపీకాళిదాసు,సిఐ గొలగానిఅప్పారావు,పోలీసుసిబ్బంది సంఘటన ప్రదేశానికి చేరుకొని పరిస్థితితిని ఆరాతీసారు. ప్రజలు ఎవరు బయపడవలసిన అవసరంలేదని, వదంతులు నమ్మొద్దని,పరిస్థితి అదుపులోనే ఉందని ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని గణబాబు తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకున్న మల్కాపురం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి గల కరణాలు, పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.





## మహిళల వరల్డ్ కప్‌కు విశాఖ ఆతిథ్యం

- ప్రారంభోత్సవానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ఆహ్వానం
- వైజాగ్ స్టేడియంలో ఐదు మ్యాచ్‌లు
- ఏసీఏ కార్యదర్శి సానా సతీష్ బాబు




విశాఖపట్నం, ప్రభాతవార్త

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) ఆధ్వర్యంలో తొలిసారిగా మహిళల వరల్డ్ కప్ క్రికెట్ టోర్నమెంట్‌ను విశాఖపట్నం ఆతిథ్యం ఇవ్వబోతోంది. ఆదివారం వైజాగ్ క్రికెట్ స్టేడియంలో జరిగిన ఉమెన్స్ వరల్డ్ కప్ ట్రోఫీ ప్రదర్శన కార్యక్రమంలో ఏసీఏ కార్యదర్శి సానా సతీష్ బాబు ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించారు.

మిగతా 10లో..

## విశాఖ రైల్వే స్టేషన్ మరో అరుదైన ఘనత

- గ్రీన్ రైల్వే స్టేషన్స్ ప్లాటినం సర్టిఫికేట్ విశాఖ రైల్వే స్టేషన్‌కు లభించిడం పట్ల హర్షం
- రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి పార్లమెంటు సభ్యులు డాక్టర్ సీ.ఎం. రమేష్

విశాఖపట్నం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణలో విశాఖ రైల్వే స్టేషన్ మరో అరుదైన విజయాన్ని సాధించింది. గ్లోబల్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ ప్రకటించిన గ్రీన్ రైల్వే స్టేషన్స్ ప్లాటినం సర్టిఫికేట్ను అందుకోవడం విశాఖ రైల్వే స్టేషన్‌కు ఒక గొప్ప గౌరవం అని రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ తెలిపారు. రైల్వే పరిధిలో పర్యావరణ హితచర్యలు, శుభ్రత, ఆధునిక పారిశుధ్య విధానాలు, నీటి సంరక్షణ, విద్యుత్ ఆదా, హానికరమైన ఆయిల్ వినియోగం తగ్గించడం వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించి ఈ ప్రతిష్టాత్మక గుర్తింపుని అందజేస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు. దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్లకు ఇది ఆదర్శంగా నిలిచే ఘనత. పర్యా వరణ పరిరక్షణలో అంకితభావంతో కృషి చేసిన రైల్వే అధికారులు, సిబ్బందికి ప్రత్యేకంగా అభినంద నలు తెలియజేశారు. ముఖ్యంగాఎన్విరాన్మెంట్, హౌస్ కీపింగ్ విభాగాల పనితీరు అద్భుతమని కొనియాడారు.ఈ విజయం వారందరి సమిష్టి కృషికి నిదర్శనమనిపేర్కొన్నారు. రైల్వేమంత్రిత్వశాఖ దిశానిర్దేశం, కొత్త సాంకేతికతల విని యోగం, ప్రయాణికులకు అందిస్తున్న ఆధునిక సౌకర్యాల వల్ల విశాఖ రైల్వే స్టేషన్ ఈ అరుదైన ఘనతను అందుకుంది అన్నారు.విశాఖ రైల్వేస్టేషన్ పర్యావరణ పరిరక్షణలో, ప్రజా సేవలో మరింత ముందుకు సాగి రైల్వే అభివృద్ధికి దోహ దం చేయాలి అని భవిష్యత్తులో కూడా విశాఖ రైల్వే స్టేషన్ మరిన్ని ప్రతిష్టాత్మక విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.

## మేఘాద్రి మింగేసింది..!

- చేపల వేటకు వెళ్లిన యువకులు
- ఇద్దరు గల్లంతు..
గజ ఈతగాళ్లచే గాలింపు చర్యలు
- మృతదేహాలు గుర్తింపు
శోకసంద్రములో మృతుల కుటుంబాలు

విశాఖ క్రైమ్, ప్రభాతవార్త

మేఘాద్రి మరోసారి కన్నీటి చెరువైంది. గత ప్రమాదాలను తలపించేలా మళ్లీ మృత్యు కుహారమైంది. చేపల వేటకు వెళ్లిన ఇద్దరు యువకులను కబళించింది.. మృతు లకుటుంబాల్లో తీవ్ర విషాదం నింపిన ఈ సంఘట నఆదివారం చోటు చేసుకుంది. పెందుర్తి పోలీసులు అందించిన సమాచారం మేరకు పెందుర్తి డాక్ యార్డ్‌లో కాంట్రాక్ట్ పనులు చేస్తున్న జెఎన్ఎన్యుఆర్ఎం కాలనీ, అయ్యప్ప కాలనీకి చెందిన బల్లంకి వాసు(19),బల్లంకి శేఖర్(18),యేడాడ లక్ష్మణ్ కుమార్ (18)లు కలిసి ఆదివారం ఉదయం 11.30 గంటలకు

మిగతా 10లో..



## శ్రీశ్రీశ్రీ సత్యనారాయణ స్వామి వారి పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, పద్మజ దంపతులు

విశాఖపట్నం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పద్మజా దంపతులు ఇసుక కొండపై వెలసిన శ్రీ శ్రీ సత్యనారాయణ స్వామి వారిని ఆదివారం దర్శించుకున్నారు. పౌర్ణమి పర్వదినం పురస్కరించుకుని స్వామివారి గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ మాసిపోగు మేరిజాన్స్ అభ్యర్థన మేరకు ఆలయ పరిసరాలలో ఎమ్మెల్యే పర్యటించారు. స్థానిక ప్రజలను కలసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఆలయ చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలు పలు సమస్యలు ఎమ్మెల్యే వంశీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్య పరిష్కరిస్తానని అదేవిధంగా స్థానిక ప్రజల ఆకాంక్ష మేరకు కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు త్వరలో చేపడతామని హామీ ఇచ్చారు. అదే 36 వార్డులో నిరంతరం అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, ఆలయ ఈవో పాల్గొన్నారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఇంటి వద్ద చికిత్స పొందుతున్న టిడిపి సీనియర్ నేత శివయ్యని వారి స్వగ్రాహానికి వెళ్లి పరామర్శించారు. వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఈ సందర్భంగా తెలిపారు.

## సత్యనారాయణ స్వామి ఆలయంలో పౌర్ణమి పూజలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

ఇసుక కొండపై వేంచేసి ఉన్న శ్రీ సత్యనారాయణ స్వామి నీ పౌర్ణమి సందర్భంగా భక్తులు దర్శించుకున్నారు. ఆదివారం రాత్రి గ్రహణం కారణంగా వేకువ జాము నుండే స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. స్వామివారి వ్రతాలు నిర్వహించారు. భక్తులకు ఎక్కడ కూడా ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు తగిన చర్యలు తీసుకున్నారు. మధ్యాహ్నం తర్వాత గ్రహణం కారణంగా ఆలయాన్ని అధికారులు మూసివేశారు.



Main tab page 8_Main tab page 8.qxd 9/7/2025 11:43 PM Page 1



తరువాయిలు

## మేఘాద్రి మింగేసింది..!



మేఘాద్రి డ్యాంకు చేపల వేటకై వెళ్లారు.. మధ్యాహ్నం ఒంటిగంటి సమయంలో వారిలో ఇద్దరు యువకులు బల్లంకి శేఖర్, యే యేడాడ లక్ష్మణ్ కుమార్ లు గల్లంతయ్యారు.. దీంతో పెందుర్తి పోలీసులకు సమాచారం అందించారు. పెందుర్తి సీఐ సతీష్ కుమార్ నేతృత్వంలోని బృందం అక్కడికి చేరుకొని శిక్షణ పొందిన గజ ఈతగాళ్లను రంగులోకి దించి గల్లంతైన యువకుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. గంట వ్యవధిలోనే గల్లంతైన వారి మృతదేహాలను వెలికి తీశారు.. ఈ సందర్భంగా సిఐ సతీష్ కుమార్ మాట్లాడుతూ సమాచారం అందిన వెంటనే స్పందించినప్పటికీ, మృతులను రక్షించలేకపోవడం చాలా బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు.. డ్యామ్‌కు వస్తున్న ప్రజలకు తరచుగా హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ, నీటిలో దిగిపోతూ ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ, సంబంధిత అధికారులతో కలిసి మరింత రక్షణ చర్యలు చేపడతామన్నారు.ఈ సంఘటనపై కేసు నమోదు చేసి, పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగిస్తున్నామన్నారు.

## మహిళల వరల్డ్‌కప్‌కు విశాఖ ఆతిధ్యం




ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"మహిళల వరల్డ్ కప్‌లో ఐదు మ్యాచ్‌లను వైజాగ్‌లో నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నాం" అన్నారు. విశాఖలో తొలిసారి జరుగుతున్న ఈ మ్యాచ్ చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన"బ్రేకింగ్ బౌండరీస్ విత్ నారా లోకేష్" కార్యక్రమం రాష్ట్ర క్రీడా అభివృద్ధి పట్ల చూపుతున్న నిబద్ధతకు నిదర్శనమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 10 సంవత్సరాల క్రీడా రోడ్‌మ్యాప్లో క్రీడా కోటాను 3 శాతంకు విస్తరించడం, క్రీడాకారులకు విద్యా-ఉపాధి అవకాశాలు కల్పించడం ముఖ్యాంశాలుగా ఉన్నాయని ఆయన తెలియజేశారు. అక్టోబర్లో జరగనున్న వరల్డ్ కప్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను ఆహ్వానించామని తెలిపారు. మిథాలీ రాజ్ మెంటార్‌గా, రాబోయే సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ తో కలసి గ్రామీణ, పాఠశాల స్థాయి ఆటగాళ్లకు అంతర్జాతీయ స్థాయి అవకాశాలు సిద్ధమవుతాయని అన్నారు. మహిళల వరల్డ్ కప్ కేవలం ఒక టోర్నమెంట్ మాత్రమే కాదు -ఇది ఆంధ్రప్రదేశ్ క్రీడా పునరుజ్జీవనానికి సంకేతం అన్నారు. విశాఖ ఈవెంట్ ద్వారా క్రీడా పర్యాటకం, ఉపాధి, మహిళా క్రీడాకారుల అభివృద్ధి కొత్త దారులు తెరుస్తుంది" అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీఏ జాయింట్ సెక్రటరీ విజయకుమార్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ గిరీష్ దొంగిరి పాల్గొన్నారు.

### కూటమి సర్కారులో రజకులకు సామాజిక, ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలు



కోసం చంద్రబాబు బీసీ సాధికార కమిటీలు ఏర్పాటు చేశారని తెలిపారు. త్వరలోనే బీసీ రక్షణ చట్టం రానుందని హామీ ఇచ్చారు. మునుపటి ప్రభుత్వాలు 34 శాతం రిజర్వేషన్లు 24 శాతానికి తగ్గించాయని ఆరోపిస్తూ, ఆ 34 శాతం రిజర్వేషన్లు మళ్లీ పునరుద్ధరించనున్నామని ప్రకటించారు. ఎం.ఎస్.ఎం.ఈ.ల ఏర్పాటుకు సహకరిస్తామని, నైపుణ్య శిక్షణలు అందించి స్వయం ఉపాధి దిశగా సహకారం అందిస్తామని కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

**హక్కుల సాధనలో సమష్టి కృషి అవసరం: రజక కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ సావిత్రి**

హక్కుల సాధనలో అందరం కలిసికట్టుగా కృషి చేయాలని ఏపీ రజక సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ సి. సావిత్రి పిలుపునిచ్చారు. రాజమండ్రి, విశాఖ సభలు విజయవంతం కావడం సమాజ ఐక్యతకు నిదర్శనమని పేర్కొన్నారు."రజక అనేది ఒక సంస్కృతి పదం. పుట్టుక, చావు సందర్భాల్లో మన ముఖం చూడటం శుభ సూచకం అన్న నమ్మకం ఉంది. మన సంస్కృతిని మనమే కాపాడుకోవాలి" అని అన్నారు. ఆర్థికంగా ఎదగడం ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమని తెలిపారు. సంత్ గాడ్గే బాబా, మావిడాల మాచయ్య, వీరనారి ఐలమ్మ వంటి మహనీయులు మనకు స్ఫూర్తిదాయకమని అన్నారు. పెద్దల నుంచి మనకు లభించిన భరోసా, సమాజ ఐక్యతే మన బలమని గుర్తుంచుకోవాలి" అని ఛైర్‌పర్సన్ సి. సావిత్రి పేర్కొన్నారు.

**నా చదువు, నా ఆర్థిక స్వాతంత్ర్యమే ఈ స్థాయికి తీసుకొచ్చాయి: ఎమ్మెల్యే గల్లా మాధవి**

గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి ప్రసంగిస్తూ"ఈ వేదికపై నిల్చోవడం నాకు ఎంతో గర్వంగా ఉంది. నా చదువు, నా ఆర్థిక స్వాతంత్రం.. ఇవే నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చాయి. మన గొంతు వినిపించాలంటే రాజకీయమే మార్గం. మన సమస్యలు, మన ఆకాంక్షలు ప్రభుత్వానికి చేరాలంటే రాజకీయ శక్తి ఉండాలి. నన్ను నమ్మి మంచి అవకాశం ఇచ్చిన చంద్రబాబు గారికి నేను కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. మన ఆత్మాభిమానం కోసం ఎప్పటినుంచో అగ్రకుల జాబితాలో చేరాలని కోరుకుంటూనే ఉన్నాం. కానీ అవకాశాల కోసం ఎస్సీ రిజర్వేషన్లు కూడా అడగాల్సి వచ్చింది. హక్కుల సాధనకు రాజకీయమే మార్గమని నేను నమ్ముతాను. నేను కూడా ఆ మార్గంలో చాలా సాధించాను. అందులో భాగంగా, గుంటూరులో వాకలి ఐలమ్మ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేశాం. కమ్యూనిటీ హాలును నిర్మించాం. ఇవన్నీ మన గౌరవానికి, మన ఆత్మాభిమానానికి చిహ్నాలు. ఇకపై మన ప్రయాణం అవమానాల నుంచి ఆత్మాభిమానం వైపు ఉండాలి.

**రజకుల సంక్షేమానికి తెదేపా కృషి రామారావు**

రజకుల సంక్షేమం కోసం తెదేపా నిరంతర కృషి చేస్తోందని మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు అన్నారు. రజకులకు ఆదరణ పథకం ద్వారా పనిముట్లు, కమ్యూనిటీ హాల్స్, దోబీ ఘాట్లు అందించడం వల్ల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని చెప్పారు. రజకులను ఎస్సీ హోదాపై చర్చ జరుగుతోందని, ఈ అంశంపై ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ల కమిటీ అధ్యయనం చేసినట్లు గుర్తు చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు ఆగలేదని, రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తోందని రామారావు పేర్కొన్నారు. బీసీ వర్గాల కోసం అనేక రాయితీలు, వృత్తిపరమైన ప్రయోజనాలకు ప్రాధాన్యత కల్పిస్తోందని వివరించారు. సోషల్ మీడియా ప్రభావంలో పడకుండా, చట్టబద్ధమైన హక్కులను సమష్టిగా సాధించుకోవాలని" అని పిలుపునిచ్చిన ఆయన, బీసీలకు రక్షణ చట్టం తేవడానికి ముఖ్యమంత్రి ఆలోచిస్తున్నారని వెల్లడించారు. కూటమి ప్రభుత్వంలో రజకుల భవిష్యత్తు మరింత బలపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

**ఎల్లప్పుడూ అండగా నిలుస్తాం... ఎమ్మెల్యేలు**

రజక సోదర, సోదరీమణుల ఆకాంక్షలు నెరవేర్చేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తామని, అన్ని విధాలుగా అండగా నిలుస్తామని, ఇప్పటికే వారి సేవలకు గుర్తింపుగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని ఎమ్మెల్యేలు పంచకర్ల రమేష్ బాబు, విష్ణుకుమార్ రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్, ఎన్నెల్ల ఎమ్మెల్సీ ఎన్. ఈశ్వరరావు పేర్కొన్నారు. రాజకీయ పరంగా కూడా పెద్దలు మిమ్మల్ని ముందుకు నెట్టాలని, మీరు గట్టిగా నిలబడి స్థాయికి చేరుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం మీకు అన్ని విధాలుగా అండగా ఉంటుంది. మీ సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుంటుంది. కార్యక్రమంలో కార్పొరేషన్ ద్వారా క్యాబినెట్ ర్యాంకు పదవులు కల్పించడం విషయం రజక వర్గాలపై ప్రభుత్వ గౌరవానికి నిదర్శనమని అభివర్ణించారు. అనంతరం డీసీసీబీ చైర్మన్ కోన తాతారావు మాట్లాడుతూ రజకుల సమస్యల పరిష్కారానికి నేను తప్పకుండా కృషి చేస్తానని అన్నారు. డీసీసీబీ ద్వారా రుణాలు మంజూరు చేస్తామని ప్రకటించారు. ఆ రుణాలతో స్వయం ఉపాధిని పొందడానికి, కుటుంబాలను ఆర్థికంగా బలపరచుకోవడానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు.

## తెలుగు టైటాన్స్ జోరు



**విశాఖపట్నం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**

సొంతగడ్డపై తెలుగు టైటాన్స్ జోరు కొనసాగుతుంది. ప్రో కబడ్డీ లీగ్ (పీకేఎల్) సీజన్ 12లో ఆ జట్టు వరుసగా రెండో విజయం నమోదు చేసింది. ఆదివారం విశాఖపట్నంలోని రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన పీకేఎల్ లీగ్ మ్యాచ్‌లో మాజీ చాంపియన్ బెంగాల్ వారియర్స్‌పై 44-34తో తెలుగు టైటాన్స్ విజయం సాధించింది. బెంగాల్ వారియర్స్ తరఫున రెయిడర్ దేవాంక్ (13 పాయింట్లు) సూపర్ టెన్‌తో మెప్పించినా.. తెలుగు టైటాన్స్ ఆల్‌రౌండ్ షోతో పైచేయి సాధించింది. తెలుగు టైటాన్స్ కెప్టెన్, ఆల్‌రౌండర్ విజయ్ మాలిక్ (11 పాయింట్లు), భరత్ (12 పాయింట్లు) సైతం సూపర్ టెన్ షో చేశారు. పీకేఎల్ 12లో తెలుగు టైటాన్స్‌కు ఇది వరుస మ్యాచుల్లో రెండో విజయం కాగా.. బెంగాల్ వారియర్స్‌కు మూడు మ్యాచుల్లో రెండో పరాజయం కావటం గమనార్హం. బెంగాల్ వారియర్స్ రెయిడింగ్‌లో సత్తా చాటినా.. ట్యాకిల్స్ ఆ జట్టుకు కలిసి రాలేదు. ఫలితంగా మంచి ప్రదర్శన చేసినా పరాజయం తప్పలేదు. పది పాయింట్ల తేడాతో గెలుపొందిన తెలుగు టైటాన్స్ పాయింట్ల పట్టికలో నాల్గో స్థానానికి ఎగబాకింది.

## పేకాట స్థావరంపై కంచరపాలెం పోలీసుల దాడి

### - 9 మంది అరెస్ట్..రూ.37వేలు స్వాధీనం

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**

పేకాట స్థావరంపై కంచరపాలెం పోలీసులు దాడి చేశారు..కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టాభి రెడ్డి గార్డెన్స్, భాస్కర్ రెసిడెన్సీ లో కొందరు గుట్టుగా పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు ఆదివారం ఆ ప్రాంతంపై దాడి చేశారు.ఈ మేరకు 9 మందిని అదుపులో తీసుకుని వారి నుండి రూ.37 వేలు, 9 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

## 50వ వార్డు టీడీపీ అధ్యక్షునిగా సనపల వరప్రసాద్



**మాధవధార, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**

జీవీఎంసీ 50వ వార్డు టీడీపీ అధ్యక్షునిగా సనపల వరప్రసాద్ ను నియమిస్తూ పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు విశాఖ ఎంపీ శ్రీ భరత్,విశాఖ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి కీర్తికు నియామక పత్రం అందజేశారు. ఈ మేరకు 50వ వార్డ్‌లో తెలుగు తమ్ముళ్లు, వరప్రసాద్ అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. ఈ మేరకు 50 వ వార్డు టిడిపి కార్యాలయంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ఆయనను కలిసి సాలువతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేందుకు తన వెంట ఉండి, తనకు అండగా నిలిచిన కార్యకర్తలు,అభిమానులు, నాయకుల ఉత్సాహంతో అధిష్టానం తనకు మరోసారి వార్డు అధ్యక్షునిగా నిర్ణయిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. టిడిపి అదిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని ప్రజలలో నిలబెట్టుకొని, వార్డు అభివృద్ధికి,వార్డు ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతానని వరప్రసాద్ తెలిపారు.

## ఎమ్మెల్యే గణబాబును కలిసిన 60వ వార్డు టీడీపీ శ్రేణులు

**గాజువాక, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**



జీవీఎంసీ 60వ వార్డ్ ఇందిరాకాలనీ 2 లో నివాసం ఉంటున్న టీడీపీ నాయకులు అబ్దుల్ సలీమ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన సందర్భంగా ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబును వార్డ్ అధ్యక్షులు మాతా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. టీడీపీ నాయకులు అబ్దుల్ సలీమ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులు కావడానికి ఎమ్మెల్యే గణబాబు కృషి చేసిన కారణంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపేందుకు వచ్చినట్లు మాత శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమం లో 60వ వార్డు ప్రెసిడెంట్ మాత శ్రీను, సెక్రటరీ కుమార్, వార్డు టీడీపీ,జెనసేన నాయకులు,కోలాట రామ్ శంకర్,కనక రాజు, పుట్ట శ్రీను, ఎం వెంకట్రావు, జి అప్పలనాయుడు, ఎం.సురేష్,పిరాము,పి శంకర్, ఎన్ హరి, ఎ నూకరాజు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య గణపతి సన్నిధిలో నృత్య ప్రదర్శన

**గాజువాక, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**



సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్న సింహగిరి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గాజువాక సాయిరాం నగర్ లోని వైద్య గణపతి సన్నిధిలో వినాయక ఉత్సవాలు ఆదివారం మధ్యాహ్నంతో ముగిశాయి. ఈ సందర్భంగా డాక్టర్ జమునారాణి పర్యవేక్షణలో అన్నమాచార్య,విష్ణు సహస్రనామ కీర్తలను ఆలపించారు.సింహగిరి సంగీత అకాడమీ సభ్యుల నృత్య ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. ఏటా వినాయక ఉత్సవాల ఆఖరు రోజున స్వామివారికి విశేష పూజలు నిర్వహించి అనంతరం సంగీత ప్రదర్శనలు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోంది అని తెలిపారు.ట్రస్ట్ ద్వారా నెలనెలా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,దివంగత డాక్టర్ రామన్ ఆశయ సాధనకు ట్రస్టు కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కెవిఎస్ కళ్యాణ్,మోనిక,డాక్టర్ అశ్విన్,లాలం రమణ,బాలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీల విజేతలకు బహుమతి ప్రధానం

**విశాఖపట్నం సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**



స్థానిక రైల్వేన్యూకాలనీ సుబ్బలక్ష్మీ నగర్లో వేంచేసి ఉన్న శ్రీ చింతామణి గణపతి దేవాలయం సన్నిధిలో కమిటీ వారి ఆధ్వర్యంలో వినాయక చవితి నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా దండ మూడి బాబురావు దాతల సహకారంతో 1500 మందికి అన్న ప్రసాద వితరణ చేశారు. వినాయక చవితిని పురస్కరించుకొని వివిధ అంశాలపై ఆటల పోటీలు నిర్వహించగా ఆటల పోటీలలో విజేతలకు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవీ రాజశేఖర్ చేతుల మీదుగా ఆలయ ప్రాంగణం ముందు ప్రశంసాపత్రాలు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది ఆలయ అధ్యక్షులు సి వి ఎస్ ఎల్ రాజు, ఆలయ కమిటీ సభ్యులు, సేవకులు, స్థానికులు, పరిసర ప్రాంత వాసులు పాల్గొన్నారు.

## మనస్థాపంతో ఇంటి నుండి అదృశ్యమైన వ్యక్తి

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**




ఇంట్లో గొడవల కారణంగా మనస్థాపానికి గురైన సుమారు 79 సంవత్సరాల వయస్సు కలిగిన వ్యక్తి ఇంటి నుండి అదృష్టవ య్యాడు.. దీంతో కుటుంబ సభ్యులు మహారాణిపేట పోలీసులకు ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు సమాచారం తెలియజేశారు.. దీంతో ఎంఆర్ పేట సీఐ దివాకర్ యాదవ్ తమ సిబ్బందితో కలిసి అదృశ్యమైన వ్యక్తి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.. ఈ మేరకు మత్యదర్శిని బీచ్ ఇసుక ప్రాంతంలో అతని ఆచూకీ కనిపెట్టి సుమారు 15 నిమిషములలో వారి కుటుంబ సభ్యులకు క్షేమంగా అప్పగించారు.

## ఎరువుల కొరతపై అన్నదాతపోరును విజయవంతం చేయాలి

**పద్మనాభం, సెప్టెంబరు 7, ప్రభాతవార్త**




రాష్ట్ర మజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఇచ్చినపిలుపు మేరకు ఈ నెల 9 వతేదీన మద్యాహ్నం మూడు గంటలకు భీమునిపట్నం ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ఎరువుల కొరతపై చేపట్టనున్న అన్నదాత పోరు కార్యక్రమంను విజయవంతం చేయాలని భీమిలి నియోజకవర్గ వైసీపీ ఇనచార్జి మజ్జి చిన్నశ్రీను నాయకులను కోరారు.ఆదివారం పద్మనాభం మండల వైసీపీ కార్యాలయంలో ఎంపీపీ రాంబాబు, వైసీపీ అధ్యక్షులు లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత ఖరీఫ్ సీజనులో వరిపంటకు అవసరమైన యూరియాను రైతులకు ఇవ్వడంఓ కూటమి ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. అలాగే బ్లాక్ మార్కెట్ లో అమ్ముతున్న అధిక ధరలను కూడా ప్రభుత్వం నియత్రించలేకపోయిందని అన్నారు.అలాగే ఆనందపురం, పద్మనాభం, భీమునిపట్నం మండలాలలో ఎరువుల కొరత ఉందని అన్నారు. ఈ యూరియా కొరతపై నిర్వహించనున్న అన్నదాతపోరు కార్యక్రమానికి రైతులు, నాయకులు హాజరు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాసురాజు, జెడ్పీటీసిలు గిరిబాబు,వెంకటరావు, వైసీపీ అధ్యక్షులు గాడు శ్రీను, బంక సత్యం పాల్గొన్నారు.

## హద్దులు మీరితే అరదందాలే..!

**విశాఖ క్రైమ్ ప్రభాతవార్త**



రౌడీ షీటర్ల తీరు మారకుంటే పీడీ యాక్ట్ అమలు చేస్తామని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి రౌడీ షీటర్లకు హెచ్చరించారు. జోన్1 పరిధిలోని లా అండ్ ఆర్డర్ డీసీపీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు నార్త్ ఏసిపి అప్పలరాజు, ఈస్ట్ ఏసిపి లక్ష్మణమూర్తి, ద్వారక ఏసిపి నరసింహమూర్తి వారి వారి పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్లలో సంబంధిత అధికారుల చేత రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.. అలాగే జోన్ 2 పరిధిలోని లా అండ్ ఆర్డర్ డిసిపి మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు హార్బర్ ఎసిపి కాళిదాసు, సౌత్ ఏసిపి శ్రీనివాసరావు, వెస్ట్ ఎసిపి పృధ్వి రాజు వారి వారి పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్లో సంబంధిత పోలీస్ అధికారుల చేత రౌడీ శీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహింపచేశారు. అలాగే టాస్క్ ఫోర్స్ పోలీస్ స్టేషన్లో సీఐలు భాస్కరరావు,అప్పలనాయుడు ఆధ్వర్యంలో రెండు జోన్లలోని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రౌడీ షీటర్లతో పోలీస్ అధికారులు మాట్లాడుతూ నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తీసుకుంటామని, అసాంఘిక కార్యకలాపాలు కొనసాగించేవారిపై గట్టి నిఘా ఉంటుందని హెచ్చరించారు.. సరైన నడవడికతో ఉండాలని ఎలాంటి ఆసాంఘీక కార్యకలాపాలు చేయుద్దని హెచ్చరించారు. రౌడీషీటర్లకు పెందుర్తి సీఐ సతీష్ కుమార్ కౌన్సిలింగ్ పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ తన పరిధిలో ఉన్న రౌడీ షీటర్లందరినీ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి గత చరిత్ర, ఈ మధ్యకాలంలో వారు ఎక్కడెక్కడ తిరిగారు, ఎవరితో మెలుగుతున్నారు అన్న వివరాలను సేకరించారు. నిజాయితీగా జీవించాలనుకునే వారికి పోలీసులు ఎల్లప్పుడూ సహకరిస్తారని ఆయన హామీ ఇచ్చారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**విశాఖపట్నం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**

సోమవారం విశాఖపట్నం కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకు కార్యక్రమం జరుగుతుందని, అన్ని శాఖల జిల్లా అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని చెప్పారు. కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలిఅర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ సూచించారు. అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు.

## ఉధృతమవుతున్న లూలు వ్యతిరేక ఉద్యమం



**విశాఖపట్నం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

లూలు మాల్ మాల్ కు ఇచ్చిన ప్రభుత్వ స్థలాన్ని వెనక్కు తీసుకోవాలని విశాఖ ప్రజా వనరుల పరిరక్షణ వేదిక డిమాండు చేసింది. ఈ మేరకి నగరంలో విస్తృతంగా కరపత్రాల పంపిణి కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ఆదివారం నగరంలోని బీచ్ రోడ్డులో పార్క్ హోటల్ నుండి వేదిక కార్యకర్తలు పెద్ద ఎత్తున లులు మాల్ కు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తూ నగర ప్రజలకు లులు వలన జరిగే నష్టాలను వివరించారు.ఈ సందర్భంగా వేదిక కన్వీనర్లు డాక్టర్ సీ ఎన్ క్షేత్రపాల్ రెడ్డి, ఎస్ వెంకట లక్ష్మీ మాట్లాడుతూ నగరంలో ప్రభుత్వ స్థలాలు కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. లులు కి ఇచ్చిన స్థలాన్ని వెనక్కు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఆ స్థలంలో విశాఖపట్నం నగరం గౌరవాన్ని పెంచేలా అక్కడ సైన్స్ సిటీ నీ నిర్మించాలని డిమాండు చేశారు. ఈ విషయంలో మొండిగా వ్యవహరిస్తే ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వేదిక నాయకులు రవి, అచ్చుతరావు, బాలనాగమ్మ, హేమంత్, బి రామకృష్ణ, బి పుష్పలత పాల్గొన్నారు.

## రాష్ట్ర బిజేపి అధ్యక్షులు మాధవ్‌ను కలిసిన గాజువాక భాజపా నాయకులు

**గాజువాక,సెప్టెంబర్ 7,ప్రభాతవార్త**



బిజేపి జాతీయ అధ్యక్షులు జేపి నడ్డా సెప్టెంబర్ నెల 13, 14 రెండు రోజుల విశాఖ పర్యటన నేపథ్యంలో విశాఖ బొత్స కన్వెన్షన్ లో విశాఖ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ రైల్వే గ్రౌండ్ లో సెప్టెంబర్ 14న ఉదయం పది గంటలకు యాభై వేల మంది కార్యకర్తలతో సమావేశం జరగనున్నట్లు తెలిపారు. ఆ సమావేశానికి బిజేపి కార్యకర్తలను సానుభూతిపరులను అందరినీ ఇంటింటికి వెళ్లి ఆహ్వానించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అతిథులుగా రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు,ఈశ్వరావు , పలువురు రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ని గాజువాక బీజేపి నాయకులు కరణంరెడ్డి నరసింగరావు , కృష్ణంరాజు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సోంబాబు , నాయకులు నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు పేర్ల అప్పారావు,అశోక్ చేబ్రోలు,ఒమ్మి రంగనాయకులు,పావని,జిలకర భువనేశ్వరి,కట్టా పద్మ,రోహిణి,సురేష్ రెడ్డి,కృష్ణారెడ్డి,మారిశెట్టి వెంకటరమణ,గరికిన పైడిరాజు,బొత్స జగదీష్ , జిలకర రమణ తదితరులు పాల్గొన్నారు.

## 24 గంటల్లో గిన్నిస్ రికార్డు సృష్టించిన ఆవిష్కరణ

**విశాఖపట్నం సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**



స్టార్టప్‌లను ప్రోత్సహించడంలో మరియు కింది స్థాయిలో ఉన్నటువంటి వ్యవస్థాపకతను ప్రోత్సహించడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలకమైన ముందడుగు వేసింది. ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీ (ఏపీఐఎస్) ఆగస్టు 19న మధ్యాహ్నం 12:30 గంటల నుండి ఆగస్టు 20న మధ్యాహ్నం 12:30 గంటల మధ్య 1,63,254 సైనప్ రిజిస్ట్రేషన్లను సాధించింది. కేవలం 24 గంటల్లోనే అత్యధిక ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ / స్టార్టప్ / బిజినెస్ ప్రోగ్రామ్‌కు ఆన్‌లైన్‌లో సైన్ అప్ చేసినందుకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను సృష్టించిందని ఇన్నోవేషన్ సొసైటీ ప్రతినిధి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, గృహిణులు, ఆవిష్కర్తలు, యువత ఆవిష్కరణ వ్యవస్థాపక ఆలోచనలను ప్రోత్సహించే లక్ష్యంతో చేపట్టిన ఖిఅవిష్కరణ ఆంధ్రఖి కింద ఈ రికార్డును సృష్టించారు. ఈ కార్యక్రమం ద్వారా అట్టడుగు స్థాయిలో ఉన్న స్టార్టప్ సంస్కృతిని పెంపొందించడం మరియు ఉద్యోగ సృష్టి, ఆర్థిక వృద్ధిని ప్రేరేపించడానికి రూపొందించబడిందన్నారు. గిన్నిస్ అధికారిక న్యాయనిర్ణేత రిషి నాథ్, రికార్డ్ అమలు చేయడానికి నాయకత్వం వహించిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్ వ్యూహకర్త నిశ్చల్ బారోట్ ఈ కార్యక్రమంలో ఉన్నారన్నారు. ఇక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు, ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ సీఈవో సూర్య టీలకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సర్టిఫికేట్‌ను అందజేశారు.

## నేటితో ముగియనున్న సూత్రా ప్రదర్శన

**విశాఖపట్నం సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**



కాలంతోపాటు మగువ వస్త్రధారణ కూడా మారుతుందని అటువంటి వస్త్రాలతోనే మగువులకు మరింత అందరి వస్తుందని సూత్ర నిర్వాహకులు తెలిపారు. సంప్రదాయత నుండి ఆధునిక ఫ్యాషన్ దుస్తులు వరకు విభిన్న వస్త్ర సంపదను ఒకేచోట అందించే ఇండియన్ ఫ్యాషన్ ఎగిజిబిషన్ సూత్రా వస్త్ర ప్రదర్శన సోమవారంతో ముగియనుందని చెప్పారు. నగరంలోని ఆర్కే బీచ్ నోవాటెల్ హోటల్ నందు గత కొద్ది రోజులుగా నిర్వహిస్తున్న ప్రదర్శన నేటితో ఆఖరి రోజు అన్నారు. వస్త్ర ప్రియులు ఈ చివరి అవకాశం వినియోగించు కోవలసినదిగా కోరారు.

## మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణను తీవ్రంగా ఖండిస్తున్నాం

### - 9వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఆర్డీఓలకు వినతి పత్రం

**విశాఖపట్నం సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**



అవినీతి, దోపిడీ కోసం కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రయివేటు పరం చేస్తోందని... శాసనమండలి విపక్ష నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. విశాఖపట్నం లోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ దేశంలో మరే రాష్ట్రంలోనూ ఇలా ప్రయివేటు పరం చేయడం లేదని తేల్చి చెప్పారు. ప్రయివేటీకరణ చేయడం ద్వారా పేద విద్యార్థులను మెడికల్ విద్యకు దూరం చేస్తూ వారి ఉసురుపోసుకోవద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మరోవైపు రైతులకు బస్తా యూరియా ఇవ్వడం కూడా చేతకాని ప్రభుత్వ అసమర్థతను ప్రశ్నిస్తే... కేసులు పెడతామంటూ బెదిరిస్తున్న చంద్రబాబు వైఖరిని బొత్స తీవ్రంగా తప్పుపట్టారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈనెల 9వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఆర్డీఓ కార్యాలయాల వద్ద నిరసన చేపడతామన్నారు... దోపిడీ ప్రభుత్వమిదిప్రభుత్వంలో ఉన్న పెద్దలందరూ ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రయివేటు పరం చేయడానికి ఏకంగా కేబినెట్ లోనే నిర్ణయం తీసుకున్నారని. దీనిపై ప్రజలందరూ ఆలోచన చేయాలి చెప్పారు. ఈ ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాలను, ప్రజల పట్ల నిర్లక్ష్యంతో వారి దోపిడీ కోసం ప్రయివేటీకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రభుత్వ రంగంలో వైద్య విభాగాన్ని ఏ రాష్ట్రంలో ఇలా ప్రయివేటు పరం చేసిన దాఖలాలు లేవు. ఇప్పటికే ప్రారంభమైన వాటిని ప్రయివేటు పరం చేయాలనుకోవడం దుర్మార్గం అని అన్నారు. మా ప్రభుత్వంలో 17 మెడికల్ కాలేజీల నిర్మాణంజగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వ హయాంలో 17 మెడికల్ ప్రభుత్వ వైద్య కళాశాలల స్థాపనకు నిర్ణయం తీసుకున్నారు అని తెలిపారు. . ఇందులో భాగంగా ఇప్పటికే 5 వైద్య కళాశాలల నిర్మాణం పూర్తై తరగతులు కూడా ప్రారంభమయ్యాయి అని చెప్పారు. మిగిలిన 12 కాలేజీలలో మరో 5 ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. మరో 7 కాలేజీలు నిర్మాణ పనులుకు టెండర్లు పూర్తికాబో తున్న దశలో ఉన్నాయి అని పేర్కొన్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగానే ఈనెల 9వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆర్డీఓ కార్యాలయాల వద్ద రైతులు, రైతు సంఘాలతో కలిసి వినతిపత్రాలు సమర్పిస్తామని తెలిపారు. జిల్లా పార్టీ అధ్యక్షులు కెకె రాజు, శాసనమండలి సభ్యులు కుంభ రవిబాబు , మాజీ శాసన సభ్యులు అజంగి జోగారావు పాల్గొన్నారు.

Main tab page 62_Main tab page 62.qxd 9/7/2025 11:43 PM Page 1



## కాఫీ బెర్రీ బోరర్ నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు

**- టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు దేశగిరి గోవిందరావు**

**జీకే వీధి సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**



గిరిజనుల యొక్క అతి ప్రాముఖ్యమైన పంటగా కాఫీ ని పెంచడంలో మరియు కాఫీ ని సాగుచేయడం జరుగుతుందని. మరీ ముఖ్యంగా కాఫీ ఇతర దేశాలకు మన దగ్గర నుండి ఎగుమతి ఎక్కువ మొత్తము అవుతుందని అలాంటి కాఫీ పంట కి ఇప్పుడు కాఫీ బెర్రీ బోరర్ తెగులు రావడం రైతులను ఆందోళనలో పడేస్తుందని అన్నారు. గత ఆడది ఎక్కువ మొత్తన కాఫీ దిగుబడి జరిగిందని దానివలన ఎంతోమంది రైతులకు మేలు జరిగిందని అటువంటి కాఫీ తోటలపై బెర్రీ బోరర్ సోకడం చాలా విషాదకరమని దేశగిరి గోవిందరావు అన్నారు. వీటి నష్టాన్ని తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాఫీ తోటల పెంపకంపై ప్రత్యేక శాస్త్రవేత్తలు బృందాన్ని పంపించి వ్యాప్తి చెందకుండా నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించడం జరిగిందని. వ్యాధి ని పరిశీలించిన శాస్త్రవేత్తలు ,అధికారులు గ్రామాలలో తగు సూచనలు ఇస్తు, సూచనలను పాటిస్తే పంట దిగుబడిని పెంచుకొని అభివృద్ధిని పొందాలని సంకాడ తెదేపా గ్రామ కమిటీ సభ్యులు దేశగిరి గోవిందరావు అన్నారు.

## కాళ్ళవాపు జ్వరాలతో తల్లడిల్లుతున్న గ్రామాలు

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 7, (ప్రభాతవార్త)**





లాగరాయి పి.హెచ్.సి పరిధిలో గల మూడు పంచాయితీ కేంద్ర గ్రామాల్లో కాళ్ళు వాపు, జ్వరాలతో చాలా కాలంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. లబ్బర్తి, లాగరాయి, కిండ్ర గ్రామాల్లో ఎక్కువగా ఈ అనారోగ్య సమస్యలు ఉన్నా నేటికీ వ్యాధి నిర్ధారణ జరుగలేదు. కిండ్ర గ్రామానికి చెందిన ఆర్ సుబ్బలక్ష్మి (50) సం., ఎస్. లక్ష్మి (55) సం., ఆర్. రాజు (38)సం., వి. అప్పియ్యమ్మ(60) సం. ఇలా చాలా మంది జ్వరాలతో బాటు కాళ్ళు వాపుకు గురై ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి తాత్కాలిక మందులతో కాలం వెళ్ళదీస్తున్నారు. కాలకృత్యాలకు కూడా ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడింది. నేటికీ వ్యాధి నిర్ధారణ జరుగలేదు. ముమ్మరంగా వ్యవసాయ పనులతో ఉండే సమయంలో ఇంటికే పరిమితమయ్యారు. కాళ్ళ వాపు సమస్యపై దిశ సమావేశంలో జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారి దృష్టి తీసుకొని వెళ్లడం జరిగిందని ఎంపిపి గోము వెంకటలక్ష్మి అన్నారు. హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని, మాజీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పసుపులేటి బాలరాజు దృష్టికి సమస్యను తీసుకొని వెళ్లినట్లు ఎంపిపి అన్నారు. కాళ్ళ వాపు, జ్వరాలుపై జిల్లా వైద్యాధికారి డా. విశ్వేశ్వరనాయుడుని ప్రభాతవార్త ఫోన్ లో వివరణ కోరగా సోమవారం మూడు ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిభిరాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రత్యేకంగా త్రాగునీరు, రోగుల రక్త సాంపిల్స్ సేకరించి వ్యాధి నిర్ధారణకు పంపుతామన్నారు. పాగింగ్ కూడా చేయిస్తామన్నారు..

## అలబీరు నుంచి కుతుడ రోడ్డు పరిశీలించిన దొన్నుదొర

**ముంచంగిపుట్టు సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**



ముంచంగిపుట్టు మండలం అలబీరు నుంచి కుతుడ గ్రామం వరకు తారు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. ఆ రోడ్డు పనులు పూర్తయ్యాయి. ఈ పనులను దొన్ను దొర కూటమి బృందంతో కలిసి ఆదివారం పరిశీలించారు. రోడ్డు వివరణ గ్రామాన్ని కలుపుతూ అయిదారు మీటర్లు నిర్మాణం కాకపోవడంపై కాంట్రాక్టర్ తో మాట్లాడారు. ఆ పనులు కూడా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం గ్రామస్థులతో దొన్ను దొర మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణం కోసం తాను శ్రమించాల్సి వచ్చిందని ఎంతో కాలం నుంచి ఈ ప్రాంతానికి రోడ్డు వేయాలని ఇక్కడ ప్రజలు పోరాడిన తెలిపారు. ప్రజలు వినతి మేరకు ఎలాగైనా రోడ్డు వేయాలి అన్న ఆశయంతో పని చేశామని ప్రస్తుతం గ్రామానికి రోడ్డు వేయడం సంతోషదాయకమన్నారు. ఇదిలా ఉండగా అరబీరు నుంచి ముక్కాపుట్టు వెళ్లే మార్గమధ్యలో వర్షం కారణంగా కొండ చర్యలు విరిగిపడ్డాయి. ఆ మార్గం గుండా కూటమి బృందంతో వెళ్తున్న దొన్ను దొర గమనించి వాహనం దిగి బృందంతో కలిసి తాను స్వయంగా కొండ చర్యలను తొలగించారు. అటుగా వెళుతున్న కొంతమంది ప్రయాణీకులను చూసి ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షురాలు కిల్లో, సన్యాసమ్మ, మాజీ అధ్యక్షులు బలరాం తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ విద్యుత్ తో ఇంటింటికి మంచినీరు

**అరకు రూరల్, సెప్టెంబర్ 7; ప్రభాతవార్త**



సోలార్ విద్యుత్ తో ఇంటింటికి మంచినీరు అందించాలని,లోతేరు గ్రామపంచాయతీ తోడుబందలో జల్జీవన్ మిషన్ పథకంతో మంచినీరు సౌకర్యం ఆదివారం ప్రారంభించారు.వివరాలు ఇలా ఉన్నాయి. అరకులోయ మండలం లోతేరు గ్రామపంచాయతీ గ్రామంలో తోడుబంధ గ్రామంలో జలజీవన్ మిషన్ పథకంతో సోలార్ స్కీము ద్వారా గ్రామంలో ఇంటింటికి మంచి నీరు కోలాయి పంచాయతీ సర్పంచ్ గుబాయ్ కాశాతి ప్రారంభించారు.వారు మాట్లాడుతూ కొళాయిని జాగ్రత్త వాడాలని కొళ్లాయి పరిసరాలు ప్రాంతం నీటి నిల్వ ఉండకుండా శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని నీటి నిలువుడని దోమలు పెరిగి మన ఆరోగ్యానికి పాడు చేస్తాయి అన్నారు.తోడుబంద గ్రామ మహిళలు సర్పంచ్ కాశాతికి కలిసి మంచినీరు సౌకర్యం ఉపయోగించారు.ఈ కార్యక్రమంలో సూపర్ సర్పంచ్ శ్రీరాములు,వార్డ్ నెంబర్ అప్పలరాజు,కిల్లో భీమా, గుబాయ్ వెంకటప్ప, బిమిడి లైకన్,కిల్లో త్రినాథ్,శెట్టి గెన్ను గ్రామ మహిళలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిలో దొన్నుదొర ఆకస్మిక తనిఖీ

**ముంచంగిపుట్టు సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామ రాజు జిల్లా ముంచంగిపుట్టు ఏరియా ఆసుపత్రిని టిడిపి అరకు ఇన్చార్జి, ఏపీఎస్ ఆర్టీసీ విజయనగరం జోన్ సియ్యారి దొన్ను దొర ఆదివారం సాయంత్రం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆసుపత్రిలో ప్రతి వార్డుకు వెళ్లి రోగులతో మాట్లాడారు. అక్కడ అందుతున్న వైద్య సదుపాయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడుతూ రోగులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వైద్య సదుపాయాలు అందించాలని సూచించారు. తమకు ఇక్కడ సరైన వైద్యం అందించబడలేదనే మాట ఏ ఒక్కరు నుంచి రావడానికి వీలు లేదని చెప్పారు. ఎటువంటి సమస్యలు అవసరాలు ఉన్న తనకు వెంటనే తెలియజేయాలని ప్రభుత్వంతో చర్చించామని ఆయన సూచించారు. టిడిపి సీనియర్ నాయకులు శంకర్రావు సతీమణికి పరామర్శ.. తెలుగుదేశం పార్టీ ముంచంగిపుట్టు సీనియర్ నాయకులు శంకర్రావు సతీమణి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న దొన్ను దొర ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి ఆరా తీశారు. ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఏ సమస్య వచ్చినా తనని సంప్రదించాలని చెప్పారు. దొన్ను దొర వెంట ముంచంగిపుట్టు మండల టిడిపి అధ్యక్షులు కిల్లో, సన్యాసమ్మ, ప్రధాన కార్యదర్శి జగత్ రామ్, కోశాధికారి జగదీష్, ఉప కార్యదర్శి రామారావు తెలుగు యువత అధ్యక్షులు చిన్ని బాబు, యూనిట్ ఇన్చార్జి సూర్యనారాయణ, వనబంగి సర్పంచ్ తదితరులు ఉన్నారు.

## అన్నదాత పోరు గోడ పత్రిక విడుదల.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల తొమ్మిదో తేదీన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం ఆధ్వర్యంలో అన్నదాత పోరు నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ మేరకు ఎస్ రాయవరం మండలం అడ్డరోడ్డులో ఉన్న పార్టీ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం అన్నదాత పోరు గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులు వెంటనే పంపిణీ చేయాలని గుట్టు చప్పుడు కాకుండా బ్లాక్ మార్కెట్లో విక్రయిస్తున్న ఎరువులను నియంత్రించాలని, ఎరువుల పక్క దారి పట్టిస్తున్న వారిపై చర్య తీసుకోవాలని పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, ఉచిత పంటల బీమా పునరుద్ధరించాలని ప్రతి రైతుకు వర్తింపజేయాలని వర్షాల కారణంగా కొన్ని ప్రాంతాల్లో రైతులకు వెంటనే ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలని కోరుతూ ఈ ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, మధు వర్మ, సర్పంచ్లు కర్రి సత్యనారాయణ, పల్ల చిన్నబ్బాయి, ఎరువుల్ల ముసలయ్య తదితరులున్నారు.

## ఇరువురు ఉపాధ్యాయులకు అరుదైన సన్మానం

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 7, ప్రభాతవార్త**



ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి కి చెందిన పాన్ ఇండియా సోసియో కల్చర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో రాజమండ్రి ప్రకాష్ నగర్ ధర్మ చక్ర కమ్యూనిటీ హాలులో ఆదివారం నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో ఇద్దరు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అల్లూరిజిల్లా రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ మరియు జూనియర్ కళాశాలలో పనిచేయుచున్న తెలుగు ఉపాధ్యాయులు తీగల బొజ్జియ్య, ఎల్లవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ గా పనిచేస్తున్న సారపు చినబాబుదొర వారి యొక్క సేవలను గుర్తించి ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి, మాజీ యంపి ఉండవల్లి అరుణ్ కుమార్ అసోసియేషన్ వ్యవస్థాపకులు అద్దంకి రాజా యోన, స్పెషల్ కలెక్టర్లు సంయుక్తంగా ఇద్దరు ఉపాధ్యాయులకు శాలువాలను కప్పి, పూలమాలలను వేసి ప్రశంసా పత్రాలను అందించి సత్కరించారు. ఏ జెన్సీ డి.ఇ.ఓ వై. మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఔకార్యక్రమంలో ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి, మాజీ యంపి ఉండవల్లి అరుణ్ కుమార్, ఏ జెన్సీ డి.ఇ.ఓ వై. మల్లేశ్వరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, అసోసియేషన్ వ్యవస్థాపకులు అద్ధంకి రాజా యోన పాల్గొన్నారు.

## 30 మెట్రిక్ టన్నులు యూరియా

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 7, ప్రభాతవార్త**

**వార్త ప్రభావం**



గత నెల 23 తేదీన వార్తలో " యూరియా లేక రైతులు ఇబ్బందులు " అంటూ వచ్చిన ప్రత్యేక వార్త కు అగస్టు 30 తేదీన 50 మెట్రిక్ టన్నుల యూరియా రావడం రైతులు కొనుగోలు చేసి తీసుకొని వెళ్లారు. ఆదివారం మరో 30 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని ఏ. ఓ చక్రధర్ అన్నారు. కొమరాపురం రైతు సేవా కేంద్రంలో 10 టన్నుల యూరియా మారుమూల గ్రామాల రైతులు కోసం అందుబాటులో ఉంచామన్నారు. రాజవొమ్మంగి గ్రోమోర్ లో 10 టన్నులు, రాజవొమ్మంగి సాయి ప్రసన్నలో 10 టన్నులు యూరియా ఉందని ఏ. ఓ అన్నారు. మరలా ఇంకా యూరియా వస్తాదని రైతులు ఆందోళన చెందవద్దని తెలిపారు.

## విధేయతకు తగిన గుర్తింపు..!

**- వైసీపీ రాష్ట్ర కార్యదర్శిగా అరకు మాజీ ఎంపీ మాధవి**

**కొయ్యూరు,సెప్టెంబర్8, ప్రభాతవార్త**



అరకు మాజీ పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవిని శృంగవరపుకోట, ఎలమంచిలి నియోజకవర్గాలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా (పార్లమెంట్) పార్టీ అధినేత,మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి నియమించినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి.ఈ సందర్భంగా మాజీ ఎంపీ గొడ్డేటి మాధవి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తించి,పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆమె అన్నారు.

## రేపు నిరసన ర్యాలీకి రైతులందరూ స్వచ్ఛందంగా కదిలి రావాలి

**కొయ్యూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు పిలుపుమేరకు ఈనెల 9న పాడేరులో నిర్వహించే నిరసన ర్యాలీకి రైతులందరూ స్వచ్ఛందంగా కదిలి రావాలని పిలుపునిచ్చారు. పాడేరు మండల కేంద్రంలో రైతు సమస్యలపై ర్యాలీ చేపట్టనున్నామని ఈ ర్యాలీకి రైతులందరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని వైసిపి మండల అధ్యక్షులు బిడిజన అప్పారావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కు రైతు సమస్యలపై వినతిపత్రం అందించడం జరుగుతుందని ఆయన వివరించారు.

## పాఠశాలలో సమస్యలకు పరిష్కారానికి కృషి: చైర్మన్ సియ్యారి దొన్ను దొర

**ముంచంగిపుట్టు సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**





అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం లబ్బూరు ఏకలవ్య పాఠశాలలో ప్రతి సమస్యను పరిష్కరిస్తామని టిడిపి అరకు ఇన్చార్జి, ఏపిఎస్ ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర పేర్కొన్నారు. ఆయన తన కూటం బృందంతో కలిసి ఆదివారం లబ్బూరు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూలును పరిశీలించారు. ప్రతి తరగతి గదికి వెళ్లి విద్యా ర్థులతో మాట్లాడుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రిన్సిపాల్ సమక్షంలో అధ్యాపక బృందంతో సమావేశమయ్యారు. అక్కడ పిల్లలు, అధ్యాపక సిబ్బందికి ఎదురవుతున్న సమస్యలను గురించి చర్చించారు. అక్కడినుంచి కాంట్రాక్టర్ కి ఫోన్ చేసి రేపటిలోగా మోటారు రిపేర్ చేసి తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఆదేశించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ లబ్బూరు ఏకలవ్య పాఠశాలలో చిన్నచిన్న సమస్యలు ఉన్నాయని వాటి గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేద న్నారు. పాఠశాల పైన మరో అంతస్తు నిర్మాణం జరుగుతుందని ఈ నేపథ్యంలో పిల్లల తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించామని చెప్పారు. వాటిని త్వరగా నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇక ప్రహరీ నిర్మాణం కూడా సాధ్యమైనంత మేరకు పూర్తయ్యాలా అధికారులతో మాట్లాడతానన్నారు. వర్షాకాలం సమయం కాబట్టి విద్యార్థులు ఈ పనులు పూర్తయ్యే వరకు ఏ జాగ్రత్తలు తీసుకోవాలో వివరించామన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షురాలు సన్యా సమ్మ, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బలరాం, ప్రధాన కార్యదర్శి కొంతరి జగత్ రామ్, ఉప కార్య దర్శి బి. రామారావు, సెక్రటరీ ఉద్దోబ్, కోశాధికారి జగదీష్, తెలుగు యువత అధ్యక్షులు చిన్ని బాబు, గ్రామ కమిటీ అధ్యక్షులు కొత్త కామరాజు, గంగాధర్, కామేష్, రామ్మూర్తి, గ్రామ కమిటీ కార్యదర్శి నాయకం పరుశురాం, యూనిట్ ఇన్చార్జి సూర్యనారాయణ, సుబ్రహ్మణ్యం, రామదాసు పాల్గొన్నారు.

## అక్కడ బైకులను మోయాల్సిందే..?

**- వర్షాలకు పొంగిపొరుతున్న గొట్లుపాడు కాలువ**

**కొయ్యూరు సెప్టెంబరు 7, ప్రభాతవార్త**



సాధారణంగా అన్ని వేళల్లో మనల్ని బైకులు మోస్తుంటే, వర్షాకాల సమయంలో మాత్రం ఆ కాలువ వద్ద బైకులను మనం మోయాల్సిందే. ఇది గత కొన్నేళ్లుగా వర్షాకాలంలో జరిగే తంతే. మండలంలోని యూచీడిపాలెం పంచాయతీగుడ్లుపాడు వద్ద కాలువపై వంతెన నిర్మించక పోవడంతో వర్షసమయంలో కాలువ ఉధృతి పెరిగి, రాకపోకలు స్తంభించిపోతాయి. బైకులు పై ప్రయాణించేవారు ముఖ్యంగా వైద్య సిబ్బంది, ఇతర ఉద్యోగులు ఈ కాలువ దాటేటప్పుడు బైకులను మోసి అవతలొడ్డికి చేర్చాల్సిందే. ఎన్ని ప్రభుత్వాలు మారినా గొట్లుపాడు కాలువపై వంతెన నిర్మాణం మాత్రం ప్రాంత వాసులకు కలగానే మిగిలింది.

## పెదవలసలో 40 కేజీల గంజాయి సాధీనం

**- ఇద్దరు అరెస్ట్, ద్విచక్ర వాహనం సీజ్**

**జీకే వీధి సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**



జీకే వీధి మండలం పెదవలస గ్రామం లో వాహనాలు తనిఖీ చేస్తుండగా. నాతవరం గ్రామానికి చెందిన మేకల అప్పారావు (42),మల్లవరపు అఖిల్ (21) ద్విచక్ర వాహనం ద్వారా 40 కేజీల గంజాయి రవాణా చేస్తుండగా పోలీసులకు పట్టుబడ్డారు. గంజాయి కొనుగోలు మరియు సాగు చేయటం చట్టారీత్యా నేరమని, ఎవరైనా ఇలాంటి నేరాలు చేసి దొరికిపోతే కఠినమైన చర్యలు తప్పవని పోలీసు వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జి కే వీధి ఎస్ ఐ సురేష్, జీకే విధి 1 వీఆర్వో, మరియు జీకే వీధి పోలీసులు పాల్గొన్నారు.

## పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మ వారి ఆలయం మూసివేత

**పాడేరు,సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**



చంద్రగ్రహణం సందర్భంగా ఉత్తరాంధ్ర జిల్లాల అరాధ్యదేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మ వారి ఆలయాన్ని ఆదివారం మధ్యాహ్నం నుంచి మూసివేశారు.దీంతో అమ్మవారి ఆలయం ముఖద్వారం,గర్భగుడి తలుపులను తాళాలు వేసి మూసివేశారు. చంద్రగ్రహణం వీడిన అనంతరం సోమవారం ఉదయం ఆలయం శుద్ధి చేసిన అనంతరం అమ్మవారిపేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు శ్రీ మోద కొండమ్మ అమ్మవారు దర్శనం యదావిధిగా ఉంటుందని కావునా భక్తులు గమనించాలని ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు కోరారు. పాడేరు శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి ఆలయం మూసివేత: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాడేరు శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి సమేత శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయాన్ని చంద్రగ్రహణం కారణంగా ఆదివారం మధ్యహ్నం మూసివేశారు. సోమవారం ఉదయం ఆలయం సుద్ధి చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భక్తులను దర్శనం కల్పించనున్నట్లు ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం పేర్కొన్నారు. జరుగు దుర్గా నవరాత్రుల దసరా మహోత్సవాలకు ఉత్సవ కమిటీని ఎన్నుకోవడం జరిగినది.

## రెండు నోషనల్ ఇంక్రిమెంట్స్ తక్షణమే విడుదల చేయాలి

**పాడేరు,సెప్టెంబర్7, ప్రభాతవార్త**



సచివాలయ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సచివాలయ ఉద్యోగులందరు విధులను శనివారం బహిష్కరించారు. ఈ సందర్భంగా జేఏసీ రాష్ట్ర సభ్యులు పూజారి సింహాచలం మాట్లాడుతూ రెండు సంవత్సరాల ప్రొబేషన్ కాలంలో రావాల్సిన రెండు నోషనల్ ఇంక్రిమెంట్స్ తక్షణమే విడుదల చేయాలని,వెల్ఫేర్ అసిస్టెంట్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లకు ప్రమోషన్ ఛానల్ ఏర్పాటు చేసి తక్షణమే ప్రమోషన్ కల్పించాలని, ఇంటింటికి తిరిగి వాలంటీర్స్ లా సర్వే లు చేయమనడం, ప్రభుత్వ ఉద్యోగుల ఆత్మ గౌరవం దెబ్బ తినేలా వ్యవహరించడం మానుకోవాలని,సచివాలయం వ్యవస్థ రద్దు చేసి మాతృ శాఖలో విలీనం చేయాలని,సచివాలయం ఉద్యోగులు అందరికి సీనియర్ అసిస్టెంట్ పే స్కేల్ తో ప్రమోషన్ ఇవ్వా లజేఏసీ రాష్ట్ర సభ్యులు పూజారి సింహాచలం డిమాండ్ చేశారు. తక్షణమే పైన పంచ డిమాండ్స్ ప్రభుత్వం పరిష్కారం చేయాలి. లేదంటే భవిష్యత్ లో మరింత ఉదృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## గిరిజన కాఫీ రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

**అరకులోయ,సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**



బెర్రి బోరార్ పురుగు కారణంగా కాఫీ పంటను నష్టపోయిన గిరిజన కాఫీ రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, కిలో కాఫీ పండ్లకు 200 రూపాయలు చొప్పున చెల్లించాలని ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేసింది. ఆదివారం ఆదివాసి గిరిజన సంఘం కాఫీరైతు సంఘం అరకువేలి మండల కమిటి ఆధ్వర్యంలో మండలంలోని చినలబుడు పంచాయతీ తురాయిగుడ, పకనకుడి గ్రామాల్లో బెర్రి బోరార్ బాధిత కాఫీ రైతుల తోటలను ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర నేతృత్వంలో నాయకులు సందర్శించారు . ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో సురేంద్ర మాట్లాడుతూ బెర్రి బోరార్ పురుగు కారణంగా నష్టపోతున్న కాపితోటలను ప్రభుత్వం తక్షణమే కాపాడాలని, కాఫీ రైతులను ఆదుకోవాలని, కిలో కాఫీ పండ్లకు 200 రూపాయలు చెప్పున చెల్లించాలని, ఎకరా కాఫీ తోటకు 50 వేల రూపాయలు చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు. పురుగు నివారణ చర్యలను ముమ్మరం చేయాలన్నారు. గిరిజన కాఫీ రైతులు భారీగా నష్టపోతున్నా ప్రభుత్వం మాత్రం కంటి తడుపుగా కేవలం ఎకరాకు కేవలం 5 వేల రూపాయలు, కిలో కాపీ పళ్ళను 50 రూపాయల నష్టపరిహారం అందించడాన్ని ఆదివాసీ గిరిజన సంఘం కాపీ రైతుల సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని చెప్పారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం గిరిజన కాఫీ రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాఫీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.చిన్నబాబు, ఆదివాసీ గిరిజన సంఘం అరకువేలి మండల కార్యదర్శి జి.బుజ్జిబాబు, గిరిజన సంఘం జిల్లా నేత కె.రామారావు , చినలబుడు పంచాయతీ నాయకుడు కె. ముకుందు తదితరులు పాల్గొన్నారు.

## గోమంగి మండల సాధనే లక్ష్యంగా విశేష స్పందన

**పాడేరు,సెప్టెంబర్7, ప్రభాతవార్త**




గోమంగి కేంద్రంగా నూతన మండలం ఏర్పాటు చేయాలని కోరుతూ సాధన సమితి ఆధ్వర్యంలో పంచాయతీలో పర్యటనలో భాగంగా ఆదివారం గుల్లేలు పంచాయతీ గుల్లేలు గ్రామంలో గోమంగి మండల సాధ సమితి సమావేశం ఏర్పాటు చేయడమైనది ఈ సమావేశానికి గోమంగి మండల సాధన సమితి నాయకులు గుల్లేలు సర్పంచ్ జి. జమ్మనాయుడు అధ్యక్షత వహించి నడిపించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గోమంగి మండల సాధన సమితి గౌరవ అధ్యక్షులు కూడ బొంజు బాబు ప్రధాన కార్యదర్శి కొమ్మ పృథ్వీరాజు మాట్లాడుతూ గోమంగి కేంద్రంగా మండలం ఏర్పాటు చేయడం వల్ల చుట్టుపక్కల 17 గ్రామ పంచాయతీల ప్రజలందరి నిత్యవసరాలు తీర్చుకోవడాని కి అణువుగా ఉండటమే కాకుండా మారుమూల గ్రామాల పంచాయతీలో అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని అందుకే దశాబ్దాల నుండి ప్రజల కష్టాలు తొలగించుటకు 1998 నుండి గోమంగి మండల సాధన సమితి ఏర్పాటు చేసి పోరాడుతుందని ఈ పోరాటాల్లో గ్రామపంచాయతీ ప్రజలందరూ భాగస్వాములు కావాలని అన్నారు. కార్యక్రమంలో గోమంగి మండల సాధన సమితి, గౌరవ అధ్యక్షులు కూడా బొంజుబాబు,ప్రధాన కార్యదర్శి కొమ్మ పపృథ్వీరాజు, గుల్లేలు సర్పంచ్ జి జమ్మనాయుడు, కూడా రాధాకృష్ణ, మాజీ సర్పంచ్ దేవినాయుడు, కే నవీన, వీ రమణమూర్తి, పురుషకరి భాస్కరరావు ఎంపిటిసి, ఎల్ రాజులు, జి సుబ్బారావు, కొమ్మ బాలరాజు,బి సత్యబాబు, గోమంగి సర్పంచ్ సత్తిబాబు ఉప సర్పంచ్ కే. మత్యకొండబాబు, గంపరాయి ధనుంజయ్, సాధన సమితి పూర్వ అధ్యక్షులు సింహాచలం గోమంగి మండల సాధన సమితి అధికార ప్రతినిధి కొమ్మ అనంత పద్మనాభం సాధన సమితి కార్యవర్గ సభ్యులు కొమ్మ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులోనే యూరియా ఆందోళన వద్దు..ఏ ఓ చక్రధర్

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 7, ప్రభాతవార్త**



రైతులకు కావలిసిన యూరియా అందుబాటులోనే ఉందనీ ఆందోళన చెందవద్దని మండల వ్యవసాయ అధికారి చక్రధర్ అన్నారు. జడ్డంగి గ్రామంలో ఆదివారం సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అధ్యక్ష తన రైతులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ. ఓ చక్రధర్ మాట్లాడుతూ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి ఇండెంట్లు సిద్ధం చేస్తున్నామని తెలియజేసారు. మండలంలో ఇప్పటికే 50 మెట్రిక్ టన్నుల యూరియా రాగా రైతులు కొనుగోలు చేసి తీసుకొని వెళ్ళారన్నారు. ప్రస్తుతం మండలంలో 30 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నదన్నారు. సిఫారసు మేర మాత్రమే ఎరువులు వేసుకోవాలన్నారు, ఎరువులు ఎక్కువగా వెయ్యడం వల్ల నేల సారవంతం కోల్పోవడంతో పాటు నాణ్యత లేని ఉత్పత్తులు దిగుబడికి వస్థాయన్నారు. ఆఆహార ఉత్పత్తులు తినడం వల్ల ఆరోగ్యం పాడవుతుందని అన్నారు, ప్రధాన పంట అయిన ఎకరం వరికి పంట మొత్తానికి గాను 75 కిలోల యూరియా సరిపోతుందన్నారు. నాట్లు వేసుకోనే సమయంలో 25 కిలో లు, 3035 రోజులా తరువత 25 కిలోలు, 60రోజులకి 25కిలోల చొప్పున వేసుకోవాలని తెలియచేసారు. జడ్డంగిలో నిర్వహించిన గ్రామసభలో సర్పంచ్ మురళీకృష్ణ మాట్లాడుతూ రైతులందరూ తప్పకుండా పంట నమోదు చేసుకోవాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొంగర మురళీ కృష్ణ, తహసీల్దారు అల్లు సత్యనారాయణ, జడ్డంగి ఎస్. ఐ. చినబాబు, మాజీ సొసైటీ అధ్యక్షుడు సింగిరెడ్డి రామకృష్ణ, వీఏఏ శ్రీను, రైతులు పాల్గొన్నారు.

## పాత్రికేయుడుని పరామర్శించిన టీడీపీ ప్రధాన కార్యదర్శి

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 7, ప్రభాతవార్త**



గత నాలుగు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయలపాలై కోలుకొని జడ్డంగి గ్రామంలోని ఇంటి వద్దే ఉండి విశ్రాంతి తీసుకొంటున్న పాత్రికేయుడు ముదుసు విజయ్ కుమార్ ను ఆదివారం రాజవొమ్మంగి తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్ పాత్రికేయుడి ఇంటి కెళ్లి పరామర్శించారు. ఆరోగ్యపరిస్థితిని తెలుసుకొన్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట మండల టీడీపీ తెలుగు యువత అధ్యక్షుడు బారంగి అనుదీప్, బూత్ ఇన్ చార్జి చవల కుమార్ బాబు ఉన్నారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 9/7/2025 11:44 PM Page 1



## అద్భుత కళారూపం.!



**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని చిన్నదొడ్డి గల్లు గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు దార్ల రవి సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా చందమామను పాము మింగినట్లు చెక్కతో ఆ రూపాలను తయారు చేశాడు. ఇది తయారు చేయడానికి గంటన్నర సమయం పట్టిందని రవి తెలిపారు.

## చోడవరం సబ్ జైలు నుండి పారిపోయిన రిమాండ్ ఖైదీల అరెస్టు

### - జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



**అనకాపల్లి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**

చోడవరం సబ్ జైలు నుంచి పరారైన ఇద్దరు ఖైదీలను పట్టుకుని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 5వ తేదీ సాయంత్రం 4.00 గంటల సమయంలో, చోడవరం సబ్ జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్న నక్క రవి కుమార్, బేజవాడ రాము, హెడ్ వార్డర్ వాస వీర్రాజును ఇనుప సుత్తితో దాడి చేసి, గేటు తాళపు చెవులు లాక్కొని జైలు నుండి పారిపోయారని అన్నారు. ఈ క్రమంలో ఏఎస్ఐ కృష్ణమూర్తికు చెందిన మొబైల్ ఫోన్‌ను కూడా దొంగిలించారని అన్నారు. డ్యూటీలో సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా వీరు సబ్ జైలు నుండి తప్పించుకున్నారని అన్నారు. ఈ ఘటన అనంతరం, అనకాపల్లి జిల్లా పోలీసులు వెంటనే లుకౌట్ నోటీసులు జారీ చేసి వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియాలో రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేసామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా తీవ్ర వాహన తనిఖీలు నిర్వహించారు. అనకాపల్లి జిల్లా పోలీసులు జారీ చేసిన లుకౌట్ నోటీసుల ఆధారంగా శనివారం సాయంత్రం 6 గంటల సమయంలో, విశాఖపట్నం సిటీ టాస్క్ ఫోర్స్ పోలీసులు గొల్లలపాలెం జంక్షన్, ఎస్.బి.ఐ. ప్రాంతం వద్ద ఇద్దరు పారిపోయిన నిందితులను పట్టుకొని, చోడవరం పోలీసులకు సమాచారం అందించారని, ఆ సమాచారంపై చోడవరం ఇన్స్పెక్టర్ పి.అప్పలరాజు, తన సిబ్బందితో కలిసి సిటీ టాస్క్ ఫోర్స్ కార్యాలయం నుండి నిందితులను అదుపులోకి తీసుకుని చోడవరం పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చారని తెలిపారు. మధ్యవర్తుల సమక్షంలో జరిగిన విచారణలో నిందితులు ఇద్దరూ నేరాన్ని అంగీకరించి, హెడ్ వార్డర్‌పై దాడి చేసిన విషయం, పారిపోవడానికి చేసిన ప్రణాళిక, మొబైల్ దొంగతనం విషయాలను ఒప్పుకున్నారని అన్నారు. విచారణలో తెలిసినది ఏమనగా, ఏ.1, ఏ.2 లు శారదా బారక్‌లో ఉన్న సమయంలో సహ ఖైదీ ఏ.3 ఏక స్వామితో సన్నిహితంగా మెలిగారని, ఏ.1, ఏ.2లకు బెయిల్ మంజూరైనప్పటికీ, జామీను దొరకకపోవడం వల్ల జైలులోనే ఉన్నారని అన్నారు. హెడ్ వార్డర్ వీర్రాజు రికార్డులు రాయడంలో వంటగది పనుల్లో ఏ.1ను ఉపయోగించుకొని, తరచూ గేటు తాళం వేసుకోకుండా నిర్లక్ష్యం వహించేవాడని అన్నారు. ఏక స్వామి, గతంలో హత్యాయత్నం మరియు శారీరక దాడుల కేసుల్లో నిందితుడు, అహంకార స్వభావం కలిగి, ఎప్పుడూ ఏ1, ఏ.2 లను ప్రేరేపిస్తూ ఉండేవాడని, "మీకు ఎప్పటికీ జామీను దొరకదు, పది సంవత్సరాల శిక్ష తప్పదు" అంటూ తప్పించుకోవాలని సలహా ఇచ్చేవాడని అన్నారు. జైలు సిబ్బంది వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్నవారని, వారిలో కేవలం ఒకరైన కానిస్టేబుల్ నానాజీ మాత్రమే అప్రమత్తంగా ఉంటాడని చెప్పి నానాజీ డ్యూటీలో లేని సమయంలో తప్పించుకోవాలని ప్రణాళిక సూచించాడని అన్నారు. ఈనెల 5న ఏ.1 మరియు ఏ.2 వంటగదిలో ఇనుప సుత్తి దాచుకొని, హెడ్ వార్డర్ వీర్రాజుపై దాడి చేసి, ఇతర సిబ్బందిని గార్డు గదిలో బంధించి, ఏఎస్ఐ కృష్ణమూర్తి మొబైల్ ఫోన్ దొంగిలించి, గేటు తాళాలు లాక్కొని తప్పించుకున్నారని అన్నారు. వీరు కొత్తూరు జంక్షన్, శివాలయం ఆర్చ్, పి.ఎస్.పేట మార్గంగా వెళ్లి, చోడవరం నుండి విశాఖపట్నం వెళ్లే బస్సులో ఎక్కి దొంగతనాలు చేసి మరింత దూరం పారిపోవాలని ప్రణాళిక వేసుకున్నారని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో అనకాపల్లి సబ్ డివిజన్ డిఎస్పీ ఎం.శ్రావణి, చోడవరం ఇన్స్పెక్టర్ పి.అప్పలరాజు, చోడవరం ఎస్సై బి.కార్తీక్ , జిల్లా సబ్ జైల్ ఇన్చార్జి ఆఫీసర్ డి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## మండల టిడిపి అధ్యక్షునిగా "గొంతిన"



**కసింకోట, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**

కసింకోట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా మండలంలోని పల్లపు సోమవారం గ్రామానికి చెందిన గొంతిని శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. అనకాపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పీలా గోవింద సత్యనారాయణ పార్టీ కార్యాలయంలో ఆదివారం పార్టీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కసింకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పదవికి గొంతిని శ్రీనివాసరావు ఒక్కడే పోటీలో నిలవడంతో ఎన్నిక ఏకగ్రీవంగా అయింది. మండలంలోని కార్యకర్తలు గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు గొంతిన శ్రీనివాసరావు వైపే మొగ్గు చూపడంతో శ్రీనివాసరావు పేరును అధిష్టానానికి పంపించారు. ఈ సందర్భంగా గొంతిన శ్రీనివాసరావు మాట్లాడుతూ నమ్మకంతో తనకు పదవి ఇచ్చారని, పార్టీ కోసం కష్టపడి పని చేస్తానని చెప్పారు. శ్రీనివాసరావును మండల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలిపారు. గొంతిన శ్రీనివాసరావు రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధిగా సేవలందిస్తున్నారు.రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు, అనకాపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సత్యనారాయణకు, జిల్లా పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబుకు గొంతిన శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు.

## పోలీసులకు చిక్కిన భారీ వాహనాలు.. అధికంగా అపరాధ రుసుము.!



**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని వేంపాడు కాగిత టోల్ ప్లాజా ను తప్పించుకునే ప్రయత్నంలో గుట్టు చప్పుడు కాకుండా తిరుగుతున్న అధిక లోడుతో ఉన్న భారీ వాహనాలు నక్కపల్లి పోలీసులకు ఆదివారం చిక్కాయి. జాతీయ రహదారి నుంచి వేంపాడు మీదుగా ఉపమాక గ్రామం నుంచి మళ్లీ జాతీయ రహదారి కి చేరుకునేందుకు వస్తున్న అధిక లోడుతో ఉన్న భారీ లారీలను సీఐ కుమార స్వామి ఆధ్వర్యంలో గుర్తించారు. ఆ వాహనాలు ఉపమాక గ్రామం వద్ద పోలీసులకు చిక్కాయి. ఈ సందర్భంగా సిఐ కుమారస్వామి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అధిక లోడుతో వస్తున్న మూడు పెద్ద లారీలను పట్టుకోవడం జరిగిందని, పట్టుకున్న వాహనాలపై కేసు నమోదు చేసి నర్సీపట్నం మోటార్ ఇన్స్పెక్టర్ కు పంపించడం జరిగిందని చెప్పారు. అధిక లోడు గుర్తించిన రవాణా అధికారులు మూడు వాహనాలకు లక్ష 82,000 అపరాధ రుసుము విధించారని తెలిపారు. గుట్టు చప్పుడు కాకుండా అధిక లోడుతో టోల్ ప్లాజా ను తప్పించుకొని వాహనాలు తిప్పాలని ప్రయత్నించిన,ఆ గ్రామాల రహదారులు పాడు చేయాలని చూసిన క్షమించేది లేదని సీఐ హెచ్చరించారు.

## ఎరువులు కొరతపై ఉదంతాలను నమ్మవద్దు.. మండల అధికారులు



**గొలుగొండ ఆగస్టు 7 ప్రభాతవార్త**

మండలంలో రైతులకు అందుబాటులో అన్ని రైతు సేవ కేంద్రాల్లో ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఉదంతాలు నమ్మవద్దంటూ మండల అధికారులు రైతులతో ఏర్పాటు చేసిన సమావేశాల్లో స్పష్టం చేశారు. ఇన్చార్జి ఎంపీడీవో డి బాబురావు, తహసిల్దార్ పి శ్రీనివాసరావు, ఎస్ఐలు రామారావు, తారకేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారిని సుధారాణి ప్రత్యేక బృందాలుగా ఏర్పడి రైతులతో అన్ని గ్రామ సచివాలయాల్లో సమావేశాలు నిర్వహించారు. ఎరువులు కొరత ఉన్నాయంటూ ఆ సాంఘిక శక్తులు అసత్య ప్రచారాలు పూనుకున్నాయని వీటిని రైతులు నమ్మవద్దని అన్నారు.

## ఎరువులు కొరత ఉండదు అపోహలు నమ్మవద్దు: ఎంపీడీవో, తాసిల్దార్.!



**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలంలో రైతులకు అందుబాటులో అన్ని సచివాలయాల పరిధిలో ఉన్న రైతు సేవ కేంద్రాల్లో ఎరువులు రైతులకు అవసరమైన మేరకు అందుబాటులో ఉన్నాయని, లేవని చేస్తున్న ప్రచారాన్ని ఏ ఒక్క రైతు నమ్మవద్దంటూ ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు, తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి లు సంయుక్తంగా ఆదివారం ఆయా గ్రామాల్లో రైతులు సమక్షంలో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమాల ద్వారా తెలియజేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆధ్వర్యంలో ఆదివారం ఎంపీడీవో, తహసిల్దార్, వ్యవసాయ సిబ్బంది, స్థానిక వ్యవసాయ నిర్వహణ సభ్యులు, పోలీసులు కలసి మండల వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామాల్లో రైతులతో సమావేశం అయ్యారు. ఆయా గ్రామాల్లో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి రైతులతో ఎరువులు కొరత పై చర్చించారు. మండలంలోని దొంకాడ కొత్తూరు, దేవవరం తదితర గ్రామాల్లో మార్కెట్ కమిటీ ఛైర్మన్ దేవర సత్యనారాయణ తో పాటు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎరువులు కొరత పై మాట్లాడారు. ఎరువులు కొరత ఉందని కొంతమంది చేస్తున్న ప్రచారం నమోవొద్దని, అన్ని రైతు సేవా కేంద్రాల వద్ద రైతుకి అవసరమైన మేరకు అందుబాటులో ఉంచామని, ప్రభుత్వా నిబంధనల మేరకు ప్రతి రైతు ఎరువులు పొందవచ్చని ఎంపీడీవో సీతారామరాజు, తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి రైతులకు వివరించారు.

# జిల్లాలో 1500 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు

### - అర్హులైన రైతులందరికి యూరియా అందేలా చర్యలుఅధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు - జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**

జిల్లాలో ప్రస్తుతం 1500 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటు లో ఉన్నాయని అందులో రైతు సేవా కేంద్రాల వద్ద 1050 మెట్రిక్ టన్నులు ఉండగా, ప్రైవేట్ దుకాణాలలో 450 మెట్రిక్ టన్నులు నిల్వ ఉన్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పేర్కొన్నారు. రెండు రోజుల్లో రైతు సేవ కేంద్రాలు, ప్రైవేట్ దుకాణాల ద్వారా పంపిణి చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం కశింకోట మండలం వెదురు పర్తి గ్రామం రైతు సేవ కేంద్రంలో రైతులకు ఎరువుల పంపిణీ జరుగుతున్న తీరును కలెక్టర్ విజయ క్రిష్ణన్ పరిశీలించారు. అనంతరం రైతు సేవా కేంద్రంలో రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే చెప్పాలని రైతులను కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ యంత్రాంగం యూరియా లభ్యత కొరకు ప్రతి గ్రామంలో తహసీల్దార్, ఎంపీడీఓ వ్యవసాయ అధికారులతో మూడు బృందలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని యూరియా సరఫరా నిరంతరంగా కొనసాగుతోందని, ఎవరూ ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని. సరఫరాలో ఎలాంటి లోపాలు చోటు చేసుకోకూడదని అధికారులను కలెక్టర్ సూచించారు. రైతులు తప్పని సరిగా తమ వేలిముద్రలు నమోదు చేసుకుని ఆధార్ అధీకృత విధానం ద్వారా యూరియా కొనుగోలు చేయాలని కలెక్టర్ సూచించారు. అధికంగా ఎరువులను వినియోగిస్తే దోమపోటు పొడతెగులు వంటి చీడ పీడల ఉద్రుతి పెరిగే అవకాశం ఉన్నదని, కావున నిర్దేశించిన మోతాదులోనే యూరియాను వినియోగించుకోవాలని అన్నారు. రైతులకు ఎలాంటి అంతరాయం లేకుండా రైతు సేవా కేంద్రాల ద్వారా యూరియా అందుబాటులో తెస్తున్నామని, రానున్న రోజుల్లో సమృద్ధిగా మరింత యూరియా ఎరువుల సరఫరా జరుగుతున్నదని తెలిపారు. కనుక రైతులు ముందస్తుగా కొనుగోలు చేయవద్దని మనవి చేశారు. అధిక ధరలకు యూరియా అమ్మితే సమీపంలో ఉన్న మండల వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేయాలని, అధిక ధరలకు విక్రయించిన వారిపై ఎరువుల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమం లో అనకాపల్లి ఆర్డీఓ షేక్ అయిషా, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు,రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత



**చోడవరం, సెప్టెంబరు 6, ప్రభాతవార్త**

చోడవరం మండలం కన్నంపాలెం గ్రామంలో కోన చెల్లయమ్మ కు ముఖ్యమంత్రి సహాయక నిధి చెక్కును స్థానిక ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు ఆదివారం అందజేశారు. ఈ మొత్తాన్ని సద్వినియోగపరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ గంగాధర్, కన్నంపాలెం సర్పంచ్ బర్ల తాతలు, సకురు కోటి, ఎంపీటీసీ చిన్న, పెద్ద అచ్చి బాబు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూరియా తక్కువ దరకే అందిస్తాం ఎమ్మెల్యే రాజు



**చోడవరం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**

రైతులకు కావలసిన యూరియా అందుబాటులోకి వస్తుందని ఎవరో ఆందోళన చెందవద్దని స్థానిక ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు చెప్పారు ఆదివారం బుచ్చయ్యపేట మండలం ఐతంపూడి గ్రామంలో యూరియాను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బయట మార్కెట్ కన్నా తక్కువ ధరకే కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమ దృష్టిలో పెట్టుకొని సరఫరా చేస్తుంది అన్నారు. అయితే ఇంకా మండలానికి ఎంత అవసరమో అధికారులు తెలియజేస్తే అందుకు తగ్గట్టుగా రెండు మూడు రోజుల్లో తెప్పిస్తామన్నారు. ఈ విషయంలో జరుగుతున్న తప్పుడు ప్రచారాలు నమోవొద్దని విజ్ఞప్తి చేశారు. కావలసిన యూరియాను సహకార సంఘాల్లోనూ రైతు భరోసా కేంద్రాల లోనూ ఏర్పాటు చేస్తామన్నారు. రైతులు అవసరం మేరకే యూరియా తీసుకోవాలని అవసరానికి ఎక్కువగా తీసుకొని మరో రైతుకి లేకుండా చేయవద్దని విజ్ఞప్తి చేశారు. అలాగే బ్లాక్ మార్కెటింగ్ చేసే వారిపై అధికారులు దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, మాజీ ఎంపీపీ పెదబాబు, సకురు కోటేశ్వరరావు, మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నక్కపల్లిలో ముగిసిన వినాయక నవరాత్రి ఉత్సవాలు



**నక్కపల్లి, ప్రభాతవార్త**

స్థానిక కృష్ణాక్లబ్ ఆవరణలో సిద్ధివినాయక ఉత్సవకమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాలు శనివారం రాత్రి ఘనంగా ముగిశాయి. ముందుగా తెలుగు ఉపాధ్యాయుడు ఎన్ వి ఎస్.ఆచార్యులు చేతులమీదుగా లక్కీ డిప్ లాటరీ నిర్వహించి విజేతలకు,వాషింగ్ మిషన్, ప్రెషర్ కుక్కర్, గ్రైండర్ వంటి వివిధ విలువైన బహుమతులను అందించారు. అనంతరం సామాజిక సేవాకార్యకర్త నవర నూకరాజు శర్మ భక్తులకు స్వామివారి లడ్డూప్రసాదాన్ని వేలంపాట వేశారు. గ్రామంలో పెద్దఎత్తున మహిళలు, విద్యార్థులూ తరలివచ్చి భక్తి భావంతో ఆధ్యాత్మిక శోభను తీసుకునిరావడం విశేషంగా చెప్పుకున్నారు.

బీసీ కాలనీ అభివృద్ధి కోసం నాగార్జున రావు., ఇందుకూరు సురేష్. జగదీష్, వాసు, యుగేందర్, అప్పారావు, శ్రీను, బీసీ కాలనీ యువత అందరు సహకారంతో అభివృద్ధి చెందుతున్నారు. ఎవడు పడితే వాడు కాదు. నీ స్థాయి తెలుసుకో గుర్తుపెట్టుకో

## సిఐటియు జిల్లా కార్యదర్శిగా "మన బాల రాజేష్"



**నక్కపల్లి, ప్రభాతవార్త**

అనకాపల్లి జిల్లా చోడవరం లో సెప్టెంబర్ శనివారం, ఆదివారం జరిగిన సిఐటియు అనకాపల్లి పదమూడవ మహాసభలో నక్కపల్లి కి చెందిన ఎం.రాజేష్ ను సిఐటియు అనకాపల్లి జిల్లా కార్యదర్శి గా ఎన్నికున్నారు. నక్కపల్లికి చెందిన ఎం.రాజేష్ ను సిఐటియు జిల్లా కార్యదర్శి గా ఎన్నికున్నందుకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.సత్యనారాయణ, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం.దుర్గారాణి, బి.సుబ్బలక్ష్మి, ఆటో యూనియన్ అధ్యక్షుడు పిక్కిశ్రీనువాసరావు,ఎం.త్రినాధరావు ,పలువురు కార్మికులు అభినందనలు తెలిపారు.

## ఏపీటిఎఫ్ మండల శాఖ అధ్యక్షునిగా సూర్యనారాయణ, కార్యదర్శి పిఎం అప్పారావు ఎన్నిక



**కసింకోట, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**

కసింకోట మండలం ఏపీపీఎఫ్ కార్యవర్గం ఎన్నిక ఆదివారం ఎన్నికయింది. గౌరవ అధ్యక్షునిగా ఎన్ రమణ, అధ్యక్షులుగా సూర్య నారాయణ, ప్రధాన కార్యదర్శిగా పళ్ళ ముసీల అప్పారావు, ఉపాధ్యక్షులుగా జి దేవుడు బాబు, టీ తాయారమ్మ, జి సునీత, వై శ్రీను, జిల్లా కౌన్సిల్లా పి. గణపతి, టీఎస్ మల్లేశ్వరరావు, ఎం. రఘురాం, పి బలరాం, డి సత్యనారాయణ, కార్యదర్శులుగా ఎమ్మెస్ క్రిస్టోఫర్, పివిడి ప్రసాద్, కే వెగలేశ్వరరావు, డి శ్రీదేవి, యు ఉషా కిరణ్,ల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు కె విజయలక్ష్మీ ఎన్నికల పరిశీలకులుగా కొత్తగా ఎన్నికైన ఏపీటీఎఫ్ కమిటీని ఉపాధ్యాయులు అభినందించారు. బదిలీల ప్రక్రియలో బదిలీ అయిన 25 మంది ఉపాధ్యాయులను ఈ సందర్భంగా సన్మానించారు.కార్యక్రమంలో పూర్వపు రాష్ట్ర కార్యదర్శి బి వెంకటపతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. త్రినాథ్, జిల్లా అధ్యక్షులు కేవి ఎల్ ఎన్ ధర్మారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## ఉపమాక వెంకన్న ఆలయం మూసివేత.!



**నక్కపల్లి, ప్రభాతవార్త**

నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో రాహుగ్రస్త సంపూర్ణ చంద్ర గ్రహణం సందర్భంగా ఆదివారం నిత్యపూజాదికాలు నిర్వహించిన తరువాత తిరుమల తిరుపతి దేవస్థానముల వారి ఆగమ సలహాదారుల వారి సూచనల మేరకు మధ్యాహ్నం గం,, 150ని,లకు ఆలయం మూసివేయడం జరిగిందని దేవస్థానం ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు తెలిపారు. గ్రహణ మోక్ష కాలం అనంతరం సోమవారం తెల్లవారుజామున 5:30 గంటలకు దేవాలయం తెరిచి సంప్రోక్షణ కార్యక్రమం, అనంతరం వివిధ మూర్తులకు, ఉత్సవమూర్తులకు, తిరుమంజన సేవా కార్యక్రమములు నూతన వస్త్ర అలంకరణలు నిర్వహించడం జరుగుతుందని, అనంతరం భక్తులకు దర్శన సౌకర్యం ఉంటుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ అసిస్టెంట్ మునిగిరీష్ సెక్యూరిటీ సిబ్బంది రోహిణి, చంద్రరావు సిబ్బంది పాల్గొన్నారు.

## యూరియా కొరత లేదు...అపోహలు,రాజకీయ దురుద్దేశ్యం మాత్రమే..

### - ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



**ఎలమంచిలి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**

నియోజకవర్గంలో ఇప్పటివరకు ఎలాంటి యూరియా కొరత లేదని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ స్పష్టం చేశారు. ఆదివారం నియోజకవర్గంలో గల మునగపాక మండలం, అచ్యుతాపురం తిమ్మరాజుపేట, గణపతి గ్రామాల్లో రైతు సేవా కేంద్రాలను సందర్శించారు.అక్కడ యూరియా నిల్వలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యూరియా కొరత ఎక్కడా లేదని, వైసిపి నాయకులను గత 5 సంవత్సరాలలో కనీసం తాము పంటలు పండించడానికి కావల్సిన ఎరువుల, విత్తనాలు, యూరియా వంటి వాటిని అడగడానికి కూడా రైతులు అనేక ఇబ్బందులు పడేవారన్నారు.రాజకీయ దురుద్దేశ్యంతోనే యూరియా కొరత ఉందంటూ అటు రైతులను ఇటు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటికే 40 సంవత్సరాలు సుదీర్ఘ అనుభవం ఉన్న విజనరీ లీడర్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇలాంటి పరిస్థితులను ముందుగానే తెలుసుకుని రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో.కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## బాల గణపతి లడ్డు దక్కించుకున్న బండారు సత్య బంగారు శెట్టి



**ఎలమంచిలి సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**

పట్టణంలోని కోమటి పేట జమ్మి చెట్టు వద్ద ఏర్పాటుచేసిన వినాయక నవరాత్రులు సందర్భంగా శనివారం బాలగణపతి లడ్డూ వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో పట్టణానికి చెందిన ప్రముఖ ఆడిటర్ బండారు సత్య బంగారు శెట్టి అత్యధికంగా 55559 రూపాయలకు సొంతం చేసుకున్నారు. పట్టణంలో పలు ప్రాంతాలలో ఏర్పాటుచేసిన వినాయక నవరాత్రులలో అత్యధికంగా కోమటిపేటలో ఏర్పాటుచేసిన వినాయకుని వద్ద గల లడ్డుకు అత్యధిక ధర పలికినట్లు ఉత్సవ కమిటీ వారు తెలియజేశారు.

## యూరియాపై దుష్ప్రచారాలు నమ్మవద్దు.. రైతులకు అందుబాటులో యూరియా



**ఎలమంచిలి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రైతు శ్రేయస్సు కొరకు వరి పంట సాగు కు ఇస్తున్న యూరియా కొరత ఉందని సోషల్ మీడియాలో వస్తున్న దుష్ప్ర చారాలు జిల్లా అధికారు లకు ఆదివారం తాసిల్దార్ వరహాలు కొక్కిరాపల్లి గ్రామంలో రామాలయం వద్ద యూరియా పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో తహసిల్దార్ వరహాల రావు మాట్లాడుతూ రైతులు ఎవరు ఆందోళన చందన అవసరం లేదని రైతుల పంట సాగుకు అవసరమైన యూరియా ప్రభుత్వం అందిస్తుందని దీనిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారని, కలెక్టర్ ఆదేశాలతో ఈ నెల 10 11వ తేదీల్లో రైతు సేవా కేంద్రంలో రైతులకు యూరియా అందుబాటులో ఉంటుందని తాసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్లె శివన్నారాయణ (నానాజీ) కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, పట్టణ ఐటిడిపి ఇన్చార్జ్ పేయ్యల రామకృష్ణ, గ్రామ రెవెన్యూ అధికారి పి గంగ బాబు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక నిమజ్జనోత్సవాలు



**అనకాపల్లి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**

సాంప్రదాయపద్ధంగా వినాయక నిమజ్జోత్సవ కార్యక్రమాలు ప్రశాంతంగా జరిగాయి. శనివారం ఉదయం నుంచి భక్తులు తండోపతండాలుగా అర్ధరాత్రి 12 దాటినా సరే విగ్రహాలు నిమజ్జనోత్సవం కార్యక్రమానికి తరలిరావడం ఈ కార్యక్రమంలో మహిళలు పిల్లలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోలీస్ యంత్రాంగం పటిష్టమైన డ్రోన్ విధానం, సీసీ కెమెరాలు, బందోబస్తు జీవీఎంసీ శానిటేషన్, లైటింగ్ స్థానిక శాసనసభ్యులు దీనిపై పూర్తి పర్యవేక్షణ, జీవీఎంసీ ఏర్పాటు చేసిన క్రేన్ మీదుగా గణపతి విగ్రహాలను నది మధ్యలోకి తీసుకెళ్లి నిమజ్జనః చేయడం జరిగింది. ఈసారి నిమజ్జనోత్సవ కార్యక్రమంలో సుమారు 300 పైచిలుకు వినాయక విగ్రహాలు పాల్గొన్నట్లు కమిటీ ఛైర్మన్ ఆడారి కుమారస్వామి తెలిపారు. ఈ నిమజ్జనోత్సవ కార్యక్రమంలో వివిధ హిందూ సంస్థలు గణపతి ఉత్సవ కమిటీలు మండపాల కమిటీల పెద్దలు కమిటీ నేతలు తదితరులుపాల్గొన్నారు.

## ఎరువుల కొరత లేదు



**అనకాపల్లి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**

మండలంలో ఎరువుల కొరత లేదని ఎంపీడీవో మంజుల వాణి పేర్కొన్నారు. ఆదివారం తిమ్మరాజు పేట గ్రామంలో రైతులతో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అన్ని గ్రామాలకు ప్రభుత్వం నుంచి ఎరువులు సరఫరా జరిగిందని, సరిపోకుంటే వ్యవసాయ శాఖ అధికారుల దృష్టికి తీసుకు రావాలని కోరారు. రాష్ట్ర గవర కార్పోరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎరువుల కొరత అన్నది ఎక్కడా లేదని, అది కేవలం వైసీపీ సృష్టి మాత్రమే అని అన్నారు. అన్ని గ్రామాల్లో ఎరువులు కోరిన రైతులు అందరికీ సరఫరా చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షులు బీవీ రమణ, భాస్కర్, బీవీ కృష్ణారావు, జగన్, రాము రైతులు పాల్గొన్నారు.

## రైతులకు సమృద్ధిగా యూరియా సరఫరా: రాజబాబు



**పాయకరావుపేట,సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

ఈ ఖరీఫ్ సీజన్ లో కొరత అనేదే లేకుండా సమృద్ధిగా రైతులకు యూరియా సరఫరా చేయనున్నట్లు పిఎసిఎస్ అధ్యక్షులు దేవవరపు రాజబాబు విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఎసిఎస్) వద్ద ఆదివారం ఆయ నజనసేన పార్టీ సీనియర్ నాయకులు,జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ ఛైర్మన్ తోట నగేష్,మండల టిడిపి అధ్యక్షులు చింతలపు ప్రదీప్ సహా కూటమి నాయకులతో కలిపి రైతులకు యూరియా పంపిణీ చేశారు. మండల వరి.రైతుల అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని పిఎసిఎస్ ఛైర్మన్ రాజబాబు సొసైటీకి 267 (45 కిలోలు) బస్తాల యూరియా మంజూరుకు కృషి చేశారు.యూరియా బస్తా ధర 266.50 కాగా ఒక్కో రైతుకు రెండు బస్తాలు చొప్పున యూరియాను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు,జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ ఛైర్మన్ తోట నగేష్, రాష్ట్ర నాటక కమిటీ సభ్యులు,టిడిపి సీనియర్ నాయకులు విలియం కేరి మండల టిడిపి అధ్యక్షులు చింతలపు ప్రదీప్, యాళ్ళ వరహాలు బాబు, గొల్లపల్లి నాగు, ఎదిరెడ్డి చిట్టిబాబు పాల్గొన్నారు.



## వాలేటికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

బొబ్బిలి సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

వాలేటికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందజేయడం చాలా ఆనందించే విషయం అని బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌విఎస్ కేకే రంగారావు అన్నారు. ఆదివారం స్థానిక దర్బార్ మహల్‌లో నియోజకవర్గం ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందుకున్న గురువులకు నా వంతు సత్కారం చేయడము ఎంతో బాధ్యతని ఎమ్మెల్యే అన్నారు. నిరంతరము ఉపాధ్యాయుల వృత్తిలో ఉంటూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో తమ శక్తికి మించి కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు ఈ చిరు సత్కారం ఏమాత్రం కాదని ఆయన అన్నారు. జిల్లా ఉపాధ్యాయ టి పి. ఆరటియు సంఘ నాయకులుగా ప్రతి ఉపాధ్యాయులకు అందవలసిన సేవలను ప్రభుత్వం నుంచి అందే విధంగా కృషిచేసిన వ్యక్తి ఆయన అన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో జాయిన్ అయిన నుంచి ఇప్పటివరకు ఆయన ప్రభుత్వ దృష్టిలో అనేక సంస్కరణ తెచ్చే విధంగా కృషి చేసిన వ్యక్తిని ఎమ్మెల్యే బేబీ నాయన అన్నారు.

## గురువులకే మిన్న గణపతి మాస్టారు



బొబ్బిలి సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

జిల్లా ఉత్తమ ఉపాద్యాయులుగా అవార్డు అందుకున్న ఈది బిల్లి గణపతి మాస్టారును 'నేడు బొబ్బిలి కోటలో ఎమ్మెల్యే ఆర్వీఎస్ కెకె రంగారావు ఘనంగా సన్మాంచారు. నేటి సమాజంలో ఇలాంట ఉపాద్యాయుడు బహు అరుదు. ఈయన మన ఇతిహసాలును ఆధారంగా పిల్లలు కు అసలైన క్రమశిక్షణ తో నేటి సమాజంలో పిల్లలు ఎలా ఉండాలి అనేది నేర్పి 'ప్రతి విద్యార్ధి గుణగణాలతో కూడిన విద్యను అల వరసుకోవాలని ఆయన విద్యార్దులకు పదే, పదే బోధించేవారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బేబి నాయనతో పాటు ఇతర ఉపాద్యాయలు పాల్గొన్నారు.

## ఎరువుల వినియోగంపై అవగాహన సదస్సులు

### ఎరువుల కొరత లేదు.....అవసరం మేరకు రైతులకు సరఫరా చేశాం ..అధికారులు స్పష్టికరణ



గరివిడి సెప్టెంబర్,7 ప్రభాతవార్త

ఎరువుల వినియోగం పై మండల లోని అన్ని గ్రామాల్లో అధికారులు అవగాహన సదస్సులు నిర్వహించారు. వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కోటీశ్వరరావు, ఎంపిడివో సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ చింత బంగార్రాజు, వ్యవసాయ అధికారి పక్కి ప్రసాద రావు లతో పాటు అన్ని స్థాయిల వ్యవసాయ సిబ్బంది అన్ని గ్రామాల్లో రైతులకు చైతన్య చకితులను చేశారు.యూరియా వినియోగాన్ని వారు వివరించారు. అలాగే ఇప్పటికే అవసరం మేరకు యూరియా సరఫరా చేశామని వారు తెలిపారు. మరింత ఎరువుల సరఫరా జూ ఏర్పాట్లు పూర్తి చేశామని వారు పేర్కొన్నారు.కోరమండల్ నుండి జిల్లాకు 850 మేట్రిక్ టన్నుల యూరియా రానుందని,అలాగే ఐ పి ఎల్ కి సంబంధించి వెయ్యి టన్నుల మరి మూడు రోజుల్లో జిల్లాకు వస్తుందని అధికారులు తెలిపారు. రైతులు ఆందోళన చెందవద్దని వారు స్పష్టంచేశారు. ఎరువుల రైతుల అవసరాల మేరకు అందిస్తున్నామని అధికారులు పేర్కొన్నారు.

## ఎరువుల కొరత పై వైకాపా పోరు బాట..అన్నదాత పోరు పోస్టర్ ఆవిష్కరణ

గరివిడి సెప్టెంబర్,7 ప్రభాత వార్త



ఎరువుల కొరత పై వైకాపా నాయకులు పోరుబాట పట్టారు. ఈ నెల 9 న ఆర్డీవో కార్యాలయం వద్ద రైతుల తో ధర్నా కు సన్నద్ధమయ్యారు. ఈ మేరకు ఆదివారం స్థానిక బొత్స క్యాంప్ కార్యాలయంలో అన్నదాత పోరు అనే పోస్టర్ ని వైకాపా నాయకులు మీసాల విశ్వేశ్వర రావు, గుడివాడ శ్రీరాములు నాయుడు, వలిరెడ్డి లక్ష్మణ,జగదీశ్వరరావు, బమ్మిడి కార్తిక్ తదితరులు ఆవిష్కరించారు. రైతులు అవసరాలు తీర్చలేని ప్రభుత్వం పై దండ యాత్రకు తరలి రావాలని వారు రైతాంగాన్ని కోరారు. 9 న ధర్నా తో ప్రభుత్వం దిగి వచ్చే విధంగా జనం తరలి రావాలని వైకాపా నాయకులు కోరారు.

## అన్నదాత గోడును పట్టించుకోని దుర్మార్గపు ప్రభుత్వం.. వైసీపీ నాయకుల ఆరోపణ



చీపురుపల్లి సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తామన్న కూటమి ప్రభుత్వం కనీసం అన్నదాత గోడును పట్టించుకోవడంలేదని చీపురుపల్లి మండలంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మీ సార్ వరహాల నాయుడు తదితరులు ఆరోపించారు. ఆదివారం స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 9న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు అన్నదాతలకు అండగా నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పోస్టల్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను గారెలు కలిపి రైతులను నట్టేట ముంచి ఎరువలు కనీసం సరఫరా చేయకుండా రైతులను ఇబ్బందులు గురిచేసిందని, సకాలంలో ఎరువులు ప్రభుత్వం అందించలేకపోవడం వల్ల రైతులు అనేకవస్థలు గురవుతున్నారని ఆరోపించారు.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు ఈ నెల 9న రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వారు వివరించారు. జిల్లా వైస్సార్సీపీ ప్రధాన కార్యదర్శి ఇప్పిలి అనంతం, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, చీపురుపల్లి మండల వైస్సార్సీపీ అధ్యక్షులు మీసాల వరాహలనాయుడు, నియోజకవర్గం యువజన అధ్యక్షులు బెల్లాన వంశీకృష్ణ, వైస్ ఎంపీపీ పతివాడ రాజారావు, కరిమజ్జి శ్రీనివాసరావు నాయుడు, పేరిపి సర్పంచ్ కోరాడ పృథ్వి, ఎంపీటీసీ గెరిడి రామదాసు, గవిడి సురేష్, ప్రభాత్ కుమార్, దన్నాన సత్యం, డబ్బాడ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత గోడును వినిపించుకోని కూటమి ప్రభుత్వం : మాజీ ఉప ముఖ్యమంత్రి పుష్ప శ్రీవాణి

కురుపాం సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



అన్నదాత గోడును వినిపించుకొని ప్రభుత్వము కూటమి ప్రభుత్వమని మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి అన్నారు. ఆదివారం ఆమె చిన్న మేరంగిలో తన నివాసంలో అన్నదాత పోరు గోడ పత్రికలను విడుదల చేశారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరత, ఇష్టారాజ్యంగా బ్లాక్ మార్కెట్లో అమ్మకాలు జరుగుతున్న పట్టించుకోకుండా రైతులకు రోడ్డెక్కించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనాని ఆమె అన్నారు. రైతు సేవా కేంద్రాలు, సొసైటీలలో అధికారపార్టీ నాయకుల హవా కొనసాగించిన నేపథ్యంలో 9న నియో జకవర్గంలోని పార్వతీపురం, పాలకొండ ఆర్.డి.ఓ కార్యాలయాల ఎదుటనిరసన కార్యక్రమాన్ని చేపడతామని ఆమె పిలుపునిచ్చారు.

## మళ్లీ తెరపైకి జిందాల్ బినామీల బాగోతం?


### త్వరలో ఏసీబీ రంగ ప్రవేశం? ముచ్చెమటలు పడుతున్న బినామీలు

శృంగవరపుకోట,సెప్టెంబర్7, ప్రభాతవార్త

జిందాల్ బినామీల బాగోతం మళ్లీ తెరపైకి వస్తున్నట్లు సమాచారం.2007లో మండలంలోని బొడ్డవర ప్రాంతంలో అల్యూమినియం పరిశ్రమ ఏర్పాటు చేస్తామని జిందాల్ సంస్థ ముందుకు రావడంతో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రెవెన్యూ శాఖ మూల బొడ్డవర, కిల్తంపాలెం, ముషిడిపల్లి పంచాయతీల పరిధిలో భూసేకరణ చేపట్టింది.ఈమేరకు సుమారు 1166ఎకరాల భూములను ఇటు డీఫారం అటు జిరాయితీలను కలిపి జిందాల్ సంస్థకు అప్పగించింది.అందేకాకుండా చేస్తామని సంస్థకు 1166ఎకరాల భూములను సంబంధించి జిందాల్ సంస్థకు అప్పుడే రిజిస్ట్రేషన్ కార్యక్రమం కూడా జరిపిపోయింది.ఈవిషయాన్ని పక్కన పెడితే అకస్మాత్తుగా జిందాల్ సంస్థకు రిజిస్ట్రేషన్ జరిగిన భూముల్లో 12మంది బినామీలు ఎలా పుట్టుకొచ్చారు.12మంది బినామీలు దాదాపు 17ఎకరాలు సొంతచేసుకొని వారికి పట్టాలు కూడా ఉన్నట్టు సృష్టించారని సమాచారం.మొత్తం మీద జిందాల్ సంస్థ నుంచి 12మంది బినామీలకు 17ఎకరాలకు సంభందించి సుమారు 36లక్షల రూపాయలు అందజేసినట్లు తెలిసింది.కొందరు ప్రజా ప్రతినిధులు తమ సొంత స్వార్థ ప్రయోజనాల కోసం బినామీలను సృష్టించి 36లక్షల కాజేసినట్లు సమాచారం.అయితే బినామీల బాగోతం విషయాన్ని అప్పట్లో లోక్ సత్తా పార్టీ బయట పెట్టింది.ఈవిషయం పార్టీ అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ దృష్టికి తీసుకెళ్లింది.దీంతో ఆయన అసెంబ్లీలో బినామీల బాగోతాన్ని లేవనెత్తారు.ఈమేరకు అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశాలతో విచారణ నేపథ్యంలో ఏసీబీ అధికారులను రంగంలో దించింది.ఇక ఆనాటినుంచి ఏసీబీ అధికారులు రంగ ప్రవేశం చేసి విచారణ చేపట్టి 12మంది బినామీలను ఉన్నట్లు గుర్తించారు.అయితే ఏమైందో తెలియదు గానీ నేటికీ దాదాపు 18ఏళ్లు గడుస్తున్నా బినామీలపై చర్యలు తీసుకోలేదని తెలుస్తుంది.ఇక అప్పట్లో అర్థాంతరంగా ముగిసిన 12మంది బినామీల బాగోతం విషయం తాజాగా మళ్లి వెలుగులోకి వచ్చిందని జిల్లా ఉన్నతాధికారులతో పాటు ప్రభుత్వ దృష్టికి కూడా వెళ్లినట్లు తెలుస్తుంది.ఈమేరకు త్వరలో ఏసీబీ అధికారులు రంగంలోకి దిగి బినామీలపై మళ్లీ విచారణ పునఃప్రారంభిస్తారని విశ్వసనీయ సమాచారం.ఈవిషయం బయటకు పొక్కడంతో ప్రస్తుతం బినామీలకు ముచ్చెమటలు పడుతున్నట్లు తెలుస్తోంది.


## యూరియా సరఫరాలో ప్రభుత్వం విఫలం

గజపతినగరం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త



రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైకాపా రైతు విభాగం జిల్లా అధ్యక్షులు మంత్రి అప్పలనాయుడు అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో "అన్నదాత పోరు గోడపత్రిక" ఆవిష్కరణ చేపట్టారు. ఆయన మాట్లాడుతూ, యూరియా కోసం రైతులు పడుతున్న తిప్పలు చూస్తుంటే బాధేస్తుందన్నారు. చంద్రబాబు పాలనలో రైతులకు ఎప్పుడు కష్టాలు తప్పవని అన్నారు. యూరియా ఇవ్వలేక చంద్రబాబు దొంకతిరుగుడు మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు.యూరియా కోసం రైతన్నలు పడుతున్న కష్టాలను చూసి, తమ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఈనెల 9న "అన్నదాత పోరు" కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లాలోని విజయనగరం, బొబ్బిలి ఆర్డీవో కార్యాలయాల వద్ద జిల్లా పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను), కొలగట్ల వీరభద్ర స్వామి ఆధ్వర్యంలో జరగనున్నట్లు చెప్పారు. జడ్పీటీసీలు గార తౌడు, వర్రి నరసింహమూర్తి, పీరు బండి జైహింద్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు, కృష్ణారావులు, మాజీ ఎంపీపీ కంది తిరుపతి నాయుడు, వైస్ ఎంపీపీ మిత్తిరెడ్డి రమేష్ కుమార్, ఫణీంద్రుడు, అల్లి గణపతి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న దుర్గారావుకు ఆర్థికసాయం



కవిటి, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త)

కవిటి మండలం సిలగం పంచాయతీ గుజ్జుపుట్టుగ గ్రామానికి చెందిన మురపాల దుర్గారావు తీవ్ర అనారోగ్యంతో చికిత్స పొందుతున్న నేపథ్యంలో ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, సిలగం గ్రామ ప్రజలు కలిసి రూ.20,000ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నర్తు రామారావు మాట్లాడుతూ, "అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సమాజం తోడుగా నిలవాలి. చిన్న సహాయం అయినా వారి జీవితాల్లో వెలుగులు నింపుతుంది" అన్నారు. గ్రామ ప్రజలు దుర్గారావు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## మోసూరు వెలుగు సి.సి సంజీవు నాయుడుపై వరలక్ష్మి పొదుపు సంఘం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు



పాచిపెంట సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

మోసూరు వెలుగు సిసి కె సంజీవ నాయుడుపై ఆ గ్రామానికి చెందిన వరలక్ష్మి పొదుపు సంఘం ప్రెసిడెంట్ సెక్రటరీసభ్యులు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసినట్లు వ్రాత పూర్వకంగా విలేకరులకు తెలియజేశారు. వివరాల్లోకి వెళ్ళగా పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండలం మోసూరు గ్రామానికి చెందిన వరలక్ష్మి మహిళా పొదుపు సంఘం బ్యాంకు లింకేజీ రుణాలు కొరకు దరఖాస్తు చేసుకోగా దరఖాస్తు పై సంబంధిత వెలిగి సీ.సీ. కే.సంజీవ నాయుడు రుణము మంజూరుకు సిఫారసు సంతకం చేయడానికి గత రెండు నెలలుగా మహిళా సభ్యుల్ని ఇబ్బంది పెడుతుండడం తో ఇది లేని పరిస్థితిలో వారు గ్రీవెన్స్ డితో పాటు జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేశామని సంఘ సభ్యులు తెలియజేశారు. వరలక్ష్మి మహిళా సంఘ సభ్యులు గత 15 సంవత్సరాల క్రితం పొదుపు సంఘాలుగా ఏర్పడి తూచ తప్పకుండా బ్యాంకు లో తీసుకున్న రుణాలనునిబంధన ప్రకారము బ్యాంకు జమ చేస్తున్నామని తెలిపారు. అలాంటప్పుడు మాకు దేనికి బ్యాంకు లింకేజీ రుణముకి సంబంధిత సీసీ సంజీవ నాయుడు ఏకారణం చేత సిఫార్సు కొరకు సంతకం చేయరని డిమాండ్ చేశారు. పలుమార్లు తిరిగి అప్పటికి సంతకం పెట్టకపోవడంతో మండల స్థాయి గ్రీవెన్స్ డే, జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశామని వారు తెలిపారు. ఈ విషయమే సంబంధిత వెలుగు సిసి కె.సంజీవ నాయుడును ఆదివారం ఉదయం ప్రభాతవార్త శరవాణిలో వివరణ కోరగా విషయాన్ని దాటవేస్తూ సమాధానం చెప్పకుండా లేనిపోని విషయాన్ని ప్రస్తావిస్తూ మౌనవహిస్తున్నారు తప్ప అసలు సరేనా సమాధానం ఇవ్వడం లేదు.

## శాస్త్రీయ పద్ధతి రైతులు పాటించాలి అధిక దిగుబడి సాధించాలి : ఎవో అమర శివ



రామభద్రపురం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

ఈరోజు రామభద్రపురం మండలం ముచ్చర్లవలస గ్రామంలో రైతులకు నానో యూరియా, వరి పంటల ఏరియా వాడకంపై అవగహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.వరి పంటలో రెండవ దపా నానో యూరియా పిచికారి చేయడం వల్ల నత్రజని నేరుగా మొక్కకి అండి అధిక దిగుబడి వస్తుందని తెలిపారు.అధిక యూరియా వినియోగం వల్ల భూమి సారం పోతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కె శంకర్రావు ,మండల వ్యవసాయ అధికారి అమరా శివ, సిబ్బంది బి రాజ శేఖర్, టీ గణపతి, ఎం ఇందిర పాల్గొన్నారు.

## దండాలయ్యా ఉండ్రాళ్ళుయ్య ఏందయ్యా ఈ గోల ...!

### డీజే సౌండ్‌లతో జనాలు బేజారు -మండపాల దగ్గర పాటల మోతలు -కానరాని భక్తి ఎంటర్టైన్మెంటే ముక్తి -చేతులు ఎత్తేసిన ఖాకీలు

సాలూరు సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :



జైజై గణేష జైజైజై ..జై వినాయక జైజైజై..దండలయ్య ఉండ్రాళ్ళయ్య దయుంచయ్యా దేవ నీ అండదండ ఉంటే మాకు రోజూ ఎంటర్టైన్మెంట్ నయ్యా అన్నట్టు గణేష్ మండపాల తీరు తయారైంది. ఇక విషయానికి వస్తే పట్టణంలో వినాయకచవితి సందర్భంగా ఏర్పాటు చేసిన గణేష్ మండలపాల దగ్గర నవరాత్రులు సౌండ్ పొల్యూషన్ తో మోతక్కె పాటలలతో (నిషారాత్రులు)గా మార్చేసి మాకు భక్తి తరువాత ఎంటర్టైన్మెంటే ముఖ్యం అని కమీటీ వారి నిర్వాకం ఉందని జనాల టాక్ . ఇది ఇలాఉంచితే వినాయకచవితి ముందు నుండి గణేష్ మండపాల కమిటీ వారికి టౌన్ పోలీస్ వారు చాలా నిబంధనలు పెట్టారు. అతిక్రమిస్తే తొక్కతీసే చర్యలు గట్టిగా ఉంటాయని వార్నింగ్ ఇచ్చారు. కానీ చాల్లే ఇలాంటివి మేం చాలాచూసాం అనుకున్నారో ఏమోగాని వినాయకచవితి మొదటిరోజు ఊరేగింపులోనే పోలీసులకు తమసత్తా(రుచి) చూపెట్టారనే చెప్పుకోవచ్చు.అది ఎలాఅంటే ఎక్కడైనా గణేష్ మండపాల వద్దకు చవితి నాడు వినాయక బొమ్మ (ప్రతిమ)ను ప్రతిష్టించి మొదటి పూజ ఉదయం చేస్తారు.కానీ సాలూరులో కొందరు అర్ధరాత్రి వరకు ఊరేగిస్తూ డీజేసౌండ్ లతో తమ వికారమైన డాన్సులతో ఆది దేవుడి మొదటిపూజ తర్వాతరోజు చేయడం ఇక్కడ పెద్ద హైలెట్. ఇంకా చివరిరోజు శనివారం గణేష్ నిమజ్జన ఊరేగింపు పట్టణంలో ఉన్న వినాయక మండపాల వద్ద డీజే సౌండ్‌ల మోతలతో అలానే చిత్రవిచిత్రాల వేశాధారణ బండ్ల వేశాలతో ఇంకా మందుగుండు సామగ్రి మెరుపులతో పట్టణం దద్దరిల్లిపోయింది. ఈ ఏడాది చంద్రగ్రహణం పడడంతో సాలూరులో ఉన్న వినాయక విగ్రహాల నిమజ్జనం తొమ్మి దిరోజుల్లో ముగించడంతో టౌన్ పోలీస్ వారు ఊపిరి పీల్చుకున్నారు. అలాగే ఈ గోలనుండి ఆ దేవుడే బై బై చెప్పి వెళ్లిపోవడంతో ఇదే పద్దతి ప్రతి ఏడాది కొనసాగాలని పట్టణ ప్రజానీకం గట్టిగా కోరుతున్నారు.



## 50టన్నుల యూరియా సిద్ధం : ఏఓ రవీంద్ర

శృంగవరపుకోట,సెప్టెంబర్7,ప్రభాతవార్త

మండలంలో రైతులకు పంపిణీ చేసేందుకు 50టన్నుల యూరియా సిద్ధంగా ఉందని మండల వ్యవసాయ శాఖాధికారి ఎ.రవీంద్ర తెలిపారు.ఎస్.కోట జేకే ట్రేడర్స్‌లో 16టన్నులు,మండల పరిధిలోని కృష్ణమహంతిపురం పీఏసీఎస్‌లో 12టన్నులు, మూల బొడ్డవర రైతు బరోసా కేంద్రంలో 10టన్నులు,పెధఖండేపల్లిలో 10టన్నుల యూరియా పంపిణీకు సిద్ధం చేశామన్నారు.సోమవారం నుంచి రైతులకు యూరియాను అందజేస్తామని వన్ బి,ఆధార్ కార్డు తీసుకు రావాలని తెలిపారు.యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడవలసిన అవసరంలేదని ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందన్నారు.గత కొద్దిరోజుల క్రితం సుమారు 300టన్నులకు పైగా రైతులకు యూరియాను అందజేశామని ఏఓ రవీంద్ర తెలిపారు.

## చెరువును కాపాడండి.. తంగుడిబిల్లి రైతుల వినతి

నెల్లిమర్ల,సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



మండలంలోని తంగుడుబిల్లి గ్రామంలోని సర్వేనెంబర్ 72 లో ఉన్న చెరువును కాపాడాలని ఆ గ్రామానికి చెందిన పలువురు రైతులు కోరారు. గ్రామస్తుల అభ్యర్థన మేరకు ఆదివారం ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరిశర్ల మాలతీ కృష్ణమూర్తి నాయుడు, గౌరవ అధ్యక్షులు శ్రీ భారతానంద స్వామీజీ, రాష్ట్ర అధ్యక్షులు జాగారపు ఈశ్వర ప్రసాద్ ఆ గ్రామాన్ని సందర్శించారు. గ్రామస్తులు తమ గ్రామంలోని చెరువును కొంతమంది కబ్జాదారులు కబ్జా చేస్తున్నారంటూ ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామానికి నీటి ఆధారమైన సర్వే నెంబరు 72-1లోని 2 ఎకరాలు 40 సెంట్లు చెరువును కొంతమంది కబ్జాదారులు కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. గ్రామస్తుల ఆవేదనను పరిగణంలోకి తీసుకుని ఆ చెరువును ప్రభుత్వమే నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థ అధ్యక్షులు మరిశర్ల మాలతి కృష్ణమూర్తి నాయుడు, గౌరవ అధ్యక్షులు శ్రీ భారతానంద స్వామీజీ, రాష్ట్ర అధ్యక్షులు జాగరపు ఈశ్వర్ ప్రసాద్ డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టర్ స్పందించాలని వారు కోరారు.



## పేకాట రాయుళ్ళు అరెస్ట్..

శృంగవరపుకోట,సెప్టెంబర్7, ప్రభాతవార్త

ఎస్.కోటలో పేకాట స్థావరంపై పోలీసులు ఆదివారం దాడి నిర్వహించారు. ఈమేరకు ఏడుగురును అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి 7,200నగదు,నాలుగు మొబైల్ లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీతోనే దేశ అభివృద్ధి సాధ్యం : డిసిసి అధ్యక్షుడు విద్యాసాగర్

నెల్లిమర్ల, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త.



దేశాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విద్యాసాగర్ అన్నారు. నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలోని జరజాపు పేట గ్రామంలో ఆ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు కనకాల పద్మనాభం ఆధ్వర్యంలో నూతనంగా కాంగ్రెస్ పార్టీ జండా స్తంభాన్ని ఏర్పాటు చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా పార్టీ అధ్యక్షుడు విద్యాసాగర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు కనకల పద్మనాభం మాట్లాడుతూ ఒకప్పుడు దేశంలోనూ రాష్ట్రంలోనూ కాంగ్రెస్కు ఎదురులేని పరిస్థితి ఉండేదని, ఆ రోజులు మళ్లీ వస్తాయని అన్నారు. నెల్లిమర్ల మండలంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పద్మ నాభం అన్నారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, పార్టీ నాయకుడు సూరిబాబు కార్యకర్తలు పాల్గొన్నారు.



## యూరియాపై రైతులకు అవగాహన

దత్తిరాజేరు సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

రైతులుకు కావలసినంత యూరియా ప్రభుత్వం సరఫరా చేస్తుందని రైతులెవరు ఆందోళన చెందొద్దని మండల ప్రత్యేక అధికారి.టీ విమలారాణి తెలిపారు కలెక్టర్ ఆదేశాలతో యూరియా పై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. మండలంలోని దత్తి రామచంద్రపురం లింగరాజపురంలో వ్యవసాయ అధికారి అనురాధతో కలిసి ఆదివారం పర్యటించి యూరియా నిల్వలు సరఫరా వినియోగం పై రైతులకు అవగాహన కల్పించారు నాలుగైదు రోజుల్లో యూరియా మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లోకి వస్తుందని రైతులెవ్వరు ఆందోళన చెందవద్దని నానో యూరియా వాడటం వల్ల రైతులకు మేలు జరుగుతుందని రైతులకు వివరించారు.

## మహిళా ఫ్రీ బస్ " స్త్రీ శక్తి పథకం " సూపర్ హిట్ : మంత్రి




సాలూరు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన "స్త్రీ శక్తి పథకం" వేలాది మహిళలకు మేలుచేసే ఉచిత బస్సు ప్రయాణం సూపర్ హిట్ అయిందని మంత్రి సంధ్యారాణి స్పష్టం చేశారు.ఆదివారం పట్టణ వేణుగోపాలస్వామి ఆలయ ఆవరణలో స్త్రీ శక్తి పథకం సక్సెస్ అవ్వడంతో సంధ్యారాణి ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు బహిరంగ సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా మంత్రి క్యాంప్ కార్యాలయం నుండి సుమారు 7 వేల మంది మహిళలతో కలిసి సంధ్యారాణి ర్యాలీగా బయలుదేరి వేణుగోపాలస్వామి ఆలయానికి చేరుకున్నారు. టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ నిమ్మాది చిట్టి,గుల్లా వేణు,ముఖి సూర్యనారాయణ, కొనిసి వరలక్ష్మి, మజ్జి శైలజ,అక్కేన రాధ నియోజవర్గం టీడీపీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పిడుగు పడి 30 మేకలు మృతి

వేపాడ, సెప్టెంబరు7, ప్రభాతవార్త:

వేపాడ మండలం కొండగంగుపూడి సమీపంలో పిడుగు పడి 30 మేకలు మృతి చెందాయి. ఆదివారం సాయంత్రం కురిసిన వర్షానికి మేకలన్ని ఒక్క చెట్టు దగ్గరికి చేరాయి. అదే సమయంలో వర్షం తో పాటు పిడుగు పడడంతో గిరిజన రైతులు నంది రమేష్ , గలారి పదసాహెబ్, సార ఎర్రయ్యమ్మ సార బుచ్చమ్మ గలారి కేకులకు చెందిన మేకలు మృత్యువాత పడ్డాయి. నిరుపేద గిరిజనులకు చెందిన ఐదు లక్షలు విలువజేసే జీవాలు కొండపైనే మరణించడంతో వారంతా కన్నీరు మున్నేరుగా విలపిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో మృతి చెందిన మేకలను వర్షం శేఖర్ , గిరిజనులందరూ చీకటిలోనే వర్షంలో తడుస్తూ గాలిస్తున్నారని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చల్లా జగన్ తెలిపారు. పేద రైతులకి చెందిన 30 మేకలు పిడుగు పడి మృత్యువాత పడ్డాయని, వారంతా ఆర్థికంగా నష్టపోయారని ,తక్షణమే అధికారులు గిరిజన రైతులను ఆదుకోవాలని జగన్ కోరారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

## మార్లపల్లిలో అగ్ని ప్రమాదం 3 పూరిపాకలు 5 విద్యుత్ మీటర్‌లు దగ్ధం



లక్క వరపుకోట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

మండలంలోని మార్ల పల్లి గ్రామంలో ఆదివారం ఉదయం 12 గంటల సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్ని ప్రమాదములో మూడు పూరీ పాకలు పూర్తిగా దగ్ధం అయ్యాయి అలాగే ఈ ప్రమాదం కారణంగా హై వొల్టేజీ వలన 5 విద్యుత్ మీటర్‌లు కాలి పోయాయి అని ఎల్ కోట మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ సన్యాసి రావు తెలిపారు సంఘటన స్థలాన్ని అయన స్లాబ్ ఇంటిని అనుకోని వంట కోసం వేసిన తాటాకు పాకలు కాలిపోయాయి అని మొత్తంగా 1.5 లక్షలు ఆస్థి నష్టం జరిగినట్టు అంచనా వేశారు ఈ ప్రమాదం వలన ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు అన్నారు ఈ ప్రమాద వివరాలు ఉన్నత అధికారులకు నివేదిస్తాను అని ఆర్ ఐ తెలిపారు అందరూ ఇంటి వద్ద వున్న సమయం లో ఈ ప్రమాదం జరగడం వలన మంటలు సకాలంలో అర్పగలిగారనిలేదంటే పెను ప్రమాదం జరిగి ఉండేది అని గ్రామ సర్పంచ్ గోగాడ సత్యం తెలిపారు బాధితలను అయన పరామర్శించారు

## రెండు మోటార్ సైకిల్ ఢీ కొని ఒక వ్యక్తి తీవ్ర గాయాలు-ఎంఎస్ఐ అప్పారావు

రామభద్రపురం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త



మండలం హెడక్వాటర్‌లో చిన్నమ్మ తల్లి గుడివద్ద రెండు మోటార్ వాహనం లు ఎదురెదురుగా ఢీ కొట్టగ ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యినట్టు రామభద్రపురం పోలీస్ వారు చెప్పిరి పోలీస్ వారు కధనం ప్రకారం ఉదయం 9: గంటలకు రామభద్రపురం గ్రామ నివాసి మామిడి పాక వెంకటరాజు సన్ అఫ్ శంకర్రావు (37) ఇతడు బొబ్బిలి నుండి మోటార్ సైకిల్ మీద వస్తుండగా జాతీయ రహదారి పై చినమ్మ తల్లి గుడి వద్ద శివ అనే వ్యక్తి బుల్లెట్ పై వస్తు ఎదరగా ఢీ కొట్టగ వెంకట్రాజుకు తీవ్ర గాయాలు అయ్యినట్టు చెప్పిరి ఇతడును చికిత్స కోసం ప్రభుత్వ హిస్పిటల్‌కు తరలించిరి కేసు నమోదు ఆర్ అప్పారావు రైటర్ చేసినట్టు చెప్పిరి

## సతివాడలో దళితులు, బీసీల మధ్య వివాదం.. పోలీస్ టికెట్ ఏర్పాటు



నెల్లిమర్ల సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

మండలంలోని సతివాడ గ్రామంలో వినాయక ఉత్సవాల నేపథ్యంలో బీసీలకు, దళితులకు శనివారం రాత్రి జరిగిన వివాదాన్ని దృష్టిలో పెట్టుకొని పోలీసులు పోలీసు టికెట్ ఏర్పాటు చేశారు. ప్రస్తుతానికి పరిస్థితి అదుపులో ఉన్నట్లు ఎస్ఐ బి గణేష్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సత్తివాడ గ్రామంలో బీసీలు, దళితులు వేరువేరుగా ఏర్పాటు చేసుకున్న వినాయక మండపాల నిమజ్జన కార్యక్రమంలో భాగంగా ఊరేగింపు ప్రక్రియ శనివారం రాత్రి జరిగింది. విగ్రహం ఊరేగింపు రూట్ మ్యాప్ విషయంలో ఇరు వర్గాల మధ్య తలెత్తున వివాదం తీవ్ర ఘర్షణకు దారి తీసింది. ఈ పరిస్థితుల్లో భోగాపురం రూరల్ సిఐ జి రామకృష్ణ, ఎస్ ఐ బి గణేష్ రంగ ప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. భవిష్యత్తులో వివాదం మరింత ఉద్రిక్త పరిస్థితికి రాకుండా నియంత్రణ చర్యల్లో భాగంగా పోలీస్ టికెట్ ఏర్పాటు చేశారు. దళితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొంతమంది బీసీ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ బి గణేష్ తెలిపారు.

## పిడుగు శబ్దంతో సొమ్మసిల్లి పోయిన గిరిజనులు..ఆశుపత్రికి తరలింపు..

శృంగవరపుకోట,సెప్టెంబర్7,ప్రభాతవార్త



పిడుగు శబ్దంతో మండలంలోని దారపర్తి గిరిజన పంచాయతీ మునుపురాయికు చెందిన పలువురు గిరిజనులు సొమ్మసిల్లి పోయిన ఘటన ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది.సాయంత్రం గ్రామంలో వర్షం కురవడంతో భీభత్సమైన మెరుపులతో పెద్ద శబ్దంతో ఒక ఇంటి పక్కన పిడుగు పడింది.ఆఇంటి ఆవరణలో ఉన్న సింబోయిన బుదరమ్మ అలాగే ఆమె కొడుకు కోడలు ముగ్గురు శబ్దం తాకిడికి ఒక్క సారిగా సొమ్మసిల్లి పోయారు.దీంతో ఇంటి పక్కనే ఉన్న సహచరులు గమనించి ముగ్గురును ఎస్.కోట ప్రభుత్వ ఆశుపత్రికి తరలించారు. ముగ్గురు చికిత్స పొందుతూ ప్రాణాపాయం నుంచి బయట పడ్డారు.



## హరి సేవలు అభినందనీయం ...

కొత్తవలస, సెప్టెంబర్7,ప్రభాతవార్త


మండల కేంద్రంలో తుమికాపల్లి గ్రామం వద్ద ఉన్న ఫర్ ద పీపుల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విశ్వనాథ హరికుమార్ ఆధ్వర్యంలో 45 మంది ఒంటరి వృద్ధులకు 12 రకాల నిత్యవసరాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా కొత్తవలస మేజర్ పంచాయతీ సెక్రటరీ బెహరా శైలజ రైల్వే రిటైర్డ్ ఎంప్లాయ్ రమణ ట్రస్ట్ జాయింట్ సెక్రెటరీ డా.రవి పాల్గొన్నారు. చైర్మన్ హరికుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మానవసేవయే మాధవసేవా అనే లక్ష్యంతో ముందుకు పోవాలని దాతల ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని అన్నారు. ముఖ్య అతిథి పంచాయతీ సెక్రటరీ శైలజ మాట్లాడుతూ హరి చేస్తున్న సేవలు అభినందనీయమని ప్రతి నెల నా వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు... నిరంతరం ట్రస్ట్ విషయంలో ఆర్థిక సహాయం అందిస్తున్న రైల్వే రిటైర్డ్ ఎంప్లాయ్ రమణకు పంచాయతీ సెక్రెటరీ సాల్వ కప్పి సన్మానం చేశారు. ట్రస్ట్ ట్రెజరర్ శ్రావణ్ కుమార్, సభ్యులు గణేష్, నగేష్, బుజ్జి,అడపా కిషోర్ అజయ్ రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

## సిఐగా పదోన్నతి పొందిన పిల్లా రమేష్‌ని ఘనంగా సన్మానించిన గ్రామస్తులు

లక్కవరపుకోట, సెప్టెంబర్7,ప్రభాతవార్త



మండలంలోని రంగా రాయపురం గ్రామంకి చెందిన పిల్లా అబద్దం రమణమ్మలకు గల ముగ్గురు సంతానంలో ఏకైక కుమారుడు అయిన పిల్లా రమేష్ కస్టపడి చదివి 2009లో ఎస్ ఐ ఉద్యోగం సాధించి గ్రామం నుంచి మొట్ట మొదటి పోలీస్ అధికారిగా గ్రామస్థుల అందరి మన్ననలు అందుకోగా ఇప్పుడు 16 ఏళ్ళు ఎస్ ఐ గా ఎటువంటి రిమార్క్ లేకుండా సర్వీస్ విశాఖపట్నం టౌన్లోను రూరల్ ఏరియ లలో పూర్తి చేసి ఉన్నత అధికారుల దృష్టి లో మంచి గుర్తింపు పొంది సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందడం జరిగింది . ఈ సందర్బంగా శనివారం రాత్రి గ్రామస్థులు రామాలయం వద్ద సి ఐ రమేష్ ని అతని తల్లి దండ్రుల సమక్షంలో ఘనంగా సన్మానించారు రమేష్ని ఇన్స్పిరేషన్ గా తీసుకొని కొందరు యువకులు పోలీస్ ఆర్మీ ఉద్యోగాలు పొందెందుకు కృషి చేస్తున్నారు ఇప్పటికే గ్రామం లో కానిస్టేబుల్ లు మిలిటరీ కి చెందిన ఉద్యోగాలు ఇకరిద్దరు పొందారు ఏది ఏమైనా పోలీస్ డిపార్ట్మెంట్ నుంచి సి ఐ గా పదోన్నతి పొందిన వ్యక్తి గ్రామం నుంచి రమేష్ ఒక్కడే కావడం విశేషం ఈ సందర్బంగా రమేష్ ను మాజీ జడ్పీ టి సి కరెడ్ల ఈశ్వరరావు ఎంపీపీ జగ్గన్న దొర గ్రామ సర్పంచ్లు రామలక్ష్మి ఇతర గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ సన్మానం ద్వారా గ్రామం లో యువత స్పూర్తి పొందారు తాము కూడా ఉన్నత ఉద్యోగాలు పొందితే వచ్చే గౌరవం ఎలా ఉంటుంది అనేది తెలుసుకున్నారు కృషి పట్టు దల తో పాటు నిబద్దత తో కూడిన ప్రణాళిక తో ప్రయత్నం చేస్తే ఏదైనా సాదించ వచ్చు అని రమేష్ అన్నారు నా తల్లి దండ్రులు ఇచ్చిన ప్రోత్సాహం మేరకు నేను ఇప్పుడు ఈ స్థాయి లో వున్నాను అని నన్ను ఇంతగా గౌరవించిన గ్రామస్థులకు గ్రామానికి తాను చేయగలిగిన సహాయం చేస్తాను అని తెలుపుతూ అందరికి కృతజ్ఞతలు తెలిపారు మీ అభిమానంను ఎప్పటికి మర్చి పోను అని సి ఐ రమేష్ అన్నారు ఈ కార్యక్రమం లో గ్రామం లోని మహిళలు యువత అధిక సంఖ్య లో పాల్గొన్నారు.



## 13 న సూపధ పోటీ పరీక్షలు శ్రీ హరి శర్మ

లక్కవరపుకోట, సెప్టెంబర్7,ప్రభాతవార్త

ఎల్ కోట మండల కేంద్రంలో గల సూపధ ఆశ్రమంలో ఈ నెల 13న పోటీ పరీక్షలు విద్యార్థులకు నిర్వహించడం జరుగుతుంది అని ఎల్ కోట ఆశ్రమ నిర్వాహకులు శ్రీ హరి శర్మ తెలిపారు. ఆదివారం ఎల్ కోట లో నిర్వహించిన ఆదివారం తరగతుల సందర్బంగా అయన మాట్లాడుతూ భరతీయ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షనే ద్యేయం గా విద్యార్ధులలో నైతిక విలువలు పెంచి వారిని మంచి పౌరులుగా తీర్చి దిద్దడమే ఆశయం గా సూపధ ఆశ్రమం నిరంతరం కృషి చేస్తుంది అని ఈ ప్రయాణంలో భాగంగా విద్యార్థులలో సనాతన ధర్మం ఇతిహసం ల పరిచయం లో భాగంగా రామాయణం బాగవతం ఇతర ధర్మ గ్రంధాలకు చెందిన శ్లోకాలు పద్యాలు వాటి బావాలు నేర్పించడం తో పాటు ప్రతి ఏడాది వీరు నేర్చుకున్న జ్ఞానం పై పోటీ పరీక్షలు పెట్టి గెలుపొందిన వారికి బహుమతులు ఇవ్వడం ద్వారా వారిని ప్రోత్సహించడముతో పాటు సద్గురువుల ప్రసంగాలు వినిపించి వారిలో సద్గుణ సంపద పెంచే ఉద్దేశ్యం తో సూపద ఆశ్రమం లోఆవిర్భావ దినోత్సవం సందర్బంగా ప్రతి ఏటా ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని ఇప్పటి కె ఈ పోటీ పరీక్షలకు సంబందించిన సిలబస్ అన్ని పాఠశాలల విద్యార్థులకు పంపిణీ చేశామని శ్రీ హరి శర్మ తెలిపారు ప్రతి ఒక్కరు ఈ పోటీలలో పాల్గొని తమ ప్రతి భను ప్రదర్శించాలి అని విద్యార్థులకు సూచించారు.

## రైతులతో కలెక్టర్ ముఖముఖి

కోటబొమ్మాళి, సెప్టెంబర్7,ప్రభాతవార్త



మండలంలోగల తిలారు రైతు సేవా కేంద్రంలో రైతులతో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదివారం ముఖముఖి నిర్వహించారు. ఈ సందర్బంగా రైతు సేవా కేంద్రం ద్వారా రైతులకు అందుతున్న సేవలు గూర్చి అడిగి తెలసుకున్నారు. అలాగే ఎరువులు సకాలంలో అందుతున్నాయాయని రైతులను అడుగగా మొదటి విడత ఎరువులు అందాయని రెండోవిడతకు ఎరువులు కావాలని రైతులు కలెక్టర్‌కు కోరారు. రెండోవిడతకు ఎరువులు అందిస్తామని కలెక్టర్ రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు టెక్కలి ఆర్‌డీవో కృష్ణమూర్తి, ఏడీఏ జగన్మోహన్‌రావు, తహసీల్దార్ అప్పలరాజు, ఎంపీడీవో ఫణీంద్రకుమార్, ఏవో గోవిందరావు, రైతులు పాల్గొన్నారు.

# ఫేస్‌రికగ్నిషన్ యాప్‌తో పింఛన్‌దారుల సమస్యలకు చెక్

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభావార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేయూత పథకం కింద 11 రకాల పింఛన్లు అందజేస్తోంది. అయితే చాలా మంది లబ్ధిదారులకు ఫింగర్ ప్రింట్ సరిగా పడకపోవడంతో పింఛన్లు పొందడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు, కూలీలు, రైతుల వేలిముద్రలు చెరిగిపోవడంతో ధ్రువీకరణ విఫలమవుతోంది. దీంతో పింఛన్ ఆగిపోవడం వంటి సమస్యలు ఉత్పన్న మవుతున్నాయి. కొన్ని సందర్భాల్లో కొందరు అక్రమదారులు ఇతర మార్గాల్లో పింఛన్‌దారులు సొమ్మును కాజేస్తున్న సంఘటనలు కూడా అనేకం వెలుగులోకి వచ్చాయి. ఇటువంటి సమస్యల పరిష్కారంలో భాగంగా ప్రభుత్వం ఇటీవల ఫేస్ రికగ్నిషన్ యాప్‌ను ప్రవేశపెట్టింది. అదనంగా.. కొత్తగా పోస్టుమాస్టర్లకు ఆధునిక ఫింగర్ ప్రింట్ పరికరాలు, 5జీ స్మార్ట్‌ఫోన్లను పంపిణీ చేయనున్నట్లు అధికారులు ప్రకటించారు. ప్రజల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకొని తెలంగాణ ప్రభుత్వం చేయూత సామాజిక భద్రతా పింఛన్ల పథకంను అమలు చేస్తోంది. ఈ పథకం లక్ష్యం ఆర్థికంగా బలహీన వర్గాలకు భరోసా ఇవ్వడం. ఒంటరి మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, హెచ్ఐవీ బాధితులు, డయాలసిస్ రోగులు, గీత కార్మికులు, బీడీ కార్మికులు వంటి అనేక వర్గాలకు ఈ పింఛన్లు ఒక ఆశ్రయం లాంటివి. ప్రస్తుతం మొత్తం పదకొండు రకాల పింఛన్లు ఈ పథకం కింద అందజేస్తున్నారు. అయితే పింఛన్ దారులు డబ్బులు అందజేసే క్రమంలో వారి ఫింగర్ ప్రింట్ తీసుకునేందుకు ఇప్పటి వరకు 2జీ అధారిత ఫింగర్ ప్రింట్లను వాడేవారు. దీంతో అటు సిగ్నల్ రాక.. ఇటు ఫింగర్ ప్రింట్ సరిగ్గా పడక.. కూలి పనులు చేసే వారు, శారీరకంగా బలహీనులు, రోగులు వంటి వారికి పింఛన్ పొందడంలో అనేక సమస్యలు ఎదురయ్యేవి. ఈ ఇబ్బందులను గమనించిన ప్రభుత్వం ఆధునిక సాంకేతిక పరిష్కారాన్ని ప్రవేశపెట్టింది. ఆధార్ ఆధారిత ముఖ గుర్తింపు సాఫ్ట్‌వేర్ ద్వారా ఇప్పుడు ధృవీకరణ జరగనుంది. దీని వలన"సరైన వ్యక్తికి – సరైన పింఛన్ – సరైన సమయంలో" అందేలా ఒక పారదర్శక విధానం అమల్లోకి వస్తోంది. ఈ కార్యక్రమం కోసం ప్రభుత్వం రూ.15.50 కోట్ల బడ్జెట్ కేటాయించి.. 5బి ఆధారిత ఎల్1 ఫింగర్ ప్రింట్ పరికరాలు, స్మార్ట్ మొబైల్ ఫోన్లు కొనుగోలు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 6,300 బ్రాంచ్ పోస్టుమాస్టర్లకు పరికరాలు పంపిణీ చేయనున్నారు. ములుగు జిల్లా పస్రా కేంద్రంలో మంత్రి సీతక్క , కలెక్టర్ టీఎస్ దివాకర్ కలిసి ఈ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. త్వరలోనే రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పోస్టుమాస్టర్లకు పరికరాలు చేరనున్నాయి. ఫేస్ రికగ్నిషన్ సాఫ్ట్‌వేర్ అభివృద్ధి బాధ్యతను TG Online చేపట్టింది. నూతన టెక్నాలజీ వల్ల ధృవీకరణ ప్రక్రియ కేవలం మూడు సెకన్లలో పూర్తవుతుంది. ఇక లబ్ధిదారులు పొడవాటి క్యూల్లో గంటల తరబడి వేచి ఉండాల్సిన అవసరం లేకుండా.. తక్షణమే పింఛన్లు పొందగలుగుతారు.



తెలంగాణ కంటిజెంట్ జట్టు సభ్యులకు క్రీడా కిట్లను అందిస్తున్న రాష్ట్ర జైళ్లు, సవరణ శాఖ డీజీ డాక్టర్ సౌమ్య మిశ్రా

## రేపటి నుంచి అఖిలభారత జైల్ డ్యూటీమీట్ 2025

### రాష్ట్ర జైళ్లు, సవరణ శాఖ డిజి సౌమ్యమిశ్రా

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభావార్త:** తెలంగాణ జైళ్లు, సవరణాశాఖ ఆధ్వర్యంలో 7వ అఖిల భారత జైలు డ్యూటీ మీట్–2025 ఈ నెల 9 నుండి 11 వరకు హైదరాబాదులోని ఆర్బీవీఆర్ఆర్ (తెలంగాణ పోలీస్ అకాడమీ)లో జరగనున్నట్లు రాష్ట్ర జైళ్లు, సవరణ శాఖ డీజీ డాక్టర్ సౌమ్య మిశ్రా తెలిపారు. దేశంలోని 21 రాష్ట్రాలతో పాటు 3 కేంద్రపాలిత ప్రాంతాల నుండి వచ్చిన 1300 మందికి పైగా జైలు సిబ్బంది (ఇందులో 184 మంది మహిళలు) పాల్గొని 36 విభాగాల్లో తమ ప్రతిభను ప్రదర్శిస్తారన్నారు. వీటిలో ప్రథమ చికిత్స, వెల్ఫేర్ పథకాలు, క్విజ్, కంప్యూటర్ నైపుణ్యం వంటి వృత్తి సంబంధిత పోటీలు, అలాగే అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ, బాస్కెట్‌బాల్, కరాటే, క్రావ్ మాగా, సంగీతం, నృత్యం, చిత్రలేఖనం వంటి క్రీడలు, సాంస్కృతిక పోటీలు ఉంటాయని వివరించారు. ఈ ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రం రెండవసారి ఆతిథ్యం ఇస్తోంది. 2015లో తొలిసారి నిర్వహించగా, 2022లో అహ్మదాబాద్‌లో జరిగిన 6వ జైలు డ్యూటీ మీట్‌లో తెలంగాణ రాష్ట్రం ఓవరాల్ చాంపియన్‌షిప్ సాధించింది. ఈసారి తొలిసారిగా ఆల్ ఇండియా టెక్నో ఎక్స్‌పో, జైలు ఉత్పత్తుల ప్రదర్శన స్టాళ్లు కూడా ఏర్పాటు చేయబడ్డాయని తెలిపారు. సన్నాహక కార్యక్రమంలో భాగంగా డీజీ డాక్టర్ సౌమ్య మిశ్రా తెలంగాణ కాంటిజెంట్ జట్టు సభ్యులైన 84 మందికి క్రీడా కిట్లను పంపిణీ చేసి, జాతీయ స్థాయిలో క్రమశిక్షణతో ఆత్మవిశ్వాసంగా రాణించాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి శాఖ, బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ డెవలప్‌మెంట్, న్యూఢిల్లీ కేంద్ర హోంమంత్రిత్వశాఖతో సమన్వయం చేసుకుంటూ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. 9వ తేదీన మంగళవారం ఉదయం 9:30 గంటలకు హిమాయత్ సాగర్‌లోని పోలీస్ అకాడమిలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్యఅతిథిగా పాల్గొని జైలు డ్యూటీ మీట్‌ను ప్రారంభిస్తారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కె.రామకృష్ణారావు, రాష్ట్ర హోంశాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రవి గుప్తా, రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ తదితరులు పాల్గొంటారని తెలిపారు.

## 20 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగుకు అనుకూలం

### వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగుకు అనుకూలంగా ఉన్నాయని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ప్రస్తుతం 10 లక్షల ఎకరాల్లో సాగవుతోందని చెప్పారు. అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీనీ ఆదివారం తనిఖీ చేశారు. ఫ్యాక్టరీ తరచూ బ్రేక్ డౌన్ కావడంపై గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పామాయిల్ గెలలు నిల్వ ఉండకుండా క్రషింగ్ చేయాలని సూచించారు. ఎక్కువగా వచ్చిన పామాయిల్ గెలలు అప్పారావుపేట ఫ్యాక్టరీకి తరలించాలన్నారు. రాష్ట్రంలోని 31 జిల్లాల్లో ఇరవై లక్షల ఎకరాలు ఆయిల్ పామ్ సాగుకు అనుకూల వాతావరణం ఉందని తెలిపారు. ఒక్కో ఉమ్మడి జిల్లాకు లక్ష ఎకరాల చొప్పున పది లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేయాలని సూచించారు. సిద్దిపేట పామాయిల్ రిఫైనరీని త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. పామాయిల్ గెలలు టన్ను రూ.25 వేలు ఉండేలా ప్రోత్సహించాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి స్వయంగా కలిసి వివరించానని వెల్లడించారు. అన్నదాతలు ఆత్మగౌరవంతో, ఆరోగ్యంగా ఉండేది ఒక్క వ్యవసాయ రంగమేనని చెప్పారు. రానున్న రోజుల్లో రైతులకు మంచి భవిష్యత్ ఉందన్నారు. ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ దేశానికి హబ్‌గా మారనుందని తెలిపారు. ఆయిల్ ఫెడ్‌తో పాటు ప్రైవేట్ రంగంలో పామాయిల్ రిఫైనరీ ఫ్యాక్టరీల ఏర్పాటుతో ఆయిల్ పామ్ రైతులకు దీర్ఘకాలిక మేలు జరుగుతోందని పేర్కొన్నారు.

## పత్తిలో తేమ 12 శాతం కంటే ఎక్కువైతే కొనుగోలు చేయం

### కాటన్ కార్పొరేషన్ మార్గదర్శకాలు విడుదల

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వచ్చే నెల నుంచి పత్తి అమ్మకాలు ప్రారంభం కానున్నాయి. ఈక్రమంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ( సీసీఐ ) పత్తి రైతులకు మార్గదర్శకాలను జారీ చేసింది. ఈసారి పత్తి కొనుగోలుకు సంబంధించి నియమాలను కఠినతరం చేసింది. పత్తిలో తేమ 12 కన్నా ఎక్కువ శాతం ఉంటే కొనుగోళ్లకు అనుమతించబోమని తెలిపింది. ఇదే సమయంలో తేమ శాతం 8 శాతం కన్నా తక్కువ ఉంటే ప్రోత్సాహకాలు అందిస్తామని స్పష్టం చేసింది. అదే తేమ శాతం 8 నుండి 12 మధ్య ఉంటే ధర నిష్పత్తి ప్రకారం తగ్గుతుందని తెలిపింది. కనుక రైతులు పత్తి అమ్మే ముందు తగు జాగ్రత్తలు తీసుకుని సీసీఐ నియమాలు పాటించలని తెలిపింది. పోయిన సంవత్సరం ఇలానే తేమ శాతం అంశంలో మధ్యలో మార్పులు చేయడం వల్ల చాలా రాష్ట్రాల్లో ఈ అంశం వివాదాస్పదం అయ్యింది. అందుకే ఈ సంవత్సరం పత్తి అమ్మకాలు ప్రారంభం కావడానికి నెల రోజుల ముందే మార్గదర్శాలు జారీ చేసింది. అలానే ఈ సంవత్సరం పత్తి ధరకు సంబంధించి కూడా సీసీఐ వెల్లడించింది. పొడవాటి దూదికి క్వింటాలుకు రూ.8,110ను ధరగా నిర్ణయించారు. అలానే మధ్యస్థ దూదికి రూ.7,710గా సీసీఐ మద్దతు ధర ప్రకటించింది. కాగా ఈసారి దేశవ్యాప్తంగా భారీ వర్షాలు కురిశాయి.

## ఖాళీగా ఉన్న 30వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలి

### సిఎం రేవంత్‌రెడ్డికు ఎంపి ఆర్.కృష్ణయ్య లేఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అన్ని క్యాటగిరీల్లోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో 30వేలకుపైగా టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ప్రభుత్వం తక్షణం స్పందించి భర్తీ చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం టీచర్ పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డికు ఆర్.కృష్ణయ్య లేఖ రాసి దానిని ఆదివారం విడుదల చేశారు. గతేడాది టీచర్ పోస్టులను భర్తీ చేసినా వివిధ కారణాలతో అన్ని పోస్టులు భర్తీ కాలేదని, ఇంకా పెద్ద ఎత్తున ఖాళీలు ఉన్నాయని వెల్లడించారు. మరోవైపు బిఇడి, డిఇడి చేసి, అన్నీ అర్హతలున్న 16 లక్షల మంది నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. 12 వేల పాఠశాలల్లో ఇంగ్లిష్, మ్యాథమెటిక్స్, సైన్స్ పాఠాలను చెప్పేవారే లేరని, విద్యార్థులు చదువుల్లో వెనుకబడి పోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 'ఇటీవల ముఖ్యమంత్రి వివిధ సభలలో ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. వీటిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ పాఠశాలలో విద్యాప్రమాణాలు పెంచడానికి టీచర్ పోస్టులను భర్తీ చేయవలసిన అవసరం ఉందన్నారు. ఇటీవల జూన్‌లో 6వేల మంది రిటైర్డు అయ్యారని, గత ఆగస్టులో 4,500 మంది టీచర్లకు ప్రమోషన్లు ఇచ్చారు. అలాగే గత డిఎస్సీలో సెలక్టయిన వారిలో సుమారు రెండువేల మంది జాయిన్ కాలేదు. ఇలా మొత్తం 12వేలకు పైగా టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి' అని ఆయన లేఖలో పేర్కొన్నారు. ఎయిడెడ్ పాఠశాలలో గత 20ఏళ్ళుగా నోటిఫికేషన్ జారీ కాలేదు. ఆదర్శ, కస్తూర్బా పాఠశాలలకు పార్టుటైమ్ టీచర్లతో నెట్టుకొస్తున్నారు. ఖాళీగా ఉన్న 30వేల టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు.

# 45 శాతం తగ్గిన విద్యుత్ ధరలు

### యూనిట్ రూ.3.63 నుండి రూ.2.01 పడిపోయిన రేటు

### 5,029 మిలియన్ యూనిట్లకు చేరుకున్న ట్రేడింగ్ వాల్యూ

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :** భారతదేశ విద్యుత్ స్పాట్ మార్కెట్ ఈ నెలలో 45 వరకు గణనీయమైన ధర తగ్గుదలను చూసింది. భారీ వర్షాలు డిమాండ్‌ను తగ్గించడం మరియు జల, పవన మరియు సౌర వంటి పునరుత్పాదక వనరుల నుండి ఉత్పత్తిని పెంచడం వల్ల ఇది సాధ్యపడింది. ప్రధానంగా భారీ వర్షాలు భారతదేశ విద్యుత్ ధరలు తగ్గడానికి కారణమమై మార్కెట్ అస్థిరతకు దారితీసింది. ఈ నెల మొదటి వారంలో స్పాట్ మార్కెట్‌లో విద్యుత్ ధరలు 45 శాతం వరకు తగ్గాయని ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్ (ఐఈఎక్స్) స్పష్టం చేసింది. ఇదే సమయంలో అమ్మకపు బిడ్‌లు పెరిగాయి. రియల్‌టైమ్ మార్కెట్ (ఆర్‌టీఎమ్)లో సగటు ధర ఈ నెల తొలి వారం మధ్య యూనిట్‌కు 45 శాతం తగ్గి రూ.2.01కి చేరుకుంది. గత సంవత్సరం ఇదే కాలంలో యూనిట్‌కు రూ.3.63గా ఉంది. మరో పక్క ట్రేడింగ్ వాల్యూమ్‌లు 83 శాతం పెరిగి 825 మిలియన్ యూనిట్లకు చేరుకున్నాయి. కాగా ఇటీవలి నెలల్లో విద్యుత్ మార్పిడి ధరలు తగ్గుతూ వస్తున్నాయి. దీనికి మితమైన ఉష్ణోగ్రతలు మరియు పవన, జల మరియు సౌర వనరుల నుండి అధిక ఉత్పత్తి సహాయపడుతుంది. గత నెలలో దేశంలో విద్యుత్ వినియోగం 150.47 బిలియన్ యూనిట్లుగా ఉంది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 4 శాతం కంటే ఎక్కువ వృద్ధిని నమోదు చేసింది. గత నెల 7న దేశంలో గరిష్ట డిమాండ్ 229 గిగావాట్లకు చేరుకుంది. ఇది 2024లో నమోదైన మునుపటి ఆగస్టు రికార్డు 216 గిగావాట్లను అధిగమించింది. ఇక ఈ నెలలో ఐఈఎక్స్‌లో డే-అహెడ్ మార్కెట్ (డిఎఎమ్)లో అమ్మకాల వైపు ద్రవ్యత సంవత్సరానికి 40 శాతం పెరిగింది. దీనికి కారణం గాలి, జల మరియు సౌర ఉత్పత్తి పెరగడం. ఇంధనం యొక్క ఈ మిగులు లభ్యత ఎక్స్ఛేంజ్‌లో విద్యుత్ ధరలను పోటీగా ఉంచిందని ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ రోహిత్ బజాజ్ అన్నారు. గత నెలలో సగటు డే-అహెడ్ మార్కెట్ ధర యూనిట్‌కు రూ.4 వద్ద ఉంది, ఇది గత సంవత్సరంతో పోలిస్తే దాదాపు 7 శాతం తక్కువ. అయితే రియల్‌టైమ్ మార్కెట్ సగటున యూనిట్‌కు రూ.3.38 చొప్పున 6 శాతం తగ్గింది. అలాగే అర్‌టిఎమ్ ట్రేడింగ్ వాల్యూమ్‌లు కూడా పెరిగాయి, ఆగస్టు 2024లో 3,485 మిలియన్ యూనిట్ల నుండి గత సంవత్సరంతో పోలిస్తే 44 శాతం పెరిగి 5,029 మిలియన్ యూనిట్లకు చేరుకున్నాయి. గత నెలలో మొత్తం ట్రేడ్ చేయబడిన వాల్యూమ్‌లలో ఈ విభాగం 36శాతం వాటా కలిగి ఉంది. గత నెల 25న, భారీ వర్షాలు సరఫరాను మరింత పెంచడంతో సగటు అర్‌టీఎమ్ ధరలు దాదాపు సున్నాకి చేరుకున్నాయి. ఒకే ట్రేడింగ్ బ్లాక్‌లో (ఉదయం 7:45-8:00) ధర కేవలం రూ.0.01/ కిలోవాట్ పర్ అవర్‌కు పడిపోయిందని ఐఈఎక్స్ డేటా వెల్లడించింది. కాగా ఈ సంవత్సరం గరిష్ట విద్యుత్ డిమాండ్ 270 గిగావాట్ల కంటే ఎక్కువగా ఉంటుందని కేంద్రఇంథన మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. అయితే, దేశవ్యాప్తంగా నిరంతర వర్షాల కారణంగా, ఇప్పటివరకు గరిష్ట డిమాండ్ 242 గిగావాట్లకు మాత్రమే చేరుకుంది గత యేడాది నమోదైన 250 గిగావాట్ల కంటే తక్కువ.



సమావేశంలో మాట్లాడుతున్న జస్టిస్ చంద్రకుమార్

## ప్రమాదంలో పడిన ప్రజాస్వామ్యం, రాజ్యాంగం

### హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ప్రమాదంలో పడ్డాయని, వాటిని పరిరక్షించుకోవల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులతోపాటు ప్రజలందరిపైనా ఉందని హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. ఆదివారం ఆదివారం సికింద్రాబాద్‌లోని నాలెడ్జ్ సెంటర్‌లో ఉపరాష్ట్రపతి అభ్యర్థి బి.సుదర్శన్‌రెడ్డికి మద్దతుగా న్యాయవాదులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రకుమార్ మాట్లాడుతూ కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఉపరాష్ట్రపతి అభ్యర్థి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి అయిన బి.సుదర్శన్‌రెడ్డి నక్సలిజానికి మద్దతు ఇస్తూ తీర్పు ఇచ్చారని ఆరోపించటం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్డిఏ అభ్యర్థి రాధాకృష్ణన్ గురించి చెప్పుకోదగ్గ విషయాలు ఏమీ లేకపోవటంతో సుదర్శన్‌రెడ్డిపై అమిత్‌షా నిస్సత్తువ ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రాజ్యాంగాన్ని భ్రష్టు పట్టించటానికి అనైతిక చర్యలకు పాల్పడుతున్నారని, దీనికి నిలువెత్తు నిదర్శనం 58వ స్థానంలో ఉన్న పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి విపుల్ మనుభాయ్ పంచోలిని భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమించటమేనని గుర్తు చేశారు. తెలంగాణ బార్‌కౌన్సిల్ సభ్యులు బన్నూరు కొండారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్ట్ రెహ్మాన్, ఏపీసీఎల్పీ నేత సురేష్, నల్సార్ యూనియవర్సిటీ ఆఫ్ లా ప్రొఫెసర్ వాగేష్, గోవర్ధన్, సీనియర్ అడ్వకేట్ ప్రసాద్‌బాబు, బీవి శేషగిరి, డాక్టర్ అశోక్‌కుమార్, ఏఎంపీఎస్ డైరెక్టర్లు తొర్నాల గిరి, అర్మల మహేశ్వర్, హయత్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మోడెం ప్రభాకర్‌గౌడ్, న్యాయవాదులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర చీఫ్ రాంచందర్‌రావుకు బాలాపూర్ లడ్డూ ప్రసాదం

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** బాలాపూర్ గణేష్ ఉత్సవాల్లో భాగంగా జరిగిన లడ్డూ వేలంలో రూ.35 లక్షల రూపాయల విలువైన లడ్డూను దక్కించుకున్న కర్మన్‌ఘాట్ ప్రాంతానికి చెందిన లింగాల దశరథ్ గౌడ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచంద్రరావును మర్యాదపూర్వకంగా కలిసారు. ఆదివారం పార్టీ కార్యాలయానికి వచ్చిన దశరథ్ మర్యాద పూర్వకంగా కలిసి లడ్డూ ప్రసాదాన్ని అందజేసి ఆనందం వ్యక్తం చేశారు.

## బిసి గురుకుల పాఠశాలలో

# మంత్రుల ఆకస్మిక పర్యటన

### తనిఖీలు నిర్వహించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** కామారెడ్డి జిల్లా బిక్నూర్ మండలం జంగంపల్లిలో మహాత్మ జ్యోతిరావు ఫూలే గురుకుల పాఠశాలలో మంత్రులు ఆకస్మిక తనిఖీలు చేశారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి ఆదివారం జంగంపల్లిలోని బిసి గురుకుల పాఠశలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రులు విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని, విధిగా మెనూ పాటించాలని బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. పాఠశాల ఆవరణలో చెత్త చెదారం లేకుండా శుభ్రం చేయాలని, పరిశుభ్రత పాటించాలని సిబ్బందికి సూచించారు. సిలబస్ ఎక్కడి వరకు పూర్తయిందని విద్యార్థులను అడిగి మంత్రులు తెలుసుకున్నారు.

ప్రతి ఒక్కరు లక్ష్యాన్ని నిర్దేశించుకోనీ విజయం దిశగా సాగాలని మంత్రులు విద్యార్థులకు సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థునులు అన్ని రంగాల్లో నైపుణ్యాలు నేర్చుకోవాలని, క్రీడల్లో రాణించాలని సూచించారు. విద్యార్థులకు విధిగా వైద్య పరీక్షలు నిర్వహించాలని మంత్రులు అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా మంత్రులు విద్యార్థులను, టీచర్లను సత్కరించారు. ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో మూడవ ర్యాంకు సాధించిన జి. సంధ్య రాణి, విద్యాదాన్ స్కాలర్ షిప్ అందుకున్న ఎస్. శ్రావణి, రాష్ట్ర స్థాయిలో క్రీడా పోటీలకు ఎంపికైన ఎస్. మాధవి, అనితలను మంత్రులు సత్కరించారు. విద్యార్థులను ప్రోత్సహిస్తున్న ప్రిన్సిపాల్ జె. శ్రీలత, విధుల్లో ఉన్న ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించారు.

ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను ఉపయోగించుకుని విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలని క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఆకాంక్షి ంచారు. మంత్రి తాను స్వయంగా డ్రాయింగ్ వేసి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు. విద్యతో పాటు క్రీడలో, కళల్లో రాణించాలని మంత్రి విద్యార్థులకు సూచించారు.

# ఉపరాష్ట్రపతిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలి

### ఎంపిలు, వివిధ పార్టీ నేతలకు ప్రజాస్వామికవాదుల విజ్ఞప్తి

**హైదరాబాద్ (సైఫాబాద్), సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** ఈ నెల 9న జరగనున్న ఉప రాష్ట్రపతి ఎన్నికలు 'రాజ్యాంగం అమలుకు–రాజ్యాంగ విధ్వాసానికి' మధ్య జరుగుతున్న ఎన్నికలని పార్లమెంట్ సభ్యులు ఆలోచించి ఓట్లు వేయాలని పలువురు మేధావులు, ప్రజాస్వామిక వాదులు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు న్యాయం జరగాలన్న, రాజ్యాం గాన్ని కాపా డుకోవాలన్న విశ్రాంత న్యాయమూర్తి తెలంగాణ బిడ్డ, ప్రతిపక్షాల ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు.

జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి సంఘీ భావంగా ఆదివారం సాయంత్రం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో తెలంగాణ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పౌర హక్కుల నాయకుడు ప్రొఫెసర్ జి.హరగోపాల్, తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం. కోదండరామ్, ప్రముఖ సీనియర్ సంపా దకులు కె.రామచంద్రమూర్తి, కె.శ్రీనివాస్, విద్యా కమిషన్ సభ్యుడు ప్రొ. పి.ఎల్.విశ్వేశ్వరావు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ సుద ర్శన్‌రెడ్డి విజయానికి టిడిపి అధినేత ఎన్.చంద్రబాబు , జనసేన అధినేత పవన్‌కళ్యాణ్, వైఎస్ ఆర్‌సిపి అధినేత వై.ఎస్. జగన్‌మో హన్‌రెడ్డి, బి ఆర్ఎస్ నేత కెసిఆర్ పూర్తిగా సహకరిం చాలని విజ్ఞప్తి చేశారు. మన తెలుగువారైనా సుద ర్శన్‌రెడ్డి గెలుపు తెలుగు జాతి వికాసానికి మరింతగా దోహద పడు తుంద న్నారు. ఇప్పటికే 67 శాతం మంది ప్రతి పక్ష పార్ల మెంట్ సభ్యులు మద్దతు తెలప డంతో పాటు, ప్రాంతీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు కూడా మద్దతు తెలిపారని వివరించారు. ఉప రాష్ట్రపతిగా సుద ర్శన్‌రెడ్డి విజయం సాధిస్తే లౌకిక, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాగాన్ని రక్షించగలరని, చరిత్ర, న్యాయ శాస్త్రంపై ఆయనకు పూర్తిగా అవగాహన ఉందని చెప్పారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రొ. జి.హరగోపాల్, చిత్రంలో విశ్వేశ్వరరావు, ప్రొ. కోదండరామ్, కె.శ్రీనివాస్‌రెడ్డి

## పంట పొలాల్లో ఇసుకు మేటల తొలగింపు

### రాష్ట్ర సర్కార్ కీలక నిర్ణయం

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాలు, వరదలతో పంట పొలాల్లో ఇసుక మేటలు వేసి రైతులు భారీగా నష్టపోయారు. ఈ క్రమంలో రాష్ట్రంలో దెబ్బ తిన్న వ్యవసాయ భూములను పునరుద్ధరించడానికి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వరదలు, వర్షాల వల్ల దెబ్బతిన్న వ్యవసాయ భూములను బాగు చేయడానికి ఉపాధి హామీ పథకాన్ని ఉపయోగించుకోవాలని నిర్ణయించింది. పొలంలో ఇసుక మేటల తొలగింపు పనులకు ఉపాధి హామీని అనుసంధానం చేసేందుకు అనుమతిచ్చింది. దీని ద్వారా ఉపాధిహామీ కార్మికులు రైతుల పొలాల్లో పేరుకుపోయిన ఇసుకను తొలగించి భూమిని తిరిగి సాగుకు అనుకూలంగా మారుస్తారు. ఈ నిర్ణయం వల్ల రైతులకు ఒకింత ఆర్థిక వెసులుబాటు కలుగనుంది. ఈ మేరకు దీనికి సంబంధించి జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. కాగా గత కొన్ని రోజులుగా తెలంగాణలో కురిసిన భారీ వర్షాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా సుమారు 29 జిల్లాల్లో 60 వేల ఎకరాల పంట పొలాలు దెబ్బ తిన్నాయి. ఈ భూముల్లో ఇసుక మేటలు వేయడంతో సాగుకు వీల్లేకుండా తయారయ్యాయి. దీంతో ఆ భూముల్లో మేట వేసిన ఇసుక, మట్టిని తొలగించి, తిరిగి దాన్ని సాగుకు అనుకూలంగా మార్చి రైతుల జీవనోపాధికి నష్టం వాటిల్లకుండా చూడాలని వ్యవసాయ శాఖ ప్రభుత్వాన్ని కోరింది. దీంతో సర్కార్ ఈ అంశాన్ని పరిశీలించి ఈ ఉపాధి హామీ పథకం కింద ఇసుక మేటల తొలగింపు కార్యక్రమం చేపట్టేందుకు అంగీకారం తెలిపింది. ఉపాధిహామీ పథకం నియమాల ప్రకారం.. భారీ వర్షాల వల్ల పంట పొలాలు దెబ్బ తింటే. వాటిని తిరిగి సాగుకు అనుకూలంగా పునరుద్ధరించడం, నిరుపయోగ భూములను మరమత్తు చేసి సాగుకు అనుకూలంగా మార్చేలా చేసేందుకు అవకాశం ఉంది. దీని ప్రకారమే ప్రభుత్వం వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలు, వ్యవసాయ భూముల్లో ఉపాధిహామీ పనులను చేపట్టేందుకు అంగీకారం తెలిపింది.

# టెట్‌పై సుప్రీంకోర్టు తీర్పును పునఃసమీక్షించాలి

### సీనియర్ ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలి

### టిఎస్ యుటిఎఫ్ డిమాండ్

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభావార్త:** టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్)పై సుప్రీంకోర్టు తీర్పును సమీక్షించాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేసింది. సీనియర్ టీచర్లకు రక్షణ కల్పించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు చావ రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకట్ డిమాండ్ చేశారు. ఐదేళ్ళ పైబడి సర్వీసున్న ఇన్ సర్వీస్ టీచర్లందరూ రెండేళ్ళలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష ఉత్తీర్ణులు కావాలని .. లేదంటే ఉద్యోగాన్ని వదులుకోవాలని ఆదేశిస్తూ సుప్రీంకోర్టు ఈ నెల 1న ఇచ్చిన తీర్పును పునః సమీక్షిం చాలని వారు డిమాండ్ చేశారు. సర్వీసులో ఉన్న సీనియర్ టీచర్ల ప్రయోజనాల రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్లు దాఖలు చేయాలన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ఉపాధ్యాయ నియామకానికి ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఉత్తీర్ణత తప్పనిసరి చేస్తూ 2010 ఆగస్టు 23న ఎన్‌సిటిఈ నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. అయితే అప్పటికే నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ ఉత్తీర్ణత నుండి మిన హాయింపు ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రస్తుతం పదోన్నతి పొందాలంటే టెట్ అవసరమా లేదా అనే వివాదంపై వివిధ కోర్టుల్లో కేసులు నడుస్తు న్నాయన్నారు.

మైనారిటీ విద్యా సంస్థల్లో నియామకాలకు టెట్ తప్పనిసరా కాదా అనే అంశంపై మహారాష్ట్రకు సంబంధించిన కేసుతో పాటు, ప్రమోషన్ల విషయంలో తమిళనాడు ఉపాధ్యాయుల కేసులను కలిపి విచారించిన సుప్రీంకోర్టు డివిజన్ బెంచ్.. సెప్టెంబర్ 1న వెలు వరించిన తీర్పు సీనియర్ ఉపాధ్యాయులకు అశనీపాతంగా మారిందన్నారు. ఉపాధ్యాయుల భవిష్యత్తు పట్ల సందిగ్ధత నెలకొందన్నారు. మైనారిటీ విద్యాసంస్థల కేసును రాజ్యాంగ ధర్మాస నానికి బదలీ చేసిన న్యాయమూర్తులు.. మైనారిటీయేతర విద్యా సంస్థల్లో ఉపాధ్యాయులకు సంబం ధించి ఇంతటి కఠినమైన తీర్పును ఇవ్వడం విచారకరమన్నారు. ఇరవై, పాతికేళ్ళుగా సర్వీసు చేస్తున్న ఉపాధ్యాయులు ఇప్పుడు కేవలం రెం డేళ్లలో టెట్ ఉత్తీర్ణులు కావాలనడం భావ్యం కాద న్నారు. 2011లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోనూ, తెలంగాణ ఏర్పాటు అనంతరం 2015లో ఉపాధ్యాయ అర్హత పరీక్ష నిబంధనలు రూపొందించిన ఉత్తర్వుల్లో ఆగస్టు 23,2010 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ ఉత్తీర్ణత మినహాయించినట్లు స్పషంగా పేర్కొన్నారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే గత 15 సంవత్సరాలుగా ఉపాధ్యాయులు టెట్ రాయాలనే ఆలోచన చేయలేదన్నారు. ఇప్పుడు హఠాత్తుగా రెండేళ్లలో టెట్ పాస్ కావాలంటే దేశ వ్యాప్తంగా ఉపాధ్యాయులందరూ తీవ్ర భయాందోళనలకు లోనవుతున్నారని అన్నారు. కనుక ఎన్‌సిటిఇ నోటిఫికేషన్ (23.08.2010) తర్వాత నియామకమైన టీచర్లకు మాత్రమే టెట్ తప్పనిసరి చేయాలని, అంతకుముందు నియామకమైన వారికి మినహాయింపు ఇవ్వాలని చావ రవి, ఎ వెంకట్ డిమాండ్ చేశారు.

## జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి దక్షిణాది ఎంపిలు మద్దతు ఇవ్వాలి

### ప్రజారాజ్యం పార్టీ అధ్యక్షుడు జిలుకర రవికుమార్

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** దక్షిణాది రాష్ట్రాల ఎంపీలు రాజకీయాల కతీతంగా సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డికి ఓటు వేసి ఉపరాష్ట్రపతిగా గెలిపించాలని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జిలుకర రవికుమార్ విజ్ఞప్తి చేశారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ తక్షణమే జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు తెలుపుతూ స్పష్టమైన ప్రకటన విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆదివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. జస్టిస్ బి సుదర్శన్ రెడ్డికి మద్దతు తెలిపిన ఎంఐఎం అధినేత ఎంపీ అసదుద్దీన్‌ఓవైసీకి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు దక్షిణాది రాష్ట్రాలకు చెందిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు. కర్ణాటక, కేరళ, కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరితో పాటు మహారాష్ట్ర, గోవా రాష్ట్రాలకు చెందిన ఎంపీలు జస్టిస్ బి సుదర్శన్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాజ్యాం గాన్ని పరిరక్షించడానికి, ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి ఆయన చేస్తున్న కృషి మరువలేనిదని, ఉపరాష్ట్రపతిగా గెలిస్తే ఆ పదవికి వన్నె తెస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు దాసరి శ్యామ్‌రావు. గరుగుల నర్సింలు, ఆర్తిగారి సుధాకర్, ఉదయ్‌కుమార్, సీమోను సిలారి తదితరులు పాల్గొన్నారు.

# ఐరాస మెచ్చిన నాయకురాలు !



సమస్య ఏంటో అందరికీ తెలుసు. కానీ, కొందరే పరిష్కారాల దిశగా ఆలోచిస్తారు. అలాంటి వారికే గుర్తింపు కూడా దక్కుతుంది. కర్ణాటకకు చెందిన బీబీ ఫాతిమా స్వయం సహాయక బృందం. ఆ కోవకి చెందినదే.
ఈ బృందానికి నాయకురాలు బీబీ జాన్,
కర్ణాటక, ధారవాడ ఏర్పాటు తీర్థ గ్రామం తనది. ఈ బృందం సహజ సమృద్ధి నెట్వర్క్ భాగం. 2018లో 15 మందితో ఏర్పాటైంది ఈ ఎస్‌హెచ్‌జీ అయితే, లీడర్‌గా తనకంటూ ప్రత్యేకంగా ఉండాలనుకున్న బీబీ జాన్... ఎకో ఫ్రెండ్లీ వ్యవసాయ పద్ధతులు పాటించడంపై దృష్టి పెట్టింది. ఆ గ్రామంలో కమ్యూనిటీ సీడ్ బ్యాంకులను నిర్వహించడం, మిల్లెట్ సాగును ప్రోత్సహించడం, దేశీయ పంట రకాలను సంరక్షించడం, మహిళా వ్యాపారులకు సాధికారత కల్పించడం వంటివెన్నో చేశారు. అంతేకాదు, సుమారు 30 గ్రామాల్లో సహజ వ్యవసాయ శిక్షణ ద్వారా మిల్లెట్ ఆధారిత మిశ్రమ పంట వ్యవస్థను ఏర్పాటు చేశారు. ప్రత్యేకించి ఆడవాళ్లు నిర్వహిస్తున్నోన్న మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్నూ నడుపుతోంది బృందం. పశువులు, ఉద్యానవనాల పెంపకం... ఇలా అనేక వాటిపై గ్రామాల్లో అవగాహన కల్పించింది. వీటన్నింటివల్ల ఆయా గ్రామాల్లో వారికి పోషకాహార భద్రత పెరగడమేకాదు, స్థిరమైన ఆదాయమూ లభించడం లేదు. జీవవైవిధ్య నోబెల్ అందుకుని... గ్రామాల్లో వాతావరణ మార్పులను తగ్గించేందుకు బీబీ పాతిమా తీసుకొచ్చిన ఈ పరిష్కారాలు బృందానికి గుర్తింపునిచ్చాయి. యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ విమెన్ అండ్ యూత్ లీడర్‌షిప్ నేచర్ బేస్డ్ ఫర్ క్లైమేట్ యాక్షన్ అనే థీమ్‌తో నిర్వహించిన పోటీలకు భారత్ తరపున పాల్గొనేలా చేశాయి. మొత్తం 103 దేశాలకు చెందిన 700 మందిపై గెలుపొంది, బయోడైవర్సిటీ కన్జర్వేషన్‌లో నోబెల్ బహుమతిగా భావించే ప్రతిష్ఠాత్మక 'ఈక్వేటర్ ఇనిషియేటివ్' అవార్డు గెలుచుకుంది ఫాతిమా. దీని ద్వారా సుమారు రూ.8.5 లక్షల నగదు బహుమతినీ అందుకోనుంది. □

# తెలుసుకుందాం..



ప్రపంచ ఆర్థిక సంఘం 'గ్లోబల్ జెండర్ గ్యాప్ ఇండెక్స్-2025'లో భారత స్థానం 131. 2024 కంటే రెండు స్థానాలు కిందకు వెళ్లింది. ఆర్థిక వ్యవస్థలో మహిళల భాగస్వామ్యం ఉపాధి, విద్య, ఆరోగ్యం జీవన ప్రమాణాలు, రాజకీయ ప్రాతినిధ్యాన్ని పరిగణలోకి తీసుకుని ఈ ఇండెక్స్‌ని నిర్ధారిస్తారు. ఏడాదిగా రాజకీయాలు మినహా మిగతా అన్ని విభాగాల్లో భారతీయ మహిళలు పురోగతి సాధించారు. □

# ఆపదలో ఆదుకునే కమాండోలు

మహిళాసాధికారత, ఫ్రెండ్లీ పోలీసింగ్... వంటి మాటల్ని చెప్పడమే కాదు... ఆచరణలో చూపించాలనుకున్నారు నిర్మల్ పోలీసు బాస్ జానకీ షర్మిల. తమ జిల్లాలో మహిళా పోలీసులను కార్యాలయ విధులకే పరిమితం చేయకుండా కీలకబాధ్యతలు అప్పగించారు. దాంతో వారంతా సివంగులై, పోలీస్ అక్కలుగా తమ నారీ శక్తిని చాటుతున్నారు.

**ఆదుకునే కమాండోలు...**
జిల్లాలో గడ్డెన్న, స్వర్ణ ప్రాజెక్టులు, ఆ పక్కనే శ్రీరాంసాగర్, గోదావరి నదితోపాటు అనేక చెరువులు ఉన్నాయి. మామూలు రోజుల్లో ఇక్కడి నీటి ప్రవాహం ఆకర్షిస్తుంది. వర్షాల వేళ భయపెడుతుంది. అలాంటి నీటిలో చిక్కుకున్నవారిని కాపాడాలంటే ఎంతో తెగింపు, మరెంతో ధైర్యం కావాలి. ఆపదల్లో చిక్కుకున్నవారికి రక్షణగా సివంగి బృందం పని చేస్తోంది. ఇప్పటికే 16 మంది మహిళా కానిస్టేబుళ్లకు 4 రోజుల పాటు కమాండో తరహా శిక్షణ అందించారు. తాజాగా బాసర గోదావరిలో తాడు విసరడం, మునిగి వారిని పైకి లాగడం, బోట్ల సహాయంతో రక్షించడం, ప్రథమ చికిత్స అందించడం వంటి అంశాల్లో నిపుణులు మారారు. గతంలో మామడ మహిళ ప్రాంతంలో తప్పిపోయిన నలుగురిని గుర్తించి వెనక్కి తీసుకొచ్చిందీ వీరే కావడం విశేషం.

**నారీశక్తిని చాటుతూ....** పెట్రోకార్, డయల్ 100, పాయింట్ బుక్ తని, ఎంట అఫెండర్స్ వంటి పలు విధులను సాధారణంగా మగ పోలీసులు నిర్వహిస్తారు. బాధ్యతల్లో కాస్త కఠినత్వం, సమయం సందర్భంతో సంబంధం వెళ్లాల్సి రావడమనే కారణాలతో వీటిని మహిళలకు కేటాయించే వారు కాదు. కానీ, 'నారీ శక్తి' పేరుతో పోలీసులు అన్ని పోలీస్ స్టేషన్లలోనూ వారంలో ఒకరోజు విధిగా ఈ తరహా విధులను విజయవంతంగా కొనసాగిస్తున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, ప్రజలకు అవగాహన, వాహన సోదాలు చేస్తున్నారు. గంజాయి గస్తీ పేరుతో ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. భైంసా, ఖానాపూర్, లక్ష్మణ చాంద, నిర్మల్ పరిధిలో డయల్ 100కు వచ్చిన కాల్స్ ఆధారంగా ఆత్మహత్యకు యత్నించిన పలువురిని మహిళా సిబ్బందే కాపాడటం.



**అండగా ఉండేందుకు..**
'పోలీసు అక్క' కేజీబీవీల్లో సాధారణంగా పేద విద్యార్థులుంటారు. తల్లిదండ్రులలేని అనాథలో, తల్లో తండ్రో ఎవరో దూరమైనవారో, వివిధ కారణాలతో డ్రాపవుట్‌గా నిలిచినవారు... ఇలాంటి వారికి ప్రాధాన్యమిస్తుంటారు. ఇలాంటి చోట్ల వారు వేధింపులకు గురవ్వకుండా ప్రతి కేజీబీవీకి ఒక పోలీసు కానిస్టేబుల్‌ను కేటాయించారు. ఆమె ఓ అక్కల వారంలో ఒకరోజు వాళ్లతో కలిసి తినడం, నిద్రించడం చేస్తారు. ఇలా వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తారు. ఈవ్ టీజింగ్, ఇతర వేధింపులపై అవగాహన కల్పిస్తున్నారు. మానసిక ధైర్యం అందించడంతో పాటు అవసరాన్ని బట్టి కౌన్సెలింగ్ చేస్తారు. వారు భవిషత్తు లక్ష్యాలపై దృష్టి పెట్టేలా మార్గనిర్దేశం చేస్తారు.



**అవకాశమిస్తే అద్భుతాలు చూడొచ్చు:**
ఆడవాళ్లను తక్కువగా చూడొద్దు. సహకారం అందించగలిగితే ఎన్ని కఠిన పరిస్థితులు ఎదురైనా వారు రాణించగలుగుతారు. మా టీం సివంగి, పోలీసు అక్క, నారీశక్తి కార్యక్రమాలే దీనికి నిదర్శనం. కేవలం ఉద్యోగుల కాకుండా రక్షకులుగా ఎదిగేందుకు, స్వావలంబనతో నాయకత్వ ప్రదర్శన చేపట్టేందుకు వారికి అవకాశం కల్పించాం. దాన్ని అందిపుచ్చుకుంటున్నారు. పోలీసుల దుస్తుల్లో ఉన్న మహిళలను చూస్తే సమాజంలో భరోసా పెరుగుతుంది. నిర్భయంగా, స్వేచ్ఛగా తమ సమస్యలు చెప్పు కొనేందుకు ముందు కొస్తారు. నేరరహిత సమాజ నిర్మాణంలో ఇది అవసరమని బలంగా నమ్ముతున్నా. మహిళా పోలీసుల శక్తిని చాటి చెప్పాలనుకున్నా. □

# చుండ్రుతో చిక్కులా?



ఏ కాల మైనా ఇబ్బంది పెట్టే సమస్య ఏదంటే చుండ్రే గుర్తొస్తుంది. దీనికి కాలుష్యం, చలి, పదార్థాల్లో రసాయనాలు... ఇలా కారణాలు. షాంపూలతో ప్రయోజనం లేదా... సహజమైనవి చూడండి. చలివేళ తలస్నానం చేయాలి అనిపించదు కానీ... వారానికి రెండుసార్లయినా తప్పక చేయాల్సిందే. లేదంటే మాడు మీద దుమ్ము పేరుకునిపోయి ఇన్ఫెక్షన్‌కి దారి తీస్తుంది. కాబట్టి... వేపాకు, కలబంద, మెంతులను ఒక గ్లాసు నీటిలో పదినిమిషాలు మరిగించి, నీటిని వడకట్టండి. ఆపై ఆ నీటిలో షాంపూ కలిపి తలస్నానం చేయాలి. జుట్టు మెత్తగామారుతుంది, చుండ్రు బెడద తప్పుతుంది. తలకు నూనె పెట్టి, ఆపై తలస్నానం చేస్తే... కురులకు వచ్చే మెరుపే వేరు. కానీ చుండ్రు ఉన్నప్పుడు నూనె పెడితే సమస్య పెద్దది అవుతుందని భయం. అలాంటప్పుడు పావుకప్పు కొబ్బరినూనెకు అరచెంచా టీట్రీ ఆయిల్ కలిపి తలకు పట్టించండి. అరగంటయ్యాక తలస్నానం చేస్తే సరి. కురులకు పోషణ అందుతుంది. టీట్రీఆయిల్‌లోని యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు చుండ్రుకీ చెక్ పెడ తాయి. ఇదే కాదు... లావెండర్, రోజెమెరీ, పెప్పర్మెంట్ నూనెలను ప్రయత్నించినా కోరుకున్న ఫలితం దక్కుతుంది. పైగా ఇవి మనసునీ తేలికపరు స్తాయి. కలబంద గుజ్జులోనూ యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఫంగల్ గుణాలెక్కువే ఇవి మాడు ఆరోగ్యాన్ని సంరక్షిస్తాయి. తలస్నానానికి అరగంట ముందు కలబంద గుజ్జును మాడు నుంచి కురుల వరకు పట్టిస్తే సరి. లేదంటే తలస్నానం పూర్తయ్యాక మగ్గులో కప్పుచొప్పున నీళ్లు, యాపిల్ సిడార్ వినెగర్ తీసుకుని ఆ మిశ్రమాన్ని తలపై పోసుకోవాలి. అయిదు నిమిషాలు మృదువుగా మర్దన చేసి, గోరువెచ్చని నీటితో కడిగేసినా చుండ్రు బాధ తగ్గుతుంది. పోషకాహారం తీసుకోకపోవడం, సరిగా నీళ్లు తాగకపోవడం, ఒత్తిడి కూడా చుండ్రు సమస్యను పెంచేవే కాబట్టి, వీటిపైనా దృష్టి పెట్టాలి.

# రెండు వైపులా కడిగేయొచ్చు..





సీసాల్లో పచ్చడు భద్రపరచుకోవడం బాగుంటుంది. కానీ వాటిని కడగటం మాత్రం చాలా కష్టమే. అందుకోసం బ్రష్లు ఉన్న మాట నిజమే అయినా పేరుకున్న జిడ్డు, ఒక పట్టాన వదలవు ఈ ఇబ్బందిని తప్పించుకోవడానికి వచ్చే రెండు వైపులా బ్రష్ ఉన్న గ్లాస్ వాషర్, దట్టంగా ఉన్న సీసా లోపలే కాకుండా.. బయట కూడా క్షణాల్లో శుభ్రం చేస్తుంది. ఇది పీవీసీ మెటీరియల్ తయారైనందున ఎక్కువకాలం మన్నుతుంది. మరీ మెత్తగా లేదా గట్టిగా లేనందున.. తేలిగ్గా సంగమిస్తుంది. వాటర్ బాటిల్స్ టీ కెటిలీను కూడా దీనితో తేలిగ్గా కడిగేయొచ్చు. □

# యేసులా మనం ప్రేమించాలి..



'గనుక యేసు వచ్చి ఆ గొప్ప జనసమూహమును చూచి, వారు కాపరిలేని గొఱ్ఱెలవలె ఉన్నందున వారిమీద కనికరపడి, వారికి అనేక సంగతులను వారికి బోధింపసాగెను' (మార్కు 6:34). యేసుక్రీస్తు తాను సృష్టించిన మానవుడిని ఎంతో ప్రేమిస్తున్నాడు. ఏదేను తోటలో మొదటి మానవుడు ఆదాము, హవ్వలు పాపం చేసినప్పుడు దేవుడు వారిని ఆ తోట నుంచి బయటకు పంపిస్తున్నప్పుడు వారికి చర్మపు చొక్కాలను చేసి, వారిని బయటకు పంపించివేసాడు. అదే మానవుడికి కోసం యేసుక్రీస్తు సిలువలో మరణించాడు. ఇదే మానవుడి కోసం ప్రభువు రెండవసారి రానై ఉన్నాడు. దేవుడు ప్రేమాస్వరూపి. ఆయన ప్రేమను వర్ణించేందుకు భాష చాలదు. సిలువలో ఘోరంగా, అవమానకంగా మరణించాడు. మన పాపం కోసం ఆయన తన ప్రతి రక్తపు బిందువును కార్చాడు. ప్రజలు కాపరిలేని గొఱ్ఱెలని చూసి, వారిపై కనికరపడ్డాడు. తనవద్దకు స్వస్థత పొందేందుకు నిత్యం వేలాదిమంది వచ్చేవారు. ప్రభువు ఎవరినీ తృణీకరించలేదు. వచ్చినవారంతా స్వస్థత పొంది వెళ్లారు. మరణించిన లాజరును, ఓ విధవరాలి కుమారుడిని, 12 సంవత్సరాల బాలికను తిరిగి ప్రాణాలతో బతికించారు. నేటి కాపరులలో చాలామందికి యేసుక్రీస్తు మనసు లేదు. సంఘ కాపరి సంఘాన్ని మేపాలి. కానీ సంఘం ద్వారా తాను మేపబడాలని చాలామంది సేవకులు కోరుకుంటున్నారు. ఇది సంఘకాపరి లక్షణం కాదు. అందుకే పేతురుతో యేసుక్రీస్తు నా గొఱ్ఱెలను మేపు అని ఒకసారి, నా గొఱ్ఱెలను కాయి అని మరోసారి అన్నాడు. అంటే గొర్రెపిల్లలకు కానీ పెద్దవాటికి గాని తినిపించాలి, క్రూరమృగాల నుంచి కాపాడాలి. అంటే సంఘాన్ని సేవకుడు ఆత్మీయ ఆహారాన్ని ఇవ్వడమే కాదు, వారికి తగిన భద్రతను కూడా కల్పించాలి. అంటే వారి కష్టాల్లో ఆదుకునేవారుగా ఉండాలి. నేటి చాలామంది కాపరులు ఏమీ లేనివారుగా వచ్చి, కోట్లాది రూపాయలను సంపాదించుకుంటున్నారు. దేవుడి పేరుతో వ్యాపారం చేస్తున్నారు. కానీ యదార్థంగా తమవద్దకు వచ్చే విశ్వాసులను ప్రేమతో ఆదరిస్తూ, ధనంపై కాక, క్రీస్తు ప్రేమను బట్టి విశ్వాసులను ఆధ్యాత్మికంగా బలపరుస్తున్న సేవకులు ఉన్నారు. ఇలాంటి వారి సేవే చివరివరకు మిగులుతుంది.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# పెసరపప్పు రుచులు

పెసరపప్పుతో ఏం చేసినా.. ఎంత కమ్మటి వాసనో? కంది, శనగపప్పుల్లా గంటల కొద్దీ ఉడికించాల్సిన అవసరం లేదు. అలాగని పోషకాలకు తక్కువ కాదు. తడకా, చారు, చెట్నీ సూప్, సలాడ్, చిల్లా, వడ, పకోడీ, బజ్జీ, సమోసా, కిచిడీ, పరోటా, పెసరట్టు, కోసాంబరి, పాయసం, తీర్, లడ్డూ.. అబ్బో దీనికి ఎన్ని వంటలైనా చేయొచ్చు. పొట్ల, బీర, క్యాబేజ్, క్యాలీఫ్లవర్... దేనికి జోడించినా రుచి వేరు. పెసరపప్పుతో సూపర్ టేస్టీ రెసిపీలు మీ కోసం...

## సూప్ మూంగ్ దాల్



**కావలసినవి:** పెసరపప్పు అర కప్పు, నూనె టేబుల్‌స్పూన్, దాల్చినచెక్క అంగుళం ముక్క పసుపు పావు చెంచా, ఉప్పు రుచికి సరిపడా, లవంగాలు 3, ఎండుమిర్చి2, ఆవాలు, జీలకర్ర, జీలకర్రపొడి, ధనియాలపొడి అర చెంచా చొప్పున, కారం ముప్పావు చెంచా, నిమ్మరసం కొత్తరసం తరుగు చారెడు

**తయారీ** పెసరపప్పును అరగంట నానబెట్టి అందులో నీళ్లు వంపేసి పక్కనుంచాలి. ప్యాన్‌లో నూనె వేడయ్యాక ఆవాలు.. అవి చిటపటలాడు తున్నప్పుడు దాల్చినచెక్క, లవంగాలు, జీలకర్ర, ఎండుమిర్చి వేయాలి. అరనిమిషం తర్వాత.. నానిన పెసరపప్పు, జీలకర్రపొడి, ధనియాలపొడి, కారం వేసి కలియతిప్పాలి. కొన్ని నీళ్లు కలిపి మూత పెట్టాలి. మధ్యలో కలియబెడుతూ. తినాలి. ఏడెనిమిది నిమిషాల తర్వాత కొత్తిమీర తరుగు, నిమ్మరసం వేసి దంచితే ఘుమఘుమలాడే సూబీ మూంగ్‌బల్ సిద్ధం. ఇది అన్నం, రోటీ ఎందులోకైనా బాగుంటుంది.

## హల్వా..



**కావలసినవి:** పెసరపప్పు, పంచదార, నెయ్యి కప్పు చొప్పున, బొంబాయిరవ్వ, శనగపిండి రెండు టేబు ల్స్పూన్ల చొప్పున, కుంకుమపువ్వు కొద్దిగా, యాలకుల పొడి అర చెంచా, పిస్తా, బాదం పప్పుల పలుకులు పావు కప్పు చదువు

**తయారీ:** పెసర పప్పును రెండు గంటలు నానబెట్టి, నీళ్లు వడకట్టేసి కాస్త బరకగా ఉండేలా గ్రైండ్ చేయాలి. ఒక పాత్రలో కప్పు నీళ్లు, పంచదార, యాలకుల పొడి, కుంకుమపువ్వు వేసి మూడు నిమిషాలు మరిగించి దించాలి. ప్యాన్‌లో నెయ్యి వేదయ్యాక పిస్తా, బాదం పప్పుల పలుకులు, శనగపిండి, బొంబాయిరవ్వలను మంచి వాసన వచ్చేదాకా వేయించాలి. అందు గ్రైండ్ చేసిన పెసరపప్పు జోడించి వేయించాలి. అది బంగారు రంగులోకి మారాక.. పంచదార పాకం జోడించి కలియతిప్పుతుండాలి. మిశ్రమం నుంచి నెయ్యి విడిపోయిందంటే హల్వా తయారైనట్లు. మహా సులువుగా పూర్తయ్యే ఈ మిఠాయి రుచికి మాత్రం తగ్గేదే లేదన్నట్టుంటుంది.

## మూంగ్లెట్ ..



**కావలసినవి.** పెసరపప్పు అర పావు, మినప్పప్పు టేబుల్‌స్పూన్, వెన్న నాలుగు చెంచాలు, పెద్ద ఉల్లిపాయ, క్యారెట్, క్యాప్సికం ఒకటి చొప్పున, పచ్చిమిర్చి 2, ఉడికించిన స్వీట్‌కార్న్ రెండు టేబుల్‌స్పూన్లు, అల్లం రెండు చిన్న ముక్కలు, ఉప్పుకి సరిపడా, వంట సోడా అర చెంచా, మిరియాల పొడి, కారం చెంచా చొప్పున, టాపింగ్ కోసం: కొత్తిమీర తరుగు, బీట్రూట్ చీలికలు, అల్లం తరుగు

**తయారీ:** పెసరపప్పును ఓ గంట నానబెట్టి.. అల్లం, పచ్చిమిర్చి, కొన్ని నీళ్లు జోడించి మెత్తగా గ్రైండ్ చేయాలి. ఈ పిండిని ఒక పాత్రలోకి తీసి బీట్ చేసి, రెండు గంటలు పులియబెట్టాలి. అందులో తరిగిన ఉల్లి, క్యారెట్, క్యాప్సికం, ఉడికించిన స్వీట్‌కార్న్, వంట సోడా, మిరియాల పొడి, కారం వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంతో ఆమ్లెట్ వేసి, కొత్తిమీర తరుగు, బీట్రూట్ చీలికలు, అల్లం తరుగులను చల్లాలి. అంతే.. మూంగ్లెట్ లేదా మూంగ్బాల్ వెజ్ ఆమ్లెట్ తిని ఆనందించడమే తరువాయి.

## మురుకులు ..



**కావలసినవి:** పెసరపప్పు ముప్పావు కప్పు, బియ్యప్పిండి కప్పున్నర, వెన్నరెండు టేబుల్ స్పూన్లు, నువ్వులు 2 చెంచాలు, జీలకర్ర చెంచా, ఉప్పు రుచికి తగినంత, కారం అర చెంచా, ఇంగువ చిటికెడు, నూనె వేయించేందుకు సరిపడా

**తయారీ:** ముందుగా పెసరపప్పును దోరగా వేయించి కప్పున్నర నీళ్లతో ఉడికించాలి. ఆ మెత్తటి పేస్టును మిక్సింగ్ బౌల్లోకి తీసి., బియ్యప్పిండి, కారం, ఉప్పు, వెన్న, ఇంగువ, నువ్వులు, జీలకర్ర వేసి.. పావు కప్పు నీళ్లు కూడా కలిపి.. ఉండలు కట్టకుండా మెత్తగా అయ్యేలా కలపాలి. ఈ పిండిని మురుకుల పావులో పెట్టి.. కాగుతున్న నూనెలోకి ఒత్తుకోవాలి. వాటిని రెండు వైపులా బంగారు రంగు వచ్చేదాకా వేయిస్తే సరి.. రుచికరమైన పెసర మురుకులు తయారైపోతాయి.

## కబాబ్..



**కావలసినవి:** పెసరపప్పు అర గ్లాసు, గోధుమ రొట్టె మూడు స్లైసులు, కరివేపాకు నాలుగు రెబ్బలు, కొత్తిమీర తరుగు పావు కప్పు, మొక్కజొన్న పిండి టేబుల్‌స్పూన్, ఉప్పు రుచికి తగినంత, గరం మసాలా, కారం చెంచా చొప్పున, జీలకర్ర పొడి అర చెంచా, నిమ్మరసం ఒకటిన్నర చెంచా, నూనె వేయించడానికి. సరిపడా

**తయారీ:** బ్రెడ్ను తుంచి పొడి చేయాలి. పెసరపప్పును కడిగి, మూడు గంటలు నానబెట్టాలి. ఆ నీళ్లు తీసేసి వేరే నీళ్లు పోసి ఐదు నిమిషాలు ఉడికించాలి. అందులో బ్రెడ్ పొడి, మొక్కజొన్న పిండి, కరివేపాకు, కొత్తిమీర తరుగు, గరం మసాలా, కారం, ఉప్పు, నిమ్మరసం వేసి కలపాలి. మరీ గట్టిగా ఉంటే కొద్దిగా నీళ్లు జోడించవచ్చు. ఈ మిశ్రమంతో చిన్న స్థూపాల్లా చేయాలి. అన్నీ అయ్యాక. కాగుతున్న నూనెలో బంగారు రంగు వచ్చేదాకా వేయిస్తే వహ్వా అనిపించే మూంగ్ దాల్ కబాబ్‌లు రెడీ. □

## చెలి చిట్కాలు

**చలిలో చేతులకు జాగ్రత్తలు:**

★ రాత్రి సమయాల్లో గోరువెచ్చని అలివ్‌నూనెతో చేతుల్ని అర చేతుల్ని మర్దించండి. చేతులు అరచేతులు సున్నితంగా మృదువుగా ఉంటాయి.

★ అరచేతులకు కొబ్బరి నూనెగాని, గ్లిజరిన్, రోజ్‌వాటర్ మిశ్రమంతో గాని మర్దనం చేయండి.

★ ఒక టేబుల్ స్పూన్ మిల్క్‌క్రీం కొన్ని చుక్కల గ్లిజరిన్ ఆలివ్ అయిల్ పన్నీరు మిశ్రమంతో చేతులనుమర్దన చేయండి. చేతులు సున్నితంగా నాజుకుగా వుంటాయి.

# సైమా.. 2025 అవార్డ్స్ ఉత్తమ నటుడు అల్లు అర్జున్

**ప్రతిష్ఠాత్మక** సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ (సైమా) 2025 వేడుకలు దుబాయ్‌లో ఘనంగా జరిగాయి. దుబాయ్ ఎగ్జిబిషన్ సెంటర్, ఎక్స్‌పో సిటీలో అంగరంగవైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో తొలిరోజు తెలుగు చిత్రాలకు అవార్డులు అందజేశారు.

ఉత్తమ చిత్రంగా కల్కి ఎంపికైంది. ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్, ఉత్తమ దర్శకుడిగా సుకుమార్ అవార్డులు అందుకున్నారు. ఉత్తమ దర్శకుడు (క్రిటిక్స్)గా ప్రశాంత్ వర్మ, ఉత్తమ నటుడు (క్రిటిక్స్)గా తేజ సజ్జా అవార్డులు అందుకున్నారు.

**సైమా2025 అవార్డ్ విన్నర్స్ (తెలుగు)**

ఉత్తమ చిత్రం - కల్కి
ఉత్తమ దర్శకుడు - సుకుమార్
ఉత్తమ దర్శకుడు (క్రిటిక్స్) - ప్రశాంత్ వర్మ
ఉత్తమ నటుడు - అల్లు అర్జున్
ఉత్తమ నటుడు (క్రిటిక్స్) - తేజ సజ్జా
ఉత్తమ నటి - రష్మిక మందన్నా
ఉత్తమ నటి (క్రిటిక్స్) - మీనాక్షి చౌదరి
ఉత్తమ సహాయ నటుడు - అమితాబ్ బచ్చన్
ఉత్తమ సహాయ నటి - అన్నే బెన్
ఉత్తమ సంగీత దర్శకుడు - దేవి శ్రీ ప్రసాద్
ఉత్తమ గీతరచయిత - రామ్ జోగయ్య శాస్త్రి
ఉత్తమగాయకుడు - శంకర్ బాబు కందుకూరి
ఉత్తమగాయని - శిల్పారావు
ఉత్తమ ప్రతినాయకుడు - కమల్‌హాసన్
ఉత్తమ పరిచయ నటి - పంకూరి, భాగ్యశ్రీ బోర్సే
ఉత్తమ పరిచయ నటుడు - సందీప్ సరోజ్
ఉత్తమ పరిచయ దర్శకుడు - నంద కిషోర్ యేమని
ఉత్తమ కొత్త నిర్మాత - నిహారిక కొణిదెల
ఉత్తమ సినిమాటోగ్రాఫర్ - రత్నవేలు
ఉత్తమ హాస్యనటుడు - సత్య.



## రెండు అవార్డులతో సత్తాచాటిన 'కమిటీ కుర్రోళ్లు'



పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్, శ్రీ రాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్లపై పద్మజ కొణిదెల, జయలక్ష్మి ్మ అడపాక నిర్మించిన చిత్రం 'కమిటీ కుర్రోళ్లు'. నటిగా, నిర్మాతగా నిహారిక కొణిదెల ఈ చిత్రంతో అవార్డులు, రివార్డులు అందుకుంటూనే ఉన్నారు. థియేటర్లో కమర్షియల్‌గా మంచి విజయాన్ని సాధించింది. రూ.9 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ మూవీ థియేట్రికల్‌గా రూ.18.5 కోట్లు వసూళ్లను రాబడితే, నాన్ థియేట్రికల్‌గా రూ.6 కోట్లు బిజినెస్ జరిగింది. జాతీయ, రాష్ట్ర స్థాయిలో 'కమిటీ కుర్రోళ్లు' మూవీకి మంచి గుర్తింపు లభించింది.

## రేపటి నుంచి 'మన శంకరవరప్రసాద్ గారు' సాంగ్ షూటింగ్

**మెగాస్టార్ చిరంజీవి,** హిట్ మెషిన్ అనిల్ రావిపూడి మోస్ట్ ఎవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మన శంకరవరప్రసాద్ గారు' షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి నిర్మిస్తున్నారు. శ్రీమతి అర్చన సమర్పిస్తున్నారు. ప్రస్తుతం, చిరంజీవి, నయనతార, ఇతర ప్రధాన తారాగణం కీలకమైన టాకీ పార్ట్ షూటింగ్‌లో బిజీగా వున్నారు. రేపటి నుంచి మెగాస్టార్ చిరంజీవి, నయనతారలపై ఒక పాటను హైదరాబాద్‌లో చిత్రీకరించనున్నారు. చార్ట్‌బస్టర్, మాస్‌అప్పీల్ ట్రాక్‌లను అందించడంలో పాపులరైన భీమ్స్ సిసిరోలియో ఈ సినిమా కోసం అద్భుతమైన ఆల్బమ్‌ను రూపొందించారు. ఈ పాటను డ్యాన్స్ మాస్టర్ విజయ్ పోలంకి కొరియోగ్రఫీ చేస్తారు. ఫస్ట్ లుక్, గ్లింప్స్, వినాయక చవితి స్పెషల్ పోస్టర్ అద్భుతమైన స్పందనను అందుకున్నాయి. చిరంజీవిని స్టైలిష్ బెస్ట్ అవతార్‌లో ప్రజెంట్ చేయడం అభిమానులని అలరించింది.

ఈ చిత్రానికి సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు, తమ్మిరాజు ఎడిటర్‌గా, ఎఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్‌గా, ఎస్. కృష్ణ, జి. ఆది నారాయణ సహ రచయితలుగా ఉన్నారు. ఎస్. కృష్ణ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా పనిచేస్తున్నారు. మేకర్స్ ఇటీవలే అనౌన్స్ చేసినట్లుగా..మన శంకర వర ప్రసాద్ గారు 2026 సంక్రాంతి పండుగకు వస్తున్నారు.

తారాగణం: మెగాస్టార్ చిరంజీవి, నయనతార, విటివి గణేష్
రచన, దర్శకత్వం అనిల్ రావిపూడి




నిర్మాతలు సాహు గారపాటి సుస్మిత కొణిదెల, బ్యానర్లు: షైన్ స్క్రీన్స్ గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్
సమర్పణ శ్రీమతి అర్చన
సంగీతం భీమ్స్ సిసిరోలియో
డీవోపీ సమీర్ రెడ్డి
ప్రొడక్షన్ డిజైనర్ ఎ.ఎస్. ప్రకాష్
ఎడిటర్ తమ్మిరాజు
రచయితలు ఎస్ కృష్ణ, జి ఆది నారాయణ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఎస్ కృష్ణ
జునీశ్రీ సూపర్‌వైజర్ లవన్ కుషన్ (దీగిలీ), నరేంద్ర లోగిసా
లైన్ ప్రొడ్యూసర్ నవీన్ గారపాటి
ఎడిషినల్ డైలాగ్స్ అజ్జు మహంకాళి, తిరుమల నాగ్
చీఫ్ కోడైరెక్టర్ సత్యం బెల్లంకొండ
పిఆర్ఒ: వంశీశేఖర్, మార్కెటింగ్: హాష్‌ట్యాగ్ మీడియా

## రాంచరణ్- సుకుమార్ సినిమాలో హీరోయిన్‌గా రుక్మిణి!



**గ్లోబల్ స్టార్ రాం చరణ్** పెద్ది తర్వాత చేస్తున్న సినిమా సుకుమార్ డైరెక్షన్‌లో ఉంటుందని తెలిసిందే. సుకుమార్ చరణ్ ఈ కాంబినేషన్ అంటే చాలు మరో రంగస్థలం లాంటి సినిమా వస్తుందని మెగా ఫ్యాన్స్ ఫిక్స్ అయ్యారు. పెద్ది తర్వాత చరణ్‌తో సుకుమార్ మరో క్రేజీ సినిమాతో రాబోతున్నారు. ఈ సినిమా కథ ఒకే అవ్వగా ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఐతే ఈ సినిమాలో హీరోయిన్ విషయంలో ఒక కన్ ఫర్మేషన్ వచ్చేసినట్టు తెలుస్తుంది.


ఇంతకీ చరణ్‌తో జత కట్టే ఆ ఛాన్స్ ఎవరికి ఇస్తారంటే అది కన్నడ భామ రుక్మిణి వసంత్ అని టాక్. కన్నడ నుంచి వచ్చే హీరోయిన్స్‌కి తెలుగులో మంచి క్రేజ్ ఉంటుంది. అంతేకాదు వాళ్ల టాలెంట్‌తో ఆడియన్స్ కూడా ఇంప్రెస్ అవుతారు. సప్త సాగరాలు దాటి సినిమాతో పాపులర్ అయిన రుక్మిణి ఆ సినిమాతోనే యూత్ ఆడియన్స్‌ని మెప్పించింది. ఆ సినిమా తర్వాత రుక్మిణిని ఫాలో అయ్యే ఆడియన్స్ సంఖ్య పెరిగింది. లేటెస్ట్‌గా మదరాసి సినిమాతో వచ్చిన రుక్మిణి అందులో కూడా ఇంప్రెస్ చేసింది. ఇక తెలుగులో ప్రస్తుతం ఎన్‌టిఆర్ ప్రశాంత్ నీల్ కాంబో సినిమాలో నటిస్తుంది అమ్మడు. ఆ నెక్స్ట్ ఎవరితో చేస్తుందా అని ఎదురుచూస్తున్నారు. ఐతే మదరాసి తెలుగు ప్రమోషనల్ ఇంటర్వ్యూస్‌లో రుక్మిణి తనకు చరణ్ అంటే చాలా ఇష్టమని చెప్పింది. సో మెగా ఫ్యాన్స్ సుకుమార్ సినిమాలో చరణ్‌కి జతగా రుక్మిణిని ఫిక్స్ చేయండని అడిగేస్తున్నారు.

రుక్మిణి వసంత్ కూడా తప్పకుండా చరణ్‌తో సినిమా ఛాన్స్ అంటే నో చెప్పదు కావొచ్చు. సో చరణ్, రుక్మిణి వసంత్ కాంబోని సుకుమార్ ఫిక్స్ చేస్తే మాత్రం మెగా ఫ్యాన్స్ సూపర్ ఖుషి అవుతారు. తెలుగులో కూడా రుక్మిణికి మంచి ఫ్యాన్ బేస్ ఏర్పడింది. తారక్ సినిమా రిలీజ్ తర్వాత అమ్మడి రేంజ్ మరింత పెరిగే ఛాన్స్ ఉంటుంది.

రుక్మిణి వసంత్ కూడా సౌత్‌లో ముఖ్యంగా తెలుగు, తమిళ్‌లో తనకు వస్తున్న ఈ క్రేజీ ఫాలోయింగ్ చూసి సర్ ప్రైజ్ అవుతుంది. సప్త సాగరాలు దాటి సినిమా రెండు భాగాల్లో ఆమె నటన యూత్‌కి నచ్చేసింది. ఆ సినిమాలో ప్రియ రోల్‌లో ఆకట్టుకున్న రుక్మిణి ప్రేక్షకుల హృదయాల్లో కూడా ప్రియమైన వ్యక్తిగా నిలిచింది.

సో తెలుగులో కూడా స్టార్ ఛాన్స్‌లు అందుకుంటుంది కాబట్టి అటు రష్మిక తర్వాత టాలీవుడ్ స్టార్ హీరోయిన్‌గా రుక్మిణి అదరగొట్టే ఛాన్స్ ఉన్నట్టే కనిపిస్తుంది. మరి రుక్మిణి నెక్స్ట్ లైనప్ ఎలా ఉంది.. ఆ ఫలితాలు ఆమెను ఏ ప్లేస్‌లో నిలబెడతాయి అన్నది చూడాలి.

## 'భద్రకాళి' నుంచి పవర్ ఫుల్ సాంగ్ రిలీజ్



**తెలుగు ప్రేక్షకులను** అలరించిన ..మార్గన్. విజయం తర్వాత విజయ్ ఆంటోనీ మరో పవర్ ఫుల్ ప్రాజెక్ట్‌తో 'భద్రకాళి' వస్తున్నారు. విజయ్ ఆంటోనీకి ల్యాండ్‌మార్క్ మూవీగా నిలిచే ఈ చిత్రానికి అరుణ్ ప్రభు దర్శకత్వం వహించగా, సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్‌పై రామాంజనేయులు జవ్వాజీ నిర్మించారు. ఈ ప్రాజెక్ట్‌ను విజయ్ ఆంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్, మీరా విజయ్ ఆంటోనీ సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ఫస్ట్ సింగిల్‌కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ తాజాగా జిల్ జిల్ సాంగ్‌ని రిలీజ్ చేశారు. విజయ్ ఆంటోని పవర్ ఫుల్ సాంగ్‌గా కంపోజ్ చేశారు. భోలే షావలి స్వయంగా రాసి పాడిన ఈ సాంగ్ హై ఎనర్జీతో ఆకట్టుకుంది. సాంగ్‌లోని పవర్ ప్యాక్డ్ విజువల్స్ సినిమాపై చాలా క్యురియాసిటీ పెంచాయి. తెలుగులో మార్గన్ సినిమాను విజయం దిశగా నడిపించిన ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ సినిమాను కూడా తెలుగులో రిలీజ్ చేస్తుంది. రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా సపోర్ట్ కూడా ఉండడంతో ప్రాజెక్ట్‌పై మంచి బజ్ ఉంది. ఈ సినిమాలో వాగై చంద్రశేఖర్, సునీల్ కృష్ణపాని, సెల్ మురుగన్, తృప్తి రవీంద్ర, కిరణ్, రినీ బాట్, రియా జితు, మాస్టర్ కేశవ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.టాప్ టెక్నికల్ టీం ఈ సినిమాకి పని చేస్తున్నారు. షెల్లీ కాలిస్ట్ డీవోపీ, విజయ్ ఆంటోనీ స్వయంగా మ్యూజిక్ అందిస్తున్నారు. రేమండ్ డెరిక్ ఎడిటర్. రాజశేఖర్ ఫైట్ మాస్టర్. శ్రీరమన్ ఆర్ట్ డైరెక్టర్. తెలుగులో డైలాగ్స్‌ని రాజశేఖర్ రెడ్డి రాశారు. 'భద్రకాళి' సెప్టెంబర్ 19న రిలీజ్ కానుంది.

## డైమండ్ మెరుపుల చీరలో క్వీన్ వైబ్స్



**అవును.. చూడగానే** రాణిని తలపిస్తోంది. వజ్రంలోని మెరుపులు కెంపుల సొగసు ఆమె మేని విరుపుల్లో కనిపిస్తున్నాయి. ఇంతకీ ఎవరు ఈ క్వీన్? అంటారా? బర్మింగ్‌హామ్ 2025లో కరీనా కపూర్ ఖాన్ తనదైన అద్భుత సౌందర్యంతో యువత రాన్ని ఆకర్షించింది. ప్రఖ్యాత డిజైనర్ మనీష్ మల్హోత్రా రూపొందించిన ఈ వజ్రాల మెరుపుల చీరలో కరీనా రారాణిని తలపించిందంటూ అభిమానులు కితాబిచ్చేస్తున్నారు. సీక్విన్స్ అండ్ ఫ్లూయిడ్ డిజైన్.. లిక్విడ్‌మెటల్ ఫినిషింగ్‌తో అలంకరించిన ఈ చీర కరీనా అందాన్ని పదింతలు పెంచిందని చెప్పాలి. సాంప్రదాయ చీరకట్టుకు తగ్గట్టు బోల్డ్ హాల్టర్‌నెక్ బ్లౌజ్‌తో కరీనా క్లాసిక్‌గా కనిపించింది. ఈ ఫోటోలకు బర్మింగ్‌హామ్ 2025 అని క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్స్ ఇంటర్నెట్‌లో జోరుగా వైరల్ అవుతున్నాయి. మెరిసే డైమండ్ చాంద్‌బలి చెవిపోగులు, చక్కని గాజుతో యాక్సెసరైజ్ చేసిన ఈ ఆభరణాలు అందాన్ని మరింత పెంచాయి. బెబో కరీనా ఫ్యాషన్ సెన్స్ ఎప్పుడూ ప్రత్యేకమైనది! అంటూ కితాబిచ్చేస్తున్నారు యువతరం. టైమ్‌లెస్ స్టైల్ ఐకాన్ అనే పదానికి కరీనా ఒక సింబల్. ఈవెంట్ కోసం విచ్చేసిన కరీనా బ్లాక్ కార్ నుంచి నేరుగా లగ్జరీ హోటల్‌లో అడుగుపెట్టింది. లాంజ్ నుంచి బయటకు వెళ్లి చూడగానే, భారీ ఫాలోవర్స్ వీధి పొడవునా కనిపిస్తున్నారు. మొత్తానికి పాపులర్ డైమండ్స్ మర్చెంట్‌కి ప్రచార హంగామా హోరెత్తిపోతోంది. ఎంపిక చేసుకున్న బ్రాండ్‌కి బెబో పర్ఫెక్ట్ యాప్ట్ మోడల్ అని చెప్పాలి. తైమూర్ అలీఖాన్, జేహ్ జన్మించాక కరీనా కపూర్ ఖాన్ కొంత కాలం సినిమాలకు దూరమైంది. కానీ ఇప్పుడు పిల్లలు పెద్దవాళ్లవుతుంటే, తిరిగి నటిగా బిజీ అవుతోంది.

## వాణీ విశ్వనాథ్ కూతురికి తెలుగులో క్రేజ్!



సినీ ఇండస్ట్రీలో ఒక వెలుగు వెలిగిన తర్వాత.. తమ తదనంతరం తమ వారసులకి కూడా ఇండస్ట్రీలో అదే హోదా కల్పించాలని సెలబ్రిటీలు ప్రయత్నాలు చేస్తూ ఉంటారు.. అందులో భాగంగానే వారసులను ఇండస్ట్రీకి పరిచయం చేస్తూ.. తమ బాధ్యతను నెరవేర్చుకుంటూ ఉంటారు. అయితే ఇండస్ట్రీలోకి వచ్చిన తర్వాత సక్సెస్ అందుకోవడం అనేది ఆ వారసులపైనే ఆధారపడి ఉంటుంది. ఇప్పటికే ఎంతోమంది సెలబ్రిటీలు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు..అందులో కొంతమంది గ్లోబల్ స్టార్ గా మారితే.. మరికొంతమంది పత్తా లేకుండా పోయారు. ఇదిలా ఉండగా ఇప్పుడు ఒక సీనియర్ హీరోయిన్ కూతురు మాత్రం తెలుగులో భారీ క్రేజ్ సొంతం చేసుకుంది..తన అందాలతో ప్రేక్షకులను అలరిస్తోంది కూడా ఆమె ఎవరో కాదు ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా ఒక వెలుగు వెలిగిన హీరోయిన్ వాణి విశ్వనాథ్ కూతురు. ఒకప్పుడు వాణీ తెలుగు, మలయాళం చిత్రాలలో దాదాపు అందరి స్టార్ హీరోలతో నటించి మెప్పించింది. అలాంటి ఈమె ఇప్పుడు తన కూతుర్ని ఇండస్ట్రీకి పరిచయం చేసింది. వాణీ విశ్వనాథ్ కూతురు ఇప్పటికే మూడు తెలుగు సినిమాలలో నటించగా.. ఇప్పుడు మరో నాలుగో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆమె ఎవరో కాదు వర్షా విశ్వనాథ్. వాణి విశ్వనాథ్ చెల్లెలు ప్రియా విశ్వనాథ్ కుమార్తెనే ఈ ముద్దుగుమ్మ. 2022లో 'రెడ్డి గారి ఇంట్లో రౌడీయిజం' అనే సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది వర్షా విశ్వనాథ్. ఈ సినిమా పెద్దగా ప్రేక్షకులను మెప్పించలేదు. మలయాళంలో కూడా ఒక సినిమా చేసింది కానీ అది కూడా ప్రేక్షకులను పెద్దగా అలరించలేదు. ప్రస్తుతం 'మటన్ సూప్' అనే సినిమాలో నటిస్తోంది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## 'మిరాయ్' పండగ లాంటి సినిమా
### కన్నడ ప్రీరిలీజ్ ఈవెంట్‌లో హీరో ధ్రువా సర్జా



**సూపర్ హీరో** తేజ సజ్జా మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా సూపర్ హీరో విజువల్ వండర్ 'మిరాయ్'లో సూపర్ యోధ పాత్రలో అలరించబోతున్నారు. ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించారు. రాకింగ్ స్టార్ మనోజ్ మంచు పవర్ ఫుల్ పాత్ర పోషించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ భారీ స్థాయిలో నిర్మించారు. ఇప్పటికే గ్లింప్స్, టీజర్, ట్రైలర్ మ్యాసీవ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. సెప్టెంబర్ 12న ఈ సినిమా గ్రాండ్‌గా రిలీజ్ కాబోతుంది. ఈ సందర్భంగా మేకర్స్ బెంగళూరులో ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. హీరో ధ్రువ సర్జా ముఖ్య అతిధిగా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో హీరో ధ్రువా సర్జా మాట్లాడుతూ, 'సెప్టెంబర్ 12న ఒక పండగ లాంటి మిరాయ్ సినిమా విడుదలవుతుంది. చాలా అద్భుతమైన నటీనటులు టెక్నీషియన్స్ ఈ సినిమా కోసం పని చేశారు. తేజ, మంచు మనోజ్, జగపతిబాబు, జయరాం డైరెక్టర్ కార్తిక్ టీమ్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్. విశ్వప్రసాద్ చాలా పాషనేట్ ప్రొడ్యూసర్. ఈ సినిమాని చాలా అద్భుతంగా నిర్మించారు. తేజ చేసిన హనుమాన్ సినిమా నాకు చాలా ఇష్టం. మిరాయ్ టీజర్ ట్రైలర్ చాలా అద్భుతంగా ఉన్నాయి. తప్పకుండా ఈ సినిమాని కన్నడ ప్రేక్షకులందు చూసి గొప్పగా ఆదరిస్తారని కోరుకుంటున్నాను.

హీరో తేజా సజ్జా మాట్లాడుతూ,కన్నడ ప్రజలందరికీ నమస్కారం. ఇంత వానలో మాకోసం వచ్చినందుకు చాలా థాంక్స్. మీ ప్రేమను నిలబెట్టుకోవడానికి ఎంత కష్టమైనా పడతాను. మీ ప్రేమ నాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. ఈ సినిమాకి సపోర్ట్ చేయడానికి వచ్చిన యాక్షన్ ప్రిన్స్ ధ్రువ అన్నకి థాంక్యూ సోమచ్. హనుమాన్ సినిమాకి కూడా చాలా సపోర్ట్ చేశారు. ఆయన నాకు లక్కీ చార్మ్. ఈ సినిమాతో కూడా అది రిపీట్ కాబోతోంది. మిరాయ్ యాక్షన్ అడ్వెంచర్స్ ఫాంటసీ గ్రేట్ ఎక్స్‌పీరియన్స్ ఉన్న ఫిల్మ్. పిల్లలు పెద్దలు అందరూ కలిసి థియేటర్లో ఎక్స్‌పీరియన్స్ చేయిదగ్గర సినిమా. అందరూ తప్పకుండా థియేటర్స్‌కి రండి. చాలా బిగ్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తాం. మీ అందరి సపోర్ట్ ఉండాలని కోరుకుంటున్నాను. మీ అందరి ప్రేమకు ధన్యవాదాలు. భవిష్యత్తులో కూడా నా సినిమాలన్నీ బెంగుళూరులో రిలీజ్ చేయాలని కోరుకుంటున్నాను అన్నారు.

నిర్మాత విశ్వప్రసాద్ మాట్లాడుతూ, మీ అందరి సపోర్ట్‌కి ధన్యవాదాలు. మా సినిమాని సపోర్ట్ చేయడానికి వచ్చిన ధ్రువకి థాంక్యూ సో మచ్. ఆయనతో కలిసి సినిమా చేయబోతున్నాం. మిరాయ్ కోసం చాలా హార్డ్ వర్క్ చేసాం. చాలా లార్జ్ స్కేల్లో తీసిన సినిమా ఇది. మీ అందరిని అలరిస్తామని నమ్మకం ఉంది. సెప్టెంబర్ 12న అందరూ థియేటర్స్‌కి వచ్చి ఈ మిరాయ్ ఎక్స్‌పీరియన్స్ చేస్తారని కోరుకుంటున్నాను అన్నారు.

## ప్రభాస్‌ని చూసి భయపడ్డా: సందీప్ రెడ్డి వంగా



**సెన్సేషనల్ చిత్రాల** దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ప్రస్తుతం తన నెక్స్ చిత్రం స్పిరిట్ కోసం రెడీ అవుతున్నాడు. ఇక ఈ సినిమాలో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌తో సందీప్ రెడ్డి ఎలాంటి ఫీట్స్ చేయిస్తాడా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. అయితే, తాజాగా ఓ టాక్ షోలో మాట్లాడిన సందీప్ రెడ్డి వంగా.. తాను ప్రభాస్‌ని చూసి భయపడిన విషయాన్ని రివీల్ చేశాడు. తనకు బాహుబలి 2 చిత్ర ఇంటర్వెల్ బ్యాంగ్ అంటే చాలా ఇష్టమని.. ఆ సినిమాలోని ఇంటర్వెల్‌లో ప్రభాస్ పర్ఫార్మెన్స్ చూసి అందరు కేకలు వేస్తూ అరవడం తాను ఇప్పటికీ మర్చిపోలేదని ఆయన అన్నారు. తాను అలాంటి ఇంపాక్ట్ క్రియేట్ చేయగలనా లేదా అనే సందేహంలో ఉన్నట్లు సందీప్ రెడ్డి తెలిపారు. మొత్తానికి ప్రభాస్ పర్ఫార్మెన్స్, క్రేజీ చూసి సందీప్ రెడ్డి భయపడటం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. మరి స్పిరిట్ సినిమాలో ఆయన ప్రభాస్‌ను ఎలా చూపెడతాడో వేచి చూడాలి.

